# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారము, మార్చి 5, 2003

11వ శా. స. X స. వాల్యూం -- III నంబరు --1

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 14

**WEDNESDAY, THE 5th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- III No. - 1**

14 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )

**బుధవారము, మార్చి 5, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. లఘుచర్చ
   రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల గురించి
3. సభా సమక్షంలో ఉంచిన పత్రము
4. లఘుచర్చ

రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల గురించి

(కొనసాగింపు)

------------

## సభా కార్యక్రమము

( కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యులు నల్లటి కండువాలను ధరించి శాసనసభలో ప్రవేశించారు ) .

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచినిలబడి ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఈనాడు, వార్త దినపత్రికలలో వచ్చిన ఫోటోలను, వార్తలను ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు ).

శ్రీ ఎస్ . విజయరామ రాజు : గాడ్ సేవ్ ద డెమొక్రసీ .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం): అధికార దుర్వినియోగానికి ఇది నిదర్శనం .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు): ప్రజాస్వామ్యాన్ని కాపాడండి .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్): ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడింది . అధికార దుర్వినియోగం చేస్తున్నారు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలి ?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మీ కంట్రోల్‌లో వున్న భవనాలలో అధికార దుర్వినియోగం జరుగుతున్నది మేడమ్ .

శ్రీ జక్కంపూడి రామమోహన రావు (కడియం): మీ కంట్రోల్‌లో వున్న భవనాలు పార్టీ కార్యాలయాలుగా మారుతున్నాయి .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మీ ఆధీనంలో వున్న భవనంలో అధికార దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్షాలకు దొరికిపోయిన పరిస్థితి .మా రెస్క్యూకు రావాలి మేడమ్ . దీనిని గురించి ఈ సభలో చర్చించాల్సి ఉంది .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : ఈ అన్యాయం మీరు ఆపాలి . ఒక్కరోజులో ఒకే సమయంలో ఈ ప్రాంగణంలో రెండు సమావేశాలు జరిగాయి .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : ఇక్కడ చర్చ జరిగిన గంటకే ఇంత అధికార దుర్వినియోగం జరిగితే, ఇంకా ప్రజాస్వామ్యానికి రక్షణ ఎక్కడ ఉంటుంది ? మీరు మా రెస్క్యూకు రావాలి .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇది ఎక్కడో జరిగింది కాదమ్మా, మీ ఆధీనంలో ఉన్న అసెంబ్లీ లాబీలలో మీటింగ్ పెడుతున్నారు .

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding misuse of official machinery by the Ruling Telugu Desam Government with specific reference to summoning the Collector, Nellore to the Chambers of the Chairman, Assurance Committee for holding meeting with the T.D.P. Functionaries on 4th March, 2003 has been dis-allowed.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మీ ఆధీనంలో వున్న ఈ భవనంలో అధికార దుర్వినియోగం జరిగింది . ఐఏఎస్ అధికారులతో మీటింగ్ పెట్టుకున్నారు . అధికార పార్టీ వారు చర్చలకు జిల్లా కలక్టర్లను పిలిచారు . మీరు మా రెస్క్యూకు రావాలి . నిన్న హోం మినిస్టరుగారు ఏమన్నారు చెప్పండి .

MADAM SPEAKER: The second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding misuse of official machinery by the Ruling Telugu Desam Government through District Cololectors has also been dis-allowed.

You come in another form. I will allow them.

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్)ః నిన్న మేము హౌస్‌లో చెబితే కాదని అన్నారు . చెప్పిన తరువాత బయట చూస్తుంటే, పత్రికలలో చూడండి . జిల్లా కలక్టర్లను పిలిపించి జిల్లా నాయకులు సమావేశం ఏర్పాటుచేస్తున్నారు . ఇది వారి స్వంత జాగీరా ? మీరు మా రెస్క్యూకు రావాలి .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అసెంబ్లీలో చర్చ జరిగిన గంటకే, ఇదే శాసనసభ భవనంలో వేరొక చర్చ పెట్టి రాజ్యాంగాన్ని ఏవిధంగా కాలరాస్తున్నారో చూడండి . ఇంతకంటే అన్యాయం ఏమి ఉంటుంది ? అధికారపార్టీ జిల్లా కలక్టర్లను పిలిచి సమావేశం ఏర్పాటుచేసుకుంటున్నారు .

మేడమ్ స్పీకర్ ః మీరు ఇంకొక ఫాంలో రండి . హౌస్ నడుస్తుంది కదా , నేను తప్పకుండా ఎలౌ చేస్తాను .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః సమావేశం ఏర్పాటుచేసిన మినిస్టరును వెంటనే సస్పెండ్ చేయాలి .

శ్రీ డి నాగేందర్ ః జిల్లా కలక్టరును సస్పెండ్ చేయండి . నిన్న హౌస్‌లో అడిగితే ఏమీ జరగలేదని అన్నారు .

శ్రీ పి లక్ష్మయ్య ః ఫైనాన్స్ మినిస్టరుగారు సభను పక్కదారి పట్టించారు .

మేడమ్ స్పీకర్ ః ఈరోజు డ్రౌట్‌పై చర్చ ఉంది . కాబట్టి మీరు ఇంకొక ఫాంలోరండి .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః రాజ్యాంగాన్ని నవ్వులపాలు చేసే పరిస్థితి ఉంది . మీరు కూడా మా రెస్క్యూకు రాకపోతే మేము ఎవరికి చెప్పాలి ? మీ ఆధీనంలో వున్న భవనంలో ఇంత దుర్వినియోగం జరుగుతున్నది .

మేడమ్ స్పీకర్ ః మీరు ఇంకొక ఫాంలో రండి, తప్పకుండా ఎలౌ చేస్తాను . నేను ఎలౌ చేస్తాను .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అధికారులను తప్పుదోవ పట్టించిన మంత్రిని వెంటనే సస్పెండ్ చేయాలి .

మేడమ్ స్పీకర్ ః ఎందుకండీ .....వినండి ..... ఈరోజు డ్రౌట్ మీద చర్చ ఉంది .

డా ఎం తిప్పేస్వామి (పలమనేర్)ః అసెంబ్లీ భవనంలో ఈ విధంగా మీటింగ్ కండక్ట్ చేసిన మంత్రిగారిని వెంటనే సస్పెండ్ చేయాలి .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః ఇంత అన్యాయం జరిగితే, మీరు మా రెస్క్యూకు రాకపోతే ఎట్లా మేడమ్ ? మీ ఆధీనంలో వున్న భవనంలో అధికార దుర్వినియోగం జరిగితే, సభలో చర్చించడానికి లేదు అంటే ఇంతకంటే దారుణం లేదు మేడమ్, మీరు కూడా మా రెస్క్యూకు రాకపోతే ఎవరికి చెప్పాలి అధ్యక్షా .

మేడమ్ స్పీకర్ ః నేను తప్పకుండా ఎలౌ చేస్తాను . మీరు ఇంకొక ఫాంలో రండి .

ఉ.8.40

**( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )**

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మేడమ్, మీరు మా రెస్క్యూకి రండి. మీరే మమ్మల్ని రక్షించలేకపోతే మేమేమీ చేయలేము. ఈ ప్రభుత్వం పూర్తిగా అధికార దుర్వినియోగం చేస్తోంది.

**( తిరిగి అంతరాయం )**

మేడమ్, పూర్తిగా మీ స్వాధీనంలో వుండే అసెంబ్లీ భవనంలో ఈ విధంగా సమావేశం నిర్వహించారంటే, ఇది ఎంత సిగ్గుచేటైన విషయమో మీరు ఆలోచించాలి. జిల్లా మంత్రిని బర్తరఫ్ చేయాలి, జిల్లా కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలి.

( ''నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలి'', ''షేమ్'' ''షేమ్'' అని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేసారు )

MADAM SPEAKER: You come in another form. I will allow.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మేడమ్, మీ ఆధీనంలో వుండే అసెంబ్లీ బిల్డింగ్స్‌లో ఈ విధంగా జరగడం చాలా విచారకరం, అందుచేత ఈ విషయంపై మనం డిస్కస్ చేయాలి.

మేడమ్ స్పీకర్ : మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, ఐ విల్ అలౌ ఇట్.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మేడమ్, మీరు మా రెస్క్యూకి రండి, ఎన్నికలలో ఓడిపోయిన తెలుగుదేశం అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. దానికి మంత్రిగారు అధ్యక్షత వహించారు. నిన్న ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పారు, శాసన సభ్యులందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటామని చెప్పారు. మీరే ఆలోచన చేయండి, డిస్కషన్‌కు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : తప్పకుండా చర్చిద్దాము. కాని, మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి. ఈవాళ డ్రౌట్ మీద డిస్కస్ చేసుకోవాలి.

( ''నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలి'', ''షేమ్'' ''షేమ్'' అని కాంగ్రెస్ సభ్యుల నుంచి నినాదాలు )

MADAM SPEAKER: I will allow you. కాని ఈవాళ ప్రధానమైన సబ్జెక్ట్స్ వున్నాయి. డ్రౌట్ మీద డిస్కషన్ వుంది, 304 లు వున్నాయి. అందుచేత మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, నేను అలా చేస్తాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : జిల్లాలో కరువు జన్మభూమి జరుగుతోంది, కరువుతో ప్రజలు అల్లాడుతోంటే, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఇక్కడకు వచ్చి ఓడిపోయిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలతో సమావేశమైతే, ఇదేనా కరువుపై ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధి ?

MADAM SPEAKER: If at all you want, I will allow. But not now.

**( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )**

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌తో కూడా డిస్కషన్స్ అయ్యాయి. నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను మీ ఛాంబర్‌కు ఎందుకు పిలిపించారు ?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః సర్, ఎం.ఎల్.ఎ.లు ఇక్కడ మీటింగ్స్‌కు రావాలంటే, పోలీసులు మమ్మల్ని సోదా చేయడం, సవాలక్ష ప్రశ్నలు వేయడం జరుగుతుంది. అయితే, కార్యకర్తలను ఏ విధంగా రానిచ్చారు ? అక్కడ నెల్లూరు జిల్లాలో రైతులు చాలా అన్యాయంగా ఆత్మహత్యలు చేసుకుంటుంటే, ఆ విషయాన్ని గాలికి ఒదిలేసి, ఇక్కడ మంత్రిగారు, జిల్లా కలెక్టర్ గారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశమవడం ఏ విధంగా న్యాయం ? ఫైనాన్స్ మినిస్టర్ గారు నిన్న సభలో చెప్పిన విషయానికి వారి మంత్రులు కట్టుబడరా ?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః స్పీకర్ మేడమ్, .......

**( కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )**

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, ......

**( కాంగ్రెస్ సభ్యులచే తిరిగి అంతరాయం )**

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః మేడమ్, జిల్లా కలెక్టర్‌ను మీ ఛాంబర్‌కు పిలిపించి మాట్లాడండి. ఆయన ఇక్కడే మంజీరా గెస్ట్‌హౌజ్‌లో వున్నారు. పాపం ఆయన ఎందుకు వచ్చారో, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో మాట్లాడడానికి వచ్చారా, లేక కరువుపై మాట్లాడడానికి వచ్చారా అనేది పిలిపించి అడగండి.

**( తిరిగి అంతరాయం )**

ఉ.8.50

శ్రీ వై. రామకృష్ణుడుః మనకు ఒక సాంప్రదాయం ఉంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత స్పీకర్ రిజెక్ట్ చేసిన తరువాత ఆంకా దాని మీద డిస్కస్ చేయాలనుకుంటే వేరే నోటీసు ఇవ్వమనండి. కలెక్టర్ హైదరాబాద్‌కి వచ్చారంటే, While the Collector is the authority in the district administration, the Minister is the authority in the Government. మినిష్టర్ దగ్గర కలెక్టర్ రావడం తప్పు కాదు. డ్రౌట్ మీద డిస్కస్ చేయడానికి హైదరాబాదుకు వచ్చి కన్‌సర్డ్న్ మినిస్టర్‌ని, జిల్లా మంత్రిని కలవవచ్చు. అది తప్పు కాదు. వారేమయినా అనుకున్నట్లయితే వేరే నోటీసును ఇవ్వమనండి. దాని మీద డిస్కషన్ పెట్టండి. మనకు డ్రౌట్ మీద చర్చ ఉంది. అది కూడా ఆపుచేయాలని ఈ విధంగా చేయడం బాగా లేదు. ఏదయినా నోటీస్ ఇచ్చి అడ్మిట్ అయితే అది పోస్ట్‌చేయండి. తరువాత డిస్కస్ చేద్దాము.

( అంతరాయం )

కరువు గురించి వద్దా, కరువు గురించి వద్దా, వారి ప్రభుత్వ హయాంలో, మా ప్రభుత్వ హయాంలో ఏమయ్యిందో చెబుతాము.

(Interruptions)

MADAM SPEAKER: You please come in another form, so that I will allow you to discuss.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః మంత్రిగారిని మాట్లాడడానికి అలౌ చేశారు. ఓడిపోయిన యంయల్ఏలతో రెవ్యూ చేస్తే రేపు మాకు అసెంబ్లీలో అదే కలెక్టర్‌తో.....

( అంతరాయం )

మేడమ్ స్పీకర్‌ః మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, డిస్‌కస్ చేసుకోవచ్చు. నేను తప్పకుండా అలా చేస్తాను. సీజనల్ కండీషన్స్‌మీద డిస్‌కస్ చేయాలి. ఇంకో ఫార్మ్‌లో రండి. నేను అలా చేస్తాను. అప్పుడు థరోగా డిస్‌కస్ చేయండి. మీరు రిప్లయి కూడా పొందుతారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః నెల్లూరు జిల్లా మంత్రి అధికార దుర్వినియోగం బయట పడాలి....

మేడమ్ స్పీకర్‌ః మీరు వేరే ఫార్మ్‌లో రండి...

( అంతరాయం )

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః మంత్రిగారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. మాకూ అవకాశం ఇవ్వండి. మాకు అవకాశం ఇస్తే మాట్లాడతాము. మేము యంయల్‌ఏలం కాదా? మా ప్రాంతంలో కరువు పనులు చేయకూడదా? ఏమి అన్యాయం.....తమరే చెప్పండి. మీ భవనాలను వారు యథేచ్ఛగా వాడుకుంటున్నారు. .....
మా వాళ్లను కూడా అసెంబ్లీకి తీసుకువస్తాము.

మేడమ్ స్పీకర్‌ః మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, డిస్‌కస్ చేసుకోవచ్చు. నేను తప్పకుండా అలా చేస్తాను.

( అంతరాయం )

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః కలెక్టర్‌ని మీ ఛాంబర్స్‌కి పిలిపించండి.....

( అంతరాయం )

MADAM SPEAKER: I will allow you to speak, if you can come in another form. I don't want to argue with you.

( అంతరాయం )

( కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ డి. నాగేందర్ పోడియం వద్దకు వచ్చి మాట్లాడసాగారు )

స్టేట్‌మెంట్ అవ్వదు. ఇంకో ఫార్మ్‌లో రండి. అలా చేస్తాను. స్టేట్‌మెంట్ కుదరదు. ఇంకొక ఫార్మ్‌లో రండి, అలా చేస్తాను. కరువు మీద చర్చించాలి. కాబట్టి ఇంకొక ఫార్మ్‌లో రండి. స్టేట్‌మెంట్ ఈ రోజు ఇచ్చే ప్రసక్తి లేదు. నేను అలా చేయను. కావాలంటే రేపు చర్చించుకోవచ్చు. కరువు మీద డిస్‌కషన్ పెట్టుకుని స్టేట్‌మెంట్ అంటే ఎలా వస్తుంది. కరువు గురించి మాట్లాడండి. మీరు ఇంకొక ఫార్మ్‌లో వస్తే అలా చేస్తాను. మాట్లాడండి. నాగేందర్‌గారూ నేను మీతోఆర్గ్యూ చేయను. స్టేట్‌మెంట్ కుదరదు. ఇంకొక ఫార్మ్‌లో రండి. రేపు అలా చేస్తాను.

( అంతరాయం )

I will allow you to speak, if you can come in another form. I don't want to argue with you.

( అంతరాయం )

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః  అధికార పార్టీ నుండి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని చెప్పండి....  వారిని డిస్మిస్ చేయాలి.

(  నిలబడిన గౌరవ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులందరూ అవినీతిని కాపాడే చంద్రబాబు నాయుడును బర్తరఫ్ చేయాలని , కలెక్టర్ పక్షపాత వైఖరి నశించాలని నినాదాలు చేయసాగారు  )

ఉ.9.00

(అంతరాయం )

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, నెల్లూరు జిల్లా కలక్టర్‌ని సభకి పిలిపించండి.  శాసనసభ ప్రెమిసెస్‌లో తెలుగుదేశం కార్యకర్తలతో ఆయన చర్చిస్తారా?  కలక్టర్ గెస్ట్ హౌజ్‌లో ఉన్నారు.  పిలిపించండి.  ఆయన అక్కడ లేకపోతే, మంత్రి చంద్రమోహన్ రెడ్డి గారి ఇంట్లో ఉన్నారా?

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :-  అధ్యక్షా, అధికార దుర్వినియోగం చేసిన మంత్రి గార్ని బర్తరఫ్ చేస్తారా లేదా?  గౌరవ ముఖ్యమంత్రి గార్ని అడగండి.

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి :-  ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా?  అధికార దుర్వినియోగం ఎట్లా జరుగుతోందో చూడండి.  జిల్లా కలక్టర్‌ని సభకి పిలిపించండి.  మీరు సమన్ చేయండి.

శ్రీ డి. నాగేందర్ :-  కలక్టర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలి.  అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి.  శాసనసభ సభ్యుల హక్కులను రక్షించాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :-  స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మేడమ్ స్పీకర్ :-  స్టేట్‌మెంట్‌పై ఏమౌతుంది.  వినండి.  You come in another form I will allow.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి :-  కరువు మా జిల్లాలో ఉంది.  మాకు అన్యాయం జరుగుతోంది.  మీరు మా రెస్క్యూకి రాకపోతే ఎట్లా?  నిన్న చర్చ జరిగిన గంటకే వారు శాసనసభా భవనంలో  ఇంత అధికార దుర్వినియోగానికి పాల్పడితే ఎట్లా ? మీరు మా రక్షణకు రాకపోతే ఎట్లా?

మేడమ్ స్పీకర్ :- కరువుపై చర్చ ఉంది.  మీరు వేరే ఫామ్‌లో వస్తే నేను అలా చేస్తాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, కరువుపై చర్చించాలని మేము శని, ఆది వారాల్లో నెల్లూరు జిల్లా కలక్టర్‌తో మాట్లాడతామంటే ఆయన మాతో చర్చించలేదు. ఇక్కడకు వచ్చిన జిల్లా కలక్టర్ ఓడిపోయిన తెలుగుదేశం నాయకులతో చర్చించడం జరిగింది. నెల్లూరు జిల్లాలో కరువు వుంటే హైదరాబాద్‌లో శాసనసభ భవనంలో ఓడిపోయిన తెలుగుదేశం కార్యకర్తలతో చర్చిస్తున్నారు. ఇదేనా శాసనసభ్యులకు ఇచ్చే గౌరవం. శాసనసభ్యులను, సభను గౌరవించకపోతే ఎట్లా ?

మేడమ్ స్పీకర్ :- డిస్కషన్‌కి వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. నేను అలౌ చేస్తాను. కరువు పై చర్చ జరగాల్సి ఉంది. మీ మీ సీట్లలో దయచేసి కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, సమస్య అల్లా ఇక్కడ, ఈ శాసనసభలో నిన్న సాయంత్రం మంత్రి గారు హామీ ఇచ్చిన కేవలం గంటలోపలే ఈ శాసనసభ ప్రెమిసెస్‌లో, మీ ఆధీనంలో ఉన్న ప్రెమిసెస్‌లో రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది. అధికార దుర్వినియోగం జరిగింది. మేము చాలా గట్టిగా అడుగుతున్నాము. అధికార దుర్వినియోగం, రాజ్యాంగ ఉల్లంఘన చేసిన మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గార్ని డిస్మిస్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఒకవేళ అతన్ని డిస్మిస్ చేయడానికి ఏమైనా ఇబ్బంది ఉంటే, చిన్న ఆల్టర్‌నేటివ్ సజషన్ ఇస్తాను. మా ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వంద మంది శాసనసభ్యులను బయటకు పంపించివేయండి. సస్పెండో, డిస్మిసో మమ్మల్ని చేయండి. శాసనసభలో మాకు కేటాయించిన సీట్లలో మా అసెంబ్లీ సెగ్‌మెంట్స్‌లో మా పై ఓడిపోయిన తెలుగుదేశం వారిని తీసుకు వచ్చి ఇక్కడ కూర్చో పెట్టండి. సభని జరుపుకోండి. చాలా సుఖంగా ఉంటుంది.

ఉ.9.10

ప్రజాస్వామ్యం అన్ని రకాలుగా ప్రణతులందుకుంటోంది. అది పరిరక్షించబడలేదు. ఇది చాలా అన్యాయం . మేము ప్రివిలేజ్ మోషన్ ఇస్తాము. ఇవ్వమని కాదు. ఆ ఆలోచన మాకు లేదని కాదు. మేము ప్రివిలేజ్‌మోషన్ ఇస్తాము. కాని ఇంత అన్యాయం, ఇంత బహిరంగంగా జరుగుతూ వుంటే, అదీ రాజ్యాంగ ఉల్లంఘన అసెంబ్లీ ప్రిమిసెస్‌లో జరుగుతూ వుంటే కేవలం మంత్రి గారు హామీ ఇచ్చిన గంటలోపే ఇంత అన్యాయమైన పరిస్థితి జరిగితే , రూలింగ్ ఆన్ డెమోక్రసీ, ప్రజాస్వామ్యాన్ని ఈ విధంగా నడిపే కార్యక్రమం ఇదా? అందుకే మేము అడుగుతున్నాం . ఆల్టర్నేట్‌గా ఏదో ఒకటి చేయండి. లేదా ఏమి చేస్తారో కూడా చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట)ః- అధ్యక్షా, ఈ హౌస్‌లో అనేక సార్లు మనం ప్రశ్నలు అడగడం , వారు జవాబులు చెప్పడం జరుగుంతుంది. కానీ చాలాసార్లు మనం అడిగిన దానికి కన్వీనియంట్‌గా వారు జవాబులు చెప్పకపోవచ్చు. లేదా మనకు తృప్తి కలుగక పోవచ్చు, అలాంటి సందర్భాలలో మనం ఆల్టర్నేట్‌గా ప్రొటెస్ట్ చేయడం లేదా, వాకౌట్ చేయడం వంటివి చేస్తున్నాము. ఆ విధంగా ఏదైనా నిర్ణయం తీసుకుని , సభాసమయాన్ని వృధా చేయకుండా డ్రౌట్ గురించి చర్చ చేయాలని కోరుతున్నాను. ఈ డ్రౌట్ గురించి ఫస్ట్ డే నుంచే డిస్కస్ చేయాలని అనుకున్నాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము, దానిని త్వరగా టేకప్ చేయాలనుకున్నాము. వాస్తవంగా నిన్న దానిని డిస్కస్ చేయాలను కున్నాము. అయినప్పటికీ నిన్న చర్చించే వీలు కాలేదు. సభను వాయిదా వేయడం జరిగింది. కాబట్టి ఈ రోజు అయినా మనం డ్రౌట్ గురించి చర్చించాలి. ప్రజలందరూ ఈ విషయమై ఎదురు చూస్తున్నారు. మంచినీరు లేక, పశువులకు గడ్డి లేక రాష్ట్ర ప్రజలు ఇబ్బందులలో వున్నారు. కాబట్టి మనం రెయిజ్ చేసిన విషయాలకు అనేక సందర్భాలలో మనం సాటిస్‌ఫై కాలేక పోతే ఆల్టర్నేట్‌గా పోతున్నాము. కాబట్టి ఆ విధంగా పోయి, మిగతా వాటిని కొనసాగించాలని నా అభిప్రాయం .

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్):- అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌లోకి పోను. ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. మినిష్టరు గారు నిన్న వారు చెప్పింది. ప్రజలందరిని, ప్రజాప్రతినిధులను విశ్వాసం లోకి తీసుకుని బడ్జెట్ అలాట్‌మెంట్ కావాలి అన్నారు. నేను అంటున్నాను కరువు విపరీతంగా వుంది. ప్రజా ప్రతినిధులను విశ్వాసం లోకి తీసుకొనడానికి మీకు ఏమి ఇబ్బంది? కాబట్టి ఫైనాన్స్ నినిష్టరు గారు చాలా విషయాలు చెప్పారు నేను వాటిలోకి పోను. మరి వారు ఈ విధంగా దొడ్డి దారిన వడ్డన జరపడం న్యాయమా? దానిని గురించి చెప్పాలి.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులందరు చెప్పింది విన్నాను. మంత్రి గారు నిన్న వాగ్దానం చేశారని వారన్నారు. వారు ఏమి ప్రామిస్ చేశారు? నిన్న నేను దీని మీద రిప్లై చెప్పాను.

(అంతరాయం)

Yes, I am answering. Let us not go into the history. History has got so many histories. నేను ఏమి సమాధానం చెప్పాను. అఫిషియల్స్ మీటింగ్స్ జరిగితే తప్పకుండా ఎమ్ఎల్ఏలను కాన్ఫిడెన్స్‌లోనికి తీసుకోవడం జరుగుతుందని చెప్పాను. దానికి నిన్న ఇక్కడ జరిగిన దానికి సంబంధం ఏమిటి? గవర్నమెంట్ లో వున్న వారు మంత్రి గారు. He has got every right to convene the Collector of the district. What is wrong in it? డ్రౌట్ మీద డిస్కషన్ చేయడానికి కలెక్టరు గారిని, మంత్రి గారు పిలిపించడం జరిగింది. ఇన్ చార్జ్ మినిష్టరును కలవడానికి కలెక్టర్ రావడం జరిగింది. I do not find anything wrong. ఫొటో గ్రాఫర్స్‌ను తీసుకు వెళ్లి ఆ కలెక్టరు మంత్రి గారితో మాట్లాడుతున్నపుడు , డిస్కషన్ చేస్తున్నపుడు ఫొటోలు తీసి రాజకీయం చేయడం తప్ప . వారు మాట్లాడటంలో తప్పేముంది? జిల్లా కలెక్టరును , మంత్రి గారు పిలిపించడానికి హక్కు వుంది. గవర్నమెంట్ యాక్టివిటీస్‌ను రివ్యూ చేయడానికి హక్కు వుంది. ఇండివిడ్యువల్‌గా కూడా రివ్యూ చేయడానికి హక్కు వుంది. డిడిఆర్‌సిలో,జిల్లాపరిషత్‌లలో రివ్యూ చేయడానికి మంత్రి గారికి హక్కు వుంది. అందుచేత జిల్లా కలెక్టరు గారిని మంత్రి గారు పిలిపించారు. వారు మంత్రి గారితో మాట్లాడటానికి రావడం జరిగింది. అందులో తప్పేమిటని నేను అడుగుతున్నాను. Minister in the Government has a right to convene the Collector. The Collector has met the Minister and explained the situation. There is nothing wrong. Where is the infringement of the provisions of the Constitution? I fail to understand.

రాజ్యాంగ ఉల్లంఘ న అన్నారు. దీనిలో రాజ్యాంగ ఉల్లంఘన ఏముంది? కలెక్టరు వచ్చి మంత్రి గారితో మాట్లాడటం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందా? అదీ ప్రభుత్వానికి సంబంధించిన విషయం . కరువు తీవ్రంగా వుంది. ఆ సందర్భంలో మంత్రి గారు దానిని గురించి డిస్కషన్ చేయడానికి గాను కలెక్టరును పిలిస్తే, వారు వచ్చి మాట్లాడితే అది రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందా? ఇంత కంటే రాజ్యాంగ ఉల్లంఘనలను మనం చూశాము. ఎమర్జెన్సీలు పెట్టారు, ప్రెసిడెంట్ రూల్స్ పెట్టారు. అటువంటి పెద్ద పెద్ద రాజ్యాంగ ఉల్లంఘనలు జరిగిన సందర్భాలనే మనం చూశాము. కోర్టు తీర్పులు వచ్చాయి. ఇప్పుడు ఒక మంత్రి గారిని, ఒక కలెక్టరు కలిస్తే, అదీ ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను తెలుసుకునే నిమిత్తం ఆయన పిలవడం, ఇతను రావడం జరిగితే అది రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందా? అధికార దుర్వినియోగం అంటున్నారు. మంత్రి గారు డ్రౌట్‌కు సంబంధించిన పనులు ఎలా జరుగుతున్నాయి అని అడిగితే , వాటికి సంబంధించి బ్రీఫ్ చేయడానికి కలెక్టర్‌ను పిలిచి మాట్లాడితే దానిని తప్పు పట్టడం అన్నది , వారు రాజకీయం తప్ప మరొకటి కాదు.

( అంతరాయం )

డెమొక్రసీ గురించి మీరు చెప్పనక్కర లేదు. డెమొక్రసీకి ఎంత విలువ వున్నదో, డెమొక్రసీ విలువలు, ప్రజాస్వామ్యం విలువల గురించి మాకు తెలుసు. ప్రజాస్వామ్యం ఏమిటి, దానిని ఏ విధంగా నడపాలో టిడిపి పార్టీకి, టిడిపి ప్రభుత్వానికి బాగా తెలుసు. మీరు ఎమ్ఎల్ఏలు పార్టీ అధ్యక్షులను, ఎమ్ఎల్ఏలను కలవ కూడదు అంటారు. ముఖ్యమంత్రిని ఎమ్ఎల్ఏలు కలవ కూడదు అంటారు. ఈ రోజు కలెక్టర్ మంత్రి గారిని కలవ కూడదు అంటున్నారు. అసలు ఈ విధంగా అయితే ప్రభుత్వం ఏ విధంగా రన్ చేయగలుగుతారు? ఎవరూ ఎవరినీ కలవ కూడదు, మంచి ఏదీ జరగ కూడదు. మంచి జరగకపోతే లాభాలు కలుగుతాయనేలా వారు మాట్లాడటం మందిచి కాదు. It is not a big issue. We have got a big issue before us. Drought has to be discussed. ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. డ్రౌట్ గురించి డిస్కస్ చేయాలి . నర్సింహయ్య గారు మాట్లాడారు. వారిని కూడా కాన్ఫిడెన్స్ లోకి తీసుకోమన్నారు. మీరందరు ఇచ్చిన సూచనలను తప్పకుండా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటాము. వీలైనంత వరకు ప్రభుత్వం వాటిని అమలు పరుస్తుంది. డ్రౌట్ మీద డిస్కషను కాకుండా ఈ విధంగా వారు కలెక్టరు మంత్రి గారిని కలిసారంటూ రాద్ధాంతం చేయవలసిన అవసరం లేదని , ఇది మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాను. Let us go for the Debate on drought.

SRI ASADUDDIN OWAISI(Charminar): I hope, the Hon'ble Minister has not read the directions given by the Hon'ble Speaker when the Assembly Session has started. The Hon'ble Speaker had very categorically stated in the first letter addressed to all the MLAs that non-MLAs should not hold Press Conferences in the Assembly. They should not come basically.

MADAM SPEAKER: Will this happen?

SRI ASADUDDIN OWAISI: This sort of practices should be curbed immediately. I request the Hon'ble Speaker to give a direction in this regard. This is not a healthy practice in our Parliamentary Democracy. Why is it that the Collector has been summoned? When the Collector has been summoned from 400 Kms., what prevented them from informing the Congress MLAs. Why the MLAs belonging to the Congress Party have not been informed. We would like to know as to what kind of politics they are practising. The Minister for Legislative Affairs should be reprimanded for the same. Are we not for Democracy? We are also for Democracy. It is hightime that the Minister for Legislative Affairs understands his responsibility.

SRI Y.RAMAKRISHNUDU: The Minister did not held Press Conference. However, the Minister has a right to hold Press Conference in the premises since he is a Member of the House. Collector has been summoned by the Minister to Hyderabad.

SRI ASADUDDIN OWAISI: They could have called the Members belonging to Congress Party.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి (కమలాపురం):- స్పీకర్ గారూ, మంత్రి గారు చెప్పిన సమాధానంలో కలెక్టరును పిలవడం, మంత్రులు , కలెక్టరు, శాసన సభ్యులు కూర్చుని కరువు గురించి చర్చలు చేయడం గురించి మాకు ఎవరికీ అభ్యంతరం లేదు. ఇక్కడ ఇమిడేది కేవలం ప్రజాస్వామ్య సంప్రదాయాల గురించి ప్రతి శాసన సభ్యుడు ఆందోళన చెందుతున్నారు. నిధులు ఇచ్చేది ప్రభుత్వానివి. అంటే ప్రజల నిధులు. నిన్నగాక మొన్న పేపర్లలో చూశాము. ఎక్కడైనా గానీ శాసన సభ్యులకు 10 పనులు ఇన్షియేట్ చేసే మీరు దానిని మంజూరు చేస్తారని అన్నారు.

ఉ.9.20

రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తావుంది. పార్టీ పరంగా ఉపయోగించడం అనేది బేసిక్ ప్రశ్న ఇక్కడ, అందరూ ఆందోళన చెందుతున్నది, మంత్రి ఎవరైనా కాని కరువు గురించి చర్చించుకున్నప్పుడు ఆ జిల్లా శాసన సభ్యులను పిలిపించండి కాని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీలు ఈ రాజ్యాంగయేతర శక్తులు............

మేడమ్ స్పీకర్: మైసూరారెడ్డిగారు మళ్లీ సబ్జెక్టులోకి పోతున్నారు, డ్రౌటు మీద చర్చ గురించి ఏమి చేద్దామండీ, క్వొశ్చన్ అవర్ ఏమి చేద్దామండి.

డా.ఎం .వి. మైసూరాడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడిన దానికే మాట్లాడుతున్నాను. మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. కమలాపురంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీ షాదీఖానా గురించి ఉత్తరం రాస్తే కడప జిల్లా కలెక్టరు గారు అధికారంగా చేసినారు. ఇది ఎంత సమంజసం, మీ కళ్ల ఎదుటే, మీరు ప్రజాస్వామ్య సంప్రదాయాలు కాపాడాలి. మీ ఎదుటే ప్రజాస్వామ్య సాంప్రదాయాలు హరించికుపోతావుంటే దానిని రక్షించమని ప్రాధేయపడి అడుగుతున్నాను. మీరు మా రక్షణకు రాకుండా మా రెస్క్యూకు రాకపోతే ఏలా? మేము కూడా ప్రజాస్వామ్యబద్దంగా శాసన సభకు ఎన్నికైన శాసనసభ్యులం . ప్రభుత్వం చేసే పనులలో, అభివృద్ది కార్యక్రమాల్లో మాకు భాగస్వామ్యం వుంది. మేము అందరం కూడా బడ్జెట్ పాస్ చేస్తున్నాము. నిధులు సక్రమంగా ఖర్చు పెట్టాల్సిన అవసరం వుంది. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులన్నీ ప్రపంచబ్యాంక్, నాబార్డు సంబంధంచినవే ఏ బడ్జెటులో చూసినా. ముఖ్యమంత్రి కార్యాలయంలో పెట్టుకొని తెలుగుదేశం ఇన్‌చార్జీలకు ఇచ్చివేస్తుంటే మాకు అన్యాయం జరుగుతుంది. ప్రజాస్వామ్యబద్దంగా ఉన్న సాంప్రదాయాలు ఖూనీ అయిపోతున్నాయి. మీరు రూలింగ్ ఇవ్వండి. మంత్రిగారు చెప్పేది ఏమివుంది. కావాలంటే లెటరు పంపిస్తాను. Please note that this is not your private money. There is a recorded evidence that you are misusing the public money.

మేడమ్ స్పీకర్: నేను ఏమి రూలింగ్ ఇస్తాను, లెటరు పంపించండి.

శ్రీ వై. రామకృష్ణుడు:అధ్యక్షా, ఎవ్వరిని కించపర్చే విధం కాదు. ప్రజాస్వామ్యంలో ఎవ్వరికి ఏ అధికారం వుందో ఆ అధికారం ప్రకారం నడుస్తున్నాము. ప్రజాస్వామ్య కాన్‌సెప్ట్సులో చూసినట్లయితే Administrative machinery is accountable to the Government. Our Government is accountable to the House. క్యాబినెట్‌కి కలక్టివ్ రెస్పాన్సుబిలిటీ వుంది. అడ్మినిస్ట్రేటివ్ మిషనరీ ఏ విధంగా అయితే కలెక్టివ్ రెస్పాన్సుబిలిటీ టు ద క్యాబినెట్ వుందో the Government is accountable to the House and through the House to the people. మీరు చెప్పండి ఏమి యాక్టివిటీ చేస్తున్నామో క్లియర్‌గా చెప్పగలము. That is our right. They cannot deny our right. We have got right to call the Heads of Departments, Secretaries and Collectors and review the day to day administration. గవర్నమెంటుకు తెలుసుకొనేటటువంటి హక్కు వుంది. కలెక్టరు పిలిపిస్తాము, సెక్రటరీని పిలిపిస్తాము, హెచ్ఒడిని పిలిపిస్తాము. They cannot deny this right. This is Democracy.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: Then what about our rights?

SRI D.NAGENDER: They cannot misuse like this.

MADAM SPEAKER: You come in another form. I will give you the opportunity.

(INTERRUPTIONS)

SRI ASADUDDIN OWAISI: What about our rights? The Chair should come to our rescue.

SRI D.NAGENDER: What about the Rules and what about the protocol? We are also elected Representatives. What about our rights?

మేడమ్ స్పీకర్: నేను ఎలౌ చేస్తాను ఇంకొక ఫార్మ్‌లోరండి, డ్రౌట్ పైన డిస్కస్ చేయండి. మీ అభిప్రాయలు చెప్పండి. మీరు నోటీస్ ఇవ్వండి, నేను ఎలౌ చేస్తాను.

(అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మంత్రిగారు వారి హక్కు అని చెప్పారు. Is it not our right? ప్రభుత్వానికి వచ్చారు, మెజారిటీ అసెంబ్లీ సీట్లను సాధించారు, ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నమేరకు వారికి రైట్సు ఉన్నాయి, మేము ఏ మాత్రం లేదని అనడం లేదు. At the same time, we are also entitled for some rights. మాకు కొన్ని హక్కులు ఉన్నాయి, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీగా మేము ఉంటున్నాము. వారికి భారతీయ జనతాపార్టీకి కలసి 49 శాతం ఓట్లు వస్తే కాంగ్రెస్ పార్టీ మటుకే 44 శాత ఓట్లు వచ్చాయి. It is not that just because they got 2% extra votes, they can do anything and get away with that. It is just not correct. మైసూరారెడ్డిగారు చాలా స్పెసిఫిక్‌గా తెలుగుదేశం పార్టీ సోకాల్డు ఇన్‌చార్జ్స్, వాళ్ల అసెంబ్లీ సెగ్మెంట్సులో తెలుగుదేశం పార్టీకి సంబంధంచిన ఇన్‌చార్జీలను వందమందిని పెట్టుకోమనండి, మాకు అభ్యంతరం లేదు. But how can the so called Incharge act like an extra Constitutional Authority? Is he not violating the directions given by you?

(అంతరాయం)

తాను జిల్లా కలెక్టర్‌నో లేకపోతే వక్ఫ్‌బోర్డుకు ఫలాంది శాంక్షన్ చేయమని ఒక ఉత్తరం రాస్తే ఆ ఉత్తరం పైనే శాంక్షన్ అయిపోతాయి అండీ. ఒక ఎంఎల్ఏ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ గురించి 20 వేల రూపాయలు శాంక్షన్ చేయమంటే శాంక్షన్ చేయరు, ఇది ఎక్కడ న్యాయం అని అడుగుతున్నాను. ప్రతి విషయంలోను ఎక్స్‌ట్రా కానిస్ట్యూషనల్ మెదడ్. నేను అయితే చూడలేదు నిన్న హోం మంత్రిగారు టి.వి.లో చెప్పారు అట. కలెక్టరు మంత్రిదగ్గరకు రావడం తప్పు ఏమి కాదు. కలెక్టర్లను మంత్రి పిలిపించవచ్చు. ఇంతకుముందు రామకృష్ణుడుగారు కలెక్టరు వచ్చారు అన్నారు, తరువాత మళ్లీ పిలిపించామని అన్నారు. కలెక్టరు అయినా రావచ్చు, కలెక్టరును పిలిపించవచ్చు మంత్రిగారు మాకు అభ్యంతరం లేదు. ఆ మీటింగ్‌లో జిల్లాకు సంబంధించిన పార్టీలకు అతీతంగా ఎంఎల్‌లను పిలిపించ వుంటే సమస్యే లేదు. అది కూడా కరువు గురించి మాట్లాడి వుంటే సమస్యే లేదు. కాని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎంఎల్ఏలు ప్లస్ కాంగ్రెస్ శాసన సభ్యులపైన ఓడిపోయిన తెలుగుదేశం పార్టీ అభ్యర్దులను పిలిపించడమే ఇక్కడ సమస్య.

("షేమ్, షేమ్" అని కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి )

అది అసెంబ్లీ ప్రెమిసెస్‌లో కలెక్టరుగారు వచ్చారు, ప్రెస్ కాన్ఫరెన్సులో మాట్లాడతారు.

మేడమ్ స్పీకర్: నేను డిస్ఎలౌ చేసిన తరువాత మీరు మాట్లాడుతారు అంటే, ఎట్లా ఈ మాదిరి అయితే?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మరొక విషయం కూడా కలెక్టర్సు కూడా పచ్చ చొక్కాలు తొడిగే కార్యక్రమాలు చేస్తున్నారు. మీరు కూడా మంత్రిగారు ఎమర్జన్సీ గురించి మాట్లాడితే ఏమి అనరు. సెక్రటేరియట్‌లో కూడా ఇదే పరిస్థితి.
ఉ.9.30

అధ్యక్షా, మంత్రులు ఎమర్జెన్సీగురించి మాట్లాడితే మీరేమీ అనరు, ఆయన ఏమి మాట్లాడినా అభ్యంతరం లేదు. వారు మాట్లాడినదానికి మేము జవాబు చెబితే, తెలుగుదేశంపార్టీకి సంబంధించిన ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ అథారిటీస్ అయిన ఓడిపోయిన అభ్యర్థులగురించి మాట్లాడితే, అది మీకు కూడా అబ్జక్షన్ అయితే ఎట్లా? జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కూడా మీటింగ్‌లో లేరా అని అడుగుతున్నాను. అది న్యాయమా అని అడుగుతున్నాను అధ్యక్షా. ఈరోజు కరువుపైన చర్చ ఉన్నది. క్వశ్చన్ అవర్ తరువాత 10.00 గంటలనుండి కరువుపై చర్చించుకోవలసిన అవసరం ఉన్నది. కరువు చాలా తీవ్రంగా ఉన్నది. కరువు సమస్య నిన్ననే చర్చించవలసి ఉంటే, అంతకంటే ముందుగానే చర్చించవలసి ఉంటే గవర్నర్స్ అడ్రస్‌వల్ల, జనరల్ బడ్జెట్ పెట్టటంవల్ల చర్చించలేకపోయాము. నిన్ననే చర్చించుకోవలసి ఉంటే జనరల్ బడ్జెట్‌కు రిప్లై ఉండటంవలన చర్చించుకోలేకపోయాము. దానికి కారణం అంతకుముందు రోజు తెలుగుదేశంపార్టీ చేసిన అసెంబ్లీ కాల దుర్వినియోగం తప్ప మరొకటి కాదు. I am not going into details right now. దీనికి ఒక వే అవుట్ నేను సజెస్ట్ చేస్తున్నాను. కనీసం రేపు క్వశ్చన్ అవర్ అవుతూనే దీనిపై ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. ఈరోజు కరువుపై చర్చ చేసుకుందాం. రేపు స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. At least, tomorrow we will take up this discussion.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారూ, డ్రౌట్‌పైన నిన్ననే డిస్కషన్ టేకప్ చేయాలని అనుకున్నాము. ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడటం జరిగింది. మినిస్టర్ ఫర్ ఫైనాన్స్ రిప్లై అయిన తరువాత డిస్కషన్‌కు ఎలౌ చేద్దాం, కనీసం ఒకరిద్దరినైనా ఎలౌ చేసి మరుసటిరోజు కంటిన్యూ చేద్దామని చెప్పాను. మీ డెప్యూటీ లీడర్ దివాకరరెడ్డిగారు కూడా వచ్చారు. వారు రేపు టేకప్ చేద్దామని అన్నారు. మీరు కాకపోతే ఇంద్రసేనారెడ్డిగారి పార్టీ లేక అదర్ పార్టీస్‌కు అవకాశం ఇద్దామని, మీరు రేపు కంటిన్యూ చేయవచ్చని చెప్పాను. దానికి మీరు ఒప్పుకోక రేపే డిస్కస్ చేద్దామని అన్నారు. ఆ ప్రకారమే ఫైనాన్స్ మినిస్టర్‌గారి రిప్లై అయిన తరువాత హౌస్‌ను ఎడ్‌జర్న్ చేయటం జరిగింది. ఇక ఈ ఇష్యూపైన చూసినట్లయితే ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌ను నేను డిస్‌ఎలౌ చేయటం జరిగింది. ఇంకొక ఫామ్‌లో వస్తే ఎలౌ చేస్తానని, ఈరోజు డ్రౌట్‌పైన డిస్కస్‌చేయమని సభ్యులకు చెప్పాను. నేను డిస్‌ఎలౌ చేసిన తరువాత మీరు, వారు మాట్లాడారు. మరలా మీరు మాట్లాడారు, వారు చెప్పేది చెబుతారు. దీనిపై డిస్కషన్ జరిగింది కాబట్టి, మంత్రిగారు చెప్పిన తరువాత అయినా డ్రౌట్‌పైన డిస్కషన్ చేయండి.

శ్రీ డి. నాగేందర్: రూలింగ్ ఇవ్వండి మేడమ్. మా రెస్క్యూకు ఎవరు వస్తారు? Are they maintaining Protocol?

మేడమ్ స్పీకర్: దేనికి రూలింగ్ ఇవ్వమంటారు? What more you want? Minister for Legislative Affairs, do you want to give a statement?

SRI Y. RAMAKRISHNUDU: I have already said as to what I wanted to say. There is no need to give any Statement. If the Hon'ble Speaker posts it in any form, we are ready to answer. I think that there is no need to post it. because I have already reacted to the matter that has been raised. There is no need to go into further details. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ స్పీకర్‌గారిని ఉద్దేశించి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనటం మంచి పద్ధతి కాదు. ఆ పదం విత్‌డ్రా చేసుకుంటే మంచిది.

SRI D. NAGENDER: Don't try to deviate from the subject.

SRI Y. RAMAKRISHNUDU: M.L.A.s have rights, but they do have rights in a different way. Definitely under the Constitution, they have got rights. But they cannot be treated on par with the

Government machinery. They cannot be treated on par with Ministers because Ministers will have a different role. Ministers have got the right to convene the officials and discuss the day today administration. For that they should not have any objection. ఇక్కడ డ్రౌట్‌పైన డిస్కస్ చేస్తున్నాము. We are accountable to the House That is the right of the Hon'ble Members. We have to explain as to the steps we are taking. We will explain to the House and will react on the drought. We will definitely follow if there are good suggestions అనేది కూడా గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. 'So called TDP incharges' అని వారన్నారు. They are not 'so called TDP Incharges'. They are 'TDP Incharges' . We have put Incharges in the Constituencies to look after the Party affairs.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మీరే శెలవిచ్చారు. నిన్న బడ్జెట్ రిప్లై తరువాత ఒకరిద్దరు మాట్లాడి తరువాత రోజు కంటిన్యూ చేయమని మీరు సజెస్ట్ చేస్తే మా డెప్యూటి లీడర్ దివాకరరెడ్డిగారు నిన్న వద్దని, ఈరోజు డిస్కస్ చేద్దామని అన్నారని మీరు అన్నారు. సాయంత్రం 5, 6 గంటలకు డిస్కషన్ మొదలుపెడితే ఏమేరకు సీరియస్‌నెస్ ఉంటుందో మీరే చెప్పండి. ఆ డిస్కషన్ నీరుకారిపోతుంది. సీరియస్‌నెస్ ఉంటుందని కనుక మీరు భావించినట్లయితే మొన్న రాత్రి 9.00 గంటలకు మీ మంత్రిగారు బడ్జెట్‌పై రిప్లై ఎందుకు ఇవ్వలేదు? కరువుపై చాలా సీరియస్‌గా డిస్కస్ చేయాలి కాబట్టే ఈరోజు డిస్కస్‌చేద్దామని చెప్పటం జరిగింది. నిన్న సాయంత్రం 6 గంటలకు మొదలుపెట్టి ఉన్నట్లయితే సభ్యులుగాని, ప్రెస్‌గాని, మీరుగాని అలసిపోయి ఉంటారు కాబట్టి సబ్జక్ట్‌పై సీరియస్‌నెస్ ఉండదనే ఉద్దేశ్యంతోనే ఈరోజు ఉదయం డిస్కస్ చేద్దామని అన్నాము తప్ప మరొకటి కాదు. కరువుపై వారికంటే, ఏ ఒక్కరికంటే తక్కువ సీరియస్‌నెస్ మాకు లేదు. కరువు చాలా ఇంపార్టెంట్ కాబట్టే ఈరోజు ఉదయం తీసుకోమని చెప్పాము. 10.00 గంటల తరువాత కరువుపై చర్చ మొదలుకావాలి. మీరు రూలింగ్ ఇవ్వండి. ఇది కూడా చాలా ఇంపార్టెంట్ కాబట్టి గవర్నమెంట్‌ను రేపు స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఆ స్టేట్‌మెంట్‌పై రేపే చర్చిద్దాము. ఈరోజు క్వశ్చన్ అవర్ తరువాత కరువుపై చర్చ కొనసాగిద్దాము.

శ్రీ వై. రామకృష్ణుడు: స్టేట్‌మెంట్ ఇవ్వవలసిన సారం ఏమీ ఇందులో లేదు. రెగ్యులర్ అడ్మినిస్ట్రేషన్ జరుగుతోంది. దాని జోలికి పోవలసిన అవసరం లేదు. రాజశేఖరరెడ్డిగారు ఒకటి మాట్లాడారు, డ్రౌట్ చాలా ఇంపార్టెంట్ అని మాట్లాడారు. Let us straightaway discuss the prevailing drought situation from this minute. Are they prepared? ఇప్పటికి గంట అయిదు నిమిషాలు వేస్ట్ అయినది. గంట అయిదు నిమిషాల సేపు ఈ ఇస్యూ రెయిజ్ చేశారు. Let us start discussion on drought. from now onwards. Are they prepared for it?

SRI. J.C. DIWAKARA REDDY(Thadipathri): You give the reply tomorrow.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నిన్న కూడా చెప్పారు. మిగిలిన సభ్యులు ప్రిపేర్డ్‌గా లేకపోతే మా సభ్యులు మాట్లాడతారని చెప్పాము. కాని వారు దానికి ఒప్పుకోకుండా మేమే ముందు మాట్లాడాలి అనే పద్ధతిలో ఈ రోజే చర్చించాలన్నారు. దానికి మీరు యాక్సెప్ట్ చేశారు. క్వశ్చన్ అవర్‌ను రేపటికి పోస్ట్‌పోన్ చేసి డ్రౌట్‌పైన డిస్కషన్ ఇమ్మీడియెట్‌గా టేకప్ చేయాలనేది నా అభిప్రాయం. బయట ప్రజలు చాలా వెయిట్ చేస్తున్నారు. చర్చ ఏరకంగా జరుగుతుంది, ప్రభుత్వం ఏరకంగా స్పందిస్తుంది అనే ఆలోచన చేస్తున్నారు కాబట్టి ఇప్పటికైనా సమయం వృధా చేయకుండా డ్రౌట్ మీద చర్చ చేయాలని, మిగిలిన ఎజెండ్ మరుసటి రోజు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ.9.40

అధ్యక్షా, కాంగ్రెస్ సభ్యులు ఈ ప్రభుత్వం MLA లకు గౌరవం ఇవ్వడం లేదని ప్రోటోకాల్ పాటించడం లేదని అంటున్నారు. ఎమ్మెల్యేలకు ఏవిధమైన గౌరవముందో అందరికీ తెలిసిందే. అయితే ప్రస్తుతం ఇస్యూ అది కాదండీ! మనకున్న డెమోక్రటిక్ సిస్టమ్‌లో అటువంటి విషయాలుచెప్పడానికి there are other ways. ఆ విషయం ఆలోచించండి. మిత్రులు వివేకానంద రెడ్డి గారు ఇప్పుడే ఓల్డ్ సిటీ నుండి వచ్చారు. డ్రస్ వేసుకోవడ మొక్కటే తక్కువ.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ధర్మానికి కరువొచ్చింది. న్యాయానికి కరువొచ్చింది. రాజ్యాంగ నిబద్ధతకు కరువొచ్చింది. వాటి సంగతి రేపు ఉదయం చర్చిద్దాం. ఈరోజు రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితి వుంది. Legislative Affairs Minister రామకృష్ణుడు గారు చెప్పినట్లు మిగిలిన అన్నీ పక్కనబెట్టి, వాటిని రేపటికి పోస్ట్‌పోన్ చేసి అడ్జర్న్‌మెంట్ మోషన్ strait away కరువు మీద ఇచ్చామనుకొని let the House starts discussion on drought. I request our Deputy Leader to start the discussion.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ధర్మానికి, సత్యానికి, అట్లాగే కాంగ్రెస్ ఐక్యతకూ కరువు వచ్చింది.

MADAM SPEAKER: All the questions, matters posted under Rule 304 and Calling Attentions are postponed to tomorrow. Now let us start discussion on drought.

## లఘుచర్చ

## రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల గురించి

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, ఎట్టకేలకు కరువుపై చర్చను ప్రారంభించడానికి మీరు ఆదేశాలు ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా ఈ ప్రభుత్వం .. మరీ ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ ఏడు సంవత్సరాల కాలంలో ఒక్క సంవత్సరం తప్ప ప్రతి సంవత్సరం ఈకరువు మహమ్మారి గురించి డిస్కస్ చేస్తూనే వున్నాము. ఈ ఆరు సంవత్సరాలుగా ఈ కరువుపై ప్రతిపక్ష నాయకులు ఎన్నో రకాలైన సూచనలు చేసి మళ్లీ కరువు రాకుండా తీసుకోవలసిన చర్యల గురించి చెప్పడం జరిగింది. కాని ఈనాటి వరకు ఈ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులు చేసిన ఒక్క సూచన కూడా ఆచరణలోకి తీసుకోకపోవడం వల్ల వారు అలసి సొలసి నిరాశానిస్పృహలకు లోనైనందున ఈ రోజు కరువుపై మాట్లాడడానికి bad speakers అయిన మాకు అవకాశమిచ్చారు. సంతోషం. ఎన్ని సార్లు ఎన్నో రకాలుగా చెప్పినా చెప్పినా ఒకటే అని నిరాశా నిస్పృహలకు లోనైన ప్రతిపక్షం ఈ రోజు మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియజేసేదేమంటే ఈ సంవత్సరం కూడా జూన్, జూలైలలో వర్షాలు బాగానే వచ్చాయి కాబట్టి పోయిన సంవత్సరంలో కరువుకు గురియైన రైతులు ఈ సంవత్సరం వర్షాలు బాగానే వస్తాయని ఆశ పడుతూ సేద్యం ప్రారంభించి దుక్కులు దున్నడం జరిగింది. కాని ఆ ఒక్క స్పెల్ తరువాత మరొక వర్షం రానందువల్ల వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితులను తెలుసుకొని తెలుగుదేశంతో సహా అన్ని రాజకీయ పార్టీలు కరువు పరిస్థితుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే 2002 ఆగస్టు ఒకటవ తేదీన రాష్ట్రంలో కరువు వుందని మొట్టమొదట ప్రభుత్వం ఓపెన్‌గా డిక్లేర్ చేసింది.

ఆ సంవత్సరంలో అంతకుముందు గత ఏడు మాసాలుగా కరువు పరిస్థితులున్నప్పటికీ ఆ విషయాన్ని అప్పుడు మాత్రమే గుర్తించి ఆగస్టు 1వ తేదీన ప్రభుత్వం ప్రకటించింది. కరువు వుందని ప్రకటించిన ప్రభుత్వం ఆ కరువును పారద్రోలడానికి ఏం చేసింది? రు.314 కోట్లు రిలీజ్ చేస్తున్నామని చెప్పి ఇప్పటికి రు.200 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది.

ఈ కరువు పరిసితుల వల్ల అటు శ్రీకాకుళం నుండి అనంతపురం, ఇటు ఆదిలాబాదు నుండి చిత్తూరు, ఆఖరుకు ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణలుగా పేరుగాంచిన జిల్లాలైన క్రిష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో సహా ఆ జిల్లా, ఈ జిల్లా అని కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ ప్రజలు పనుల కోసం వలసలు వెళ్లారు. కూలీలైతే ఏదో పని చేసుకుని తమ కుటుంబాలకు ఒక పూటో, అర పూటో పట్టెడన్నం కాకపోయినా గంజినీళ్లయినా సంపాదించుకోగలరు కాని మధ్య తరగతి రైతుల పరిస్థితి మరీ

దారుణంగా మారిపోయింది. ఇలాంటి పరిస్థితులకు కారణమేమిటి? దీనికి పాలకులు ఎంత వరకు బాధ్యులన్నది ఒకసారి ఆలోచించుకోవాలి. ప్రకృతి వైపరీత్యాలకు ఎవరూ బాధ్యులు కాకపోయినా, వర్షాలు రాకపోవడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని నేను అనడం లేదు కాని ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినప్పుడు నాగార్జున సాగర్‌కు వెళ్ళి అక్కడున్న 22 క్రెస్ట్ గేట్లను తెరిపించి ఒక సుందరమైన అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరింప చేస్తూ ఆ సందర్భంలో పూజలు జరిపించి నేను ముఖ్యమంత్రి అయిన సందర్భంలో రాష్ట్రంలో వర్షాలు బాగా వచ్చాయన్న సందేశాన్ని ఇచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కంటిన్యూగా కరువు వస్తున్నదంటే దానికి వారే బాధ్యులు. ఈ కరువు పరిస్థితుల వల్ల ఈనాడు 3 లక్షల 50 వేల పశువులు కబేళాలకు తరలించబడ్డాయి. ఇలాంటి పరిస్థితికి వారే బాధ్యులని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఎన్నో జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇన్ని ఆత్మహత్యలు ఎక్కడైనా జరిగాయా అని అడుగుతున్నాను. ఈ సంవత్సరం 250 ఆత్మహత్యలు జరిగాయి. అందులో ఒక్క అనంతపురం జిల్లాలోనే 130 జరిగాయి. ఏమిటీ దారుణం? కరువు వచ్చిందని చెప్పినప్పుడు ప్రభుత్వం దానిని అరికట్టడానికి ఇంత శాంక్షన్ చేశాం, అంత శాంక్షన్ చేశాం, ఈ పనులు చేశాం, ఆ పనులు చేశాం అని వూరికే ఉపన్యాసాలకే పరిమితమౌతున్న ప్రభుత్వం దీనికి ప్రధాన కారణమేమిటని ఒకసారి ఆలోచించాలి. సరియైన ఇరిగేషన్ ఫెసిలిటీస్ లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని గుర్తించాలి. ఇరిగేషన్ ఫెసిలిటీస్ కంటే మొట్టమొదట చెప్పవలసింది ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు ఒకటవ తేదీన కరువును డిక్లేర్ చేసిన అనంతరం ఇదే అసెంబ్లీలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. కరువు పరిస్థితుల దృష్ట్యా ఎలాంటి పన్ను బకాయిలూ వసూలు చేయమని, రుణాలను రీషెడ్యూల్ చేస్తామని, వాటి గురించి పట్టు పట్టమని, అట్లాగే ఎలక్ట్రిసిటీ బిల్లుల వసూలు విషయంలో కూడా మెతకవైఖరి అవలంభిస్తామని చెప్పడం జరిగింది. జూన్, జూలై నెలల్లో కురిసిన కొద్దిపాటి వర్షాల తరువాత విత్తనాలు వేసుకున్న రైతులు ఆ తరువాత మరో వర్షం కురవకపోవడం వల్ల వేసుకున్న విత్తనాలు మొలకెత్తకుండా ఎండిపోయే పరిస్థితులను గమనించిమేము రాబోయే కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో కరువు పరిస్థితులను అంచనా వేయడానికి పర్యటనలకు వెళ్లాము.
ఉ 9.50

కరెంటు బకాయిలు కట్టలేదని వందలాది మీటర్లను, వేలకొద్ది మెయిన్ స్విచ్‌లను ఆనాడు ఆగస్ట్ నెలలోనే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వాళ్లు తీసుకెళ్లారు. బకాయిలు అడగడానికి వచ్చినపుడు ఇంట్లో వున్న మగవాళ్లు మొఖం చాటేస్తే, ఆ ఇంట్లో వున్న ఆడవాళ్లను – స్త్రీ లని కూడా చూడకుండా – పోలీసుల సహాయంతో సబ్‌స్టేషన్‌కో, పోలీసు స్టేషన్‌కో తీసుకెళ్లి కూర్చోబెట్టారు. మీ మగవాళ్లు వచ్చి కరెంటు బకాయిలను కట్టి మిమ్ములను రిలీజ్ చేసుకొని పోతారని చెప్పారు. ఈ విషయాన్ని గత మూడు మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాం . అప్పుడు వారు చెప్పారు, ఇక బలవంతపు వసూళ్లు ఏమాత్రం చేయమన్నారు. కాని అనంతపురం జిల్లాలో రూ. 20కోట్ల ఎలక్ట్రిసిటీ బకాయిలుంటే ఈరోజు అందులో 85శాతం వసూలు చేశారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వులు ఏమయ్యాయి? మీ అధికారులకు సరైన ఆదేశాలు, సూచనలు ఇచ్చారా? రెండు మాసాల క్రితం రేఛల్ ఛటర్జీగారు అనంతపురం జిల్లాకు వచ్చారు. అక్కడ వుండే అధికారులకు ఆమె స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ఏమి చెప్పారన్నది కాదు, రిటెన్‌గా ఎక్కడా కూడా ఆర్డర్స్ లేవు, మీరు ఖచ్చితంగా టార్గెట్ రీచ్ కావలసిందే. రీచ్ కాలేకపోతే బాధ్యులవుతారని, పనిష్‌మెంటు వుంటుందని ఆమె చాలా స్పష్టంగా అధికారులకు చెప్పారు. తర్వాత అక్కడ వున్న ఇ.ఇ. గారిని అడిగితే, అయ్యా, రేఛల్ ఛటర్జీగారు ఈ మాట చెప్పారు, మా ఉద్యోగాలు పోతాయి, మాకు ముఖ్యమంత్రిగారి నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు . కాబట్టి టార్గెట్‌ను రీచ్ కావడానికి బకాయిలు వసూలు చేయకతప్పదని అన్నారు. సెంట్రల్ బ్యాంకు వాళ్లు ఈ ఖరీఫ్, రబీలకు అనంతపురం జిల్లాలో రూ. 600 కోట్లు డిస్ట్రిబ్యూట్ చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. కాని అందులో 2/3 వంతు మాత్రమే డిస్ట్రిబ్యూట్ చేశారు. అక్కడ రూ. 312 కోట్లు వసూలు చేయవలసి వుంటే ఈరోజు 2/3 వంతు కంటె ఎక్కువే వసూలు చేశారు. ఇవన్నీ ఏరకంగా చేస్తున్నారు? ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు మొసలి కన్నీరు కారుస్తూనే అనంతపురం జిల్లా ప్రజలను నిర్దాక్షిణ్యంగా రాబందుల్లా పీక్కు తింటోంది. దీనికి కారణమేమిటి? ప్రభుత్వ యంత్రాంగం మీ చేతుల్లో వుందా లేకపోతే ఒట్టి నామమాత్రపు మంత్రులుగా వున్నారా? ఈ రాష్ట్రంలో

ముఖ్యమంత్రిగారు తప్ప ఇంకెవ్వరూ పనులు చేసే వారే లేరా? ముఖ్యమంత్రిగారు ఇక్కడొక మాట, బయటొక మాట చెబుతున్నారా అనే విషయాన్ని ఆలోచన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మొదట కరువు వచ్చినపుడు సెప్టెంబర్ 9, 10 తారీఖుల నాడు కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చింది. రాష్ట్రంలోని కరువు నివారణ కోసం రూ. 1860 కోట్లు, 25 లక్షల టన్నుల బియ్యం కావాలని కోరడం జరిగింది. ఫిబ్రవరిలో మళ్లీ కేంద్ర బృందం వచ్చినపుడు రూ. 2200 కోట్లు, 25 లక్షల టన్నుల బియ్యం కావాలంటే , మీదగ్గర కెలామిటీస్ కు సంబంధించిన రూ. 314కోట్ల డబ్బు వుంది, అందులో రూ. 174కోట్లు వాడుకోండి, ప్రజలకోసం ఖర్చు పెట్టి వారిని రక్షించండని వాళ్లు చెప్పారు. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం దాంట్లో నుంచి ఈనాటి వరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. మీదగ్గర ఐదు లక్షల టన్నుల బియ్యం వుంది, అలాగే డబ్బులు కూడా వున్నాయి, మొదట వాటిని ప్రజల కోసం ఖర్చు చేయండి, మేము నిదానంగా రిలీజ్ చేస్తామని వాళ్లు చెప్పినా అందులోంచి ఏమాత్రం ఖర్చు పెట్టలేదు ఈ ప్రభుత్వం . కేవలం 1.75 లక్షల టన్నుల బియ్యం మాత్రమే ఇప్పటి వరకు ఖర్చు పెట్టారు. మిగతా బియ్యం అంతా గోడౌన్లలో ముక్కిపోతోంది. పోయిన సంవత్సరం ఫిబ్రవరి చివరి నాటికి రెండు లక్షల టన్నుల బియ్యం ఖర్చు పెడితే, విపరీతంగా ప్రజలు వలస పోతున్న ఈ పరిస్థితుల్లో 1.75 లక్షల టన్నులు మాత్రమే అప్పటి నుంచి ఇప్పటి వరకు ఖర్చు పెట్టారంటే ఇక రాష్ట్ర ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రజల మీద, కరువు నివారణపై, కరువు పనులపైన ఎంత చిత్తశుద్ధి వుందో దీని ద్వారా మనకు అర్థం అవుతుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కరువు పనుల కోసం గాను రూ. 341కోట్లు ఇచ్చినట్లుగా వారు చెబుతున్నారు. కాని ఖర్చు చేసింది మాత్రం రూ. 163.58 కోట్లు మాత్రమే నని తెలుస్తోంది. మన ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలోనే కాదు, మొత్తం భారతదేశంలో వున్న ముఖ్యమంత్రులెవ్వరూ తిరగని విధంగా, అనేకసార్లు రాష్ట్రంలో పర్యటించారు. ముఖ్యమంత్రిగారు పర్యటనకు పోయిన ప్రతిసారి రూ. 20 నుంచి 25 లక్షలు ఖర్చు అవుతోంది. ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని రూ. 25 లక్షలు ఖర్చు అవుతోంది, అది అధికార్ల టిఏ, డిఏ లు గాని, పెట్రోలు, బందోబస్తీ మిగతా ఏ రూపేణా అయిన సరే రు. 20 నుంచి 25 లక్షలు ఖర్చు అవుతోంది. ఖర్చు చేయండి, హెలికాప్టర్‌లో తిరిగినా మాకు అభ్యంతరం లేదు. కాని ఇంత ఖర్చు చేసి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఏమేరకు ప్రజల అవసరాలు తీర్చారన్న విషయాన్ని మనం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. వారు పోవలసిందే, చూడవలసిందే. అయితే ప్రజలకు ఇచ్చిన రిలీఫ్ ఏమిటి? నిన్న గాక మొన్న ఆయన అనంతపురం జిల్లాకు వెళ్లారు. అనంతపురం జిల్లాలో ఎంత దుర్భరమై పరిస్థితులున్నాయో, ఏరకంగా వుందో చెప్పడానికి మాటలు చాలవు. అంత భయంకరమైన పరిస్థితులు జిల్లాలో నెలకొని వున్నాయి. రఘునాథరెడ్డిగారి నియోజకవర్గంలో నమ్ముల పులికుంట గ్రామంలో వడ్డెర కులానికి చెందిన జైరాములు అనే ఆయన కొడుకు కు జ్వరం వస్తే , అక్కడ వున్న వైద్యులు ఇక్కడ లాభం లేదు, అనంతపురం వెళ్లాలని చెప్పారు. డబ్బులు లేని పరిస్థితులో వున్నాడు. అధ్యక్షా, పూర్వం ఎప్పుడో హరిశ్చంద్రుడు అప్పు తీర్చడం కోసం తన భార్యను తాకట్టుపెట్టాడని చెబుతారు. అలాగే జైరాములు అప్పు చేసి కొంత తినగా మిగిలిన డబ్బుతో పిల్లవాడిని వైద్యం కోసం అనంతపురం తీసుకెడుతుంటే, ఆ ఊర్లో వున్న కొంతమంది అటకాయించి మా బాకీ సంగతి ఏమి చేస్తావని అడిగితే, ఆయన తన భార్యను వాళ్లకు తాకట్టుపెట్టాడు. ఇంత దారుణమైన పరిస్థితులు, కరువు వున్న అనంతపురం జిల్లాను ముఖ్యమంత్రిగారు విజిట్ చేశారు. నల్లమాడి, గొల్లపల్లిలో తిరిగారు. అక్కడ ఒక రైతు – నాకు ఐదు మంది కొడుకులున్నారు, ఇక్కడ పని లేక బ్రతకడానికి పని కోసం వలస పోయారు. నేను ఒక్కణ్ణే ముసలి వాణ్ణి ఇక్కడ వుంటున్నాను, నాకు తినడానికి తిండి లేదు, జేబులో డబ్బు లేదు, చాలా కష్టంగా వుంది, దారుణమైన పరిస్థితులున్నాయని ముఖ్యమంత్రిగారితో చెప్పాడు. ఈ ఊర్లో నేను ఒక్కణ్ణే కాదు, మిగతా అందరి పరిస్థితి కూడా అలాగే వుందని చెప్పాడు. అప్పుడు వెంటనే ముఖ్యమంత్రిగారు ఎంఆర్ఓ ను పిలిపించి ఆయనకు వృద్ధాప్య పింఛను శాంక్షన్ చేయించారు. అక్కడ వందమానేరు అనే చిన్న ప్రాజెక్టు కు సంబంధించిన శాంక్షన్ కోసం ఇప్పటివరకు మూడు సార్లు ప్రామిస్ చేశారు. మూడు రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదు. అక్కడికిపోయిన ప్రతిసారి ఒక్క రూపాయి ఖర్చు చేసినా, ఇప్పటికి మూడు రూపాయలు ఖర్చు అయివుండేది. ముఖ్యమంత్రిగారు పర్యటనలు చేసినపుడు ఆయననుంచి ప్రజలు సహజంగానే ప్రజలు ఆశిస్తారు, చాలా ఎక్స్‌పెక్టేషన్స్ వుంటాయి. కాని అవి అడియాశలే అవుతున్నాయి. ముఖ్యమంత్రిగారు ఆయా ప్రాంతాలను పర్యటించినపుడు

ఏమిటి పరిస్థితి? ఎందుకు వలసపోతున్నారు, మీరు వలస పోనవసరం లేదు, వలసలు నివారించడానికి ఈ ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తోంది, వెంటనే ఇక్కడ పనులు జరుగుతాయని ఆయన చెబుతారని ప్రజలు ఆశిస్తే, ఒక పెన్షన్, ఆరు ఇళ్లు, మూడు వాగ్దానాలు ఇచ్చారు. ఇది ఈ ముఖ్యమంత్రిగారు చేసే కార్యక్రమం . ఈ రకమైన పర్యటనలు ఎవరికి లాభం? కేవలం ప్రచారానికి మాత్రమే ఉపయోగపడతాయి. గతంలో వున్న ముఖ్యమంత్రులెవ్వరూ ఈవిధంగా తిరగలేదు.

ఉ. 10.00

అధ్యక్షా, ఎవరూ, ఈ రకంగా తిరగలేదు. ఎవరూ, ఈ రకంగా ఖర్చు పెట్టలేదు. ఎవరూ, పబ్లిసిటీ పేరుతో ఈ రకంగా చేయలేదు. కాని వాళ్లు ఎవరూ తిరగకపోయినా, through their representatives వాళ్ల, ఆఫీసర్ల ద్వారా సంగతి తెలుసుకొని వెంటనే సహాయ కార్యక్రమాలు చేసినటువంటి సంధర్భాలు చాలా వున్నాయి. ఇప్పుడేమో, ముఖ్యమంత్రి గారు ఒక్క మంత్రిని కాని ఒక్క ఎం .ఎల్.ఏ ని కాని, ఒక్క ఆఫీసరుని కాని నమ్మడం లేదు. ఆయన నమ్మేది కేవలం ఒక్క జిల్లా కలెక్టరుని మాత్రమే. ఆయన పర్యటనల పేరుతో రాష్ట్రంలో తిరగలేనన్ని సార్లు తిరిగారు. వారు పర్యటించినందుకు మాకు ఎలంటి అభ్యంతరము లేదు. కాని, గత ఎనిమిద సంవత్సరాలుగా తిరిగి అదే రకమైన కరవు వుంటే దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? ప్రభుత్వం ఇరిగేషన్ పైన సరైనటువంటి చర్యలు తీసుకోకపోవడమే దీనికి కారణం అని నేను మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రం పేరెత్తితే మనకు గుర్తు వచ్చేది సర్ ఆర్థర్ కాటన్ . స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీష్ వారి హయాములో మన రాష్ట్రం అన్నపూర్ణ కావడానికి కారకులు వారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాష్ట్రంలో మరింత ఎక్కువ పంటలు పండించడానికి అవకాశం కలుగచేసిన వారు లేట్ శ్రీ నీలం సంజీవ రెడ్డి గారు. ఆనాడు సంజీవ రెడ్డి గారు నాగార్జున సాగర్ డామ్ కట్టించారు.శ్రీశైలం, క్రిష్ణా బ్యారేజ్, పోచంపాడు ప్రాజెక్టు అలాగే, చాలా ప్రాజెక్టులు వారు కట్టించారు. కాబట్టి ఇవాళ మనం మూడు పూటల కాకపోయినా, రెండు పూటల కాకపోయినా ఒక పూటైన తినగలుగుతున్నామంటే దానికి కారణం సంజీవ రెడ్డి గారు. ఈనాడు మనకు కరెంటు వుందంటే దానికి కారణం సంజీవ రెడ్డి గారు. ఆయన రెండు సంవత్సరాలు, రెండు సంవత్సరాలు విడివిడిగా పదవీబాధ్యతలలో వున్నారు తప్ప కంటిన్యూగా నాలుగు సంవత్సరాలు ఏనాడు లేరు. వారు ముఖ్యమంత్రిగా పదవి నిర్వర్తించి ప్రజలకు ఎంతో మేలు చేశారు. ఇవాళ అంతో, ఇంతో పంటలు పండుతున్నాయంటే దానికి కారణం కూడా వారే. లేకపోతే ఇది ఎడారిగా మారేది. ఈ ముఖ్యమంత్రిగారు ఏ రాష్ట్రంలో ఎవరూ పరిపాలించనంతకాల పరిపాలించారు. ఇప్పటికీ పరిపాలిస్తున్నారు. ఇంకా ఒకటిన్నర సంవత్సరం పరిపాలన చేస్తారు. అది కంటిన్యూ అయినా మాకు ఏమి అభ్యంతరం లేదు. కంటిన్యూ అయి ఈ రాష్ట్రాన్ని అన్నపూర్ణ చేసి రాష్ట్రంలో వున్న కరవును పారద్రోలితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

( అంతరాయం )

ఇది ముఖ్యమంత్రిని అంటున్నాను. మీరంతా నామినల్స్. ఇందులో మీరు చేయగల్గింది ఏమి లేదు. చేయగలిగిన శక్తి ముఖ్యమంత్రి గారికి వుంది. He is No.1. You are all zeros by the side of Chief Minister. ఇందులో మీరు ఉలికిపడవలసిన అవసరం లేదు. ఆ రకమైన మంచిపేరు ఈ ముఖ్యమంత్రి గారికి వచ్చింది. కాని, ఈ రాష్ట్రాన్ని గురించి హైటెక్ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ఈ హైదరాబాద్ సిటీలో ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి అనే మాట ప్రభుత్వానికి, ప్రపంచానికి, ప్రజలకు తెలియజేశారు. అన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పబ్లిసిటీ తెచ్చి, మాట్లాడితే దావోస్, మాట్లాడితే సింగపూర్, మాట్లాడితే దుబాయ్ పోతున్నారు. ఎందుకు పోతన్నారో, వారితో ఏమి చర్చలు జరుపుతున్నారో మనకు తెలియదు?

SRI P.ASHOK GAJAPATHI RAJU: Are you talking about drought or are you on personal tirade against the Chief Minister? కరవును మనము డిరేల్ చేయడం నా అభిప్రాయంలో మంచిది కాదు. అందుకోసం నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. Let us avoid this personal tirade and get to the route of the problem.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి: నేను ముఖ్యమంత్రి గారిని గురించి వారి పర్సనల్ విషయాల గురించి మాట్లాడడం నా కోరిక కాదు. ఎవరూ వున్నంత కాలం ఈయన ముఖ్యమంత్రిగా వున్నారు. ఎప్పటికైనా ఈయన కూడా ఎక్స్ అవుతారు కదా. ఎక్స్ అయినప్పుడు ఈ రాష్ట్రంలో చిరస్థాయిగా తన పేరు ఉండాలని వారు ప్రయత్నం చేయాలి కదా. శ్రీ సర్ ఆర్థర్ కాటన్ పేరు ప్రజలు ఎవరూ మరచిపోరు కదా. అలాగే, శ్రీ సంజీవ రెడ్డి గారి పేరు కూడా ఎవరూ మరచిపోలేరు కదా. ఇప్పుడు ఒకటవ పేరు సర్ ఆర్థర్ కాటన్, రెండవ పేరు సంజీవ రెడ్డి గారికి, ఆ విధంగా మూడవ పేరు ఈయనకు వుండాలని కోరుతున్నాను. కాబట్టి ఈ ఇరిగేషన్ ఫెసిలీటీస్, ఎలక్ట్రిసిటీ ప్రొడక్షన్ ఎక్కువైన రోజున ఇంటస్ట్రీస్ ఎక్కువగా వచ్చిన రోజున అన్ని రకాలుగా ప్రజలు బాగుంటారు. వారికి రోటి, కపడా ఉండగలిగేలా చేసినప్పుడు ఆయన పేరు చిరస్థాయిగా ఉంటుంది. ఈనాడు ఈయన హై టెక్ చీఫ్ మినిస్టర్ అనిపించుకున్నారు. ఎవరైనా ఇతర రాష్ట్రాలవారు కాని, ఇతర దేశాల వారు కాని ఇంత మంచి హైటెక్ చీఫ్ మినిస్టర్ వుండి, ఇంత మంచి CEO లు వుండి మీ రాష్ట్రంలో ఏమిటి ఈ ఆకలి చావులు అని అడిగితే ఏమి సమాధానం చెబుతారు? అప్పుడు వారు తలదించుకోవలసి వస్తుంది. ఆ రకంగా కాకుండా తలెత్తుకొని తిరిగేలా ఉండాలనే ఉద్దేశ్యంతో నేను చెబుతున్నాను.
ఉ. 10.10

అధ్యక్షా, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఒక అలవాటు వుంది . అది మంచి అలవాటో,దురలవాటో నాకు తెలియదు. ఒక కొత్త సాంప్రదాయాన్ని, కొత్త ఒరవడిని కూడా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మొదలుపెట్టారు. ఈ కరువు పోవాలి . ఈ రాష్ట్రం కరువు రహితమైనటువంటి రాష్ట్రంగా వుండాలంటే ఇర్రిగేషన్ తప్ప మరొకటి లేదు. మీరు ఇర్రిగేషన్‌లో ప్రగతి సాధిస్తే, రాష్ట్రంలో రివర్స్ ద్వారా వృధా పోయే వాటర్‌ను సద్వినియోగపరచుకుంటే ఈ రాష్ట్రమునకు 'అన్నపూర్ణ' అనేపేరు వస్తుంది. ఈ రాష్ట్రంలో కరువు లేకుండా పోతుంది . నేను మనవి చేసేది ఒకటే. ఈ ముఖ్యమంత్రిగారు కేవలం పబ్లిసిటీతో కాలం గడపకుండా యాక్చువల్‌గా రాష్ట్రాన్ని కాపాడాలనేటటువంటి సదుద్దేశంతో వారు పని చేయడం లేదన్నదే నా ఆరోపణ. ఎలక్షన్స్‌లు వచ్చినప్పుడల్లా ముఖ్యమంత్రి గారికి ఈ రాష్ట్రంలో వున్నటువంటి ప్రాజెక్టులు గుర్తుకు వస్తాయి. ఎలక్షన్‌లో ఓట్లు సంపాదించాలి, చాలా కాలం ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వుండాలి, అధికారం చలాయించుకోవాలి అనే దృష్టితో పనిచేస్తున్నారనేటటువంటిదే నా ప్రధమమైన ఆరోపణ. మీరు హంద్రి-నీవా అనే ఒక ప్రాజెక్టు యిస్తామన్నారు. దానికి 1500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. రాష్ట్రంలో మరి త్రాగునీటికి, సాగునీటికి కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. పోయిన ఎలక్షన్స్‌లో వారు ఉరవకొండలో శంఖుస్థాపన చేశారు. ఆ రోజున ఖర్చు అయింది 20 లక్షల రూపాయల వరకు. ప్రభుత్వం ఆ ఒక్కటి చేయడానికి ఖర్చు పెట్టింది, అదీ అయిపోయింది. ఎలక్షన్‌లు అయిపోయిన తరువాత, అధికారం చేతికి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారికి అసలు హంద్రి-నీవా ఎక్కడుందో, దాని సంగతి ఏమిటో, అది ఒకటి వుంది అనే మాట కూడా మర్చిపోయారు. 99లో మళ్లా గుర్తుకు వచ్చింది. ఎలక్షన్‌లు వస్తున్నాయి. కేవలం 3,4 మాసాలలో ఎలక్షన్‌లు వచ్చేటటువంటి పరిస్థితులు వస్తున్నాయి. అప్పుడేమో ఉరవకొండ టౌన్‌లోనే ఫౌండేషన్ వేస్తే, ఇప్పుడేమో ఆకుకుర్తి దగ్గర మంచి తారురోడ్డు పక్కన మరో 10 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి అక్కడ ఒక భూమి పూజ అన్నారో, మరో శంఖుస్థాపన అన్నారో నాకు తెలియదు కాని అక్కడ ఒక పెద్ద శిలాఫలకాన్ని పెట్టించి, ఒక కోటి రూపాయలతో అక్కడ పనులు మొదలుపెట్టించారు. 1500 కోట్ల రూపాయలు ఎక్కడ, కోటి రూపాయలు ఎక్కడ ? ఈనాటి వరకుకూడా ప్రతి బడ్జెట్‌లో కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం 15 నుంచి 20 కోట్ల రూపాయలు ఇండికేట్ చేస్తుంది . అక్కడ ఒక ఎర్రని ఏగాని, ఒక రాగి నయాపైసా కూడా ఖర్చు పెట్టలేదు ఈ రాష్ట్ర ప్రభుత్వం . అట్లాగే S.R.S.P. సెకండ్ స్టేజ్‌కి స్వర్గీయ యన్.టి. రామారావు గారు ఒకమారు వరంగల్‌లో శంఖుస్థాపన చేస్తే, నల్గొండ జిల్లాలో ఈనాటి ముఖ్యమంత్రి గారు మరొక మారు భూమి పూజ చేశారు. అట్లాగే S.R.S.P. ఫ్లడ్ ఫ్లో కెనాల్ కూడా కాలేదు. S.R.S.P. 83లో మొదలుపెట్టారు. 20 సంవత్సరములు అయినది. అక్కడ సాధించింది కేవలం ఒక లక్ష ఎకరాలు. అట్లాగే శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయం . ఆనాటి ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు గారు శంఖుస్థాపన చేసింది. అక్కడ 40 వేల ఎకరాలు అన్నీ క్లెయిమింగ్స్ వచ్చాయి దానికి. 40వేల ఎకరాలు ఇప్పుడు సేకరణలో వుంది. ఆ భూసేకరణకు 200 ఎకరాలో, 300 ఎకరాలో భూసేకరణ చేసి ఇప్పటికి 10 సంవత్సరములు గడిచిపోయింది. ఈ 10 సంవత్సరాలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ

శ్రీరాంసాగర్ సెకండ్ స్టేజ్ గురించి ఆలోచన చేసేటప్పుడు నీళ్లు సాధించిన ప్రగతి రెండు, మూడు వందల ఎకరాలలో మాత్రమే ఆక్యుపై చేశారు. పెద్ద ప్రాసెస్ అది. చాలా కష్టతరమైంది. ప్రజల నుంచి అభ్యంతరాలు వస్తున్నాయి అనే మాట చెబుతున్నారు. ఇప్పుడు ఆర్ అండ్ బి లో ఒక సిస్టమ్ వచ్చింది. మొదట ఎక్కడ అయితే అవసరమవుతుందో లాండ్ ఎక్వైర్ చేయడం,తరువాత నోటీసు యివ్వడం, తరువాత స్వాధీనం చేసుకోవడం, డబ్బు రెవిన్యూ అధికారుల దగ్గర డిపాజిట్ చేయడం, ఇష్టం అయితే తీసుకోవడం, కష్టమైతే మళ్లా కోర్టుకు, ఇంకా ఎక్కువ డబ్బు కావాలంటే తీసుకోవడంకాని, ఇమీడియట్‌గా అక్కడ స్వాధీనం చేసుకొనేందుకు అవకాశం వుంది. ఆ అవకాశాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇక్కడ ఉపయోగించుకోలేదు అని అడుగుతున్నాను. మొన్న దేవాదుల ప్రాజెక్టు కోసం ఫౌండేషన్ వేశారు. ఏమి చేశారు? ఇప్పుడు 50 కోట్లు పెట్టారు. అది 10, 20కోట్లకు తయారు అయ్యేటటువంటి ప్రాజెక్టా, కాదు. ముఖ్యమంత్రిగారు 50 నుండి 2000 కోట్లు కావలసినటువంటి ఈ ప్రాజెక్టుకు ఇంత దరిద్రంగా, ఇంత ఆలోచనారహితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. నిజంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చేయాలనేది వుందా? అధ్యక్షా, కాదు, కేవలం ఎలక్షన్‌లో ఓట్లు, అధికారం ఈ రెండింటినే దృష్టిలో పెట్టుకున్నారు తప్ప ప్రజా సంక్షేమాన్ని కాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అన్ని రాష్ట్రాల కంటె మిన్నగా వుండాలి. ఈ దేశంలో ఒక ప్రముఖ స్థానాన్ని నిర్వహించాలి అన్న ఆశ, ఆశయాలు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేవు. దాని ఫలితంగా అది ఆ రకంగా వుంది. ఖమ్మం జిల్లా, దుమ్ముగూడెం అక్కడ ఏదైనా ప్రాజెక్టు కేటాయిస్తే,అక్కడ కొన్ని లక్షల ఎకరాలు, 1 లక్ష ఎకరాల వరకు సాగులోనికి వచ్చే దానికి అవకాశం వుంది. ప్రభుత్వం దృష్టిలో ఇవి అన్నీ ఇంజనీర్లు చెప్పలేదు. ముఖ్యమంత్రిగారికి చెప్పనిది ఏమీకాదు .చెప్పినా కూడా ఆయన ఎందుకు చేయడంలేదో నాకు అర్థం కాలేదు. వెలుగొండ, ప్రకాశం డిస్ట్రిక్ట్‌లో ఎన్నేళ్లయింది ఆపేరు నిలబెట్టి . ఇకపోతే గాలేరు, నగరి కడప జిల్లాలో వెలుగొందినవి . ఇవి ఈనాటివి కావు. యన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వారు మొదలు పెట్టారు. ఎట్ లీస్ట్, యన్.టి. రామారావు గారు ఈ భూమిపైన లేకపోయినా, స్వర్గస్తులైనా, తెలుగుగంగ వున్నంత కాలం వారి పేరు వుంటుంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ వున్నంత వరకు సంజీవరెడ్డిగారి పేరు వుంటుంది. మీ పేరు ఎక్కడ. మీ ముఖ్యమంత్రిగారి పేరు ఎక్కడ వుంటుందో ఒక్కమారు చెప్పండి. వెలుగు వస్తే వస్తుంది. మీ పేరు చిరస్థాయిగా ఈ రాష్ట్ర ప్రజలకు అంతా ఉపయోగపడుతుంది. దీపం . ఏమిటి దీపం ? ఓట్లకోసం చేశావు. ఆ ఓట్లకు ముందు దీపం ఇచ్చావు 4 డిస్ట్రిక్ట్స్‌లో . మళ్లా అసెంబ్లీ ఎలక్షన్‌లు , మండల ఎలక్షన్స్ వచ్చి మళ్లా మునిసిపల్ ఎలక్షన్‌లు వచ్చినప్పుడు మీకు మళ్లా దీపం గుర్తుకు వచ్చింది. మీరు ఇచ్చిన స్టౌలు అటకెక్కాయే తప్ప ఈనాటి వరకు కూడా ఉపయోగించుకోలేని పరిస్థితిలో వున్నాయి. మనం ఏదైనా ఒక పని చేసేటప్పుడు బీదలకు ఇచ్చినప్పుడు ఇది ఎంతకాలం బీదలకు ఉపయోగపడుతుంది. ఇది వాళ్లు వాడుకుంటారా, వాడుకోలేరా అన్నటువంటి యోచన కూడా చేయవలసిన అవసరం వుంది. ముందు చూపు అనేటటువంటిది ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కూడా లేదు. మొన్న గిద్దలూరు బై ఎలక్షన్స్ జరిగినప్పుడు ముఖ్యమంత్రి గారికి గుర్తుకు వచ్చింది వెలుగొండ. అప్పుడు అక్కడ ఫౌండేషన్ వేశారు. ఈ వెలుగొండ సాధ్యం అవుతుందా ? కాదు. కృష్ణలో నీళ్లు వున్నాయా,లేవా? కృష్ణలో వుంటే ఇది ఎప్పటికి పూర్తి అవుతుంది? ఇది ఎన్నివేల ఎకరాలకు ఉపయోగపడుతుందనే మాట లేకుండా ఓట్లు సంపాదించడానికి ఆనాడు అక్కడ వెలుగొండ వేసారు. అట్లాగే ఆదిలాబాద్‌లో ఎన్ని పేర్లు చెప్పారు? ఎన్నిటికి ఫౌండేషన్‌లు వేశారు? గుంటూరు, గుండాల ఎన్నెన్ని వేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్‌లో 11,154 కోట్లు కేటాయించినా, ఖర్చు చేసింది 6,069 కోట్లు మాత్రమే . అంతేగాక ఎప్పుడూ కూడా బడ్జెట్‌లో ఎక్కువ చూపించి ఖర్చు తక్కువ పెట్టడం చేస్తున్నారు. వారు ఎందుకు ఈ పని చేయలేకపోతున్నారు? రోష్నీ అంటారు, దీపం అంటారు, ముందడుగు అంటారు. ఎటు పోయినా, ఏ పని చేసినా ఓట్లు సంపాదించుకోవాలి అన్నటువంటి దృష్టితో చేస్తున్నారు తప్ప ఇది ఏదో ప్రజలకు ఉపయోగపడాలి, ఈ ప్రజలకు కాస్త ఇరిగేషన్ వస్తే కరువు పోతుంది అన్నటువంటిది ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. మాట్లాడితే ముఖ్యమంత్రిగారు పక్కన వున్నటువంటి రాష్ట్రాలతో కంపేర్ చేస్తారు. ఇరిగేషన్‌లో మాత్రం కంపేర్ చేయరు. ఎందుకంటే వాళ్లు కేటాయించింది తక్కువ , ఖర్చు పెట్టింది తక్కువ. దాని గురించి మాత్రం మాట్లాడరు. వారి పరిస్థితులు వాళ్లవి . మా జిల్లాకు వస్తే , మా జిల్లా కరువుకు నిలయము. ఇది గత అసెంబ్లీలో మేము పదే పదే కరువు, కరువు అనే మాట raise చేసినప్పుడు మా వారి చేత బల్లలు చరిపించుకొని ఔరా అనిపించుకొనేటట్లుగా ముఖ్యమంత్రిగారు రు.383 కోట్లతో అనంతపురం ప్యాకేజి అనే ఒకదానిని

ప్రారంభించారు. మేము చాలా సంబరిపడిపోయాం . కరువు పోతుంది, త్రాగునీటికి మనకు సమస్య లేదు. ఎంత గొప్పవాడు. ఎంతటి మహానుభావుడు, అపర భగీరథుడు మళ్లా మనకు ముఖ్య మంత్రిగా వచ్చారు అని చెప్పి మేము ఎంతో సంతోషించాము. అనంతపురం జిల్లా మహిళామణి అరుణ వుంది. ఈ పక్కన మా మినిష్టరుగారు వున్నారు. మాకు అనంతపురం ప్యాకేజి యివ్వండి. మహానుభావుల్లారా మీకందరికీ నమస్కారములు. అది మీరు తీసుకుంటే ఆ రు.383 కోట్ల ప్యాకేజి, ఏదైనా చిన్నది, ఒక 10 కోట్లరూపాయలు, వద్దు వద్దు ఒక 5 కోట్ల రూపాయలు ,ఏదైనా ఒక పని ఈ కరువు తీరేటట్లుగా, తాత్కాలికంగానైనా వుపశమనం కలిగేటట్లుగా డబ్బు యిచ్చి ప్యాకేజి చేయండి. ముఖ్యమంత్రిగారు ప్రజలను మోసం చేయడం నేర్చుకున్నారు. ఎల్లకాలం అందరినీ మోసం చేయలేరు. కొంత మందిని కొంత కాలమే మోసం చేయగలరని అంటున్నాను. 383 కోట్ల రూపాయలతో ప్యాకేజీని మీరు ప్రకటించి మా అందరి చేత చప్పట్లు చరిపించుకొని, ధన్యవాదాలు స్వీకరించిన తరువాత ఇంత మోసం ఈ రాష్ట్రంలో కాదు, ఈ దేశంలోనే ఎవరూ ప్రజలను ఇంత మోసం చేయలేరని నేను మనవి చేస్తున్నాను. పోయిన బడ్జెట్‌లో మీరు ఒక్క రూపాయి కేటాయించినారా? ఈ బడ్జెట్‌లో మీరు ఒక్క రూపాయి ప్రొవైడ్ చేశారా అని రవీంద్రనాథ్ రెడ్డి గారినిఅడుగుతున్నాను.

ఉ.10.20

కేంద్రం నుంచి వచ్చిన వాటికే కొత్త పేరు పెట్టి చేస్తున్నారు . శ్రీ అశోకగజపతిరాజుగారికి తెలియదు . ఛాలెంజ్ చేసి అడుగుతున్నాను . ఒక్క రూపాయి కూడా ఇస్తే, నేను వెంటనే రాజీనామా ఇచ్చి వెంటనే వెళ్లి పోవడానక సిద్ధంగా వున్నాను . ఎవరిని మోసం చేయడానకి? కేవలం ఓట్ల ధ్యేయమేనా? కేవలం పరిపాలనే ధ్యేయమేనా? ముఖ్యమంత్రిగా శాశ్వతంగా వుండాలనే ధ్యేయమా? రాష్ట్ర ప్రజలను మర్చిపోయారాయని అడుగుతున్నాను . అది అట్లా వుంటె, అనంతపూర్ జిల్లా చాలా పేద జిల్లా . ఇప్పటికే మండలంలోని 4 వేల మంది, వలసపోయారు . నాలుగు వేలు కాదు రఘునాథరెడ్డిగారు, ఆయన కాన్‌స్టిట్యుయెన్సి నుంచి ఎన్నో వేల మంది ఇప్పటికే పోయారు – పోవడానికి ఎంతో మంది సిద్ధ ం అయ్యారు . వారిని చెప్పమనండి? హెచ్ఎల్‌సి కెనాల్ నుంచి 26 టిఎంసిలు రావాలి . కాని 18 టిఎంసిలు వస్తుంది . 18 టిఎంసిలు వచ్చినా దానికి ప్రభుత్వం ఏమీ చేయలేదు . ఆయనను నిందించను . కాని, వచ్చే నీరు అయినా సక్రమంగా రాష్ట్రానికి తీసుకుని రావలసిన బాధ్యత ఈ రాష్ట్రప్రభుత్వానికి లేదాయని అడుగుతున్నాను . బళ్లారి ప్రాంతంలో నీరు వదిలితే, మనకు రావలసిన నీరును వారు దొంగతనంగా ఉపయోగిస్తున్నారు అంటె ఈ రాష్ట్రప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వుంది . అంత చేతగాని ప్రభుత్వం ఇది . రెండవది , గాలేరు, హైలెవెల్ కెనాల్ ఎప్పటినుంచో అంటున్నాము . మేము అంతా కుడా మా జిల్లా ఎంఎల్ఏలు అంతాకూడా 5 సంవత్సరాల క్రితం బళ్లారికి పోయినాము . ఒక అప్రిహెన్షన్ వుంది . హెచ్ఎల్‌సి ద్వారా తీసుకుని పోవాలి . అక్కడి ప్రజలు గగ్గోలు పెడుతున్నారనే అభిప్రాయం వుంది . వారికి వున్న పరిస్థితులను చెప్పి, సిల్టు అంతా ఏర్పడింది? కిందికి పోతుంది ఆ వాటర్ సద్వినియోగం చేసుకుంటాము, మాకు ఇవ్వండి , అప్ లాండ్సు ఉన్నాయి, త్రాగడానికి నీరు లేదు . త్రాగునీరుకు అయినా అవకాశం కల్పించండి అంటె పొలిటిషియన్స్, అక్కడ వున్న ప్రజలందరు కూడా సహృదయంతో అర్థంచేసుకుని ఇచ్చారు . కాని, వివిధ కారణాల వల్ల కావేరి వాటర్ డిస్‌ప్యూట్ వల్ల కర్నాటక ముఖ్యమంత్రిగారు – ప్రభుత్వానికి ధైర్యం తక్కువగా వుంది . చాలా సార్లు అడిగాను .

అధ్యక్షా, మేము ఆ మాట అంటె, వారు అంటారు ఇక్కడ మీ ప్రభుత్వం వుంది, అక్కడ మీ సోనియాగాంధిగారు న్నారు, మీరు మాట్లాడండి, మీరు చేయండి అంటారు . నేను ఒక్కటి మనవి చేస్తున్నాను . ఎక్కడ అయినా, ఏది అయినా , ఎవరు అయినా పంచుకోవడానికి సిద్ధం అవుతారు ఏమో గాని, నీటి విషయంలో మాత్రం పంచుకోవడానికి ఎవరు కూడా సిద్ధం కారు . స్టేటు టు స్టేటు వచ్చినప్పుడు , ఇక్కడ వున్న బిజెపి, ఎంఐఎం, సిపిఐఎం, తెలుగుదేశం అందరు కూడా యూనిట్‌గా సామూహికంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి కార్యక్రమాలకు సంపూర్ణంగా వారికి మద్దతు ఇస్తున్నాము . అలాగే కర్నాటకలో వుండెవారు, బిజెపిగాని, కాంగ్రెసు పార్టీగా, ఇతర పార్టీలు గాని, అన్ని కూడా అక్కడ వున్న ముఖ్యమంత్రిగారికే

మద్దతు ఇస్తున్నారు . ఈ రాష్ట్రానికి కావాలి, ఇవ్వడానికి వీలు లేదని అక్కడ వారు చెప్పుతున్నారు . జిల్లాకు, జిల్లాకు డిస్‌ప్యూట్ వుంటుంది వాటర్ గురించి . జిల్లాకు సంబంధించి, రాష్ట్రానికి సంబంధించి తేడా వుంటుంది . ఆ జిల్లా వారు ఏరకంగా మాట్లాడతారు? గ్రామాల పరిస్థితి ఏమిటి? సర్వే నెంబరు టు సర్వే నెంబరుకు నీరు పంచుకోవడంలో డిఫరెన్సు వుంటుంది . అటువంటి పరిస్థితిలో ముఖ్యమంత్రిగారు చెపుతారు అక్కడ కాంగ్రెసు పార్టీ వుంది – మీరు చెప్పండి, రాజశేఖరరెడ్డిగారు మీరు చెప్పండి అంటున్నారు . నా రెక్వెస్టు ఏమిటంటె, మీ సోనియా గాంధిగారికి చెప్పండి – నేను కూడా వస్తాను నఅంటారు . సోనియాగాంధిగారు కాంగ్రెసు పార్టీకి అధ్యక్షురాలు . నీరుకు సంబంధించిని డిస్‌ప్యూట్‌తో అధ్యక్షురాలికి సంబంధం లేదు . అవసరం అయితే మంచిమాట చెప్పడానికి వుంటారు . అందుకని చెప్పాను . ఇక్కడ పొలిటికల్ విల్ వుండాలి . మీరు దయచేసి, వెళ్లండి, మీరు రావలసిన అవసరం వుంది . దానికి మాత్రం చస్తే ఒప్పుకోరు . మీరు పోండి అంటారు . మేము పోతే అయ్యేటట్లు అయితే రాజశేఖరరెడ్డిగారు, ఒవైసి, నర్సింహయ్యగారు ఎవరు అయినా, రావడానికి రెడిగానే వున్నారు . ఆ రకంగా కాకుండా పొలిటికల్ విల్ లేకుండా మీరు మాటలు చెప్పి , తియ్యటి మాటలు చెప్పుతూ వుంటె, కరువు పోతుందా? ఈ దుర్భిక్షానికి కారణం ఏమిటంటె, ఇరిగేషన్‌కు,ఎలక్ట్రిసిటికి సరైన కేటాయింపులు లేవు . గతంలో కాంగ్రెసు అధికారంలో వున్నప్పుడు ప్లానులో 55 పర్సెంటు వాటికి మాత్రమే ఖర్చు చేయడం జరిగింది . కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం , 20 పర్సెంటు ఇరిగేషన్‌కు, 19 పర్సెంటు ఎలక్ట్రిసిటికి పెడుతున్నారు . మొత్తం 40 పర్సెంటు మాత్రమే ఖర్చు చేస్తున్నారు . మీరు ఓట్ల కోసం ఖర్చు చేస్తున్నారు . కాంగ్రెసు పార్టీ ఓట్ల కోసం బ్రతకడం లేదు . కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు మేము వున్నప్పుడు రెండురూపాయలకు కిలో బియ్యం ఇవ్వాలని నిర్ణయించినప్పుడు మూడు రూపాయలు చేయాలని ఆ నాడు చెప్పారు . రెండు నుంచి మూడు రూపాయలు చేస్తే మా గతి ఏమి టి? అని మా మంత్రులు ఆనాడు అంటె, ముఖ్యమంత్రిగా వున్న శ్రీ జనార్దనరెడ్డిగారు కూడా చెప్పారు . కేవలం ఓట్లు కాదు మన పరమావధి అని అన్నారు . బియ్యం ధర పెంచితే ప్రమాదం అవుతుంది. 900 కోట్లతో చెక్ డామ్‌లు, వాటర్‌షెడ్లు కట్టించి సాధించింది ఏమిటి? మీ ఎకనమిక్ సర్వేలోనే వుంది . 1998-99లో నీరు,మీరు లో తప్పు చేశాము అన్నారు . మీరు ఇచ్చిన పుస్తకాల్లో ఆనాడు 8.10 వుంటె, 2001-2002లో 5.6 శాతం వుంది . ఇది పెరిగిందా? మీరు దయచేసి చెప్పాలి .

ఉ. 10.30

It is published by your government. నీరు-మీరు ఏమిటి? పూర్వం ఇంకుడు గుంతులు అన్నారు. ఎక్కడ పెట్టారు? సెక్రెటేరియెట్, కలెక్టరేట్స్‌లో పెట్టారు. పల్లెలలో జాలాడం గుంటలు అంటాము. వేస్ట్ వాటర్ అక్కడ స్టోర్ చేస్తాము. దానికి కవర్ పెడతాము. దుర్గంధం బయటకు రాకూడదని, దోమలు పెరగకుండా ఉండాలని, అప్పుడు గల నాలెడ్జితో పెడితే, ముఖ్యమంత్రిగారు కలెక్టరేట్స్‌లోను, ఎం.ఆర్.వొ ఆఫీసులలోను, సెక్రెటేరియెట్‌లోను ఇంకుడు గుంతలు పెట్టించారు. వాటి వల్ల 8.10 శాతం నుండి 5.8 శాతానికి వచ్చింది. దోమలయితే కుట్టే పని లేదు. ముట్టుకుంటే చాలు చేతికి రక్తం అంటుకుంటుంది. ఇంకుడు గుంతల వల్ల ఈ రకమైన పరిస్థితికి తెచ్చింది ఈ రాష్ట్ర ప్రభుత్వం. చెక్‌డ్యామ్స్ కట్టడానికి మేము వ్యతిరేకం కాదు. మంచిదే. అది కూడా ఒక ప్రాసెస్. వద్దనడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదేమిటి? చెక్ డ్యామ్స్ ఎవరికి ఇస్తున్నారు? పచ్చ చొక్కాలు వేసుకున్న తెలుగుదేశం వారికి, వారి అనుచరులకే కానీ ప్రజలకు కాదు. వారి పార్టీ వారికే ఇచ్చిన ఫలితంగా చెప్పులు లేని వారు కూడా హోండా మోటర్ సైకిల్స్, సుమోలు, ఎ.సి కార్లలో తిరుగుతున్నారు.ఎప్పుడయినా మీకు వ్యతిరేకం వస్తుందనుకుటే ముఖ్యమంత్రిగారిని చూసి కాదు మంత్రులను చూసి కాదు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను చూసి ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుంది. చెప్పులు లేని వారు కూడా సుమో జీపులలో తిరుగుతున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత అన్యాయంగా ప్రవర్తిస్తోంది. కేవలం కొందరు వ్యక్తులకు లాభాలు కలుగచేస్తోందనే ఆవేదన రాబోయే ఎలక్షన్స్‌లో తెలుస్తుంది. ఆరోపణల గురించి మేము ఎప్పుడయినా చెబితే, మా లీడర్ చెబితే , ముఖ్యమంత్రిగారు, మంత్రులు అంటారు, స్పెసిఫిక్ కంప్లయింట్ ఇవ్వండి ఎంక్వయిరీ చేస్తాము, యాక్షన్ తీసుకుంటాము అంటారు. అదొక రొటీన్ పదం అయింది. ఎన్ని సార్లు స్పెసిఫిక్ కంప్లయింట్స్

ఇవ్వాలి? పోయిన సారే చెప్పాము. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద అనంతపూర్‌లో పెదమడుగు మండలంలో అన్ని మండలాలలో కంటే ఎక్కువ పనులు జరిగాయి. ఎక్కువ బియ్యం కేటాయించారు. అయితే అక్కడ అన్నీ బోగస్ పనులే. ఏ పనీ జరగలేదంటే, స్పెసిఫిక్‌గా చెప్పమంటే చెప్పాము. మంత్రులకు, కలెక్టర్స్‌కు, ఇంజనీర్స్‌కు చెప్పాము. అయినా ఈ నాటి వరకూ వెరిఫై చెయ్యలేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

నా నియోజక వర్గంలో వెంకటాపల్లిలో నర్సింహయ్య అనే జడ్.పి.టి.సి ఉన్నారు. తాడిపత్రి మండలం. చెక్ డ్యామ్స్‌కి రు. 50 లక్షలు డ్రా చేశారు. చేసింది నాసిరకం పనులు, అసలు కొన్ని పనులే జరగలేదని కలెక్టర్స్‌కు, పి.డికి కంప్లయింట్ ఇస్తే, ఈ నాటి వరకూ నిమ్మకు నీరెత్తినట్లున్నారే కానీ ఎటువంటి చర్యా తీసుకోలేదు. కంటితుడుపుగా ఒక ఆఫీసర్‌ను పంపారు. ఏం రిపోర్ట్ ఇచ్చారో కానీ చర్య మాత్రం తీసుకోలేదు. మేము పి.డిని, కలెక్టర్‌ను అడిగితే నిజమేననీ, ఆలోచిస్తున్నామనీ అన్నారు. అంటే ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి కలెక్టర్స్ మీదా, అధికారుల మీదా ఏ విధమైన కంట్రోల్ పెట్టుకుందో చూడండి. చెప్పమంటారు. ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమంటారు. రిటెన్‌గా, ఓరల్‌గా ఇవ్వమంటారు. అన్ని విధాలుగా ఇచ్చినా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంది. ఫుడ్ ఫర్ వర్క్ మీద గత శాసన సభలో ఎంత గొడవ జరిగింది? మంత్రుల పేర్లు పేరు పేరునా పిలిచి, చెప్పారు. మంత్రులకు, ఎం.ఎల్.ఎలకు సంబంధించిన వారిని చెప్పారు. ఏం చర్య తీసుకున్నారు? 31 లక్షల క్వింటాల్స్ బియ్యం వస్తే, ఏ రాష్ట్రానికీ ఇంత వరకూ ఆ రకంగా రాకపోతే, దానికి గాను జరిగిన పనులు ఎన్ని? దుర్వినియోగం ఎంత? ప్రతి వారు కరవు, కరవు అంటారు. కరవు వస్తుందని తెలుసు. మన హైటెక్ మంత్రిగారికి తెలుసు. ఈ సంవత్సరం కరవు ఉంటుందని, తీసుకోవలసిన జాగ్రత్తల విషయంలో అశ్రద్ధ చేస్తున్నారు.ఆగస్ట్‌లో కరవు వస్తే, ఫాడర్‌కు, త్రాగు నీరుకు ఏం చేశారు? ఒక్క రూపాయి కూడా ఖర్చు చెయ్యలేదు. ముందుంది ముసళ్ల పండుగ. ఐ.డి.బి మీటింగ్‌లో చెప్పాము. రాష్ట్రంలో వర్షాలు ఫెయిల్ అయినాయి. హెచ్.ఎల్.సి వాటర్ రాదు. కనుక ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఫాడర్‌కు, త్రాగునీటికి ఏర్పాట్లు చెయ్యండి. ఆగస్ట్‌లో చెబితే ఇంత వరకూ అనంతపూర్‌లో ఫాడర్ లేదు. ఏం చెబుతున్నారు? రెండు వ్యాగన్లతో గడ్డి తెప్పించారట. దానికెంత ఖర్చయింది? అనంతపూర్‌కి కావలసిన గడ్డి ఎంత? ఆ నాడే చెప్పాము. డిసెంబర్ నుంచీ గడ్డి డిస్ట్రిబ్యూట్ చెయ్యకపోతే ఈ జిల్లాలో పశువులుండవు అంటే పట్టించుకోలేదు. ఎందుకు? ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కరవు మీద ఎక్కడా శ్రద్ధ లేదు. అనంతపూర్‌లో డి.డి.ఆర్.సి సమావేశం జరగలేదు. అసలే దారుణమైన కరవు ప్రాంతం. ప్రతి సంవత్సరం కరవు ఉండి, ప్రజానీకం బాధపడితే, డి.డి.ఆర్.సి మీటింగ్స్ జరిపి 7, 8 నెలలు అవుతోంది. శ్రీనివాస రెడ్డిగారు వెళ్లిపోయినప్పటి నుంచీ మాకు జిల్లా మంత్రి లేరు. వారున్నప్పుడు కూడా వివిధ కారణాలతో కొంత కాలం మీటింగ్స్ జరగలేదు. ఈ జిల్లా కరవు మీద రాష్ట్రప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో ఈ ఒక్క మాటతో తెలుస్తోంది. కేంద్ర బృందంతో చెప్పారు. రు. 100 కోట్లు మాత్రమే వ్యవసాయానికి చూపుతారు. వ్యవసాయం బాగా ఉంటే కరవు అనే మాట రాదు. రు. 100 కోట్లేనా వ్యవసాయానికి పెట్టేది? ఇంతకు ముందు 90 శాతం డ్రిప్ సబ్సిడీ ఉంటే 66 శాతం ఈ రోజున ఉంది. అనంతపూర్ జిల్లా దారుణమైన కరవు జిల్లా. వేలాది అప్లికేషన్స్ ఉంటే నామమాత్రంగా 199, 200 శాంక్షన్ చేసే పరిస్థితి ఉంది. వేణుగోపాల రెడ్డిగారు ఆయన తమకు కావలసిన డ్రిప్ ఇరిగేషన్ కోసం అప్లయ్ చేస్తే, అప్లికేషన్ ఎక్కడుందో తెలియదు. కాళ్లు అరిగేట్లు తిరిగారు. ఆయనకు కాళ్ల ప్రాబ్లమ్. నడవలేరు. అటువంటి వారు కలెక్టర్‌కు చెప్పి, హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ చుట్టూ తిరిగి, తిరిగి, విసిగి కూర్చున్నారు. వస్తే వస్తుందని అనుకుని కూర్చున్నారు. ఈ విధమైన పరిస్థితి ఉంది. కరవు పోవాలంటే ఒకటే మార్గం. మేము అధికారం వదిలేనాటికి అంటే 1995 నాటికి రు. 6 వేల కోట్లు మాత్రమే అప్పు చేశాము. అప్పు చెయ్యడం తప్పని నేను అనుకోవడం లేదు. 20వ శతాబ్దంలో అప్పు లేకుండా ఎవరూ డెవలప్ కాలేరు. అప్పు చెయ్యవలసిందే. దేనికి అప్పు తెస్తున్నారు? నా దృష్టిలో గవర్నమెంట్, ఒక చిన్న సంసారం వంటిది. ఏదయినా చిన్న సంసారం బాగుపడాలంటే, ఒక ఇండస్ట్రీ ఏదయినా పెట్టుకోవాలనుకుంటే ఎస్.ఎఫ్.సికో, ఐ.డి.బి.ఐకో, పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌కో పోయి అప్పు తెచ్చి, ఇండస్ట్రీ పెట్టుకుంటే బాగుపడతారు. సెంట్రల్ బ్యాంకుకో, కోఆపరేటివ్ బ్యాంకులకో పోయి అప్పు తెచ్చుకుని, ఒక బావికి బోర్ వేసుకుంటే, దానిని సద్వినియోగం చేసుకుంటే, వారు బాగు పడతారు. అట్లా కాకుండా, కొందరుంటారు, కడప,

అనంతపూర్ వంటి చోట్ల హెడ్‌క్వార్టర్స్‌లో సెంట్రల్ బ్యాంక్ అప్పు రాగానే, ఆ డబ్బు జేబులో పెట్టుకుని, జల్సా చేసుకుని, అనుకున్న కార్యక్రమం ఏదీ సాధించకుండా, రోజు రోజుకూ దివాలా తీసి, చివరకు కూలి చేసుకునే పరిస్థితికి వస్తారు. సద్వినియోగం చేసుకున్న కుటుంబాలు బాగుపడతాయి. ఆ కుటుంబాలలో పిల్లలు బాగా చదువుకుంటారు. సరైన సమయంలో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేస్తారు. బాగుంటారు. రు. 57 వేల కోట్ల అప్పు తెచ్చారట. నేను ఎందుకు అప్పు తెచ్చారని అనడం లేదు. సద్వినియోగం చెయ్యడం లేదని అన్నాను. అనుత్పాదక రంగాలకు పెడితే ఏం ఉపయోగం? వోట్లు బాగా వస్తాయి. వచ్చే సంవత్సరం ఎన్నికలు. ఈ ముఖ్యమంత్రిగారు లాభం లేదనుకుని, ఒక్కొక్క మనిషికీ రు. 1000 చొప్పున వోటుకు ఇచ్చి, గవర్నమెంట్ డబ్బు ఇచ్చి, వోట్లు కొని వేయించుకున్నా నేనయితే ఆశ్చర్య పోను.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డా. ఎస్. అరుణ(గుంటూరు-2)ః అధ్యక్షా, ఆయన ఏం మాట్లాడుతున్నారు? అదేం పద్ధతి?

(ఇంటరప్షన్స్)

ఉ.10.40

Sri J.C. Diwakar Reddy: Please sit down. Kindly ఇదే మాట నేను మళ్లీ రిపీట్ చేస్తాను. ఈ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి గారు ''దీపం'' అని

(అంతరాయం)

ఎస్. అప్పు చేయడం తప్పు సరైన కార్యక్రమాలకు ఉపయోగించడం లేదు అని మా బాధ. వోట్లు సంపాదించాలన్న ఉద్దేశంతో చేసే కార్యక్రమాలు సరైనవి కావని మరొకసారి చెబుతున్నాను.

(అంతరాయం)

I have not used any unparliamentary word. మా ఉద్దేశ్యం ఏమైనా కానీ అనుత్పాదక కార్యక్రమాలు దీపం అంటారు. రోష్నీ అంటారు. ముందడుగు అంటారు. వెనుకడుగు అంటారు. ఇవన్ని ఏమిటి? ఇవన్నీ వోట్లు దండుకోవడానికి ఉపయోగపడే కార్యక్రమాలు తప్ప మరొకటి కావు. అందుకనే నేను చెబుతున్నాను. ఈ ముఖ్యమంత్రి గారు రు.57 వేల కోట్లు తెచ్చిన అప్పుతో సరిపెట్టుకుంటారా? నాకు నమ్మకం లేదు. నెక్స్ట్ ఇయర్ మరింత అప్పు తెస్తారు. ఈ తెచ్చిన అప్పును ఇరిగేషన్‌కు గాని, ఎలక్ట్రిసిటీకి కాని ఖర్చు పెట్టకుండా మరొక దానికి ఖర్చు పెట్టి వోట్లు సంపాదించుకునే మార్గానికి స్వస్తి చెప్పాలి. ఫైనాన్స్ మినిస్టర్ గారు ఉన్నారు. నేను వారికి మనవి చేసేది ఒక్కటే. రు.57 వేల కోట్లు అప్పు తెచ్చారు. చాలా సంతోషం. ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు రావాలంటే, కరవు పోవాలంటే ప్రతి అంగుళం భూమి నీరు పారితే తప్ప కరవు పోదు. కృష్ణాలో నీళ్లు అయిపోయాయి. పెన్నా, తుంగభద్ర నదులలో నీళ్ల లేవు. నీళ్లు ఉన్నది ఒక్క గోదావరిలోనే. గోదావరి డైవర్షన్ ఏదైనా సాధిస్తే తప్ప --

శ్రీ పి. రఘునాథ రెడ్డి(నల్లమడ):- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. --

SRI J.C. DIWAKAR REDDY: Please sit down. Why should I yield? You can take the opportunity later on.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి:- దీనిలో పాయింటాఫ్ ఆర్డర్ ఏముంది?

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: ఈ రాష్ట్రాన్ని కాపాడాలంటే గోదావరి తప్ప మరొక మార్గం లేదు.

శ్రీ పి. రఘునాథ రెడ్డి:- అధ్యక్షా, జె.సి దివాకర రెడ్డి గారు ఈ కరవు గురించి చాలా చక్కగా మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రాన్ని 31 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది. వీరు భవిష్యత్ ప్రణాళిక రూపొందించి, సమర్థవంతంగా పరిపాలించి ఉంటే ఈ రోజు ఇంత దుర్భరమైన కరవు వచ్చి ఉండేదా? ఆరోజులలో కరవు వచ్చినప్పుడు, భయంకరమైన పరిస్థితిలు వచ్చినప్పుడు ఒక్క పైసా ఖర్చు పెట్టి ఒక్క చుక్క నీళ్లు తేవడానికి ప్రయత్నం చేశారా? అనంతపురం జిల్లాలో రు.120 కోట్లు నష్ట పరిహారం మా ప్రభుత్వం ఇచ్చింది. ఎప్పుడూ కూడా వారు వేరుశనగ విత్తనాలు సరఫరా చేయలేదు. ఈ రోజున 5 వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు సరఫరా చేశాము. దివాకర రెడ్డి గారు కూడా మంత్రిగా ఉన్నారు. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితి బేరీజు వేసుకుని చూసుకోండి. ఎప్పుడూ కూడా ప్రపంచంలో ఎవరూ చేయనంతగా రు.323 కోట్లు ఒక్క అనంతపురం జిల్లాకు ఇస్తే ఇంత అన్యాయమైన ధోరణిలో ముఖ్యమంత్రి గారిపైన మాట్లాడడం ఎంతవరకు సమంజసం? ఆ ఆలోచన ఎందుకు చేశారు?

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి(రాయదుర్గ్):- అధ్యక్షా, రఘునాథ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. ఆయన ఇక్కడ శాసన సభ్యుడా, లేక ఏమిటో నాకు అర్థం కావడం లేదు. కాని అనంతపురం జిల్లాకు రు.320 కోట్లు బడ్జెటులో ఎక్కడా చూపించకుండా, కేటాయించకుండా, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను దానికి మళ్లించే కార్యక్రమాలు చేస్తున్నారు తప్ప ఎక్కడైనా right royal గా అసెంబ్లీలో బడ్జెటులో కేటాయించారా? మేము అధికారంలో ఉన్నప్పుడు విజయభాస్కర రెడ్డి గారు, జనార్థన రెడ్డి గారు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలో కరవు వచ్చినప్పుడు ఆయన మా వెంట తిరిగిన పెద్దమనిషి. ఆ విషయం ఆయన మర్చిపోయినట్లున్నాడు. ఆరోజున కరవులో డబ్బులు ఇచ్చి రైతులను ఆదుకున్నామా, లేదా ఆలోచన చేయమని కోరుతున్నాను. మేము అధికారంలో లేకపోయినా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే జోలి పట్టి అనంతపురం జిల్లాలో రు.22222 లు ప్రతి ఒక్కరికీ చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు ఇచ్చి ఆదుకున్నది మా కాంగ్రెస్ పార్టీ. మా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు అని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ బి. నారాయణ రెడ్డి(అనంతపూర్):- అధ్యక్షా, ఈ రోజు ఇక్కడ కరవు మీద డిస్కషన్ జరుగుతున్నది. కరవు అంటే పొట్టలో ఆకలి అవుతుంది. ఆకలి తీర్చుకోవడానికి ఏ విధమైన ఆహారం లేనప్పుడు ఏ విధంగా చేసుకోవాలనే తాపత్రయంతో చేసే వ్యవసాయ వృత్తిలో ఉన్నటువంటి వారికి నీళ్లు లేనప్పుడు బాధ కలుగుతుంది. ఆ రకమైన ఆకలి బాధ తీర్చడానికి ఆకలి గురించి తెలిసిన వ్యక్తులే చేయగలుగుతారు. ఈ రోజున మంత్రి అశోకగజపతి రాజు గారంటే నాకు గౌరవం ఉంది. ఆయన నీతీ నిజాయితే కలిగిన ఎంతో గొప్ప వ్యక్తి. ఆయన ఆకలి అంటే ఏమిటో తెలియని కుటుంబం నుంచి వచ్చారు. భగవంతుడు ఆయనను ఆకలి అంటే ఏమిటో తెలియని పరిస్థితిలో ఉంచాడు. కేవలం ఆరోగ్యం కాపాడుకోవడానికి మాత్రమే ఆకలి గురించి తెలుసు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- నారాయణ రెడ్డి గారూ కూర్చోండి. మీకు టైమ్ ఇచ్చినప్పుడు చెబుదురు కాని.

శ్రీ పి. అశోకగజపతి రాజు:– అధ్యక్షా, నాకు భయం వేస్తున్నది. కరవు చర్చ జరగాలని మనం చాలా రోజుల నుంచి ఆలోచించి, ఆలోచించి డేట్ ఫిక్స్ చేస్తే కరవు చర్చ కరవైపోయింది. మనకు ఉన్న సమస్య ఇది. ఇప్పటికి ఇవన్నీ మాటలు చూస్తే నేను ఇంతకు ముందే తమరి దృష్టికి తీసుకు వచ్చాను. తిన్నగా నో కాన్ఫిడెనెన్స్ మోషన్ ఇస్తే ఈ సమస్య రాదు. ఎంతవరకు వెళ్లిందంటే రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని రు.3.50 చేస్తే ఇక్కడ ఆ రోజు మేము ప్రతిపక్షంలో ఉండి గొడవ చేశామని దివాకర రెడ్డి గారు అన్నారు.

SRI J.C. DIWAKAR REDDY: That is from my party but not from your side. I never said like that.

శ్రీ పి. అశోకగజపతి రాజు:– ఎంతవరకూ అదే చూస్తే గౌరవ జనార్ధన రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రు.3.50 లు చేస్తే మేము ప్రతిపక్షంలో ఉండి గొడవ చేశామని ఆయన చెప్పారు. చెన్నా రెడ్డి గారు రు.1.90 లు చేశారు. ఆనాడు ఉన్న రాజీవ్ గాంధీ గారు నేను రు.1.85 లకు ఇస్తున్నాను. కిలో రెండు రూపాయలకు గవర్నమెంటాఫ్ ఏ.పి అమ్మి లాభం చేస్తున్నది అని స్టేట్మెంట్ ఇచ్చారు. ఇలాంటివి ఇది తీసుకు వచ్చి ఇక్కడ పెడితే నా భయం ఏమంటే మళ్లీ కరవు చర్చ ఉండదు. మళ్లీ తిట్ల దండకం అవుతుంది. ఈ తిట్ల దండకంలో నాకు అసలే ఆకలి తెలియదు. నేను మానవుడిగా పుట్టలేదు అని కొందరు పెద్దలు అంటే వారికి దండాలు తప్ప మరొకటి కాదు. చాలా విషయాలు రెయిజ్ చేశారు. చాలా డిమాండ్స్ చర్చకు వస్తున్నాయి. ఆ డిమాండ్స్ లో కరవు గురించి సలహాలుఇస్తే దానిని గురించి అదరమూ ఎదురుచూస్తున్నాము. ఇన్ని రోజుల నుంచి ఎదురు చూస్తున్నామని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఉ 10 . 50

శ్రీ జె సి దివాకర రెడ్డి : మేము మంచి సలహాలు గత 6 సంవత్సరాల నుండి ఇస్తున్నాము . మొదటే చెప్పాను . మావాళ్లు అతిరథ, మహారథులు గత 6 సంవత్సరాల నుండి మీకు ఎన్నో మంచి సలహాలు ఇస్తే రాష్ట్రప్రభుత్వం ఒక్క సూచన కూడా గ్రహించలేదు అనే ఉద్దేశ్యంతో నిరాశ, నిస్పృహలకు లోనై చర్చ జరపాలి కాబట్టి నాలాంటి వాడికి ఛాన్స్ ఇచ్చారు . అయినప్పటికీ మీకు మంచి సూచనలు ఇస్తున్నాము . ఒక్కటి కూడా ఆచరించనందుకు మీకు హ్యాట్సఫ్ . ప్రభుత్వం రు 57 వేల కోట్లు అప్పుతెస్తే ఎప్పుడూ సరైన పద్ధతిలో ఖర్చుచేయలేదు . నేను రామకృష్ణుడు గారికి మనవిచేస్తున్నాను . మీరు 80 వేల కోట్ల రూపాయలు అప్పుతెచ్చి గోదావరిలో 8 టిఎంసిల వాటర్ వేస్ట్ అవుతున్నది . దానిని జూరాల గానీ , శ్రీశైలం దగ్గరకు తెచ్చే మార్గం చూడండి . దానివలన వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ లకు తరువాత రాయలసీమ ప్రాంతానికి, అటు తరువాత టైల్ ఎండ్‌లలో వున్న మిగతా జిల్లావాసులకు ఉపయోగపడుతుంది అని చెప్పాము . ఇది మంచి సూచన కాదా ? ఇంకొక రు 25 వేల కోట్లు ఖర్చుచేయండి . మెయిన్‌టెనెన్స్‌కు ప్రతి సంవత్సరం మరొక రు 1000 కోట్లు ఖర్చు చేయండి . సంవత్సరానికి రు 6 వేల కోట్లు వడ్డీ కట్టగలిగిన మనం ఈ ప్రాజెక్టు మెయిన్‌టెనెన్స్‌కు మరొక రు 1000 ఖర్చుచేస్తే నష్టం లేదు . దీనివలన రు 5, 6 వేల కోట్లు బెనిఫిట్ పొందుతామని మనవిచేస్తున్నాను . ఈరోజు కరువు పారద్రోలడానికి ప్రపంచవ్యాప్తంగా ఈ రాష్ట్రప్రభుత్వంలో అన్నింటికంటే చాలా ధనవంతులు అప్పు ఇవ్వడానికి రెడీగా ఉన్నారు . జాయింట్‌గా కానీ, ఇండివిడ్యుయల్‌గా కానీ ప్రాజెక్టులు టేకప్ చేయడానికి సిద్ధంగా వున్నారు . ఒక్కొక్క రైతు మోటారు కోసం, పంపు కోసం ఒక లక్ష ఖర్చుపెట్టి బోర్లు, బావులు వేసుకునేప్పుడు కరంటు ఖర్చు సంవత్సరానికి 2, 3 వేలు ఖర్చుచేసేప్పుడు అప్పుతెచ్చి ఎకరానికి 5, 6 వందలుగా ఫిక్స్ చేయండి . ఆ విధంగా ట్యాక్స్ కట్టడానికి రాష్ట్రప్రజలు సిద్ధంగా వున్నారు . ఈ సందర్భంగా అక్కడవున్న శ్రీహరిగారు ఎప్పుడు మాట్లాడినా దీనిపై మీపార్టీ స్టాండ్ ఏమిటి చెప్పండి అంటారు . వాటర్ ఇష్యూపై మేము చెప్పింది, మా సహచరులు చెప్పింది బాగుంది, మీకు ఆచరించడం ఇష్టం లేకపోతే మీ ఇష్టం . ఇలాంటి డిస్ప్యూట్స్ విషయంలో క్లిష్టమైన పరిస్థితి వస్తే మీ స్టాండ్ చెప్పండి అనేమాట సరైనది కాదు . అపోజిషన్ చెప్పినవి మీరు స్వీకరిస్తున్నారా . మాకు ఏకాభిప్రాయం లేదనే మాట ఎప్పుడూ అటువైపు నుండి చెబుతారు . వాటర్ ఇష్యూ వచ్చేప్పటికి మీవైపు

నుండి మాకు పులిచింతల కావాలి అంటే మాకు వద్దు అనే పరిస్థితి ఉంది . నేను ఆ డీటెయిల్స్‌కు వెళ్లను గానీ, మా అపోజిషన్ సభ్యులంతా అడుగుతున్నాము, ఫ్రీ కరంటు ఇవ్వండి అని ముక్తకంఠంతో, ఏకకంఠంతో అడుగుత□ ంటే, మీరు వింటున్నారా చేస్తున్నారా ? మీకు ఇష్టం వచ్చిన పని చేస్తున్నారు . మాట్లాడితే అధికారం మాది , ప్రజలు మాకు మ్యాన్‌డేటరీ ఇచ్చారు మీరేమిటి మాకు చెప్పేది అని మాట్లాడుతారు ? వాటర్ విషయం వచ్చేప్పటికి మా సలహా ఎందుకు అడుగుతారు ? మా సలహా తీసుకుంటే మీకు సమ్మతం అనిపిస్తే ఆ రకంగా నడవండి తప్ప ప్రతిపక్షాలను బ్లేమ్ చేయడం వంచిది కాదు . అనంతపూర్‌ను రాష్ట్రప్రభుత్వం రక్షిస్తుంది అని అనుకోవడంలేదు . దేవుడే కరుణించాలి తప్ప మరొకటి లేదు . మీకు చిత్తశుద్ధి ఉంటే అనంతపూర్ జిల్లాను ప్రత్యేకజిల్లాగా తీసుకుని , మోసపుచ్చే ప్యాకేజి వద్దు . అనంతపూర్ జిల్లాకు అవసరం అయితే ఒక ఎమెండ్‌మెంట్ చేయండి . బావి లేక ట్యూబ్‌వెల్, ఉన్న ప్రతి ఒక్కరు కూడా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్ వాడాలి అని యాక్ట్ ఎమెండ్ చేయండి . గతంలో ఇచ్చినమాదిరిగా 90 శాతం సబ్సిడీ ఇచ్చి దానికి ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు కాల పరిమితి విధించండి . బావి ఉన్న ప్రతి ఒక్కరు వరి తప్ప, ఏ ఐ డి క్రాప్ వేసుకున్నా డ్రిప్ లేకపోతే స్ప్రింక్లర్ ఉండాలనే చట్ట సవరణ తెండి . ధర్మవరం, తాడిపత్రి, అనంతపూర్, రాయదుర్గం ఈ నాలుగు ఏరియాలలో పండ్లతోటలు ఎక్కువ ఉన్నాయి . వీటిని పెంచాలి అంటే 5 సం .లు పడుతుంది . అలాంటి పండ్ల తోటలు రైతు ఎంతో బాధతో కన్నీళ్లు కారుస్తూ, చెట్లను కొట్టివేస్తున్నాడు . ప్రతిసంవత్సరం ఎకరానికి రు 70 వేల నుండి ఒకటిన్నర లక్షల వరకు ఫలసాయం పొందే రైతు ఎందుకు కొట్టివేస్తున్నాడు అంటే అవి నీళ్లులేక నిట్టనిలువుగా ఎండిపోతున్నాయి . కొంతమంది రైతులు సంవత్సరానికి రు 4, 5 లక్షల ఆదాయం వచ్చే రైతులు నా కానిస్టిట్యుయెన్సీలో సోమరిపల్లె సర్పంచ్ లాంటివారు 12 బోర్‌వెల్స్ వేశారు . ఒక్కొక్క బోర్‌వెల్ రెండు మూడు రోజులు వచ్చి డ్రై అవుతున్నది . ఈ సందర్భంలో మరొక విషయం చెప్పాలి, తాడిపత్రి, అనంతపూర్, ధర్మవరం ఏరియాలో రెండు ఇంచ్‌ల నీళ్లు వస్తే బోర్‌వెల్ వేసిన వారికి రు 50 వేలు చెల్లించాలి . ఎన్నిరోజులు వస్తాయి అనేదానితో అతనికి సంబంధం లేదు . ఆ రకంగా వేసినా మరుసటిరోజు ఎండిపోతున్నాయి, రెండు మూడు రోజులకు ఎండిపోతున్నాయి . తన పంటను రక్షించుకోడానికి 12 బోర్‌వెల్స్ వేసినా సాధ్యం కాక 4 మైళ్లదూరంలో ఉన్న గ్రామం నుండి రు 5 లక్షలు ఖర్చుచేసి పైపులు వేసి, ఆ బావి ఆసామికి రు 1 లక్ష ఇచ్చి పంటను రక్షించుకుంటున్నారు . బత్తాయిపండ్లు టన్నుకు రు 12 వేల నుండి 16 వేలు ఉంది . ఎల్లనూరు, పుత్తూరు, ఏరియాలలో కంప్లీట్‌గా హార్టికల్చర్ ఉంటే, అక్కడ కుండలు తెచ్చి దానికి ఒక రంధ్రం ఏర్పాటుచేసి డ్రిప్ ఇరిగేషన్ మాదిరిగా ఉట్టి చెట్లకు కట్టి నీళ్లు పెడుతున్నారు . ట్రాన్స్‌పోర్టేషన్‌కు 60, 70 కిలోమీటర్ల దూరంలో వున్న చిత్రావతి, పెన్నా నదుల నుండి పంప్ చేసుకుని ట్రాక్టర్లద్వారా, లారీల ద్వారా నీళ్లు తీసుకుని వస్తున్నారు . దానికి ఖర్చు చేసుకోలేనివారు పాలిథిన్‌బ్యాగ్‌లో నీళ్లు నింపి గుండుసూదితో అతిచిన్న రంధ్రం చేసి చెట్టుకు కట్టి చుక్కల మాదిరిగా వదులుతున్నారు . ఇంత బాధ ఎందుకు పడుతున్నారు అంటే భార్య తాళిబొట్టు అమ్మి చెట్లు పెంచారు . కరువు వచ్చింది ఖరీఫ్ అయింది, రబీ అయింది కరువు వచ్చింది అని ప్రభుత్వం అంగీకరించిన తరువాత లాంగ్‌టెరం అయితే రు 500 సంవత్సరం క్రాప్ అయితే రు 1000, హార్టి కల్చర్ అయితే రు 4 000 ఎక్స్‌గ్రేషియాగా ఇవ్వాలని మీ మాన్యుయల్‌లో ఉంది . ఎంతవరకు ఇచ్చారు . ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు . గతంలో కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బు ఖర్చుచేయలేదు . మళ్లీ డబ్బులు , బియ్యం కావాలి అంటే ఎవరు ఇస్తారు ? ఉన్న డబ్బులు ఖర్చు చేయండి, బియ్యం ఇవ్వండి, పని ఇవ్వండి , అది లేకుండా కావాలి, కావాలి అంటే ఎవరు ఇస్తారు ?

ఉ.11.00

ఇంకొక మాట చెప్పాలి అధ్యక్షా ఈ సందర్భంగా. గత డిసెంబరు 6వ తారీఖున రాజ్యసభలోనూ, లోక్‌సభలోనూ సాక్ష్యాత్తు ప్రైమ్ మినిస్టర్‌గారే, బి.జె.పి. సభ్యులు కూడ వినాలి, చాల క్లియర్‌గా చెప్పారు ఇంటరెస్టు మాఫీ చేస్తాననే మాట. అధ్యక్షా, ఈ దేశంలో బిజెపి గవర్నమెంట్‌లో కాని, తెలుగుదేశం గవర్నమెంట్‌లో గాని ఒక ప్రధానమంత్రి పార్లమెంట్‌లో గాని, ఒక చీఫ్ మినిస్టర్ శాసనసభలో గాని చెప్పిన మాటలకు ఏ మాత్రం అయిన వాల్యూ ఉందో లేదో నాకు అర్థం కావడం లేదు. గతంలో అయితే శాసనసభలో కాని, పార్లమెంట్‌లో కాని ప్రైమ్ మినిస్టర్ గాని, చీఫ్ మినిస్టర్‌గాని ఏదైన చెపితే, దానిని శిలాశాసనంగా

అధికారులు ఆచరించేవారు. కాని ఈనాడు ప్రైమ్ మినిస్టర్ వడ్డీ మాఫీ చేస్తానని చెపితే, వచ్చింది ఏమిటి ? 20 శాతం వడ్డీ . అంటే 100 రూలు వడ్డీ ఉంటే, అందులో 20 రూపాయలు మాఫీ, 80 రూలు పే చేయవలసిందే. అది ఎవరికి లాభం ? ఎక్కడ లాభం ? ముఖ్యమంత్రిగారు ఎందుకు ప్రైమమినిస్టర్ మీద ఒత్తిడి తీసుకొనిరాలేకపోతున్నారు ? పార్లమెంట్‌లో అనౌన్స్ చేసినప్పటికీ అది ఆచరణలోకి రాకపోతే ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ప్రజాస్వామ్యం చచ్చిందా, బ్రతికిందా అనే మాటను మీరు అడగలేకపోతున్నారు. ఆ రకమైన పద్ధతులున్నాయి. అంతేకాదు, ఇక వలసల విషయానికి వస్తే అధ్యక్షా, ఉరవకొండ ఎం .ఎల్.ఏ.గారు ఇక్కడ లేరు, వారి నియోజకవర్గంలో గోవిందమ్మ అనే ఎం.పి.టి.సి. హెచ్.ఎల్.సి. కింద మూడు ఎకరాల భూమి సాగు చేసుకొంటూ ఉంది. అట్లాగే మెట్ట భూమి అయిదు ఎకరాల వరకు ఉంది. మూడు పంచాయితీలకు సంబంధించిన ఎం.పి.టి.సి. ఆమె. ఆమెకు తిండికి గడవకపోతే, ఆమె కొడుకులు ముందే కూలీ నాలీ చేసుకోవడానికి వలస పోతే, ఈమె రాళ్లు రప్పలు మోయడానికి, కూలీ నాలీ చేసుకోవడానికి, సిమెంట్ బస్తాలు మోయడానికి మహారాష్ట్రకు వలస పోయింది అంటే పరిస్థితులు ఎంత భయంకరంగా ఉన్నాయో ఆలోచన చేయాలని కోరుతున్నాను. అంతేకాదు అధ్యక్షా, మహానుభావుడు మా నల్లమడ నియోజకవర్గ శాసనసభ్యులు రఘునాథరెడ్డిగారు చెప్పిందే చెపుతారు. ఆయన ఊరు నుండి ఎంతమంది వలస పోయారో అడగండి. ఎంతమంది ఆత్మహత్యలు చేసుకొన్నారో చెప్పమనండి. ఆఖరుకు ఈ ప్రభుతం సప్లయ్ చేసే స్పూరియస్ మందు త్రాగి ఆత్మహత్య చేసుకొందామని రైతులు ప్రయత్నిస్తే, ఆ మందు చచ్చిపోవడానికి కూడ ఉపయోగపడని పరిస్థితులున్నాయి. త్రాగిన వాళ్లు యమ యాతన పడి, మూడు, నాలుగు రోజుల తరువాత చనిపోతున్నారు. ఎందుకు ఈ మాట చెపుతున్నాను అంటే ఈ ప్రభుత్వం విత్తనాలను, పురుగు మందులను ఏ రకంగా ఈ రాష్ట్రంలో సప్లయ్ చేస్తున్నదే ఆలోచన చేయమని కోరుతున్నాను.....

శ్రీ ఇ. దయాకర్ రావుః ఆ కంపెనీలు అన్నీ మీ వాళ్లవే అని (శ్రీ ఇ. దయాకర్‌రావు అన్నారు )

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అటువంటి కంపెనీలు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఉన్నవి మీవే . మంత్రిగారికి బాగా తెలుసు. ఆయన చాల పెద్ద మనిషి. హృదయపూర్వకంగా నిజాలను ఒప్పుకొనే మనిషి ఆయన. ఆయన్ని చెప్పమనండి చాలు.....

(అంతరాయం )

మా పార్టీలో ఉన్నారు, మీ పార్టీలోనూ ఉన్నారు. ఆయనలాంటి వారు , గజపతి, వంటి ఒకరిద్దరు మాత్రమే మీ పార్టీలో ఉన్నారు. వారూ కూడ మీ పార్టీలో ఉండవలసిన వ్యక్తులు కాదు. పొరపాటున మీ పార్టీలో వచ్చారు.

అధ్యకా, నేను ఇందాకే చెప్పాను, నల్లమడ నియోజకవర్గంలోని రంగంపల్లి గ్రామంలో జయరామ్ అనే వడ్డెర పిల్లలకు మందులు ఇప్పించుకోలేక ఆయన భార్యను తాకట్టు పెట్టాడు. ఇంతకంటె దౌర్భాగ్యమైన పరిస్థితి ఉంటుందా అని అడుగుతున్నాను. అట్లాగే ప్రక్కనే ఉన్న జయరామ్‌గారి నియోజకవర్గంలో నార్పల ఏరియాలో ఎంత దౌర్భగ్యకరమైన పరిస్థితులు ఉన్నాయో చూడండి. బ్యాంకు రుణాలు వసూలు కాలేదని చెప్పి, 65 మంది రైతుల యొక్క ఆస్థులను జప్తు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఇకపోతే అధ్యక్షా, కృష్ణా జిల్లా ఉంది. ఎప్పుడూ అక్కడ కరవు అనే మాట వినలేదు. ఎప్పుడైనా తక్కువ వర్షపాతం నమోదు అయిందనే మాట విని ఉంటే ఉండవచ్చు తప్ప కరవు అనే మాట వినలేదు. ఈవేళ, కృష్ణా, ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాల్లో 26 వేల మంది మత్స్యకారులకు పనులు లేవు. చేపల చెరువులన్నీ ఎండిపోయాయి. త్రాగునీటి సమస్య అట్లాగే విపరీతంగా ఉంది. ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాల్లో కూడ ఆత్మహత్యలు, ఆకలి మరణాలు సంభవించాయి. ఇక్కడ మా సభ్యులు రావుగారు, ఆయన ఎం .ఎల్.ఏ. కమ్ డి.సి.సి. ప్రెసిడెంట్, మొన్ననే ఆయన ప్రాంతంలోని రైతుల్ని పరామర్శించి వచ్చారు. ఆ ప్రాంతంలో పిడబ్ల్యూఎస్ స్కీమ్స్ పనిచేయనవి చాల ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెపుతుంటారు, ఇక్కడ మంత్రులు చెపుతూ

ఉంటారు, జిల్లాల్లో కావలసినంత డబ్బు ఉంది, డ్రికింగ్ వాటర్‌ప్రాబ్లమ్ లేదు, ఫొడర్ ప్రాబ్లము లేదు, తిండికి ప్రాబ్లము లేదు , దేనికీ ప్రాబ్లమ్‌లేదని స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. కాని ప్రాక్టికల్‌గా అక్కడ చూస్తే పిడబ్ల్యూఎస్ స్కీమ్స్ పనిచేయడం లేదు. అంత ఎందుకు అధ్యక్షా, అనంతపురం జిల్లాలో 250 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి సత్యసాయిబాబాగారు మాకు నీటి వసతి సదుపాయం కలుగచేస్తే ఆనాడు ఈ ప్రభుత్వం చేసిన వాగ్దానం ప్రకారం మూడు టి.ఎం .సి.ల వాటర్‌ను మీకు సెపరేట్‌గా ప్రొవైడ్ చేస్తామనే మాట చెప్పారు. మూడు టి.ఎం .సి.లు కాదు కదా, ఒక్క చుక్క నీరు అయినా ఈ రోజు మీరు ఇవ్వలేకపోతున్నారే. ఇది ప్రభుత్వం యొక్క దౌర్భాగ్య పరిస్థితి అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, నిన్నటి మొన్నటి వరకు సత్యసాయిబాబాగారే ఈ స్కీమ్‌కు అయ్యే కరెంట్ బిల్లును కడుతూ వచ్చారు. ఎంత కాలం ఆయన మటుకు కట్టాలి ? మేము కట్టలేము, మీరేకట్టుకోండి అని ఈ ప్రభుత్వానికి చెపితే, చివరకు ఈ రోజు ఆ భారాన్ని పంచాయితీల మీద వేశారు. అసలు ఇప్పుడు కరెంటే లేదు. ఆగష్టు 15 వతేదీ నుండి 24 గంటలూ కరెంట్ ఉంటుందని మంత్రిగారు చెప్పారు. వారేమో బ్రహ్మాండమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము ఈనాటి వరకు కూడ ఎప్పుడు కూడ 24 గంటల అన్ ఇంటరెప్టెడ్ కరెంట్ వచ్చింది చూడనే లేదు. 24 గంటలు అన్నారు, అది పోయి 9 గంటలు అన్నారు, 9 గంటలు పోయి, 7 గంటలు అన్నారు, అదీ పోయి, ఈ రోజున మూడు , నాలుగు గంటలు కూడ కరెంట్ ఇచ్చే పరిస్థితి లేకపోతే రైతు ఏ విధంగా బాగుపడతాడు ? ముఖ్యమంత్రిగారు మహోపన్యాసం ఇస్తారు, ఎక్కడైనా సరే బావులు డ్రై అయితే చెప్పండి, మీ కరెంట్ కనెక్షన్‌లు సరెండర్ చేయండి, మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు కనెక్షన్ ఇస్తామనే మాట చెప్పారు. అయితే అధ్యక్షా, అలా సరెండర్ చేసిన వారికి కూడ ఈ రోజున నల్గొండ జిల్లాలో బిల్లులు వస్తున్నాయి. లేదూ, అధ్యక్షా, ఒక ట్యూబ్‌వెల్ కాని ఒక బావి గాని 5 ఎకరాలకు ఇరిగేషన్ ఉంటుంది అనే నమ్మకంతో త్రవ్వుకుని, దాంట్లో ట్యూబ్‌వెల్ వేసుకున్నాడు. ఈ ముఖ్యమంత్రిగారేమో కరెంట్ ఇవ్వలేక, ఈ కరవు కాలంలో ఎందుకు వ్యవసాయం చేసుకొంటారు, మోటార్లు పెట్టుకుంటారు, మీరు సరెండర్ చేయడంటారు. నేను అడుగుతున్నాను, అధ్యక్షా, ఇప్పుడు 30 వేల బావులు డ్రై అయ్యాయి . మరో 2 లక్షల 20 వేల చిల్లర వెల్స్ ఉన్నాయి. మామూలు పరిస్థితుల్లో అయితే ఆ బావుల క్రింద అయిదారు ఎకరాలు సాగు అవుతాయి. అయితే ఎండిపోని బావుల ద్వారా అయినా ఈవేళ 5 ఎకరాలు సాగు కాకపోయినా, 20 సెంట్లు,30 సెంట్లు, 50 సెంట్లు అయినా సాగవుతున్నది ఇంకా. దానిని కూడ వద్దు, సరెండర్ చేయండని ముఖ్యమంత్రిగారు చెప్పడం ఎంతవరకు న్యాయం? ఇంకా 1 లక్షా 70 వేల బావులుంటే, వాటిని కూడ మీరు సరెండర్ చేయమని అడగడం ఎంతవరకు సమంజసం అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అది కరెక్టు కాదు.

ఇక ఫొడర్ విషయానికి వస్తే అధ్యక్షా, ఏమిటి అధ్యక్షా, ఆగష్టు నెలలో చెప్పితే, ఒక్క అనంతపురం జిల్లాకు రెండు రైళ్ల తప్ప ఏ జిల్లాకు అయినా మీరు ఫొడర్ సప్లయ్ చేశారా అని అడుగుతున్నాను. ఆదిలాబాద్, నల్గొండ, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలకు చేశారా? కడప, చిత్తూరు , ఏ జిల్లాకు మీరు సప్లయ్ చేశారు ? అయినా వెర్రి కాకపోతే, రైతులు ఇంకా అయిదు ఎకరాలు కాకపోయినా, ఎకరమో, అర్థ ఎకరానికి నీళ్ల ఉంటే, దాంట్లో మీరు ఫొడర్ పండించుకోండి అని రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలి. కాని ప్రభుత్వం చెప్పేదేమిటి అధ్యక్షా? మేము ఏదో విత్తనాలను 50 శాతం సబ్సిడీ కింద ఇచ్చాం అంటున్నారు. బోడీ ఈ 50 శాతం ఏ మూలకు పనికి వస్తుంది ? 200 రూపాయాలా మీరు ఇచ్చే సబ్సిడీ ? ఎకరానికి మీరు 2 వేల రూ.లు ఫిక్స్‌చేశారు. అందులో ట్రాన్స్‌పోర్టుకు పోతుంది. ఈస్ట్, వెస్ట్ ల నుండి అనంతపురానికి రావాలంటే నాలుగైదు వందల రూ.ల ఖర్చు అయ్యే పరిస్థితి ఉంది.

ఉ.11.10

ఆ రకంగా కాకుండా, అయ్యా, ఎక్కడో కాదు ఇక్కడే పండించండి. లాభం రాని వేరుసెనగ ఎందుకు వేసుకుంటారు? సన్‌ఫ్లవర్ ఎందుకు పండిస్తారు? ఎక్కువ లాభం వచ్చే మార్గం చెబుతాం. గడ్డి పండించండి. ఎకరానికి రూ.5 వేలో రూ.6 వేలో ఎకరానికి ఇంటెన్సిటివ్ ఇస్తామని చెప్పండి. ఎక్కడికక్కడ పండిస్తే ఎంతో ఇంతో పశువులకు మేలు జరుగుతుంది. ఎక్కడో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వేస్తామంటే అక్కడ మాత్రం సరైన పరిస్థితులున్నాయా? లేవు. గుంటూరు జిల్లాకు వస్తే పల్నాడు ప్రాంతంలో

తెలుగు ఆడపడుచులు మైళ్ల కొద్దీ నడిచి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. అంతెందుకు? హైదరాబాదు సిటీలో ఎమ్మెల్యేలకు ఈ పరిస్థితి లేకపోవచ్చు గానీ, మంత్రులకు ఈ సమస్య ఉంది. రూ.400 లేక 500 పెట్టి ట్యాంకర్సు కొంటున్నారు. మీ దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి రాలేదా? హైదరాబాదు సిటీలో వాటర్ ట్యాంకర్సు వెయ్యి వరకూ ఉన్నాయంటే డ్రింకింగ్ వాటర్ పరిస్థితి ఇక్కడ ఏ రకంగా ఉందో మేము వేరే చెప్పాలా? మీకు తెలియదా?

అధ్యక్షా, కదిరి విషయానికి వస్తే, ఆ ఎమ్మెల్యే గారిక్కడ ఉన్నారు. కదిరి మునిసిపాలిటీలో బిందెడు నీళ్లకు రూ.5 లేక 6 పెట్టి కొంటున్నారు. నాలుగైదు రోజులకొకసారి బొటాబొటీగా నీళ్లు వస్తున్నాయి. కుళాయిల వద్ద తెల్ల వారగట్ల 2-3 గంటలకే ప్లాస్టిక్ బిందెలతో క్యూలో నిలబడుతున్నారు. ఈనాడు ఇత్తడి బిందెలు వాడే స్థితి లేదు. అలా క్యూలో నిలబడి సిగపట్లు, మెడపట్లు పట్టుకుంటున్నారు. నల్గొండలో నర్సింహులు అనే అతడు క్యూలో నిలబడి నిలబడి కాళ్లు చచ్చుబడిపోయి వికలాంగుడైపోయాడు.

ఏ పద్ధతిలో చూసినా రాష్ట్రంలో అభివృద్ధి సాధించలేకపోయారు. కరువులో మాత్రం అభివృద్ధి సాధించారు. చేసిన అప్పులు కూడా మీ కార్యకర్తలకు, పచ్చచొక్కా వాళ్ల కోసం ఉపయోగించారు తప్ప రైతులకు ఉపయోగించలేదు. మేజర్ ఇరిగేషనుకు ఖర్చు చేయలేదు. నేను ఒక కాంగ్రెసు సభ్యుడిగా అడుగుతున్నాను. రూ.20 వేల కోట్లో 30 వేల కోట్లో అప్పులు తీసుకువచ్చి, గోదావరి డైవర్షను తీసుకురండి. దానిని తెచ్చి, జూరాలలోనో లేక శ్రీకాకుళంలోనో కలపండి. అటు రాయలసీమలోను, ఇటు తెలంగాణాలోనూ ఆ బాధ తీరుతుంది. ఈనాడు ప్రాజెక్టుల నిర్మాణానికి 10-12 సంవత్సరాలు గతంలో లాగా పట్టదు. ఏ ప్రాజెక్టు కట్టాలన్నా ఇప్పుడు 2-3 సంవత్సరాలలో పూర్తయ్యే టెక్నాలజీ, మెషినరీ వచ్చాయి. కాబట్టి మీరెందుకు ప్రయత్నం చేయరు? దానితో బాటు మనకు మహా ప్రసిద్ధి గాంచిన ముఖ్యమంత్రి గారున్నారు అప్పులు తేవడానికి. హైటెక్ మంత్రి గారున్నారు అప్పులు తేవడానికి. ఆయనను తీసుకురమ్మనండి. చిత్తశుద్ధితో చేయండి. అంతేగాని కేవలం ఓట్ల కోసం చేసే కార్యక్రమాలు చేయవద్దు. దీపం మీద ఆధారపడవద్దు. ముందడుగు, వెనకడుగు మీద, రోప్మీ మీద ఆధారపడవద్దు. వీటిని చేయవద్దనడం లేదు. వీటితో బాటు అధిక ప్రాధాన్యత ఇరిగేషనుకు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎలక్ట్రిసిటీకి ఇవ్వాల్సిన అవసరం ఉంది. సిగ్గుచేటైన విషయం ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం పంపిన రూ.2,200 కోట్లులో కేవలం నూరు కోట్లు వ్యవసాయానికి పెడితే కేంద్రప్రభుత్వం అసలిక్కడ కరువే లేదని అనుకుంటోంది. సాధారణ స్థితిలో ఉందనుకుంటున్నారు. కేవలం రూ.100 కోట్లు. దీనికి ఇంపార్టెన్సు లేదు. ట్రస్టు లేదు. ఇది తప్పు కాదా? నేను మనవి చేసేది, అధిక ప్రయారిటీ ఇరిగేషనుకు ఇవ్వాలి. 'నీరు-మీరు' ఏ రకంగా ఫెయిల్ అయ్యిందో మీ పుస్తకాలలోనే చూపించాము. మీరు మొదలు పెట్టినపుడు 8.1 ఉంటే ఇప్పుడది 5.10 అయింది. అంటే ఎక్కువయిందా తక్కువయిందా? మీ బొక్కసానికే సరిపోయిందది. మీ కడుపులు నింపడానికే సరిపోయింది. అలా కాకుండా ఇరిగేషను అభివృద్ధి చెందినపుడే ఈ రాష్ట్రంలో కరువు పోతుంది. లేకపోతే పోదు.

ఫైనల్‌గా నా రిక్వెస్టు ఒకటే. మీరు అనంతపురం జిల్లాను రక్షించండి. అది ఎడారి కాబోతోంది. కల్లబొల్లి మాటలతో అసెంబ్లీలో రూ.383 కోట్ల ప్యాకేజీ ఇచ్చామనే మాట చెప్పవద్దు. చిత్తశుద్ధి ఉంటే సోషల్ ఫారెస్ట్రీ పెంచమనండి. ఫ్రూట్ బేరింగ్ చెట్లను, పెద్ద చెట్లను, వేప చెట్లను, మామిడి చెట్లను, చింతచెట్లను పెంచమని చెప్పండి. ఎకరానికి రూ.2,500 మాకు 5 సంవత్సరాల పాటు సబ్సిడీ ఇచ్చి మమ్మల్ని కాపాడండి. మాకు 90 శాతం డ్రిప్ ఇరిగేషను గాని స్ప్రింక్లర్ ఇరిగేషను గాని ఇప్పించండి. మాకు యాక్టు ఎమెండ్ చేయండి. ప్రతి భూమి, ప్రతి ఎకరం డ్రిప్ గాని స్ప్రింక్లర్ గాని ఏదో ఒకటి తీసుకునే తీరాలని, టైం బౌండు ప్రోగ్రాం పెట్టి, సంవత్సరమో రెండు సంవత్సరాలో నిర్ణయించి, యాక్టు ఎమెండు చేయండి. బలవంతం చేస్తే ఇది జరుగుతుంది తప్ప లేకపోతే అయ్యేది కాదు. అనంతపురం శాశ్వతంగా ఎడారి అయ్యే పరిస్థితి ఎంతో కాలంలో లేదని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా చెబుతున్నాను.

ఇక సీడ్ విషయం. మీకు తెలియంది కాదు. వారికి ఈవేళ ఒక కేజీ సీడ్ కూడా లేదు. 20 లక్షల ఎకరాల వేరుసెనగ పండే అనంతపురం లో ఈవేళ ఒక లక్ష క్వింటాళ్ల సీడ్ కావాలి. అనంతపురం, కడప, మహబూబునగర్, నల్గొండ, చిత్తూరు వీటన్నింటికీ సీడ్ ఉచితంగానో లేక 75 శాతం సబ్సిడీ మీదనో ఇవ్వాలని కోరుతున్నాను. అంతే గాని ప్రభుత్వం కేవలం ఇదేదో అసెంబ్లీలో చర్చ జరిగిందని, చర్చకు సమాధానం చెప్పామని కాకుండా చర్చ వృధా కాకుండా ఉండటానికి గాను కొద్దిగానైనా ఫలితం వచ్చేటట్లు ఈ ప్రభుత్వం ఆచరించాలని కోరుతున్నాను. అలాగే వలస పోయేవాళ్లను నిరోధించేలా కాంక్రీట్ గా ఆలోచన చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు తిరుగుతున్నారు. ఒక్కొక్క పర్యటనలో డైరెక్టుగానో, ఇండైరెక్టుగానో రూ.20 లక్షలు ఖర్చు చేస్తూ, ఒక గ్రామానికి వెళ్లి ఒకరికి పెన్షను ఇవ్వడమే గాని, రెండు మూడు ప్రాజెక్టులకు రూ.3 లక్షలు కూడా ఇవ్వడం లేదు.

అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ఎంత తమాషాగా ఉందో చూడండి. మహబూబునగర జిల్లాలో భీమా ప్రాజెక్టు ఉంది. దానికి రెండున్నర లక్షల రూపాయలు మాత్రమే బడ్జెటులో కేటాయించారు. అన్ని క్లియరెన్సులూ దానికి ఉన్నాయి. అట్లాగే నెట్టెంపాడుకు క్లియరెన్సులు లేవు. దానికి బడ్జెటులో రూ.50 కోట్లు కేటాయించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంత మోసం, ఎంత దగా చేస్తోందో చూడండి. అన్ని క్లియరెన్సులూ ఉన్న దానికి రెండున్నర లక్షల రూపాయలు కేటాయించి, ఏ క్లియరెన్సులూ లేని దానికి రూ.50 కోట్లు బడ్జెటులో కేటాయిస్తారా? అందువల్ల చిత్తశుద్ధితో చేయమని కోరుతున్నాను. చేసింది కొంతయినా న్యాయంగానూ, ధర్మం గానూ చేయండి. పది కాలాలు మీ పేరు, మీ ముఖ్యమంత్రి పేరూ చెప్పుకునేలా చేయండి. చెప్పిన అబద్ధం చెప్పకుండా పబ్బం గడుపుకుంటే లాభం లేదు. ఎల్లకాలం అందరినీ మోసం చేయలేరు. కొంతకాలం కొద్ది మందినే మోసం చేయగలరు. మీరే గ్రహించాలి. నేను మనవి చేసేది, మోసం చేసే వ్యవహారం చేయవద్దు. బడ్జెటులో కేటాయించిన దానికంటే ఇరిగేషనుకి అప్పు తెచ్చి అయినా ఏదో ఒక రూపేణా ఒక మంచి ప్రాజెక్టును తెచ్చి, ఈ 5 ఏళ్లలో ఒక మంచి పని చేశామని ఒక శాశ్వతమైన పని చేశామని, ఒక లక్ష ఎకరాలు అదనంగా నీటి సాగు కిందకు తెచ్చామని అనుకోడానికి వీలుంటుంది. ఈ విధంగా రేపటి సంవత్సరం కరువు రాకుండా ఇప్పటికే జాగ్రత్త పడి, కరువు వస్తే ఏ రకంగా చేయాలో అన్నటువంటి చర్యలు తీసుకుని ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలను రక్షించాలని కోరుకుంటున్నాను.

( మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

110 మునిసిపాలిటీలున్నాయి. వీటిలో 106 మునిసిపాలిటీలలో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లెం ఉందని మీరే ఒప్పుకున్నారు. ఏం చేస్తున్నారు? ఈ పరిస్థితి వస్తుందని మీకు తెలియదా? మీరు ఏ ప్రయత్నం చేయకపోతే మరి ముందుంది ముసళ్ల పండగ. సోమరితనం వదలి దూరదృష్టితో ఓట్లను దృష్టిలో ఉంచుకోకుండా, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, దయచేసి గుర్తు పెట్టుకోవాలని మరొకమారు మీ ద్వారా ప్రభుత్వానికి, తెలుగుదేశం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి విజ్ఞప్తి చేస్తూ నాకిచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సెలవు. జైహింద్.
ఉ. 11.20

శ్రీ యం . ధర్మారావు: అధ్యక్షా, ఈరోజు దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా కూడా భయంకరమైన కరువు పరిస్థితులు మనం చూస్తున్నాము. వాస్తవంగా 13 సంవత్సరాల తరువాత దేశంలోని 14 రాష్ట్రాలలో తీవ్రమైన కరువు పరిస్థితి వచ్చింది. గత 30, 40 సంంవత్సరాల తరువాత రాష్ట్రంలో ఇంతటి భయంకర పరిస్థితి చోటుచేసుకున్నది. అయితే 30 సంవత్సరాల నాటి కరువు పరిస్థితులు, అప్పటి నీటి వనరులు, అప్పటి జనాభా, అప్పటి పరిస్థితులు వేరు. ఇప్పటి నీటివనరులు, జనాభా, యిప్పటి పరిస్థితులు వేరు. అప్పటికి, యిప్పటికి చాలా వ్యత్యాసం వుంది. ఆనాటి అవసరాలకు, ఈనాటి అవసరాలకు చాలా వ్యత్యాసం వుంది. ఈయొక్క కరువుకాటకాలకు ప్రధాన కారకులం మనమే. వున్న అడవులను, చెట్లను, పశు సంపదను మనకు మనమే నాశనం చేసుకుంటున్నాము. జనాభా పెరుగుదల ప్రధాన కారణం కాగా ఆ జనాభాకు కావలసిన మంచినీటి సదుపాయం కాని,

నీటివనరులను గాని పెంచడానికి మనం ప్రయత్నం చేస్తున్నాము. బోర్లు వేస్తున్నాము. ఈ రకంగా రాష్ట్రంలో వేలాది, లక్షలాది బోర్లను వేస్తున్నప్పటికి అందులో సగానికి సగం బోర్లు ఎండిపోతున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలో 22 లక్షల పైచిలుకు వ్యవసాయ బావులు కానివ్వండి, బోరు బావులు కానివ్వండి వున్నాయి. అందులో 50 శాతం పైబడి బోర్లు కానివ్వండి, వ్యవసాయ బావులు కానివ్వండి ఎండిపోయినట్లు లెక్కలు చెబుతున్నాయి. రాబోయే రోహిణి కార్తె నాటికి , అంటే జూన్ 15, 16 తారీకుల నాటికి పరిస్థితి ఎలా వుంటుందో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. రాబోయే రెండు, మూడు మాసాల్లో భయంకరమైన పరిస్థితి రాబోతున్నది. వాస్తవానికి కరువును ఈ సంవత్సరం క ంటే వచ్చే సంవత్సరం ఎక్కువగా చూస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. కరువు పర్యవసానాలు వచ్చే సంవత్సరం అనుభవిస్తాము. పశు సంపద మీద, పక్షుల మీద, పర్యావరణం మీద, పసిపిల్లల మీద ఈ ప్రభావం ఎక్కువగా వుంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. వాస్తవంగా మంచినీటి కరువు అనేది ఇప్పుడు ప్రారంభం అయినా దీని పర్యవసానం రాబోయే సంవత్సరంలో ఎక్కువగా వుంటుంది. ఆర్థికపరమైన యిబ్బందులు, వ్యవసాయోత్పత్తుల, ఆహార ధాన్యాల కొరత, ఆకాశానికంటే ధరలతో అల్లాడే పరిస్థితులు వస్తాయి. ఈనాడున్న పరిస్థితుల దృష్ట్యా పేదలను, బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడానికి , రైతు కూలీలను ఆదుకోవడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున ముందుకు వస్తే ప్రజలు రాబోయే 50 సంవత్సరాల్లో కూడా మరచిపోరు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిని హర్షిస్తారని తెలియజేస్తున్నాను. గత సంవత్సరం చూసినట్లయితే ఒకవైపు అతివృష్టి, మరొకవైపు అనావృష్టి పరిస్థితులు ఏర్పడి రైతులు తల్లడిల్లారు. అనంతపురం, కడప జిల్లాలలో అధికవర్షాల వల్ల వరదలు రావడం, మరొక పక్క అదనుల్లో వర్షాలు లేక అనావృష్టి పరిస్థితులు దాపురించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు, భారతీయ జనతాపార్టీ పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం అర్థిస్తే , కేంద్రం రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులను అందించడం జరిగింది. 31 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం యిచ్చింది. కోట్లాదిమంది పేదలు, కూలీలు కడుపు చేతపట్టుకొని '' అన్నమో రామచంద్రా'' అని అలమటిస్తుంటే , ఇదుగో నేనున్నానంటూ వాజ్‌పాయ్ గారు ఆదుకున్నారు. ఈ రాష్ట్రంలో ఏ పేదవాడు కూడా కడుపుకు రెండు పూటలా తిండి లేదనుకునే పరిస్థితి ఏర్పడకుండా , కేంద్రం, రాష్ట్రం కరువు సహాయ చర్యలను చేపట్టడం జరిగింది. నాబాధ ఏమంటే ఈ బియ్యం పూర్తిగా సద్వినియోగం కాలేదనేది. ఇందులో అవకతవకలు జరిగిన విషయం మనం గుర్తుంచుకోవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం కరువు సహాయం కోసం పెద్ద ఎత్తున **యస్‌జివై** పథకం క్రింద , రాష్ట్రానికి స్పెషల్ కాంపొనెంట్ గ్రాంట్ క్రింద 5 లక్షల మెట్రిక్ టన్స్ బియ్యం యిప్పటికే విడుదల చేశారు. ఈ బియ్యాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసింది. రాయలసీమ, కోస్తా ఆంధ్ర , తెలంగాణాలను కూడా కరువు వదిలిపెట్టలేదు. అనేక సంవత్సరాలుగా అనావృష్టివల్ల బీటలువారిన అనంతపురం జిల్లా పరిస్థితి యింకా అధ్వాన్నంగా తయారయింది. మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు జిల్లాగా పేరు పొందింది. పాలమూరు జిల్లా శ్రామికులు ఏచేతులతోనైతే కష్టపడి నాగార్జునసాగర్ కట్టారో, ఏ ప్రాంతాన్నయితే తమ శ్రమతో సశ్యశ్యామలం చేశారో, వారు నేడు '' అన్నమో రామచంద్రా'' అని అలమటిస్తూ వలసలు పోతున్నారు. వీటన్నింటినీ వార్తా పత్రికల్లో పతాక శీర్షికల్లో వేస్తున్నారు. పాలమూరు జిల్లాలోని సుమారు పది లక్షల మంది పేద, బడుగు, బలహీన వర్గాల వారు పొట్ట చేతపట్టుకొని వలస పోయారు. పల్లెలు ఖాళీ అవుతున్నాయి. పశుగ్రాసం కరువైంది. పశువులు కబేళాలకు పోతున్నాయి. ఈ పరిస్థితులు యిలా వుండగా రాష్ట్రంలో కరెంట్ కోత విపరీతంగా వుంది. మరొకవైపు అప్పుల బాధ . పశువులకు త్రాగునీటి కొరత విపరీతంగా వున్నందున దాన్ని నివారించవలసిందిగా కోరుతున్నాను. ఇవన్నీ పతాక శీర్షికల్లో వివిధ పత్రికల్లో వస్తున్నాయి. మనుషులైతే పొట్ట చేత పట్టుకొని ఒక ప్రాంతానికి కాకపోతే, మరొక ప్రాంతానికి వలస పోతారు. కానీ మూగజీవులు పోలేవు కదా. మనది వ్యవసాయిక రాష్ట్రం . రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన లెక్కల ప్రకారమే మన రాష్ట్రంలో మూడున్నర కోట్ల పశు సంపద వుంది. ఈ సంవత్సరం వచ్చిన తీవ్రమైన కరువు కారణంగా పశువులు విపరీతంగా సంతకు పోతున్నాయి. వరంగల్ జిల్లాలోని పరకాల, నవాబ్‌పేట, దేవరకొండ, ఏ ప్రాంతంలో చూసినా వ్యవసాయానికి పనికివచ్చే పశువులు కబేళాలకు పోతున్నాయి. మరొక ఐదు నెలల తరువాత రోహిణీ కార్తె వస్తే , వర్షాలు వస్తే రైతులు విత్తనం వేస్తారు. అప్పుడు వ్యవసాయానికి కావలసిన పశుసంపద కరువవుతుంది. వెంటనే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా వున్న పశువులను స్వాధీనపరచుకొని, పనికి రానివాటిని మాత్రమే సంతకు పంపాలని

కోరుతున్నాను. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. కరువు కారణంగా శ్రీకాకుళం, అనంతపురం, అదిలాబాద్, నల్గొండ, వరంగల్, మెదక్, పాలమూరు జిల్లాలనుండి ప్రధానంగా వలసలు ప్రారంభమైనాయి. ఈ వలసలను ఆపడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం చేపట్టిన పనికి ఆహార పథకం క్రింద యింకా కొన్ని పనులు మిగిలాయి. కొన్ని పనులు పూర్తయినప్పటికీ బియ్యం కేటాయించని పరిస్థితి వుంది. వరంగల్ జిల్లాలో ఈమధ్య జరిగిన సమావేశంలో నేను ఈ విషయం మంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఏ జిల్లాలో అయితే పనికి ఆహార పథకం క్రింద పనులు పూర్తయ్యాయో, అటువంటి చోట్ల వెంటనే బియ్యం విడుదల చేయ వలసిందిగా కోరుతున్నాను. యస్‌జిఆర్‌వై గ్రాంట్‌గా వచ్చిన బియ్యం అయినా వారికి యివ్వవలసిందిగా కోరుతున్నాను. పేదలు, కూలీలు బయటి ప్రాంతాలకు వలసలు పోతున్నారు. ఈ వలస కార్యక్రమం ఇదే విధంగా కొనసాగితే వారి ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుంది.

ఉ.11.30

ఆరోగ్య పరిస్థితి క్షీణించి వారు ఆసుపత్రులలో చేరుతున్నారు. అందువల్ల ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రులలో బాగా రద్దీ ఏర్పడుతోంది. అయితే ఈ విధంగా వలసలు వెళుతున్న వారు తమ తమ రేషన్ కార్డులను, తమ తమ ప్రాంతాలలోనే ఒదిలిపెట్టి వెళ్లడం జరుగుతోంది. అందువల్ల ఆ విధంగా వలసలు పోతున్న వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలి. వారు పనుల కోసం వలసలు పోతున్నారు కాబట్టి, ఆ 3, 4 నెలలకూ యూజర్ ఛార్జెస్‌ను – వైట్ కార్డ్ హోల్డర్స్ దగ్గర వసూలు చేయడం లేదనుకోండి – మిగిలిన వర్గాల వారి దగ్గర వసూలు చేయకుండా వైద్యాన్ని వారికి అందుబాటులోకి తీసుకురావడానికి తగిన చర్యలను తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే, పశుగ్రాసం కొరత చాలా ఎక్కువగా వుంది. పశుగ్రాసం కొరతను నివారించేందుకు గాను, ఎక్కడైతే నీటి వనరులు వున్నాయో, ఎక్కడైతే ఒక ఎకరంలోనో, 3, 4 కుంటలలోనో పశుగ్రాసం కొరకు గడ్డి గింజలు వేసుకునేందుకు తగినన్ని నీటి వనరులు వున్నాయో, పశు సంవర్ధక శాఖ వారికి గింజలను ఇచ్చే కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలి. తక్షణమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లయితే రాబోయే కాలంలో చక్కటి ఫలితాలనిచ్చి, రైతాంగానికి కొంత ఊరట కలుగుతుంది. అనంతపురం జిల్లాలో జిల్లా కలెక్టర్ గారు ముందే ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనేక చెరువుల మధ్యలో కాని, ఇంకా తేమ వున్న ప్రదేశాలలో కాని గడ్డి గింజలు చల్లితే కనీసం కొంచమైనా గడ్డి వచ్చి పశువులకు మేత దొరుకుతుంది.

ఆ రకమైన పద్ధతిని రాష్ట్రంలో కరువు పీడిత ప్రాంతాలన్నిటికీ వర్తింప జేసి, ఫొడర్‌ను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించి వెంటనే సత్వర చర్యలు చేపట్టినట్లయితే మన రాష్ట్రంలోవున్న 3.50 కోట్ల మూగజీవాలు ఆహారం లేక చనిపోతాయనే బాధ లేకుండా వాటిని ఆదుకున్నవారం అవుతామని నేను ప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు నెలకొని వున్న కరువు పరిస్థితుల వల్ల గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు వలస పోతున్నారు. గర్భిణీ స్త్రీలు కూడా గ్రామాలను ఒదిలిపెట్టి వలసపోతున్నారు కాబట్టి వారి విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. వారిని ఐడెంటిఫై చేయవలసిన అవసరం వుంది. ఏ జిల్లాలో, ఏ గ్రామం నుంచి, ఏ హేబిటేషన్ నుంచి ఎంతమంది రైతు కూలీలు, మహిళలు, గర్భిణీ స్త్రీలు పనుల కోసమై ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం సేకరించవలసి వుంది. ప్రభుత్వం ఆ వివరాల సేకరణను ఇప్పుడు మొదలు పెట్టినా, ఏప్రిల్ 1వ తేదీనాటికి పూర్తయ్యే అవకాశాలు వున్నాయి. తదనుగుణంగా ప్రభుత్వం కేటాయింపులను పెంచవలసిన అవసరం వుంది. అప్పుడు మాత్రమే, ఆ జిల్లాకూ, ఆ ప్రాంతానికీ మనం సరియైన న్యాయం చేకూర్చిన వారం అవుతాము.

పాలమూరు నుంచి ముంబై, గుజరాత్, వంటి ప్రాంతాలకు వలసలు పోతున్నారు. ఇంతకు ముందు హైదరాబాదుకు వచ్చే వారు, ఇప్పుడు వారు హైదరాబాదుకు వచ్చే పరిస్థితి లేదు. హైదరాబాదులో కూలీల సంఖ్య పెరుగుతోంది, తద్వారా వారికి వచ్చే కూలీ మొత్తం తగ్గిపోతోంది. ఒక కూలీకి గతంలో రోజుకు రు.100, 110 వస్తూ వుంటే, ప్రస్తుతం వారు రు.60/- లకే పనిచేయడానికి ముందుకు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే వలస పోతున్న వారి వివరాలను పూర్తిగా సేకరించి, ఆ జిల్లాలకు, ఆ ప్రాంతాలకు, ఆ నిష్పత్తిలో కేటాయింపులు చేస్తే బాగుంటుంది. అదే విధంగా గర్భిణీ స్త్రీలకు, 3, 4 నెలల పాటు పౌష్టికాహారాన్ని అందించడానికి ఒక ప్రత్యేక ప్యాకేజ్‌ని రూపొందించి ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక నీటిపారుదల రంగం విషయానికి వస్తే, శాశ్వతమైన కరువు నివారణ చర్యలను చేపట్టవలసిన అవసరం వుంది. ఏ పార్టీ అధికారంలో వుంది అనేది కాకుండా, పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపట్టవలసి వుంది. గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు అధికారంలో వున్నాయి. నేను రాజకీయాలలోకి పోను కాని, ఈ రెండు పార్టీలూ అధికారంలో వుండగా శాశ్వతమైన కరువు నివారణ చర్యలకు పెద్దగా చర్యలను చేపట్టలేదు. ముఖ్యంగా మన రాష్ట్రంలో, అనేక సంవత్సరాలుగా పెండింగ్ ప్రాజక్టులు ఎక్కువగా వున్నాయి.

గోదావరీ జలాలను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసిన అవసరం వుంది. ఇప్పటికే ఆలస్యమైపోయింది. గోదావరీ జలాలను వినియోగంలోకి తేవడం విషయంలో అనేక మంది అనేక రకాల ఉద్యమాలు చేసినా, అనేకసార్లు అనేక మంది జైళ్లకు వెళ్లినా, ఆ నీటిని సద్వినియోగం చేసుకోవడంలో మనం విఫలం అవుతున్నాము. కాబట్టి ప్రభుత్వం ముందుకు వచ్చి, రాబోయే తరాలవారికి, రాబోయే 50 సంవత్సరాలలో ఆ నీటిని వినియోగించుకుని ఈ యావత్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే విధంగా తగు చర్యలను తక్షణమే చేపట్టాలి. మా భారతీయ జనతా పార్టీ ఆ అవసరాన్ని గుర్తించి, గత 3, 4 సంవత్సరాల నుంచీ ఉద్యమిస్తోంది.

ఇక ఈ సంవత్సరం కేటాయింపులను చూద్దాము. మా భారీ నీటి పారుదల శాఖా మంత్రి కడియం శ్రీహరిగారు గతంలో అనేక సార్లు ఉద్యమాలలో పాల్గొన్నారు. గత అనేక సంవత్సరాలుగా వరంగల్లు, కరీంనగర్, నల్గొండ జిల్లాలలో వున్న కరువు పరిస్థితి వారికి తెలుసు. 2.25 లక్షల ఎకరాలకు నీటి సదుపాయాన్ని కల్పించే ఎస్.ఆర్.ఎస్.పి. వరద కాల్వకు రు.60 కోట్లు ఈ సంవత్సరం కేటాయించారు. అయితే వారు చెప్పిన లెక్కల ప్రకారమే ఆ ప్రాజక్ట్ కాస్ట్ సుమారు రు.3000 కోట్లు వుంది. ఆ లెక్కన మీరు సంవత్సరానికి రు.60 కోట్లు చొప్పున కేటాయించుకుంటూ వెళితే ఎన్ని సంవత్సరాలు పడుతుంది ఆ ప్రాజక్ట్ పూర్తి కావడానికి ? వరంగల్లు జిల్లాలో 60000 ఎకరాలకూ, మహబూబ్‌నగర్ జిల్లాలో లక్ష ఎకరాలకూ ఎప్పుడు నీరు అందుతుంది ? ఆలేరు, యాదగిరి గుట్ట, రఘునాధపల్లె, జనగాం, లింగాల ఘనాపూర్, స్టేషన్ ఘనాపూర్, ధర్మసాగరం ప్రాంతాలకు నీరు ఎన్ని సంవత్సరాలకు వస్తుందో ఆలోచించాలి. మంత్రిగారు దీని మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని వరద కాల్వకు ఎక్కువగా కేటాయింపులు చేయవలసిన అవసరం వుంది. గతంలో మీరు కూడా ఈ ఉద్యమాలలో భాగస్వాములయ్యారు. గోదావరీ జలాలను తీసుకువచ్చే విషయంలో ముందర వుంటానని చెప్పారు.

శాశ్వతమైన కరువు నివారణ చర్యలను చేపట్టే సందర్భంలో నీటి పారుదలకు ఎక్కువగా నిధులను కేటాయించాలి. అదే విధంగా సంవత్సరాల కొలదీ కొనసాగుతున్న ఎస్.ఆర్.ఎస్.పి. ఫేజ్ 1, 2, లకు కాని, కొత్తగా తీసుకొచ్చిన ఎల్లంపల్లి ప్రాజక్ట్‌కు కాని, దేవాదుల ప్రాజక్ట్‌కు కాని, దుమ్ముగూడెం ప్రాజక్ట్‌కు కాని, పోలవరం ప్రాజక్ట్‌కు కాని, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ప్రాజక్ట్‌కు కాని, -- వీటికన్నిటికీ ప్రత్యేకమైన కేటాయింపులు చేయనట్లయితే, ఇదే విధంగా నత్తనడక నడుస్తూ, రాబోయే 50 సంవత్సరాలకు కూడా పూర్తి కాని పరిస్థితి వుంది. తత్ఫలితంగా ఎన్నిసార్లు కరువు వచ్చినా, ఇదే రకమైన చర్చ ఈ సభలో జరుగుతుంది, దానివల్ల ప్రయోజనం మాత్రం చేకూరదు.

పేద వర్గాల వారి ప్రయోజనార్థం, రైతు కూలీలను ఆదుకోవడానికి, తాత్కాలికంగా సర్దుబాటు చేస్తున్నాము, అందువల్ల కొద్ది కాలం మాత్రమే వారిని ఆదుకునే పరిస్థితి వుంటుంది కాని శాశ్వతమైన ప్రయోజనాలను ఇచ్చేందుకు ఈ రాష్ట్రంలో మిగిలి వున్న పెండింగ్ ప్రాజక్టులకు ప్రత్యేకమైన శ్రద్ధ వహించి, ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తే బాగుంటుంది. లేనట్లయితే, ఈ రకంగానే కరువును గురించి ప్రతి సంవత్సరమూ ఈ హౌజ్‌లో చర్చించుకోవడం రివాజు అవుతుంది.

రాబోయే కొద్ది సంవత్సరాలలో పెండింగ్ ప్రాజక్టులను పూర్తి చేసుకోవడానికి, నికర జలాలను వినియోగించుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పరంగా కాని, ప్రపంచ బ్యాంకు పరంగా కాని, కేంద్ర ప్రభుత్వ పరంగా కాని, నిధులను సమీకరించి ప్రాజక్టులను పూర్తి చేయాలి. ఫ్లడ్ ఫ్లో కెనాల్ పనులను మొదలు పెట్టారు, ల్యాండ్ అక్విజిషన్ చేసారు. అయితే క్రింది ప్రాంతాలైన రఘునాథ పల్లి, జనగాం, లింగాల ఘనాపూర్ ప్రాంతాల నుంచి ప్రధాన కాల్వను తీసుకురావడానికి ల్యాండ్ అక్విజిషన్‌ను చేయడానికి ముందుకు రావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.11.40

ఈనాడు రాష్ట్రంలో 2,68,000 బోర్‌వెల్స్ ఉంటే, ఈనాటికి 11,000 బోర్స్ఎండిపోయినట్లుగా, రాబోయే కొద్ది నెలల్లో 27,000 బోర్లు అదనంగా ఎండిపోయే పరిస్థితి ప్రభుత్వ లెక్కల ప్రకారంగా ఉంది. ఈనాడు అక్యూట్ డ్రింకింగ్ ప్రాబ్లమ్ 5,000 గ్రామాలలో ఉత్పన్నమయినది. అయితే 5,000 గ్రామాలలో ప్రత్యమ్నాయంగా ట్రాన్స్‌పోర్ట్ ద్వారా నీటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ 5,000 గ్రామాలతోబాటు ఇంకా అనేక గ్రామాలకు అవసరం ఉంది. ఈ రోజు అడ్డగోలుగా నిధులు ఇస్తే బోర్లు వేస్తున్నారు. గత సంవత్సరం చెప్పడం జరిగింది. అయినా కూడా మంచినీటి పథకాలు ఏర్పాటు చేసిన తరువాత దాని చుట్టూ ఉన్న 200 మీటర్ల పరిధిలో ఎక్కడ బోర్లు ఉండరాదు. అయినా స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల త్రవ్వుతున్నారు. అనేక ప్రాంతాలలో మంచినీటి పథకం ఎక్కడయితే ఉందో దాని ప్రక్కనే ఇంకొక బావి తీస్తున్నారు. ఉదాహరణకు నా నియోజకవర్గంలో రెండు గ్రామాల్లో నీరు ఉన్న చోట అక్కడే రాత్రికి రాత్రి అధికారులు కుమ్ముక్కయి బోర్లు త్రవ్వితే వెంటనే వాటిని మూసి వేయించడం జరిగింది. ఈ విధంగా ఇబ్బందికర పరిస్థితులను కల్పిస్తున్నారు. ఇటువంటి వాటిని అరికట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలి. వెనుకాడరాదు. మంచి నీటి వసతులు ఎక్కడున్నాయో, అక్కడ నుండి దానిని వాడుకోవడం కోసం ప్రైవేట్ వ్యక్తులు ఎంతోమంది ఉన్నారు. ఈనాడు వేలాది మంది అదనంగా బోర్లు వేయమనే డిమాండ్‌లో ఉన్నారు.

నేను రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే, ప్రత్యేకంగా శ్రద్ధ వహించి ఏ జిల్లాలో, ఏ గ్రామంలో ఏ తండాలో, ఏ దళితవాడలో నీటి కొరత ఉందో అక్కడ ప్రైవేట్ బోర్లను ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాను. రాబోయే మూడు, నాలుగు నెలల్లో రైతులకు,తాత్కాలికంగా డబ్బులు చెల్లించి వాటిని స్వాధీనం చేసుకొని పైప్ లేక ట్యాంకర్స్ ద్వారా స్వాధీనం చేస్తే బాగుంటుందితప్ప విచ్చలవిడిగా బోర్లు వేసే ప్రయత్నం చేస్తే ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. బోర్లు వేస్తే అవి ఫెయిల్ కావడం జరుగుతోంది. ఇప్పుడు శాంక్షన్ చేస్తేజూన్ నాటికి వాటిని డ్రిల్లింగ్ చేసే పరిస్థితి, అది మధ్యలో కాకుంటే ప్రమాదం కాబట్టి దీని వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. ఎండా కాలం వస్తే బోర్లు ఎండిపోతున్నాయి. డ్రౌట్ రిలీఫ్ ఫండ్ క్రింద శాంక్షన్ ఇస్తే మే లేకజూన్ నాటికి ఈ బోర్‌వెల్స్ గ్రౌండ్ అవుతాయి. దీనివల్ల పెద్ద ప్రయోజనం లేదు. వాటన్నింటిని ఆలోచన చేసి ఏ గ్రామంలో మంచి బోర్లు ఉన్నాయో,మంచి వ్యవసాయ బావులు ఉన్నాయో వాటి నుండి నీటిని ట్రాన్స్‌పోర్ట్ చేయడం లేదా పోర్టబుల్ పైప్‌లైన్స్ ద్వారా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఈ రోజు అర్బన్ ప్రాంతాలలో ప్రధానంగా 77 మున్సిపాలిటీలలో నీటి కొరత ఏర్పడబోతోంది. దానిలో 9 మున్సిపాలిటీలలో ముఖ్యంగా అక్యూట్ వాటర్ షార్టేజ్ ప్రాబ్లమ్ ఉంది.

ముఖ్యంగా కదిరి నియోజకవర్గంలో చూసినట్లయితే ఒక బిందె నీరు రు.2 నుండి రు.3 వరకూ కొనే పరిస్థితి ఉంది. అదే విధంగా వరంగల్ జనగాం పట్టణంలో అయితే వేరే వసరే లేదు. ఈ విషయంలో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. సూర్యాపేటలో ఫ్లోరైడ్ వాటర్ అధికంగా ఉంది. ఒక ప్రైవేట్ యాడ్ ఏజెన్సీ ఆ పట్టణం మొత్తం సర్వే చేస్తే, ప్రతిరోజూ సూర్యాపేటలో 8 లక్షల రూపాయల నీటిని వ్యాపారులు ఫిల్టర్ చేసి బాటిల్స్‌లో, క్యాన్స్‌లో నింపి అమ్మే పరిస్థితి ఏర్పడుతుంది. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా హడ్కోలోన్ శాంక్షన్ అయ్యింది. ఈ నాటి వరకూ గత రెండు, మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వాన్ని అనేకసార్లు మున్సిపల్ ఛైర్మన్లు కోరినప్పటికీ ఈనాటి వరకూ దానిని గ్రౌండ్ చేయకపోవడానికి కారణం ఏమిటి? అక్కడ నీరుంది. ఫిల్టరేషన్ పాయింట్స్ లేవు. లోన్ శాంక్షన్ అయ్యింది. ఫిల్టరేషన్ పాయింట్స్ ఈ రోజు వరకూ ఏర్పడలేదు. కాబట్టి దాని విషయంలో తమ ద్వారా క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

ఈనాడు హైదరాబాదు, విశాఖపట్టణంలో పెద్ద ఎత్తున మంచి నీటి సమస్య తలెత్తుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో 1000 అడుగులు త్రవ్వినా నీరు రాని పరిస్థితి ఉంది. మాదాపూర్ నుండి నుండి జూబ్లీహిల్స్ వరకూ రు.10 కోట్లు వెచ్చించి పైప్‌లైన్ వేస్తున్నట్లు తెలియజేశారు. హైదరాబాద్ పట్టణంలో నీటికిగాను పైప్‌లైన్ వేయడంలోకానీ, ఇతర వాటికి రిపేర్ల కోసం మొత్తం రు.22 కోట్లు, వాటర్ టాంక్స్ కొటేషన్ ఈ మధ్య ఆపారు. దానిని రివైవ్ చేయాలి. ఏ గల్లీలో, ఏ వాడలో, బస్తీలోగాని నీరు లేదోదానికి సానుకూలంగా టాంకర్స్ ద్వారా నీరు సప్లయి చేయడం కోసం కేటాయింపు చేయలేదు. వాటిని రివైవ్ చేయమని తమద్వారా కోరుతున్నాను. విశాఖపట్టణంలో మంచినీటి కోసం ఈ మధ్యనే ఆ ప్రాంతంలో రైతులు ఉద్యమం చేయడం జరిగింది. విశాఖపట్టణం ప్రజలకు మంచినీరు సరఫరా చేసే జలాశయంలో నీటి లెవెల్స్ పడిపోవడం చూశాము. వారి పరిస్థితిని ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి ఈ మధ్యనే రాబోయే అక్టోబరునాటికి ప్రత్యేక ప్యాకేజ్‌ద్వారా రు.500 కోట్ల రూపాయలు కేటాయించి గోదావరి నీటిని పంప్ చేయడం కోసం ఏర్పాటు చేసినందుకు వారికి అభినందనలు తెలియచేస్తున్నాను.

ఆ ప్రాంతంలో రైవాడ రిజర్వాయరు నుండి రైతులకి నీరు ఇవ్వకపోవడం వల్ల తాండవ రిజర్వాయరు రైతులకు నీరు ఇవ్వకపోవడంవల్ల రైతులు ఉద్యమాలు చేశారు. పంటలు వేసుకున్నారు. పంటలు ఎండిపోయాయి. అదే విధంగా నాగార్జునసాగర్‌లో నీరు లేని విషయం ప్రభుత్వం గమనించింది. నవంబరు వరకూ నీరు రాలేదు. 3 లక్షల ఎకరాల వరకూ పంట మొత్తం ఎండి పోయింది. నాట్లు వేసిన రైతులకు ఏ విధంగానూ నష్టపరిహారం చెల్లించలేదు. కాబట్టి రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. దానితోబాటు ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా 1 కోటి 38 లక్షల మంది అగ్రికల్చర్ లేబర్స్‌కి పని దొరకని పరిస్థితి ఉందని లెక్కలు ఇచ్చారు. వీరికి రాబోయే జూన్ చివరినాటికి నిర్దిష్టంగా నాలుగు మాసాలు జూన్ వరకూ పని కల్పించడం కోసం ప్రత్యేకమయిన కార్యక్రమం ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏ విధంగా నిధులు కేటాయిస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యను తెలుసుకోవలసిన అవసరం ఉంది. కేంద్రం నుండి గతంలో అద్వానిగారు ఇక్కడికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు వారితో స్వయంగా కలిసి చర్చించారు. రాష్ట్రం నుండి 25 లక్షల టన్నుల బియ్యం కోరారు. రెండువేల చిల్లర కోట్ల రూపాయలు రాష్ట్రాన్ని ఆదుకోవడం కోసం కోరారు. ఈనాడు 5 లక్షల మిలియన్ టన్నుల బియ్యం రాష్ట్రానికి వచ్చింది. దానిని పూర్తిగా ఖర్చు పెట్టలేదు.

మళ్లీ బియ్యం అదనంగా రావడంకోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున కేంద్రం నుండి బియ్యం తెచ్చి ఈసారి పూర్తి స్థాయిలో సద్వినియోగపరచుకోవడంలో అన్ని రాజకీయపార్టీలను అన్ని స్థాయిలలో అంటే రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో అన్ని నిఘా సంఘాలు వేసి ఆల్ పార్టీ మీటింగ్స్ ఏర్పాటు చేసి మండల స్థాయిలో ప్రతి 15 రోజులకు సమావేశం ఏర్పాటు చేసి జరుగుతున్న పనులు, కేటాయింపుల విషయంలో చర్చించిపూర్తి స్థాయిలో ప్రభుత్వం కరువును సమర్థవంతంగా ఎదుర్కోవడం కోసం కార్యక్రమాలు చేపట్టాలి. కరవు ప్రాంతాలకు సహాయం చేసే విధంగా సమగ్రంగా ఆదుకోవడం కోసం ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకూ అన్ని విషయాలు ఆలోచించాలని కోరుతున్నాను.

ఉ.11.50

గత మూడు సంవత్సరాలనుండి నేనుగాని, మా పార్టీగాని అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిసారి డ్రిప్ ఇరిగేషన్ రాష్ట్రానికి అత్యవసరమని, దీనికి అత్యధిక నిధులు కేటాయించాలని, దానిద్వారా రైతాంగానికి మేలు జరుగుతుందని చెప్పటం జరిగింది. హార్టీకల్చర్‌కు ప్రోత్సాహాన్ని అందించినట్లయితే నేలమీదపడే ప్రతి నీటి బిందువు సద్వినియోగమౌతుందని, అటువంటి విధానంద్వారా కరువు ప్రాంతాలను ఆదుకోవాలని ప్రభుత్వంయొక్క దృష్టికి తీసుకురావటం జరిగింది. రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం రూ.100 కోట్లు దీనికొరకు కేటాయించినందుకు వారిని అభినందిస్తున్నాను. సాధ్యమైతే దానిని ఇంకా ఎక్కువ స్థాయిలో పెంచి అనంతపురం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, వరంగల్, ఆదిలాబాద్ 6 జిల్లాలకు ఒక ప్యాకేజ్ ప్రకటించాలి. ప్రతి జిల్లాలో ఎన్ని లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్‌క్రింద నీటి సౌకర్యం అందిస్తున్నారు? ఎంతవరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారో స్పష్టంగా తెలియచేయాలి. రాయలసీమలో నెలకొన్న కరువుపై పేపర్లో ఒక న్యూస్ ఐటమ్ వచ్చింది. కరువు కోరల్లో ఉన్న రాయలసీమ జిల్లాలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రూ.4 కోట్ల యు.జి.సి. గ్రాంట్‌తో కరువుపై ఎనాలిసిస్ చేస్తోందని చూశాను. ఈ విధంగా ఎనాలిసిస్ చేయటం అవసరం. ఇది చాలా హర్షించదగ్గ విషయం. బిలో ది పావర్టీలైన్ కుటుంబాలకు మీరు వైట్ కార్డ్‌ద్వారా రైస్ ఇప్పిస్తున్నారు. ఆ ఎలొకేషన్స్ ఇంప్రూవ్ చేయాలి. కొన్నిచోట్ల 15 కిలోలు, కొన్నిచోట్ల 20 కిలోలు ఇస్తున్నారు.

భారత ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయిగారు నిన్ననే పార్లమెంట్‌లో అంత్యోదయ అనే కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. మూడు రూపాయలకే కిలో బియ్యం ఇస్తూ బియ్యం లిమిట్‌ను కూడా 20 నుండి 30 కిలోలకు ఎన్‌హాన్స్ చేయటం జరిగింది. రాష్ట్రంలో కూడా ఈ కార్యక్రమం తక్షణమే అమలుచేయాలని, తప్పనిసరిగా బిలో ది పావర్టీలైన్ కుటుంబాలకు అదనంగా 10 కిలోల బియ్యం ఇప్పించాలి. గత శాసనసభలో కరువు పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటం జరిగింది. కరువు పెన్షన్లకు కేటాయించిన మాట వాస్తవం. జిల్లాస్థాయిలో కరువు పెన్షన్లు ఇస్తున్న దాఖలాలు లేవు. మా జిల్లాలో ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. ఎక్కడా ప్రారంభమైన దాఖలాలు మా దృష్టికి రాలేదు. కరువు పెన్షన్లకు రూ.16 కోట్లు కేటాయించిన విషయం పేపర్లలో చూశాము. పేర్లు ఏవిధంగా నమోదు చేసుకుంటున్నారు, గైడ్‌లైన్స్ ఏమిటి? మార్చ్‌నుండి ఆగస్ట్‌వరకు ఆరు నెలలపాటు కరువు పెన్షన్లు ఏర్పాటుచేయాలని, రాష్ట్రవ్యాప్తంగా కనీసం 40 లక్షల కరువు పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నాను. జిల్లాలను కూడా క్లాసిఫై చేయాలని కోరుతున్నాను. అనంతపురం, మహబూబ్‌నగర్, నల్గొండ, ఆదిలాబాద్, మెదక్, చిత్తూరు, శ్రీకాకుళం, ఖమ్మంవంటి క్లాసిఫై చేసిన జిల్లాలకు కేటాయింపులు అదనంగా ఉండాలి. అన్ని జిల్లాలకు సమానంగా కేటాయింపులు చేయటం కూడా మంచి పద్ధతి కాదు. కరువు శాశ్వతంగా ఉన్న ప్రాంతాలు, పార్షియల్‌గా ఉన్న ప్రాంతాలు విభజించి చూడాలి.

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వడ్డీ మాఫీ పథకం చాలా అయోమయంగా ఉంది. కేంద్రప్రభుత్వం వడ్డీపై 20% మాఫీ చేస్తున్నట్లు ప్రకటించటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో సంప్రదించి నూటికి నూరు శాతం వడ్డీ మాఫీ చేసేట్లు చూడాలి. రాష్ట్రంలోని కోఆపరేటివ్ బ్యాంక్స్‌ద్వారా ఋణం తీసుకున్న రైతాంగానికి కూడా ఇది వర్తించేవిధంగా చర్యలు చేపట్టాలి. ఎండిపోయిన గొట్టపుబావులకు, బోరుబావులకు సంబంధించి విద్యుత్ బిల్లులను రద్దు చేస్తామని గతంలో ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటించారు. అనేకచోట్ల పూర్తి స్థాయిలో ఇది జరగటంలేదు. దీనిని మరల ఒకసారి సమీక్షించాలి. చాలాచోట్ల 5, 10 కుంటలు ఉంటే వాటిల్లో కూరగాయలు పండించుకునేవారు, పచ్చిగడ్డి పండించుకునేవారు ఉన్నారు. వారిగురించి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి. వారికి ఇబ్బంది కల్గించకూడదు.

10,000కు పైబడిన జనాభా ఉన్న గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఎక్కువగా ఉంటోంది. ఆ గ్రామాలకు మంచినీటి వనరులైన చెరువులు, వాగులు దూరంగా ఉంటున్నాయి. వాటినుండి వాటర్ పంప్ చేయటానికి ఇబ్బంది అవుతోంది.

అనేకచోట్ల లీకేజెస్, రిపెయిర్స్ వచ్చి మంచినీటి సరఫరా జరగటంలేదు. సింగిల్ ఫేజ్ కనెక్షన్స్ కూడా చాలాచోట్ల లేవు. అటువంటిచోట్ల 3 ఫేజ్ ద్వారా కనెక్షన్ ఇచ్చి రోజుకు 7, 8 గంటలు కరెంట్ ఇస్తే బాగుంటుంది. వాటర్ సోర్స్‌లేని హాబిటేషన్స్‌లో 3 ఫేజ్ కనెక్షన్స్ ఇవ్వాలి. ఎండాకాలంలో నీటిఎద్దడి చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక ఎండాకాలంలోనే ఈ కార్యక్రమం చేపట్టాలి. అదేవిధంగా కొన్నికొన్ని గ్రామాలకు ట్యాంకర్స్‌ద్వారా నీటిని సరఫరాచేయటం జరుగుతోంది. చాలాచోట్ల రాత్రిపూట మాత్రమే కరెంట్ ఉండటంవలన ట్యాంకర్స్ రాత్రిపూట నింపుకుని మంచినీరు సరఫరా చేస్తూండటంవలన అర్థరాత్రిపూట మేలుకుని మంచినీరు పట్టుకోవలసి వస్తోంది. ఆవిధంగాకాకుండా కరెంట్‌శాఖవారు సహకరించి ఉదయం 5 గంటలనుండి నిరంతరాయంగా నాలుగు గంటలపాటు కరెంట్ ఇచ్చినట్లయితే ఉదయం పూటే మంచినీటి సరఫరాచేయటానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా చర్యలు చేపట్టాలి. పట్టణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా ప్రధానంగా ట్యాంకర్స్‌ద్వారా జరుగుతోంది. సిటీస్‌లో అనేకచోట్ల బోర్లు ఇప్పటికే ఎండిపోయాయి. గ్రామాల్లో బోర్స్ ఎంకరేజ్ చేయవచ్చు, కాని సిటీస్‌లో ఆ పరిస్థితి లేదు. కనుక ట్యాంకర్స్ ఎక్కువ ఏర్పాటుచేయాలి. అవసరమైన చోట్ల తప్పనిసరిగా బోర్స్ వేయటానికి ఆలోచించాలి.

110 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్స్‌లో కరెంట్ బిల్స్ చాలా పెనుభారంగా తయారవుతున్నాయి. ప్రత్యేకంగా వేసవి కాలంలో నీటి వినియోగం ఎక్కువ అవుతోంది. కరెంట్ బిల్స్ భరించలేని భయంకరమైన పరిస్థితిలో లోకల్‌బాడీస్ ఉన్నాయి. లోకల్‌బాడీస్‌పై కమర్షియల్ టారిఫ్ వేస్తున్నారు. దీనిని వెంటనే ఉపసంహరించుకుని వీటిపై సర్వీస్ టారిఫ్ వేయాలని కోరుతున్నాను. ఆ విధానాన్ని మార్చుకోవాలని కోరుతున్నాను. మంచినీరు సరఫరాచేసే లోకల్ బాడీస్‌పై కరెంట్ బిల్లులు పెనుభారమౌతున్నాయి. ఈమధ్యకాలంలో వరంగల్, హైదరాబాద్‌లలోని మునిసిపల్ కార్పొరేషన్స్ కరెంట్ బిల్స్ కట్టలేని పరిస్థితి ఏర్పడింది. నేడు అత్యంత దయనీయకరమైన పరిస్థితులలో ఇవి ఉన్నాయి. కనుక కమర్షియల్ టారిఫ్ కాకుండా సర్వీస్ టారిఫ్‌గా కన్వర్ట్ చేసి వారికి ఉపశమనాన్ని కలుగచేయాలి. ఆవిధంగా స్థానికసంస్థలకు గతంలో మీరు ఇచ్చిన ఆదేశాలు మరొకసారి పునఃపరిశీలించాలని కోరుతున్నాను.

మ. 12.00

అదే విధంగా రాష్ట్రంలో వేలాది మంది పౌల్ట్రీ రైతాంగం ముడిసరకులు దొరకక, పంటలు పండక, డిబిఓ గానీ, మైజ్ గానీ , బ్రోకెన్ రైస్ గానీ దొరకక చాలా కష్టాలలో వున్నారు. అందువల్ల వేలాది మంది రైతులు అవస్తలు పడుతున్నారు. కాబట్టి తక్షణమే వారిని ఆదుకోవలసిన అవసరం వుంది. అలాగే పౌల్ట్రీ ఫార్మర్స్‌కు కావలసిన ఫీడ్‌ను ఇంపోర్ట్ చేసుకోవడం జరుగుతోంది. వాటి మీద వున్న కష్టమ్స్ డ్యూటీ, సేల్స్ టాక్స్‌లను రద్దు చేయాలని కోరుతున్నాను. ఇబ్బందులు పడుతున్న పౌల్ట్రీ ఫార్మర్స్‌ను ఆదుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ఒక ప్రకటన చూశాను. అందులో ముఖ్యమంత్రి గారి ఇంటర్వ్యూ ఉంది. డ్రౌట్ రిలీఫ్ మెజర్స్ అనే అంశం గురించి వుంది. ఇది రాష్ట్రంలోని రైతులకు, రైతుకూలీలకు చాలా ఉపయోగపడుతుంది. కానీ ఆ డ్రాఫ్ట్ అంతా ఇంగ్లీషులో వుంది. కాబట్టి దానిని తెలుగులోకి మార్చాలని కోరుతున్నాను.

ఇక గత మాసంలో నేను నెల్లూరుకు రెండు సార్లు వెళ్లడం జరిగింది. అక్కడ ఒక ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాను. విద్యార్థులను మధ్యాహ్న భోజన పథకం గురించి అడిగాను. 5 వ తరగతి చదువుతున్న ఒక బాలికను భోజనం సరిపోతోందా అని ప్రశ్నించాను. ఆ అమ్మాయి సరిపోవడం లేదు అని చెప్పింది. ఇంకా ఎక్కువ పెట్టవలసిందిగా కోరింది. నిజానికి ప్రస్తుతం రాష్ట్రం అంతటా కరువు నెలకొని వుంది. కాబట్టి అక్కడ వున్న రైతులు, రైతు కూలీలంతా తమ పిల్లలను పాఠశాలలకు పంపుతున్నారు. అక్కడ భోజనం దొరుకుతుందని కూడా ఈ విధంగా పంపుతున్నారు. ఎండా కాలం రాబోతోంది. మార్చి, ఏప్రెల్ మాసాలు మాత్రమే పాఠశాలలు వుంటాయి. వాస్తవంగా రైతు కూలీలు కనుక వారి తల్లితండ్రులు ఇళ్ల వద్ద పూర్తి

స్థాయిలో పిల్లలకు ఆహారం పెట్టే పరిస్థితి లేదు కనుక పిల్లలను బడికి పంపుతున్నారు. అందువల్ల స్కూల్స్‌లో విద్యార్థుల శాతం పెరిగింది. కాబట్టి రాబోయే కాలానికి ఈ మధ్యాహ్న భోజన పథకానికి నిధులను ఎక్కువ కేటాయించాలని, ఒకసారి ప్రభుత్వం ఈ విషయమై పరిశీలన చేయాలని కోరుతున్నాను . ఆ విధంగా పేదలను ఆదుకునే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అందుకోసం గ్రామ, మండల్ల జిల్లా స్థాయిలలో పూర్తి స్థాయి సమావేశాలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు నిర్దిష్టంగా రాజకీయ నాయకులను దీనిలో భాగస్వాములను చేసినట్లైతే, ఎవరూ ఇబ్బంది పడరని తెలియజేస్తున్నాను. నిష్పక్షికంగా ఈ కేటాయింపుల కార్యక్రమాలను అందరూ పరిశీలించడం కోసం అందరికీ అందుబాటులో వుండే విధంగా ఆల్ పార్టీ మీటింగును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మీరు ఆదేశాలను ఇచ్చినట్లుగా పత్రికలలో, నోటిఫికేషన్ మరియి గెజిట్ రావడం జరిగింది. అయితే మీరు జిల్లా స్థాయిలో చేసినట్లుగా మండల స్థాయిలో కూడా మార్పులు చేసి రెవ్యూ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇది కరువు కాలం . రాబోయే కాలంలో విత్తనాలకు కూడా కరువు వచ్చే అవకాశం వుంది. వేరుశెనగ, పెసలు, కందులకు విత్తనాలను సేకరించాలి. ఆ విధంగా సేకరించి స్టాక్ పెట్టుకున్నట్లైతే రాబోయే కాలంలో విత్తనాలను రైతులకు రోహిణి లో ఇచ్చేందుకు అవకాశం వుంటుంది. ఆ విధానం ప్రవేశ పెట్టవలసిందిగా ప్రభుత్వానికి తమ ద్వారా మనవి చేస్తున్నాను. అనంతపురం, మహబూబ్ నగర్, నల్గొండ, ఆదిలాబాద్, శ్రీకాకుళం జిల్లాలలో కరువు ప్రాంతాలు . విత్తనాలను ప్రభుత్వం ముందుగా సేకరించినట్లైతే ఆయా ప్రాంతాలలో ఇవ్వడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా రైతులను శాశ్వత మెయిన్ట్‌నెన్స్ కోసం ప్రభుత్వం పెద్ల ఎత్తున రైతులను, రైతు కూలీలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల ప్రభుత్వం నిర్దిష్టంగానూ, పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు చేయడానికి గాను మన సమావేశాలు ముగిసిన తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో డిడిఆర్‌సి సమావేశాలు జరపాలని కోరుతున్నాను. వరంగల్ జిల్లాలో గత సంవత్సరం డిడిఆర్‌సి మీటింగు జరగలేదు. మన సమావేశాలు ముగిసిన తర్వాత ఒక వారం లోపల ఈ డిడిఆర్‌సి మీంటింగులు జరుపవలసింది ఆదేశాలను యివ్వవలసిందిగా కోరుతున్నాను. అలాగే కార్యక్రమాలనున కూడా పూర్తిగా తప్పనిసరిగా పూర్తి స్థాయిలో రెవ్యూ చేయడానికి శాసన సభ్యులు మిగతా వారికి అందరికీ వెసులుబాటు కల్పించాలని తెలియజేస్తున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## ప్రకటనలు

MR. DEPUTY SPEAKER: I am to announce to the House that a Working Lunch has been arranged at 1.00 P.M today, the 5th March in the inner lobby of the Assembly Buildings for the Members. The Press is also invited.

All Short Notice Questions are postponed to 11.3.2003.

All Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

Notifications issued under Section 6 of the A.P.Relief Undertakings (Special Provision) Act, 1971:

"A copy in each of the Notifications issued in G.O. Rt. No. 861 dt. 23.9.2002; G.O.Rt. No.862 dt. 23.9.2002, G.O. Rt. No. 971 dtr.11.11.2002, G.O.Rt. No.972 dt.11.11.2002; G.O. Rt. No.973 dt. 11.11.2002 and G.O. Rt. 974 dt. 11.11.2002 of Industries and Commerce (Tex) Department as required

under Section 6 of the A.P. Relief Undertakings (Special Provision) Act, 1971."

## లఘుచర్చ

## రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల గురించి

(కొనసాగింపు)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, నేను ఎవరి నోరూ కొట్టడం లేదు. ఇంద్ర సేనా రెడ్డి గారు ఢిల్లీలో డబ్బులు తీసుకు రాక మా నోరు కొడుతున్నారు. రాజయ్య గారు అన్ని సమస్యల సందర్భంలోను యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, నేను డిస్టర్బ్ చేయాలని అనడం లేదు. నర్సింహయ్యగారిని రాజయ్య గారు ట్రైబల్ కనుక వారిని కూడా మాట్లాడనివ్వమని చెబుతున్నాను. కరువుకు కూడా వారిని మాట్లాడనీయకుండా నోరు కొడితే ఎలాగని, వారిని కూడా మాట్లాడనీయమని రిక్వెస్ట్ చేశాను అంతే.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు కరువుకు సంబంధిరచిన నోట్‌ను సర్క్యులేట్ చేశారు. మేము ఎంతో ఆత్రుతతో వున్నాము. నిన్న చర్చ వాయిదాపడింది. ఈ నాడు చూస్తే వారు ఇచ్చిన నోట్ గత సంవత్సరం ఇచ్చిన నోట్ ఒకటిగానే ఉన్నాయి. ఈ రోజు వారు సర్క్యులేట్ చేసిన దానినికి గతంలో ఇచ్చిన దానికి కేవలం కొంచెం అంకెలలో తేడా వుంది. మరేం తేడా లేదు. నేననేది ఎందుకంటే మంత్రి గారు చాలా ఆలోచన కలిగిన వారు సైకలోస్టైల్డ్ కాపీలున వారు తయారు చేయడం చేసే పరిస్థితిలో వుంటే కరువు పరిస్థితిలో వున్న ప్రజలను ఆదుకోవడానికి ఎలా వీలు అవుతుంది అని అడుగుతున్నాను. నా సోదర శాసన సభ్యులను కోరేది కరువులో మ్రగ్గుతున్న జనుల స్థితినుంచి ప్రత్యేకంగా గ్రామసీమల దుస్థితిని, వాస్తవాలను చర్చించి, దానిని ఏ విధంగా వారికి సహాయం చేయాలి, ఆదుకోవాలన్న విషయాలలో ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను చెబితే వాటిని ప్రజల ముందుకు తీసుకుపోవలసిందిగా ఇకోరుతన్నాను. దీని కోసం అరుపులు కేకలు అక్కర లేదు. ఇక్కడ కరువు కేకలు వుంటే, మన కేకలు ఇక ఎందుకు ? మంత్రి గారు ఇచ్చిన నోట్‌ను ఒకసారి పరిశీలన చేసినట్లైతే అందులో 40 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత కరువు వుంది అంటున్నారు. పోయిన శాసన సభలో నోట్‌లోనూ ఈ కరువును గురించి ప్రజలను ఆదుకోవడానికి మేము చర్యలు తీసుకుంటామన్నారు. కానీ తీసుకున్న చర్యలేమిటో చెప్పలేదు. 40 సంవత్సరాలుగా ఎన్నడూ లేనటువంటి కరువు ఉంది అన్నారు. మా సలహాలు అడుగుతున్నారు. మేము సలహాలు ఇస్తున్నాము. మీరు తీసుకున్న చర్యలకాడికి వచ్చినపుడు , ఇందులో వచ్చినవన్నీ నామమాత్రపు చర్యలగా మిగిలి పోయాయి. కరువు లేకుండా వున్నపుడు రెగ్యులర్‌గా ఇచ్చే బడ్జెట్ ఎలకేషన్ ఏ విధంగా వుంటుందో కరువు మెజర్స్ విషయంలో కూడా ఆ విధంగా వుంది. ఇది చాలా బాధా కరంగా వుంది దీనికి చాలదన్నట్లు కరువు జన్మ భూమి అని ఈ నాడు ముఖ్యమంత్రి గారు పెట్టడం జరిగింది. కరువు జన్మ భూమి అంటే మా ఫైనాన్స్ మినిష్టరు గారు రెండు రోజులు హాలిడే వస్తుంది. మీరు వార్డులలో తిరగ వచ్చు అన్నారు. నేను ప్రత్యేకంగా అందుకోసం వెళ్లడం జరిగింది. వాస్తవ పరిస్థితి చెబుతున్నాను. దీనిలో ఎగ్జాజరేషన్ అసలే లేదు. నా నియోజక వర్గంలో , నర్సింహపురం అనే గ్రామంలో కలెక్టరు అక్కడకు రావడం జరిగింది. రైతులందరి జమ కాలేదు. అధికారులు ఉన్నారో లేదో చూద్దామని చూసినట్లున్నారు. అధికారులు వెళ్లిపోయారు. నేను అప్పుడే అక్కడికి పోయాను. ఈ లోపు అధికారులు వెళ్లిపోయారు. ఆర్‌డిఓ మిగిలిపోయారు.

మ.12.10

సమస్యలను విశ్లేషించడం జరిగింది. రైతులు అందరు వచ్చారు, అన్నీ పార్టీల పెద్దలు వచ్చారు. ఆర్‌డిఒ అక్కడ ఉన్నప్పుడు అయ్యా మన 18వ విడత జన్మభూమి అయి నిండా నెల కాలేదు ఇక్కడకు వ చ్చి గతంలో చెప్పిన దానికి మీరు అదనంగా ఏమి చెబుతారు, ఏమి ఇస్తారు పోయిన తరువాత మీకు కొన్ని వచ్చాయి అక్కడ వివరాలు చెప్పమన్నాము. లేదండి గడ్డి

విత్తనాలు ఇస్తున్నామని చెప్పారు. ఎట్లా ఇస్తారు అంటే, మేము 75 శాతం సబ్సిడీ మీద ఇస్తున్నాము అన్నారు. 75 శాతం సబ్సిడీ ఇప్పుడే కాదు డయిరీ ఫార్మ్ వాళ్లు మిగిలిన వాళ్లు ఇస్తున్నారు. మీరు ఇవ్వకపోయినా ఎగ్రజొన్నలు రైతులకు అందుబాటులో ఉన్నాయి. టన్ను 1200 రూపాయలు కొనడానికి మేము సిద్ధం అని అంటున్నారు. అడ్వాన్సు ఏమైనా ఇస్తున్నారా అని అడిగా, అడ్వాన్సు ఏమి వుంది అండీ, అడ్వాన్సు ఇవ్వకపోతే మార్చి తరువాత పవర్ ఇవ్వమని వీరే చెబుతున్నారు. అడ్వాన్సును ఇవ్వనంటారు. ఒట్టి విత్తనాలు మనకు ఎందుకు ఒట్టి విత్తనాలు రైతుల దగ్గర లేకనా, ఏవో కొన్ని ఉన్నాయి. కరువు వుంది కాబట్టి రైతులు ఇప్పటికే దాదాపు సగం పశువులను డిస్‌పోజ్ చేసుకున్నారు. కొంతమంది పెద్ద రైతులు వాళ్ల ఇబ్బందులు వాళ్లు పడుతున్నారు. మిగిలినటువంటి చిన్న రైతులను ఆదుకోవడం కోసం మనం ఏమి చేయాలి? మీరు ముందుగా నర్సరీ పెంచుతారు కదా? నర్సరీకి ఏదో కొంత డబ్బు ఇస్తారు కదా? ఫారెస్టు డెవలప్‌మెంటు చేయడానికి ఉద్దేశ్యంతోటి . ఆ రకంగా కొంత వెల్ ఇన్ అడ్వాన్సు పేమెంటు ఇవ్వగల్గుతారా చెప్పి అన్నాము. లేదండీ అప్పటికి కొంటామన్నారు. తమరికి బాగా తెలుసు. వ్యవసాయానికి సంబంధించిన కరువు ఎంత ఒక పెద్ద వర్షం పడితే రైతు ఏమి గడ్డికొనరు, నీవు చేసేది కొద్దిమంది నీరు ఉన్న రైతును పెంచుకొనమంటే వారి పరిస్థితి ఏమిటి? పశువుల మేతను ఆదుకోవాలంటే మీరు ఇచ్చే విత్తనాలతోనే ఆదుకుంటారా అనగానే, ఆర్.డి.ఒ.గారు నిజమే సర్ అప్పటి నుంచి అదే వుంది కదా మనం ఏమి చేద్దామని అన్నారు. గవర్నరుగారి ధన్యవాదాలు విషయంలో చెప్పినా దురదృష్టవశాత్తు అది వారు చెప్పకుండా పెరిగి ఎండిపోయందనుకొని పంచాయితీతోటి బయటకు వెళ్లిపోయాము. కరువు జన్మభూమిలో అక్కడ ఏమి ఇవ్వడం లేదు ఎండలు ముదిరిన తరువాత గడ్డి పెరగదు. పశువులకు మేత ఇచ్చి మీరు ఏ రకంగా రైతును ఆదుకుంటారు. అదే జన్మభూమిలో మేము చర్చిస్తావుంటే దాదాపుగా నేను నాలుగు మండలాలు తిరిగాను నేను. డబ్బులు ఇస్తామన్నారు, ఏమి డబ్బులు అయ్యా చూపించమంటే సెల్ఫ్ ప్రాజెక్టు పేరుతోటి ప్రతి గ్రామానికి మూడు మాసాల క్రితమే 5 లక్షల రూపాయలు పంపించారు. దాంట్లో అక్కడ ఒక్క వర్కు అట మోతాదు. ఒక్క వర్కు తీసుకొని పనిచేయమంటున్నారు. మనుష్యులు చేసే పని అంటే యంత్రాలకు సంబంధం లేదు. మనుష్యులు చేయకపోతే మాత్రము మేము విలేజ్ కార్యదర్శిని పెట్టాము, ఇది బాగానే వుంది. ఈ పనులు ఉపయోగంగా జరిగితే కదా? కంకర కొట్టడం , ఇప్పటికే 40 శాతం కూలీలు గ్రామాలు వదిలి వలస వెళ్లి పోయారు. మిగిలిన వాళ్లకు వెంటనే అడ్వాన్సు పేమెంటు ఇస్తావా అంటే ఇవ్వను అన్నారు. ఇది కాదండి, ఎవో కొంత వర్కు ఇస్తున్నాము మంచిగానే వుంది. రెగ్యులర్ కోర్సులో వచ్చిన వర్కు అదనంగా ఏమి వుంది చెప్పండి. కరువు అంటే మీకు ప్రజలను ఆదుకోవాలనే చిత్తశుద్ధి వచ్చినప్పుడు కరువు జన్మభూమిలో మేమురాత్రి 12 గంటలకు తిరిగినా కొత్తదనం ఏమి లేదు. ఈ పరిస్థితులలో మీరు కరువు జన్మభూమి అది ఎదో పద్ధతిలో ఎదో కొంత ప్రజలందరు ముందుకు అధికారులను తోసివేసి వాళ్ల ఇబ్బందులు కొంత తగ్గించడానికి ఆ అధికారలు మీద గొడవ చేయడానికి పనికి వస్తుంది మనం సేఫ్ అవుతామని చెప్పి ఆలోచనతో ఉండడం సరైనది కాదు. మేము కరువులో ఉన్నటటువంటి గ్రామాలను ఆదుకుంటామని అంటున్నారు. మండలం వారిగా మేము చూశాము డోర్‌లాక్ చేసి పెట్టిన వ్యవసాయకూలీలకు పేదలకు రేషన్ కార్డ్సు సంబంధించిన కూపన్‌లు ఇవ్వలేదు. ప్రతి మండలంలో మినిమమ్ 500 రేషన్ కార్డ్సు కనీసం ఉన్నాయి. మండలంలో జనరల్ బాడీ తీర్మానం చేసి జాయింట్ కలెక్టరుకు చెబితే ఆయన చేతులు ఎత్తివేశారు. ఆఖరకు అనధికార తీర్మానం పెట్టాము. ఆ రోజు మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఇప్పిస్తామని చెప్పారు. మినిమమ్ ప్రతి నియోజకవర్గంలో 500 నుంచి 1000 దాకా ఉన్నాయి, 294 నియోజకవర్గాలు మీరు కరువును ఆదుకోవాలని ఆలోచన వుంటే ఉన్నది ఊడ బీకారు కదా? దీని విషయంలో ప్రభుత్వానికి తెలియదా? ఇక్కడ అనధికార తీర్మానం పెట్టినాము కదా? మేము ఏదన్నా మాట్లాడితే రాజకీయం అంటారు. మీరు విని తెలిసి చేయకపోతే దీనిని ఏమి అనాలి నాటకీయం కదా ఇది, మిమ్ములను విమర్శించాలని ఆలోచన కాదు. 12 లక్షల రేషన్ కార్డ్సు తెచ్చిపెట్టికున్నారు, రేషన్ కార్డ్సు ఇస్తామని చెప్పారు కదా? బియ్యం 2-50 నుంచి 5-50 రూపాయలు అయినది. రేషన్ కార్డ్సు గురించి ప్రతి జన్మభూమిలో దరఖాస్తులు తీసుకుంటారు, ఇవ్వకపోతిరి . కరువు పెన్షన్సు గురించి ముఖ్యమంత్రిగారి నోటీసులోవుందో లేదో ప్రతి మండలానికి వంద, వంద ఇచ్చారు. ప్రత్యేకించి ఈ వంద కూడా 18వ జన్మభూమిది కాదు, 16వ, 17వ జన్మభూమి సందర్భంగా ఇచ్చినవి అంటే సుమారు 8 మాసాల పైచిలుకు, మండలం వారిగా తీస్తే గ్రామానికి 2,3 కూడా రావు. కరువుతో కొట్టిమిట్టాడుతుంటే 18వ జన్మభూమిలో ఇచ్చినవి ఏమి లేవు. వారికి ఎంత

ఇచ్చారు అంటే 800 రూపాయలు ఇవ్వవలసి వుంటే 200 రూపాయలు చేతిలో పెట్టారు. కరువు పెన్షన్సు సందర్భంలో ప్రభుత్వానికి ఉండే ఆర్థిక పరమైన ఇబ్బంది ఏమి లేదని నేను అనడం లేదు. కరువు అని మనం అంటున్నాము. యుద్ధ ప్రాతికపైన చర్యలు అంటున్నాము. నిన్న ఏలూరులో చచ్చిపోయినటువంటి వ్యక్తిని డాక్టరు డైయాగ్నిసెస్‌చేసి స్టార్వేషన్ ద్వారా జరిగిన డెత్ అని చెప్పారు. మీ వైపు నుంచో ఇంకొక వైపు నుంచో ఇబ్బంది పెట్టిన దీనిని ఎదుర్కోడానికి కరువు పెన్షన్సు ఇస్తామని అన్నారు ఇవ్వకపోవడం వల్ల సక్రమంగా రాకపోవడంవల్ల జరుగుతుంది. మినిమమ్ సపోర్టు ఇవ్వడం కోసం కరువు పెన్షన్సు గురించి చెపుకున్నప్పుడు గ్రామాల్లో ఉన్న పరిస్థితి మీకు తెలుసు రైతు కొంత ఆశాజీవి ఇంకొక బోరు వేస్తే సరిపోతుందని అనుకుంటూ వాడు, 10 బోర్లు వేసిన తరువాత ఆర్థికంగా కుంగి కృషించిపోతున్నాడు. రైతుకు ఇచ్చే ఊరట ఏమిటో చెప్పండి. ముఖ్యమంత్రిగారు బేషజాలకు పోవద్దండి గత సంవత్సరం నుంచి ఇప్పటి దాకా రైతుకు డైరక్టుగా ఆదుకోవడంకోసం ఇచ్చింది ఏమైనా ఉందా? ఫుడ్ ఫర్ వర్కు ఇచ్చారు, డెవలప్‌మెంటు ఎక్కడికిపోయిందో తరువాత అనుకుందాము. రైతును డైరక్టుగా ఆదుకొనేదానికి వచ్చినప్పుడు బాగా నెట్‌వర్కు ఉన్న ఈనాడు పత్రిక చెప్పిన లెక్క 905.38 కోట్లు కలక్షన్సు అన్నారు. మీరు ఏమి చేస్తున్నారు? ముఖ్యమంత్రిగారి నోటీసుకు రాలేదు. విద్యుత్‌కు సంబందించి బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఉదాహరణకు నా విలేజీలోనే మొత్తం సర్వీసెస్ 200 ఉన్నాయి, అందులో 40 నుంచి 60 దాకా 3 హెచ్‌పి వుంటే ఏమి చేశారు అంటే వాటి బిల్సు మొత్తం 5 హెచ్‌పి క్రింద పంపించారు. సరే కొంతమంది 5 హెచ్‌పి పెట్టుకుంటే రైతుని దొంగ అంటే మనకు అన్నం కూడా పుట్టదు. అది లాగడం లేదని 5 హెచ్‌పి చేసి వుండవచ్చు నిర్ధారించకుండా 3 హెచ్‌పి ఉన్న వాళ్ల మీద కూడా 5 హెచ్‌పి బిల్లు వేస్తున్నారు.

మ.12.20

దీనిపైన అథారిటీ ఉన్న పత్రిక 'అన్నదాత' పై ట్రాన్స్‌కో కొరడా అంటే.... ఒక సెంటెన్స్ చదువుతాను. పది హెచ్.పి. పంపు సెట్లు ఉంటే గరిష్ట పరిమితి నుండి స్లాబ్స్ వేస్తారు. మొత్తం వ్యవసాయ కరెంట్ బిల్ 905.36 కోట్లు కాగా, అందులో మూడు హెచ్.పి. స్లాబ్ వచ్చి 128.5 కోట్లు ఉంటుంది. పంపు సెట్ స్లాబ్ ల సామర్ధ్యం 5 హెచ్.పి. గా ప్రమాణీకరించి చేస్తే మొత్తం వ్యయం వ్యవసాయ కరెంట్ బిల్లు 450 కోట్లు దాటుతుంది. అంటే రైతుపై పడబోయే అదనపు భారం 150 కోట్లు మాత్రమే. నీరు లేకపోతే విద్యుత్ కనెక్షన్‌ని సరెండర్ చేయమన్నారు. ఇదే విధంగా ఉందంటే, కొండ నాలుకకి మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు ఉంది. మూడు హెచ్.పి. ఉన్న దాన్ని 5 హెచ్.పి. చేస్తున్నారు. ప్రత్యేకించి 2.5 లక్షల విద్యుత్ కనెక్షన్స్‌కి సంబందించిన మోటర్లను రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు. కానీ దీంట్లో చేసింది లక్షే. ఈ విషయం గమనించాలి. కరువుతో అల్లల్లాడుతున్న రైతులకి విద్యుత్‌కి సంబంధించి ఇచ్చినదానికంటే, వాడిపై మొట్టికాయ వేసిందే ఎక్కువ. ఇంకా ఘోరం ఏమంటే, ధర్మారావు గారు ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన సభ్యుడు. ఆయన మాట్లాడుతూ, కేంద్ర సహాయం రాష్ట్ర ప్రభుత్వం అడగలేదని అన్నారు. ఇది వాస్తవమే. అద్వాని గారు హైదరాబాద్ వచ్చినప్పుడు పత్రికా ముఖంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాదని అంటే, ఒక వేళ తప్పు అయితే కరెక్ట్ చేసుకొంటాను. 20 శాతం మాత్రమే ఇస్తున్నామని అంటున్నారు, పూర్తిగా వడ్డీ రాయితీని పార్లమెంట్ ప్రకటించింది కదా, అంటే, ఏ రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని అడగలేదు అని అన్నారు. ఈ విషయం తప్పు అయితే రెక్టిఫై చేసుకొంటాను. ముఖ్యమంత్రి గారు మీరూ గతంలో వ్యవసాయం చేసిన కుటుంబం నుండే వచ్చారు. వీరి బాధను అర్థం చేసుకోవాలి. గత సంవత్సరం సకాలంలో చెల్లింపు చేసినవారికి 5రూపాయలు రిబేట్ ఇచ్చారు. నూటికి 12 రూపాయలు వ్యవసాయదారునికి వడ్డీ పడితే, 5రూపాయలు వడ్డీ మాఫీ చేస్తే 7రూపాయలు చెల్లించాలి. ఈసారి కరువు ఉంది. కాబట్టి, దీని ప్రకారంగా 20 శాతం అయితే రూ.2.40 పైసలు అవుతుంది. అంటే తొమ్మిది రూపాయల పైచిలుకు వడ్డీ రైతు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. డైరెక్టుగా రైతులకి ఇచ్చిన రాయితీ ఇదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరు రాయితీల గుంంచి వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని అడగాల్సినదిగా కోరుతున్నాను. మీరేమి చేస్తున్నారంటే, రైతు నిజంగా పంట వేస్తే పోయిందా, నిజంగా ఆయన డిజర్వుడ్ పర్సనా, కాదా అని సర్టిఫికెట్ తేవాలని అంటున్నారు. ఇవన్నీ చూడడం సాధ్యమౌతుందా. తప్పుడు పశువులను దూరంగా కట్టేసి రైతులు మేత వేస్తారు. మీరు దగ్గర కొట్టేసి దూరంగా మేత వేసే పద్ధతి ఇది. ఈపరిస్థితులను గమనించాలని

కోరుతున్నాను. ఇది జరగకపోతే రైతులకు ఇచ్చిన రాయితీ ఏమి ఉంది. రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. మేము కర్నూలు జిల్లాకి సంబంధించి ఒక సర్వే చేశాము. అయిలకుర్తి గ్రామానికి సంబంధించి క్లాజ్ ఫిఫ్త్‌కి సంబంధించింది. ఇందులో 3 హెచ్.పి. కి సంబంధించినవి ఉన్నాయి. ఈ 3 హెచ్..పి. కి సంబంధించిన అన్నింటికి సమాన బిల్స్ వేశారు. రికార్డెడ్‌గా చెపుతున్నాను. 3హెచ్.పి. కి వస్తే పరిశీలన చేశారు. ఈ రకమైన నష్టం జరుగుతోంది. కరువుతో రైతులు ఇబ్బందికి గురౌతున్నారు. ఈ విషయాన్ని సామాన్య ప్రజలు, ప్రతిపక్ష ఎమ్.ఎల్.ఏ.లు అందరూ చెపుతున్నారు. ప్రతి దానికి కరువు వచ్చింది మేము ఏమి చేస్తామని మీరు అంటున్నారు. You are having State machinery. మీరేమి చేస్తారో చెప్పండి. ప్రజలకు విత్తనాలు ఇచ్చి గడ్డి పెంచుకోండి అంటున్నారు. నీరు లేదు. కరంటు లేదు. మిర్యాలగుడలో ట్రాక్టర్ గడ్డి మూడువేల రూపాయలకు అమ్ముతున్నారు. మీరు వర్షాలు పడేప్పుడు ఇస్తే ఎట్లా. మీరు ఇవ్వదలచుకొంటే వెంటనే సహాయం చేయండి. ఇవ్వలేకపోతే, అందరిలాగే కరువ వచ్చిందని చెప్పడం సబబుకాదు. ప్రభుత్వంలో ఉండి మీరు చెప్పాలిన మాట అది కాదు. హై టెక్ ప్రభుత్వం మీది. లో టెక్ అంటే మేము వేరే అనుకొనే వారము. హైటెక్ ప్రభుత్వం ప్రజలను ఆదుకొనే విధంగా ఉండాలి. రైతుల పరిస్థితి ఎంతొ దయనీంగా తయారౌతోంది.

ఆప్కాబ్ ఛైర్మన్ గారు పెద్దలు జనార్ధనరావు గారు నల్గొండ వచ్చినప్పుడు బకాయిల వసూళ్ల నిమిత్తం అందరికీ నోటీసులు ఇవ్వమని ఆదేశించారు. మేము పెయిడ్ సెక్రెటరీలను అడిగితే వారు వడ్డీలో కనీసం 30 శాతం, అసలులో కనీసం రెండు శాతమైనా వసూలు చేయాలని లేకపోతే మాకు జీతాలు ఉండవని బువ్వ ఉండదని చెప్పి, అందునిమిత్తమే బకాయిలు వసూలు చేస్తున్నామని చెప్పారు. మీరు ఎవరైనా ఆప్కాబ్ ఛైర్మన్ వచ్చినప్పుడు మాట్లాడారా అని అంటున్నారు. నేను వాస్తవాలు చెపుతున్నాను. మీరు ఆలోచించండి. రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఎవిధంగా ఆదుకోవాలి. రైతులకు ప్రాణం కంటే పరువు ముఖ్యం. అందుకనే ప్రాణాలు తీసుకొంటున్నాడు. ఏదో హిప్నాటిజం వల్ల కాదు. ఈ విషయం గమనించాలని కోరుతున్నాను. ఇది గమనించకపోతే అనేక రకాలైన ఇబ్బందులు వస్తాయి. ప్రభుత్వం పనులు కల్పించి వలసలను ఆపుతుందని చెపుతున్నారు. నిన్న నేను గోపాలకృష్ణారెడ్డి గారితో మాట్లాడాను. శ్రీకాళహస్తిలో నా నియోజక వర్గానికి చెందిన గీత కార్మికులు మూడు వందల మంది చెట్లు తీసుకొని ఉన్నారు. మొత్తం డబ్బు ఇచ్చిన తరువాత ఏదో కొంత వస్తుందని అనుకొని ఆ ప్రాంతానికి ఈ కార్మికులు వెళితే, అక్కడున్న ఎవరో వ్యక్తులు కల్తీ కలిపితే, ఈ కార్మికుల ఇళ్లకి వెళ్లి పోలీసులు వారిపై ఫోర్స్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలు 40 లక్షల మంది అల్లల్లాడుతూ, బయటకు వెళుతున్నారు. వీరి పునరావాసానికి మీరు ఏమి చేస్తున్నారు. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద పనులేమైనా ఇచ్చారా? మన పెద్దలకు తలా ఒక ప్రొక్లేన్ ఉంది. యంత్రాలు వద్దని పదే పదే ప్రాధేయపడ్డాము. నమస్కరించి చెప్పాము. బియ్యం అయిపోయాయి. పనులు అయిపోయాయి. దీంతో వలసలు కూడా ఎక్కువయ్యాయని తెలియజేస్తున్నాను. అనంతపూర్ జిల్లాలో 40 గ్రామాలు ఎడారులుగా మారాయని పత్రిక ల్లో వచ్చింది. గ్రామాల్లో అతి తక్కువ నీటిని వినియోగించుకొని పండించే పంటలైన బొప్పాయి టన్నుకి మూడు వేల రూపాయలు అమ్మాల్సి ఉండగా, నేడు మూడు వందలకి అమ్ముతున్నారు. అన్ని కూరగాయల రేట్లు బాగా పడిపోయాయి. వీరి విషయంలో ఏమి చేయాలో ఒక పర్యాయం ఆలోచించాలి. ఉత్పత్తికి అయ్యే ఖర్చు పెరుగుతోంది. గిట్టుబాటు ధర రావడం లేదు. ఉత్పతికి తగిన గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రపంచ బ్యాంకు అప్పులకు సంబంధించి, బ్యాంకులకు సబంంధించి అమెరికా వరకు పైద్ద పెద్ద వారందరూ అదే పని చేస్తున్నారు. అదే మనకూ వర్తించాలి.
మ.12.30

మనం కనీస గిట్టుబాటు ధర కల్పించడకపోవడం వల్లనే రైతులు ఈ రోజున పూర్తిగా మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది. అందుకే ఈనాడు రైతులు కిడ్నీలు అమ్ముకునే పరిస్థితికి వచ్చారు. ఈ పరిస్థితి ఏ అనంతపురమో, ఏ మహబూబ్ నగరో, ఏ నల్గొండ జిల్లాలలోని రైతులో చేస్తున్నారంటే ఆశ్చర్యపడవలసిన పని లేదు. కాని క్రిష్ణా, గుంటూరు జిల్లాలలోని రైతులు లైన్లు కట్టి తమ కిడ్నీలను అమ్ముకోవడానికి సిద్ధమయ్యారంటే వ్యవసాయ రంగం ఎంత సంక్షోభంలో కూరుకుపోయిందో అర్థమవుతున్నది.

మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు అవన్నీ చాలవన్నట్లుగా భీకరమైన కరువు కూడా వచ్చింది. ఇటువంటి పరిస్థితులలో ఈ విధమైన విషయాలను కూడా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరముంది. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ప్రజలందరికీ కనీసం తాగడానికి గుక్కెడు నీళ్లు అందించే విషయానికి ప్రాధాన్యతనివ్వవలసిన అవసరముంది. ఈ సమస్యను పరిష్కరించడానికి మార్గాలున్నాయి. అందులో transportation of water ఒకటి. మీరు ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నారు. దాని వల్ల కొంతవరకు ఆదుకుంటున్నప్పటికీ ఇలాంటి విషయాలలో వాస్తవిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే మీరిస్తున్న 50 రూపాయలు ట్యాంకర్‌కు ఇస్తమంటే అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకమన్నట్లుంది. ఇటువంటి కరువు పరిస్థితులో నీరున్న రైతు అమ్ముకుంటాడు. ఎందుకంటే రైతు పూలమ్మిన చోట కట్టెలమ్ముకోలేడు కదా! అలాంటి రైతులెవరైనా వుంటే నీరు అమ్ముకోవడంలో తప్పు లేదు. అదేవిధంగా ఈ ట్యాంకర్లకు సంబంధించి మీరు RDO లకు లింకప్ చేయడం ఎంత వరకు సబబని అడుగుతున్నాను. గ్రామాలలోని మంచినీటి ట్యాంకర్ల గురించి RDO లకు అప్పగించాలా? అంతకంటే దగ్గరగాMDOలున్నారు కదా!ఆ మాటకొస్తే గ్రామాలలోనే వుండే గ్రామ కార్యదర్శులకు ఆ బాధ్యత అప్పగించవచ్చు కదా! ఈ విధంగా చేయడం వల్ల మీరిచ్చే డబ్బు ఏమాత్రం సరిపోకపోగా మంచినీటి సమస్య మరింత పెరగడానికి అవకాశముంది. అదేవిధంగా కొన్ని చోట్ల కొత్తగా బోర్లు వేయడానికి వీలుంది.అట్లాగే పైప్‌లైన్లు కూడా వేసుకోవడానికి కూడా అవకాశముంది. Government of India పుణ్యమా అని కొన్ని చోట్ల పైప్‌లైన్లు వేయించగలిగాము. ఈ విధంగా ట్యాంకర్ల ద్వారా మంచినీరు సక్రమంగా ఇవ్వడమే కాకుండా ఎక్కడ వేసుకోవడానికి వీలుంటే అక్కడ బోర్లు వేయడానికి, పైప్‌లైన్లు వేయడానికి కూడా ముమ్మరంగా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. అదేవిధంగా transportation of waterకు లారీకి ఆరు వందల చొప్పున చెల్లించాలని మీరిచ్చిన GO వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. అంత తక్కువ ధరకు ఎవరూ సరఫరా చేయడానికి ముందుకు రారు కాబట్టి సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంటుంది కాబట్టి మీరు వెంటనే ఆ జీవోను విత్‌డ్రా చేసుకోండి. ఇక కరువు కాలంలో రైతులు నీటి కోసం అల్లాడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. కాని నాగార్జున సాగర్ నీటిని పైనున్న జిల్లాలకు ముందుగా నీరు సరఫరా చేయాలన్న విషయం అందరూ అంగీకరించేదే. దానిని ఎవరూ కాదనరు. కాని ఆ పేరుతో పైనున్న జిల్లా వారు influence చేయడం వల్ల కిందనున్న జిల్లాకు పూర్తిగా ఎండబెట్టి నీరు అసలు ఇవ్వకపోవడం కాని పైనున్న జిల్లా కంటే తక్కువ నీరు ఇవ్వడం గాని చేయడంవల్ల మిగతా జిల్లాలకు అన్యాయం చేసినట్లవుతుంది కదా!

దాని వల్ల ఆ రెండు జిల్లాల ప్రజల మధ్య కలతలు రేపినట్లవుతుంది కదా? ఎవరో చేసిన తప్పులకు మధ్యలో ప్రజలు ఇబ్బంది పడాలా? ఈ SLBC కి సంబంధించిమూడవ మెటారు రన్ చేశారు. అదేవిధంగా మిగిలిన మోటార్లను కూడా రన్ చేయడానికి ప్రాజక్టు డిజైన్ ప్రకారం 510 తరువాత వీలుకాదంటున్నారు. కాని మేము అక్కడున్న అధికారులతో ప్రయత్నించి ట్రయల్ రన్ వేస్తే దాదాపు 15 నిమిషాలు రన్ అయ్యింది. ఇంకా అక్కడున్న సాంకేతిక నిపుణులు చెప్పినదేమంటే వాటర్ వచ్చే foot balls దగ్గర అంటే మెయిన్ సోర్స్ దగ్గర అర కిలోమీటర్ త్రవ్వి కెనాల్ ఏర్పాటు చేయడం వల్ల నల్గొండ జిల్లాలో SLBC క్రింద ఉదయసముద్రం, పానగల్లు వరకు నీరు ఇవ్వడానికి వీలుంటుందని అదే విధంగా మూసీ వరకు కూడా ఇవ్వవచ్చని, దీని కోసం రెండు మూడు కోట్ల రూపాయలు ఖర్చు పెడితే సరిపోతుందని చెప్పారు. ఆ విషయాన్ని పరిశీలన చేయమని కూడా వారు ప్రభుత్వానికి చెప్పారు. కాని ఈ విషయాలు మీ చెవికి ఎక్కవు. మీరు ఇలాంటి విషయాలను ఆలోచించకపోవడం వల్ల రైతులు నష్టపోవడం జరుగుతున్నది. ఇక గ్రామసీమల పరిస్థితి ఏవిధంగా వుందో అందరికీ తెలుసు. ఈనాడు గ్రామాల్లోని ప్రజలందరూ పనుల కోసం వలసలు పోతున్నారు.అదేవిధంగా గ్రామాల్లో వలస రోగులున్నారు. ఏ పనీ చేయలేని ముసలీ ముతకా మొదలైన వారు ఆ గ్రామాల్లో విపరీతమైన జ్వరాలు, డయేరియా, మలేరియా లాంటి జబ్బుల బారిన పడిన వారికి మందులు సరఫరా చేయడానికి కూడా PHCల్లో మందులు లేవండీ! అదేమని అడిగితే ఆ PHCలోని వారు ఏంచెయ్యమంటారండీ మాకు quarterly 12 వేల రూపాయలు మందుల కోసం ఇస్తారు. ఆ 12 వేలతో ఊరి ప్రజలకు ఒక్క మాత్ర కూడా ఇవ్వడానికి సరిపోదంటారు. మామూలు రోజుల్లోనయితే సరే అలా చేసినా అర్థం వుంది. కనీసం ఇటువంటి కరువు రోజుల్లో కూడా అదే పద్ధతి పాటించాలా? సాధారణంగా ఇలాంటి కరువు పరిస్థితిల్లో గ్రామాల్లోని ప్రజలకు ఎటువంటి జబ్బులు వస్తాయన్న విషయం డయాగ్నయిజ్

చేయవలసిన అవసరం లేదా? అలా డయాగ్నయిజ్ చేసినప్పుడు సాధారణంగా ప్రజలు ఎటువంటి రుగ్మతలకు లోనవుతున్నారు? ఆ రుగ్మతలకు ఎటువంటి మెడిసిన్స్ అవసరమని గుర్తించి అటువంటి needy medicines అయినా ప్రజలకు అందుబాటులో వుంచకపోతే ఎలా? కాబట్టి ఈ కరువు పరిస్థితుల్లో అన్ని PHCలలోనూ అవసరమైన మందులను విరివిగా సప్లయ్ చేయవలసిన అవసరముంది. ఇక గడ్డి విత్తనాలు ఇచ్చిందండీ ప్రభుత్వం! అ గడ్డి విత్తనాలు వేస్తే మొలకలే రాలేదు.

(అధికార పక్షం వైపు నుండి అభ్యంతరాలు)

ఎందుకండీ గొడవ చేస్తారు. నేను తప్పుగా మాట్లాడడం లేదే...కావాలంటే నాతో రండి చూపిస్తాను. ఈ విషయంలో కేతేపల్లి మండల జనరల్ బాడీలో ఒక తీర్మానం పాస్ చేసి అభ్యంతరం తెలిపిన తరువాత ఆ విత్తనాలను మార్చడం జరిగింది. అదేవిధంగా మన వరంగల్, ఖమ్మం జిల్లాలలోని సోదర శాసనసభ్యులు కూడా BT cotton విత్తనాల విషయంలో కూడా మోసం చేశారని చెప్పిన సంగతి పేపర్లలో కూడా వచ్చింది. కాబట్టి కల్తీ విత్తనాలను అంటగట్టి రైతులను మోసం చేసే వారిని తగువిధంగా అరికట్టవలసిన అవసరముంది. ఇక దళితులకు సంబంధించి వారి పరిస్థితి చాలా దయనీయంగా వుంది. వారికి రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో వారికి పని దొరకక ఆకలికి అల్లాడుతున్నారు. ఇలాంటి వారికి మీరు చేసేది కరువు పెన్షన్లు ఇవ్వడమే కదా! ఆ ఇచ్చే పెన్షన్లేవో తక్షణమే ఇస్తే వారికి కొంత ఊరట లభిస్తుంది కదా?

ఇక రైతుల పరిస్థితి విషయానికి వస్తే మధ్య తరగతి రైతు పరిస్థితి చెప్పనక్కర లేదు అటు వ్యవసాయం లేక ఇటు ఆదాయం లేక కూలీగా మారిన దారుణ పరిస్థితి ఏర్పడింది. మేము అన్ని దేశాలు తిరిగాము కాని ఎక్కడ కూడా వ్యవసాయం వల్ల పెద్దవారయింది లేదన్నారుమన ముఖ్యమంత్రి గారు . రైతులు బాగా వ్యవసాయం చేసిన రోజుల్లో మీరు వ్యవసాయం నుండి పక్కకు మళ్లి వేరే రంగాన్ని ఎంచుకోవాలని చెప్పేవారు కదా! మరి ఇప్పుడు వ్యవసాయం పూర్తిగా బంద్ అయ్యింది కదా. మరి ఇప్పుడు వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం చూపించండి. ఈనాడు దాదాపు 90శాతం మంది రైతులు కూలీలుగా మారిపోయారంటే దానికి కారణం అధ్వాన్నమైన మీ ఆర్థిక వ్యవస్థ తప్ప మరొకటి కాదు. ఇంత దారుణమైన పరిస్థితులకు దారి తీసిన మీ ఆర్థిక సంస్కరణలు, ఆర్థిక వ్యవస్థల వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని గమనించవలసిందిగా కోరుతున్నాను.
మ.12.40

నేను అనేదేమంటే, మీరు చెబుతున్న పద్ధతుల్లో, మీరు చెప్పినటువంటి తీరులో ఇస్తామన్న పనులకు సంబంధించి వాటిని ఇవ్వకపోవడం వల్లే ఇదంతా జరుగుతోంది. అంబలి కేంద్రాలను పెట్టమని చెప్పాం . అంబలి కేంద్రాలంటే వారికి(అధికార పార్టీకి) మహా కోపం . తెలంగాణాలో వీటిని గంజి కేంద్రాలంటారు, వేరే ప్రాంతాలలో అంబలి కేంద్రాలంటారు. వాటిని పెట్టడం వల్ల పొట్టను పోషించుకుని బ్రతుకుతారు, రోజువారీ పెట్టమని చెప్పాం . అవి పెడితే అవమానమట? ఎందుకు అవమానం? బయట అన్న దానం చేస్తుంటే లైను చీకటి పడినా తగ్గడం లేదు, అలాగే వుంటోంది. అదే మన స్వర్ణాంధ్రలో గొప్ప విశేషం . ఇప్పుడున్న పరిస్థితుల్లో గంజి కేంద్రాలు పెట్టడం తప్ప మరొక మార్గం లేదు.

అధ్యక్షా, సీలింగు భూములున్నాయి. సీలింగు భూములను, బంజరు భూములను పేదలకు, గిరిజనులకు, దళితులకు అప్పజెప్పడానికి మీరు ఎటువంటి ప్రయత్నాలు చేశారు? రెవెన్యూ మంత్రిగారు ఏమన్నా అంటే లేచి మీద పడతారు. కార్పొరేట్ విధానం తప్ప మరొకటి లేదని అంటున్నారు నేను అనధికార తీర్మానం పెడితే. కార్పొరేట్ విధానమే గొప్ప, కమ్యూనిస్టులు బూజు పట్టిపోయారన్నారు. బూజు పట్టింది మేమా, మీరా? అన్నది తేటతెల్లం అయింది కదా! పని లేదంటే పనులు చూపించలేకపోతున్నారు. కరువుతో అల్లాడిపోవడానికి కారణమేమంటే ఈ భూములను పంచకపోవడమే. వెలుగు కార్యక్రమం పెట్టాం, అది ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రిగారు, మంత్రులు, గవర్నమెంగ్ అంతా అదే చెబుతోంది. యస్, ఉపయోగమే.

డ్వాక్రా పెట్టాం, ఉపయోగపడుతుందన్నారు. యస్, అది కూడా ఉపయోగపడుతోంది, కాని వలసలు పోయే వాళ్ల డబ్బులు కట్టడం లేదు. మీ రివాల్వింగ్ ఫండ్ ఎంత తగ్గిందో చూడండి. సగం మంది వలస పోయారు. ఇది వారికి సెకండరీ ఇన్‌కమ్‌గా వుంది. చైతన్యంకోసం కాంగ్రెస్ వాళ్లు తెచ్చినా, మీరు తెచ్చినా ఇది ఉపయోగపడేదే. కాని వాడు వలస పోకుండా ఆదాయం పెరగాలంటే, ఒక రూపాయి వెనకేసుకోవాలంటే శాశ్వత ఉపాధి కలిగే వనరులను చూపించండి. అందులో మాత్రం మీరు విఫలమయ్యారు. ఆవిధంగా చెప్పడం తప్పా? వెలుగు గురించి అందరికీ తెలుసు . 16 జిల్లాలలో అమలు చేస్తున్నామన్నారు. అది కరువు నుంచి ఆదుకోవడానికి ఉపయోగపడుతుందా? జీవన విధానం మెరుగయ్యేందుకు ఉపయోగపడుతుందా? దాన్ని హౌస్ ముందు పెట్టండి, చర్చిద్దాం . మీరు వెలుగు, వెలుగు అంటున్నారు. నేను ముందే చెప్పాను. మీరు మళ్లీ ఎన్నికలలో గెలవడానికి అది ఒక తంతు వెలుగు . కరువు గురించి ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకోండి. అన్ని పార్టీలను పిలిపించండి, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించండి. ఆ రకంగా చేసి అందరి నుంచీ మంచి సలహాలు తీసుకుంటే ఉపయోగం జరుగుతుంది.

ఇక మధ్యాహ్న భోజన పథకం . ఇది మంచిదే. మంత్రిగారికి తెలుసు, అల్లరి చేసే అన్నలందరికీ తెలుసు . క్రీడా మంత్రిగారు మొన్ననే లెక్కలు చెప్పారు. రూ. 2.25 పైసలు ఒక భోజనానికి ఇచ్చారు. హాస్టల్ మెయిన్‌టెయిన్ చేయడానికి ఒక రేటు వుంది. కనీసం హాస్టల్స్‌కు ఎంత ఇస్తున్నామో అంత ఒక పూటకు ఇవ్వండి. సుప్రీంకోర్టు డైరెక్షన్ ఇచ్చినా, మన సొంత పూచీకత్తున ఇచ్చినా అది ఉపయోగపడుతుంది. పేరుకు నామమాత్రంగా పెట్టే కార్యక్రమం అయితే అది సాధ్యపడదు. రూ. 280 కోట్లు పెట్టవచ్చు గాక, ఈ రూ. 280 కోట్లను అన్ని గ్రామాలకు, స్కూల్స్‌కు పంచితే అది ఎక్కడా కనబడదు. అధ్యక్షా,గతంలో మా దగ్గర ఒక ముచ్చట చె ప్పేవారు. రాజుగారు ఊరి మొత్తానికి ఒక కోడిని ఇచ్చి, పోయి అందరూ తినండని చెప్పారు. దాన్ని పంచుకుంటే ఒక ఈక కూడా రాలేదు. అది కడుపు నిండుతుందా? కాబట్టి పరిస్థితిని కాస్త ఆలోచించి అద నపు ఎమౌంటును ఇవ్వడానికి ఆలోచన చేయండి, అదనపు ఏజన్సీని పెట్టండి. హెడ్‌మాస్టర్స్ తమ విధులను వదిలిపెట్టి అన్నం వండే దగ్గరే కూర్చునే పరిస్థితి వుంది, దాన్ని కూడా చూడండి.

అధ్యక్షా, అవినీతిని కర్బ్ చేశామంటున్నారు. పనికి ఆహార పథకంలో అవినీతిని నివారించారా? మాప్రాంతంలో పనులు దొరకక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒకే వర్క్‌కు ఎన్నిసార్లు ప్రతిపాదనలు వచ్చాయో తెలియదు. ఏమన్నా అంటే నాగం జనార్థన్‌రెడ్డిగార్కి కోపం వస్తుంది. అధ్యక్షా, దీనికి సంబంధించి ఇంటర్‌నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న సమాచారాన్ని మీకు పంపిస్తాను. అనేక వందల దరఖాస్తులు పెట్టాం, అవి ఎక్కడికి అక్కడే వున్నాయి. నిద్రపోయే వాళ్లను లేపవచ్చు గాని నిద్ర నటించే వాళ్లను లేపలేము,ఎందుకంటే వాడు బిర్రుగా దుప్పటి తన్ని పడుకుని వుంటాడు కాబట్టి . అటువంటిదే ఈ ప్రభుత్వ పరిస్థితి . ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తే కరువులో ఆదుకున్నట్లే లెక్క . కనీసం ఎంత ఇస్తారో ఇవ్వండి. ఏ రూపకంగానైనా ఆర్థిక సహాయం చేయండి. దానికి ఇబ్బందులు పడవలసిన అవసరం లేదు. కరువుతో అల్లాడుతున్న రైతుల అప్పులను రద్దు చేయండి, వడ్డీలను మాఫీ చేయండి . ఈ చేసేదేదో చిన్నవాళ్లకు చేయండి, పెద్ద వాళ్లకు మాత్రం చేయకండి. క్లాసిఫికేషన్ చేయండి. ఈరోజు పరిస్థితి ఏవిధంగా వుందో మీకు తెలుసు . బలవంతపు వసూళ్లు, బకాయిల గురించి ఇంతకు ముందే చెప్పాను. ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తే శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. కరువు మీద చర్చించని సెషన్ అంటూ లేదు. 90 శాతం సెషన్స్‌లో కరువు మీద చర్చించాం . ఒకసారి రికార్డు చూడండి తెలుస్తుంది. చర్చిద్దాం, పోదాం అంటే ఎంత కాలం ప్రజలను మభ్య పెడతారు? కరువుకు శాశ్వత పరిష్కారం లేదని కాదు, వుంది. వర్షాలు పడలేదు, వర్షపాతం తక్కువే వుంది మీ లెక్కల ప్రకారం . అది పురాతనమైన లెక్క . గోదావరి నీరు సముద్రంలో కలిసిపోతోంది. ఆ నీటిని వినియోగించుకుంటే ఖచ్చితంగా కరువు నుంచి బయట పడ గలం, ఏ కర్ణాటక చుట్టో, మిగతా వాళ్ల చుట్టో ప్రదర్శనలు చేయవలసిన అవసరం వుండదు. నికర జలాలు, మిగులు జలాలు కావాలంటే గోదావరే దిక్కు . అది మీకు పట్టదు. గోనెసంచుల్లో వుండేదే మీకు పట్టుతుందే తప్ప గోదావరి పట్టదు. ఈరోజు రూ. 57వేల కోట్ల అప్పు తెచ్చినా లాభం లేకుండా పోయింది. ఇది అన్యాయం కాదా? దీన్ని ఎంతమంది ప్రజలు మోస్తున్నారు? దుకాణాలు నడవడం లేదు ఈ కరువు వల్ల .

వ్యాపారాలు నడవడం లేదు, చిన్న చిన్న వ్యాపారులు అల్లాడిపోతున్నారు, దుకాణాలను మూసేస్తున్నారు. మొన్న దసరా పండగ చూశాను, మిగతా పండగలను చూశాను. మొన్న నల్గొండ జిల్లాలో గుట్ట జాతరకు సుమారు పది లక్షల మంది వస్తారని అంచనా వేస్తే, చివరికి రెండు, మూడు లక్షల మంది కూడా రాలేదు. ఎందుకని? పైసలు ఎక్కువయ్యా? సిరిసంపదలతో తులతూగా? వస్తువులు వినిమయం కావడం లేదు, మిగిలిపోతున్నాయి. వినియోగించే వస్తువులు మిగిలిపోతే మనం రోజూ చెప్పే పారిశ్రామిక రంగం కూడా మూత పడుతుంది. ఇవన్నీ ఒక దానికి మరొకటి ఇంటర్ లింక్, కోరిలేటెడ్‌గా వుంటాయి. ఇవన్నీ పట్టవు, మనకు ఏది పట్టితే అదే.

ఇక డ్వాక్రా గ్రూపులు చూస్తే, ఎంతమంది లాభపడుతున్నారు? ఎంతోమంది అల్లాడిపోతున్నారు, వలస పోతున్నారు, శాశ్వత చర్యలు తీసుకోండి. దాన్ని సెకండరీ చర్యగా వుంచండి. అధ్యక్షా, చేతులు జోడించి తమరిద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మా చంద్రశేఖర్‌రావుగారు ఇంతకు ముందే చెప్పారు. అదేమంటే తత్కాల్ పెడుతున్నాం, మీటర్లు పెడుతున్నామన్నారు. నల్గొండ జిల్లాలో ఆరువేల పై చిలుకు మీటర్లు పెట్టలేదు. వారికి నెలకు వెయ్యి రూపాయలు ఫిక్స్ చేశారు. రైతు సంవత్సరానికి రూ. 12వేలు కట్టగలడా? మనం ఇంత గొప్పగా ఆదుకొంటామా రైతులను? కరువు అయిపోయేంతవరకైనా ఆగలేదే? అప్పుడే తేరెల్లి ఆడుతున్నారు మంత్రిగారు. తత్కాల్ పేరుతో వసూలు చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సబ్‌స్టేషన్లను కూడా ప్రైవేటీకరించాలని అంటున్నారు. నాయనా, ఇప్పటికే గ్రామాల మీద దాడులు చేస్తున్నారు విజిలెన్స్ వాళ్లు . దాడి చేసింది సుబ్బారాయుడుగారు కాదు. ముఖ్యమంత్రిగారు మొన్న మాదగ్గరకు వచ్చారు. ఒక బిల్లు గురించి వెంటపడితే ఎండిఓ ఏమి చేశారంటే విద్యుత్ అధికార్లందరితో మాట్లాడి రీడింగ్ సరిచేశారు, తక్కువ వచ్చిందని చెప్పారు. ఎంతవరకు మీరు అవకాశం ఇస్తారు? ఇప్పుడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయండి. వెనుకబడిన ప్రాంతాలలో ఒకటైన తెలంగాణాలో

మ. 12.50

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్లీజ్ కంక్లూడ్ చేయండి, మీరు చెప్పి మాట్లాడిస్తారా.

శ్రీ కె. సుబ్బారాయుడు : నర్సింహయ్య గారు మాట్లాడుతూ తత్కాల్ స్కీమ్ గురించి అడిగారు. ఈ ప్రత్యేక స్కీమ్‌ను ఎ.పి.ఇ.ఆర్.సి. పెట్టారు. అంటే రైతాంగానికి ఈనాడు ఎవరికి కావాలన్నా కనెక్షన్స్ యివ్వగలుగుతున్నాము. ఎందుకంటే రైతాంగానికి ఒక 50 వేలకు మించి కనెక్షన్స్ యివ్వడానికి అవకాశం లేదు. దానిని దృష్టిలో పెట్టుకొని 50 వేల లిమిట్ అనేది లేకుండా ఎవరైనా రైతాంగం ముందుకు వచ్చినట్లయితే వాళ్లకు అవసరం వున్నట్లయితే వాళ్లు కేవలం 65 పైసలకు అంటే ఐయస్‌ఓ మోటార్లు పెట్టుకొని, బెండ్స్ అవీ కరెక్ట్‌గా పెట్టుకుంటే 65 పైసలుకు వాళ్లకు మీటర్లు సప్లై చేయడానికి ఎంతమందికైనా అవకాశం కల్పించడం జరిగింది తప్ప ఈనాడు 22 లక్షల మోటార్లు అన్నిటికి కూడా 65 పైసలుకు వసూలు చేయడం జరగలేదు. అదే విధంగా మనం రైతాంగానికి ఎవరికీ కూడా ఆరేటు పెట్టి వసూలు చేయడం జరగడం లేదు. ఎవరికైతే ఎమర్జెన్సీ వుండి నిజంగా నీరు వుండి వాళ్లకు కుడా కావాలని వారంతట వారుగా వచ్చినట్లయితే యిచ్చేటటువంటి పథకం తప్ప దానిని జనరలైజ్ చేసి చెప్పడం తప్పు . సభను మిస్‌లీడ్ చేయవద్దు. రైతాంగానికి అనుమానాలు కల్పించవద్దు. ఆ విధంగా చెప్పడం సరైనటువంటి విధంకాదని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి, ప్లీజ్.

శ్రీ నోముల నర్సింహయ్య: ఏమీ లేదు సర్, వర్కింగ్ లంచ్ వుంది. తమరు దయచేసి ఆలోచించండి. వాస్తవ విషయాలు ఎప్పుడు చర్చిస్తాము. ఇప్పటిదాకా ఆగాము. సుబ్బరాయుడుగారు చెప్పినట్లు, వారు ఎప్పుడూ **★★_చెబుతారు. అందుచేత వారికి డబుల్ ధన్యవాదాలు చెప్పాలి. 6,500 పైచిలుకు తత్కాల్ క్రింద నల్గొండ జిల్లాలో వున్నవి. నిన్న డి.డి.ఆర్.సి.లో రివ్యూ చేసి యిచ్చిన లెక్క. నడవండి, వారు కనుక నిన్న మొన్నటి వారు అయితే మా పురపాలక శాఖా మంత్రిగారు చెప్పు వదిలిపెట్టలేదు. మరి నేను వదిలిపెడతాను. మీరు దానికి సిద్ధమేనా రండి పోదాము నల్గొండ జిల్లాకు. ఎందుకండీ ప్రజలను మోసగించేటటువంటి మాటలు. అది ఏదో ఎలక్ట్రిసిటీ రెగ్యులరైజేషన్ కమీషన్. అది ఎక్కడ వుందండీ? ఇక్కడే పుట్టిందండీ, దాని జన్మస్థలం ఇదే. దాని జన్మస్థలం మన శాసనసభే. అందుకనే ఎక్కువ రాష్ట్రాలలో పెట్టినా, నేను ఒక్కడినే దొంగనా, వాడు కాదా అన్నట్లుంది కొంతమంది పెద్దలు చెప్పే మాట. అన్ని రాష్ట్రాల ముచ్చట కాదు. అల్లాడుతున్న మన ప్రజల సమస్య మనం అడగవలసింది. మనకు తెలుసు ఇప్పుడువున్నటువంటి పరిస్థితులలో ఈ ప్రాంతీయ విభేదాలు ఎందుకు వస్తున్నాయి. వీటికి కారణం ఎవరండీ?

శ్రీ వై. రామకృష్ణుడు : నర్సింహయ్య గారు మాట్లాడుతూ అన్‌పార్లమెంటరీ వర్డ్‌ను ఉచ్చరించడం జరిగింది. సత్యదూరాలు అనాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దానిని తీసివేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: సర్ నేను రామకృష్ణుడు గారిని న్యాయవాది అనుకున్నానే కాని తెలుగు పండిట్ కూడా అనుకోలేదు. దీనిలో తప్పు జరిగింది. సత్యదూరం . సత్యమేవ జయతే అని రాసుకున్నాం గాని మనం అసలు సత్యాన్ని పాటించడం లేదు. ఎప్పుడో మర్చిపోయాము. సత్యం అనేది లేనే లేదు. అందుకని మీరు మాటన్నా గుర్తుంచుకున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ స్టాప్.

శ్రీ నోముల నర్సింహయ్య : నేను అడిగేది ఈ డిస్పారిటీస్‌కు, వెనుకబడిన ప్రాంతాలకు కారణం మంది ఎవరూ కాదు, ఈ పాలకులు తప్పు. తమరు కానే కాదు. ఎందుకని? మీకు తెలుసా అధ్యక్షా? కృష్ణా జలాలకు సంబంధించి ఈ రోజు కర్నూలుగాని, కడప గాని, మహబూబ్‌నగర్‌గాని, నల్గొండ జిల్లాలోగాని వున్నటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయనటువంటి దుర్దశ ఎవరిదండీ. ఆ దుర్దశ ప్రజలది. దానిమీద వచ్చినటువంటి దశ మీది. నేను మొన్ననే చెప్పాను మీరు ఇంత పెట్టారు, ఇంత పెట్టారని. ఆర్థిక మంత్రిగారు మీరు పెట్టింది ఇంత పెట్టారు. కాని మీరు ఏమి చేశారు? తిరుపతి క్షౌరం చేశారు. మీకు ఇంతకు ముందు చెప్పినట్లు 100 మందిని కూర్చోబెడతాడు, వాళ్లకింత, వీళ్లకింత గీకుతాడు తిరుపతిలో. ఎందుకంటే ఎవరూ లేచిపోకుండా. మీరు పెట్టిన ప్రాజెక్టులు కూడా అదే పని చేశారు. ఏ ఒక్క ప్రాజెక్టయినా పూర్తి చేసి వుంటే ఈ రోజు ఈ దుర్గతి వచ్చేదా? ఈ రోజుఈ కరువు వచ్చేదా? ఈ ప్రాంతీయ అసమానతలు రేగేవా ఈ రోజు. కరువు వచ్చింది. మేము ఏమి చేయాలని చెప్పేసి ప్రభుత్వం కూడా చెప్పినాక యిక దొంగే, దొంగ దొంగ అని చెప్పి జనంలో పడిపోయినట్లుంది తప్ప మరొకటి వుందా? మీ బాధ్యత అది. ఇప్పుడున్న పరిస్థితులలో దీనికి తగినటువంటి ఏర్పాట్లు చేయకుండా ఏరకమైనటువంటి పరిష్కారం లేదు. 20 వేలకు కొన్న పశువుల జత రు.8,000కు కసాయివాళ్లకు అమ్ముతున్నారండి. మీకు కావాలంటే బొప్పారం గ్రామం, నకిరేకల్ ప్రక్కన వున్నది. ఆర్థిక మంత్రిగారు వస్తానంటే నేను తీసుకుపోతాను. వారుకాని ఒప్పుకుంటే తమరు అడగండి. ఇక పోతే దేవేందర్ గౌడ్‌గారు వచ్చినా తీసుకుపోతాను. ఈ పరిస్థితులు ఆయన జిల్లాలో లేవు.

---

**Expunged as ordered by the Chair

శ్రీ వై. రామకృష్ణుడుః మాకు సంతలకు వెళ్లే అలవాటు లేదు. బహుశా ఆయన సంతలకు వెళ్లి వచ్చి, బాగా తెలుసుకొని వుంటాడు. రెమిడియల్ యాక్టివిటీస్ అన్నీకూడా ప్రభుత్వం చేస్తుంది. మా మంత్రిగారు ఆ డిటెయిల్స్ అన్నీ చెబుతారు.

శ్రీ నోముల నర్సింహయ్యః నిజమే అధ్యక్షా, నేను అన్ని చోట్లకు వెళతాను. వెళ్లని చోటు అనేది లేదు. వాస్తవ పరిశీలన చేయవలసినవాడిని. వాళ్లేమో చెప్పుడు మాటల మీద ఆధారపడే వాళ్లు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ః ఎన్నిచోట్లకు పోయింది ఆ లిస్ట్ ఏమీ చెప్పకండి.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇప్పుడు తమరి ద్వారా నేను చెప్పవలసింది ఒకటే. ఎప్పుడైనా సరే, మీరు చేస్తామన్న పద్ధతులలో చెయ్యకపోవడం వల్ల ఈ రోజు అనేక రకాలుగా చెబుతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడుః అన్ని చోట్లకు వెళతామని అంటున్నారు. ఆ లిస్ట్‌నొకదానిని శాసనసభలో ప్రవేశపెట్టమనండి. దానిని టేబుల్ చేస్తే మేము చూస్తాము ఆయన ఎక్కడెక్కడికి వెళతారో, ఏంటో.

శ్రీ నోముల నర్సింహయ్యః మంచిది అధ్యక్షా. ఇప్పుడు నా జీవితమే ఒక తెరిచిపెట్టినటువంటి పుస్తకము. అన్నిటికీ సంబంధించి 1999 నుండి శాసనసభలోనే వుంది. It is a public document. నా అస్సెట్స్‌కి, నా ఎర్నింగ్స్‌కి సంబంధించి. మిగిలినటువంటి ప్రదేశాలకు అందరూ చూస్తుంటానే పోతా.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ః ఇంకా చాలా లిస్ట్ వుంది నర్సింహయ్య గారు.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితులలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కరువు, కరువు అని చెప్పేస్తుంది. దయచేసి మీరు మండలాలవారీగా తక్షణం రెగ్యులర్‌గా ఇస్తున్నటువంటి డబ్బుకాదు ప్రతి గ్రామానికి రు.5 లక్షలు యివ్వండి. కరువు పెన్షన్స్ యివ్వండి. మీరు తెస్తానంటున్న వడ్డీకి సంబంధించి తక్షణం రైతును అడగకుండా చూడండి. విద్యుత్ బకాయిలకు సంబంధించి పూర్తిగా ఆపేయండి. ప్రభుత్వం పంట మధ్య తీసుకుంటున్నారు. నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. మీకు ఇప్పటికైనా బాగా తెలుసు, 50 బస్తాలు పండే రైతుకు 5 బస్తాలు పండితే పంట అంటే ఇది ప్రజల మేలుకోరే ప్రభుత్వమా? 45 బస్తాలు నష్టపోయాడు. 5 బస్తాలు పండినా, పంట అంటే అని చెప్పేసి అన్నాక ఈ ప్రభుత్వాన్ని ఎవరూ క్షమించరు. అందుకని నిర్బంధంగా, కాదు అసలు వసూలు చేయకండి. వసూలు చేయకుండా ఆపిపెట్టండి. మీరు కరువులో దాడులు ఆపమని చెప్పండి. విజిలెన్స్ వాళ్లు వచ్చి మీటర్లు తిరగలేదని చెప్పే దాడులు, జైలుకు పంపే దాడులు వీటన్నిటినీ ఆపమని చెప్పండి. ఇకపోతే మంచి నీళ్లకు సంబంధించి. వెంటనే టాంకర్లు పెట్టించేసి నీళ్లకు ఎక్కడయితే సోర్సులేవో చూడమని చెప్పండి. రైతుకు రు.1500 యిస్తారు. రైతుకు కనీసం ఒక రు.3 వేలో, 4 వేలో యివ్వండి. పంట ఎంత నష్టపోయిందో అంత లెక్క చేసి యివ్వండి. బోర్లు, బావులు అన్నీ మంచినీళ్ల కోసం వాడండి. పశుగ్రాసానికి సంబంధించి వెంటనే మీరు కొనడానికి వీలైనంత కొనండి. ఈ విషయాలను గమనించమని చెబుతున్నాను. దీనికి సంబంధించి నేను ఒక్కటే కోరుతున్నాను. కరువులో ఆదుకోవడం మీ బాధ్యత. తలసరి ఆదాయం పెరిగిందని చెప్పారు. రెవిన్యూస్ పెరిగినవని అన్నారు. మీ రెవిన్యూ పెరిగినా మందికి యివ్వండి. రెవిన్యూ పెరిగిన మందంలో రాయితీలు యివ్వండి. మీకు తెలుసు అధ్యక్షా, ఒక రైతు రు.100ల మేత తిన్నటువంటి పాడిపశువు రు.10ల పాలిస్తే దానిని మట్టగా వదులుకోని కసాయివాడికి అమ్మేసినాడు. రెవిన్యూ పెంచుకొని, రెవిన్యూ రిసీట్స్ పెంచుకొని, మీ తలసరి ఆదాయం తగ్గిందని అల్లాడుతుంటే, గ్రామాల ప్రజలు మిమ్మల్ని ఏమి చేస్తారో చూడండి. మీరు ఏదో మేక కథ చెప్పి, మాకు యింకా ఏదో వుందంటే, మేక కథ కాదు. నేను చెప్పదల్చుకున్నది ఒక్కటే.

ప్రభుత్వరంగాన్ని ముక్కలు, ముక్కలుగా చేసి అమ్ముతూ వాళ్లను మేపుతున్నటువంటి ముదనష్టపు పరిస్థితులలో ఈ ప్రభుత్వం నిలబడివుంది. వీటన్నిటినీ ఆలోచించండి. ఇవన్నీ కూడా కరువుకు కారణాలు అవుతున్నాయి. ఇవన్నీ కూడా అల్లాడడానికి కారణాలు అవుతున్నాయి. ఈ విషయాలన్నీ ఆలోచించవలసిందిగా తమరి ద్వారా కోరుతూ, అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మ.1.00 p.m.

**SRI ASADUDDIN OWAISI:** Deputy Speaker, sir, the state is facing worst drought in the last thirty years and the state's capital is facing the worst drought in the last eighty years. The seriousness of this discussion can be seen in the House as the Hon'ble Chief Minister is not present, the Minister for Revenue is not present and the Minister for Finance is also not present in the House. I do not understand and I cannot apprehend as to what is more important than to listening to the views of the Hon'ble Members. We are facing the worst drought in the state and no body is present. This shows the seriousness of the Government and how much importance they attach to the views of the Hon'ble Members. They are taking it very easily. What is more important? The Chief Minister should be present here and the Revenue Minister should be present here.

(Interruptions from the treasury benches)

**SRI N. MD. FAROOQ:** On behalf of the Minister for Revenue, I am noting down the points.

**SRI ASADUDDIN OWAISI:** What about the Chief Minister? When we are having discussion on drought, what is more important than this debate? What is the meaning of having discussion here? The Finance Minister should be present here, the Revenue Minister should be present here.

(Interruptions from Sri S. Chandramohan Reddy)

I am not yielding. What is there? Our state experienced drought in 1965, 1966, 1968, 1969, 1971, 1972, 1999 and 2000. But this year it is much worse than what we had experienced on earlier occasions.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి: అధ్యక్షా, డ్రౌట్ మీదనే సి.ఎమ్.గారు, రెవెన్యూ మినిష్టర్‌గారు, ఫైనాన్స్ మినిష్టర్‌గారు అఫిషియల్స్‌తో మాట్లాడుతున్నారు, రెవ్యూ చేస్తున్నారు. ఒవైసీగారు ఏమంటున్నారో వారు వాచ్ చేస్తున్నారు. ఎక్కడా వారు వేరేవిధంగా డైవర్ట్ కాలేదు, కరువు మీదనే చర్చిస్తున్నారు.

**SRI ASADUDDIN OWAISI:** Let us go and sit over there. Is this the dignity of the House? We will also go and sit there. Is this the dignity of this august House? When an important discussion is taking place, the Chief Minister and the Revenue Minister are sitting with the officials. What for we are here? Why should we come and give our views? The Chief Minister is supposed to be here during the course of the discussion and he can have discussion with the officials after words. The Government did not want to listen to the Members. It is only following the advice given by the officials. Why should we come and sit here? I request the Hon'ble Deputy Speaker to call the Hon'ble Chief Minister. What is the dignity of the House? What is the sanctity of the House? The Minister for Information is openly telling that the Chief Minister is having a meeting with the officials. Why don't you call the Finance Minister and Revenue Minister, sir? Is this the respect given to the august House? Let the Hon'ble Chief Minister be called here. Don't we have importance here? The officials are given more importance then the elected representatives.

{At this juncture, the Hon'ble Minister for Finance and Legislative Affairs entered the House}

Just now, the Minister for Information has told that the Chief Minister is conducting a meeting with the officials on drought. Then let him call all the Members, we will come and sit there. What is the point of

having discussion here? We are willing to go, Narasimhaiah is willing to go and the congress party members will also go and sit there. Let him call all the Ms.L.A.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవసభ్యులకు ఇంత ఆవేశం ఉండవలసిన అవసరం లేదు. సి.ఎం.గారు ఇందాక ఉన్నారు. సి.ఎం.గారు ఉన్నప్పుడు ఆయనను కూడా పిలవటం జరిగింది. మొన్న కూడా చూస్తే గౌరవసభ్యులు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళుతున్నారో ఎవరికీ తెలియటంలేదు. Every Member is supposed to be present in the House. రెవెన్యూ మినిస్టర్‌గారు బయటకు వెళ్లారు. నేనుకూడా డ్రౌట్‌గురించే ఫార్మాట్ రిప్లై అవుతోంది కాబట్టి ఏవిధంగా చేయాలనేది చూస్తున్నాము. We are on the same job. Secondly, we have got collective responsibility. కేబినెట్ మంత్రులు ఉన్నారు. వారు నోట్ చేసుకుంటున్నారు. We have got the collective responsibility, we are noting down the views expressed by the Hon'ble Members. The Hon'ble Member need not make a big hue and cry. The Hon'ble Member is using the words 'so serious', 'so anxious' etc. Let him speak on the subject, we are here to note down. As per the rules, he cannot compel any body to be present in the House.

Our Members are present here, our cabinet colleagues are present in the House and they are noting down every thing. We have got collective responsibility. He cannot compel any body to be present in the House. As a Member, he has got every right to speak on the subject.

**SRI ASADUDDIN OWAISI**: I know that I cannot compel. I am not asking Mr. Ramakrishnudu but I am requesting the Hon'ble Deputy Speaker to call the Chief Minister. Can't he understand the simple english? The Finance Minister is telling that I am so anxious in my speech. Sir, so many people are dying in Andhra Pradesh due to severe drought and the farmers are committing suicide. Is this the seriousness of the Government? Is this the anxiousness of the Government? Should we not serious here? What does he mean by anxious and serious? The people of the state e dying.

.

Our Members are present here, our cabinet colleagues are present in the House and they are noting down every thing. We have got collective responsibility. He cannot compel any body to be present in the House. As a Member, he has got every right to speak on the subject.

**SRI ASADUDDIN OWAISI**: I know that I cannot compel. I am not asking Mr. Ramakrishnudu but I am requesting the Hon'ble Deputy Speaker to call the Chief Minister. Can't he understand the simple english? The Finance Minister is telling that I am so anxious in my speech. Sir, so many people are dying in Andhra Pradesh due to severe drought and the farmers are committing suicide. Is this the seriousness of the Government? Is this the anxiousness of the Government? Should we not serious here? What does he mean by anxious and serious? The people of the state e dying.

Our Members are present here, our cabinet colleagues are present in the House and they are noting down every thing. We have got collective responsibility. He cannot compel any body to be present in the House. As a Member, he has got every right to speak on the subject.

**SRI ASADUDDIN OWAISI**: I know that I cannot compel. I am not asking Mr. Ramakrishnudu but I am requesting the Hon'ble Deputy Speaker to call the Chief Minister. Can't he understand the simple english? The Finance Minister is telling that I am so anxious in my speech. Sir, so many people are dying in Andhra Pradesh due to severe drought and the farmers are committing suicide. Is this the seriousness of the Government? Is this the anxiousness of the Government? Should we not serious here? What does he mean by anxious and serious? The people of the state e dying.

.

**SRI ASADUDDIN OWAISI**: I know that I cannot compel. I am not asking Mr. Ramakrishnudu but I am requesting the Hon'ble Deputy Speaker to call the Chief Minister. Can't he understand the simple english? The Finance Minister is telling that I am so anxious in my speech. Sir, so many people are dying in Andhra Pradesh due to severe drought and the farmers are committing suicide. Is this the seriousness of the Government? Is this the anxiousness of the Government? Should we not serious here? What does he mean by anxious and serious? The people of the state e dying.

**SRI ASADUDDIN OWAISI**: I know that I cannot compel. I am not asking Mr. Ramakrishnudu but I am requesting the Hon'ble Deputy Speaker to call the Chief Minister. Can't he understand the simple english? The Finance Minister is telling that I am so anxious in my speech. Sir, so many people are dying in Andhra Pradesh due to severe drought and the farmers are committing suicide. Is this the seriousness of the Government? Is this the anxiousness of the Government? Should we not serious here? What does he mean by anxious and serious? The people of the state e dying.

{Interruptions}

What is there? I am not yielding.

**SRI Y. RAMAKRISHNUDU:** The Hon'ble Member is speaking about the drought. Did he go outside Hyderabad? Did he understand the problems faced by the people in the state? He wants to politicize the entire issue. Tell me, at what time he went outside the city of Hyderabad? How does he know about the drought situation in the state? The Hon'ble Member wants to politicize every thing. Let him speak, we are ready to answer every thing.

**SRI ASADUDDIN OWAISI:** I want to know from he Hon'ble Finance Minister, whether he knows where is the Mysaaram? Where is Bandlaguda Mandal? I will take him to Vikarabad, Tandur, and Pargi. Let him come, I will take him to Nizamabad, Adilabad, Karimnagar and Warangal. Your Revenue Minister has not gone to a single place in the State. Do you mean to say that Asaduddin represents Hyderabad only? No, sir. Asaduddin is representing the whole of Andhra Pradesh. I want to inform the Finance Minister that I have gone outside Hyderabad, I have seen the sufferings of the people and I have seen as to how the people of Nalgonda District are dying due to flouride. Do you mean to say that you only know every thing? You assume that you are jack of all trades.

I have also seen the sufferings of the people. Because of their sufferings I am standing over here and speaking on their behalf. (Addressing the Finance Minister) You control your own finances and don't lecture us. We know what is happening in Andhra Pradesh. It is better, you concentrate on your own finances and ask the Revenue Minister to be present here.

{Interruptions}

I am not yielding.

**SRI Y. RAMAKRISHNUDU:** You have to yield. You cannot speak, as you like. అధ్యక్షా, నేను ఇంచుమించు 21 సంవత్సరాలనుండి ఈ సభలో ఉన్నాను. ఒవైసీగారు మాట్లాడేప్పుడు ఆయనకు లిమిటేషన్స్ ఉన్నాయి. చాలా లిమిటెడ్ సబ్జెక్ట్స్ మాట్లాడతారు. State as a whole ఎప్పుడూ మాట్లాడలేదు. I have seen that in the proceedings. మీరు మాట్లాడిన ప్రొసీడింగ్స్ చూస్తే ఎన్ని సందర్భాలలో రాష్ట్రంగురించి మాట్లాడారు, పర్టిక్యులర్ ఏరియాగురించి మాట్లాడారు, పర్టిక్యులర్ సెక్షన్‌గురించి మాట్లాడారో తెలుస్తుంది. It is on record. (Addressing Sri Asaduddin Owaisi) How do you understand the drought of the entire state? You have not gone anywhere. Now, you are asking the Revenue Minister and the Chief Minister to be present in the House. We have got collective responsibility, we will note down every thing. The Minister for Revenue will give reply then you can ask the clarifications, if any. Why do you make so much of noise? I don't understand it.

**SRI ASADUDDIN OWAISI:** Mr. Finance Minister, please get the intelligence reports and understand what M.I.M., has done during the last two months. You can get the reports from the districts of Rayalaseema and you can get the reports from the districts of Telangana. It is a fact that we have not gone to the districts of Andhra. You may be getting daily briefings from the I.B. You ask them as to what M.I.M., is telling in the meetings. You ask Mr.Farooq as to what we have said in his Nandhyal constituency and in Kurnool. You can get the minutes of my speeches. I request the Hon'ble Deputy

Speaker to send a copy of my speech made on the Governor's Address and as well as on budget to the Finance Minister. Let him go through it so that he will know what we have said and what we have not said.

{At this juncture, Dr. Y.S. Rajasekhara Reddy entered the House}

Any way, the Leader of the Opposition has come.
మ.1-10 PM

We faced the severity of drought during the years 1965,1966, 1968, 1969,1971 and 1972 and now in the years 2002 and 2003. We are seeking the Central assistance. We have asked from the Central Government Rs.2073.44 crores. The Union Agriculture Minister has gone on record and stated that all the States combined asked for Rs.36,000 crores and told, 'how can we give Andhra Pradesh alone Rs.2300 crores?' What is your stand on it? Even during the course of reply to the speech of the Hon'ble President, the Hon'ble Prime Minister said that they cannot single out a single State. What are you going to do in this matter? You have exhausted all your funds under Calamity Relief Fund. You are asking for fund under National Contingency Calamity Fund. What steps you have taken in this matter. We want to know.

Secondly, except 5.00 lakh tons of rice, we have not got any cash assistance. That is also a big problem. Last time when we have got 30.00 lakh tons of rice, 40% of it was siphoned off. It is an official figure. At least 60%, people have got that rice. OK. It went to all yellow shirts. No problem. But still people got it. But what about drought? We are now facing the biggest challenge now. This is the time when the Center has to come to the rescue of the State. But unfortunately, the Center is not coming to our rescue. What steps the State Government is taking? Apart from giving statement, what are the steps being taken by the Government. There is a GO which says that Nodal officers will visit the drought affected areas. What is the report of the Nodal Officers? As far as I know, 70% of the Nodal officers are not going to the drought affected areas. Whatever representations being received by the concerned MLAs from the people are also not being attended to.

There is a temporary migration going on. What is Hyderabad getting Sir? I have stated in my speech to the Governor's Address also. Finance Minister was present then. Yesterday, the Germany President has come. It is good. It enhanced the image of Hyderabad. It augers well. As far as Hyderabad is concerned, solving of Krishna water. I say with full responsibility. Now also I accept the Finance Minister's speech. Even now in this Note you have said that Rs.100.00 crores have been earmarked. I want the Finance Minister to show me in his Annual Plan. Whether he had given Rs.100.00 crores to Hyderabad Metro Water Works or not? He has given only 111.00 crores under different Heads. He did not talk about Rs.100.00 crores being given to Hyderabad Metro Water works.

Moreover, I would like to bring to the notice of the Finance Minister through you. The cost of bringing water to Hyderabad from the river Krishna is Rs.1,000.00 crores. The actual cost of it is only Rs.800.00 crores and the remaining Rs.200.00 crores is interest payment on it. You are claiming that you have earmarked Rs.100.00 crores margin money. Where is that? You show me. Let all of us see. Moreover, under that Rs.800.00 crore, Rs.350.00 crores is a State's share. Rs.350.00 crores is being given by HUDCO. You only talk about Rs.100.00 crores. How can you expect the water to come by March, 2004? How it is possible when you are not allocating the funds required.

Still, according to 2001 Census, the population of Hyderabad and Secunderabad is 55.00 lakhs. Unless and until this Government takes measures on war-footing, people will continue to suffer a lot. The adjoining Municipalities are ten. Cantonment area is also there. What is happening Sir? In today's news papers it has come. On 5th, 6th and 7th of March, there is going to be a reduction of nearly 35 MGD of water on these days. That has also not been notified properly. For the last seven years, who are in Power? You are in Power. Now you want to bring water from Krishna. I don't know whether it will come or not. You say that water will come by March, 2004. What will happen in the mean time?

Moreover, I would like to bring to the notice of the august House that Hyderabad Metro Water Works has given a Contingency Plan for meeting drinking water supply during 2002-03. They have asked for Rs.51.00 crores. What we see in your reply is that only Rs.12.00 crores have been earmarked. Out of that Rs.7.00 crores is only for diverting the quantity of 5 MGD of water to Asifnagar Reservoir from Madhapur Reservoir. It means you have given only Rs.5.00 crores. You have given that under Calamity Relief Fund for Hyderabad. Whereas the Hyderabad Metro Water Works has given a contingency plan that Rs.51.00 crores is required to augment the water supply system in Hyderabad right now. They are asking Rs.51.00 croes. For what Sir? Additional pumping arrangements for drawing dead-storage from Himayatsagar to Osmansagar Rs. 150.00 lakhs, providing pumping arrangements from pumping dead-storage from Singoor Dam Rs.100.00 lakhs, towards pipe-lines inter-connection for transfering water from Singoor system to Himayatsagar and Osmansagar systems Rs.1500 lakhs, locating and providing additional bore-wells in the vicinity of major tanks around twin cities Rs.1500 lakhs, repairs to the existing bore-wells and drilling of additional bore-wells in twin cities Rs.100.00 lakhs, transportation of water from mobile tankers Rs.200.00 lakhs, repairs to tankers Rs.100.00 lakhs, purchase of chemical and chlorine tablets Rs.50.00 lakhs, installation of diesel generators Rs.100.00 lakhs, power charges for operating bore-wells Rs.200.00 lakhs. All comes to Rs.51.00 crores. This contingency plan has not been made by MIM party. It has not been made by any political party. It has been made by Hyderabad Metro Water works. Unless and until this contingency plan is implemented, people of Hyderabad will suffer a lot.

As far as the Finance Minister and all other Ministers are concerned, they are getting water supply in their quarters. I request them to please come out and see what is happening in the real world. People are standing in the queues from 4'O clock in the night for arrival of just water tanker. The situation is so bad. Water tankers have not been enhanced despite our numerous representations. The Leader of Opposition was kind enough to go to some slums of City. What was the reply he got. What was the feed-back he has got. I cannot say these things here, because it will be un-Parliamentary. What the people had said is a right thing for the Government. I cannot say here. It is so bad. I request at least one Minister to come with us. We stand at water tanker and see what is happening. If they go they go along with Rapid Action Force. They cannot go alone.

جناب ڈپٹی اسپیکر - انھیں کھانے جانا ہے وہ کھا کر ابھی آجائینگے -

جناب اسدالدین اویسی - کھانا ہم کو بھی ہے ان کو جب کھانا ہے تو ہم بھی بھوکے بیٹھے ہوئے ہیں ایک دن نہیں کھائے تو کیا ہونے والا ہے کیا مر جائینگے

---

The demand for Hyderabad is 240 MGD. We are getting 187 MGD. Now it is reduced to 150 MGD. You still say that you will bring water by March, 2004.

ان کو معلوم ہے

When it will come? We don't know whether it will materialise or not. Next hundred days is very crucial. My learned Friend Sri Narasimhaiah has rightly pointed out that nowhere in this Note you talk about the out-break of diseases like Malaria and Gastro-enteritis. What steps you are going to take? What is the plan you have prepared? How do you gear up your hospital machinery? You have not talked about a single word about it. Still you say, this will happen, that will happen.

Another point regarding AP Transco. I would like to bring to the notice of the Government. There is an urgent need that a Committee or Review Meeting should take place between MLAs of the district and the Transco officials. Examinations are round the corner. No doubt we cannot doubt the integrity of the Hon'ble Power Minister. He speaks in a vociferous way. He is a very emotional man. I know there is no motion in the power. Any way, you hold a meeting and take our suggestions. That is very important. In that meeting not only Transco people, all Rural water supply and Metro water supply people should be there. Your hospital machinery should also be there. These things are very important.

In Saroornagar Mandal in Rangareddy district not even a single work has been taken up. Numerous representations I have made. My Charminar Constituency falls in Rajendrangar. Part of Rajendranagar is in Saroornagar mandal. How many works have been taken up in Food for work programme? I have given so many representations to the Collector's office. You are also from Rangareddy district. Majority of the works were taken up in the Constituency of Hon'ble Home Minister. If you compare those works with those in Pargi and Chevella Constituencies, not even 35% works have been taken up. Why is this dispartity? I request that this disparity in execution of works should be stopped immediately. Saroornagar mandal people are suffering a lot. Urgent steps should be taken for water supply. I hope that this Government will respond positively to the suggestions made.

Hon'ble Speaker had postponed MLAs Sports Meet because of drought on the suggestion made by the Leader of Opposition and Sri K.Chandrasekhar Rao. They also asked for postponement of traditional dinner. Why is this Government holding Afro-Asian Games? You have to spend at least Rs.200.00 crores. That money may well be spent in all drought-affected mandals. As far as our Party is concerned, I request you for God's sake to postpone holding of Afro-Asian Games. We don't want these games. OK. You hold a National Game. No problem. But I request you to postpone the Afro-Asian Games. Thousands of people are migrating from Hyderabad. They are leaving their places. Why do you hold Afro-Asian games? You want to give gold medals. Our people want succor here. We don't want photographs. We want something concrete to be done here. I request the Chief Minister to respond to all these suggestions. You may hold games. But this is not the time. These are going to be held in December. No doubt, you may say that there is no expenditure involved. OK. But you have to create infrastructure. You still require some amount. You require at least Rs.250.00 crores. That money can be spent in drought-affected mandals especially in Telangana area. I request that these games should be postponed. We don't want these games to be held here. Let them hold in Delhi. No problem. But as regards Andhra Pradesh, Speaker was kind enough. She has postponed her Dinner. Why does this Government hold Afro-Asian Games? If you have that amount, please give us. That amount can be utilised in drought affected mandals.
మ.1.20

శ్రీ పి . రాములు ః– అవి రాష్ట్రానికి సంబంధించిన గేమ్స్ కావు . రెండు ఖండాలకు సంబంధించి 92 దేశాలు పాల్గొంటున్నాయి . మొట్టమొదట్లోనే ఆఫ్రో గేమ్స్ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించాలనే ఆలోచన వుంది . ఇంకా డేట్స్ ఫిక్సు కాలేదు . వుంటె నవంబరు, డిసెంబరులో వుండవచ్చు . కేంద్రప్రభుత్వమే మొత్తం ఖర్చులు భరిస్తుంది . దయచేసి, సభ్యులు దీనిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను . అనవసరంగా లేనిపోనివి క్రియేట్ చేయవద్దని మనవి చేస్తున్నాను .

SRI ASADUDDIN OWAISI: Even though the Center is going to finance the Afro-Asian Games, you still require some amount. Have you estimated it? You have to send your staff - VC Mr. Subrahmanyam to African countries. What will be the expenditure involved? You please tell us. That amount can be given to all the drought affected mandals. Why do you hold those Games? OK. You are assuming that in July-August there will be rain. Do you mean to say that you will not start preparations from now onwards. So many countries - 34 countries have to come. That involves huge expenditure. I request the Government not to hold those games. If you have that amount, you give it to the drought affected areas. Human beings are more important than the games.

శ్రీ కె . చంద్రశేఖరరావు (సిద్ధిపేట)ః– అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్నటువంటి తీవ్రమైన కరువు పరిస్థితుల గురించి డిమాక్రసీలో ఫోర్తు ఎస్టేట్ గా పరిగణించేటటువంటి పత్రికలు చాలా బ్రహ్మాండమైన వార్తలు ఈ వారం రోజులలో వ్రాశారు . నాకు అర్థం అయినంతవరకు, పత్రికలు సమీక్షించిన విషయాలకంటె, ఇంకా ఎక్కువగా మనం చర్చించలేమని అభిప్రాయ పడుతున్నాను . పెద్దలందరు కూడా చెప్పారు . కరువు ఎంత భయానకంగా వుంది, ఎంత బాధాకరంగా వుంది, చాలా పత్రికలు పతాక శీర్షికలో పెట్టి ఫ్రంటు పేజీలో వ్రాయడం జరిగింది . ఏ పల్లెను కదిపినా వల్లకాడుగా కనిపిస్తున్నది– కరువు గత్తర కలిగిస్తున్నది ... అనే శీర్షికలతో వ్రాయడం జరిగింది . ఈరకంగా పత్రికలు చాలా సీరియస్‌గా రెవ్యూ చేశాయి . దీనికి,

ప్రభుత్వం బేషజానికి పోయి, మొత్తం అంతా వారి మీద వేసుకుని మేము అంతా ఇది సాల్వు చేస్తామని చెప్పడానికి ప్రయత్నించడం సరైంది కాదు . ప్రతిపక్షాలు కూడా నా అభిప్రాయం ప్రకారం కరువు గురించి, ఈ సందర్భంగా విమర్శ చేయడం కంటె, ఒక నిర్మాణాత్మకమైన వైఖరి తీసుకోవాలి . గవర్నమెంటు మేన్ అపొజిషన్ లీడరును కాన్ఫిడెన్సులోకి తీసుకుని , ఇతర పార్టీలను కాన్ఫిడెన్సులోకి తీససుకుని ఈ శాసనసభ నుంచి బయట అల్లాడుతున్న, ఆత్మహత్యలకు గురి అవుతున్న ప్రాజానీకానికి, విశ్వసనీయతను, ధైర్యాన్ని ఇవ్వడానికి ఈ సభ నుండి సందేశం పోతే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను . ఈరోజు వచ్చింది ప్రకృతి వైపరీత్యం . కొంతవరకు మానవ తప్పిదము వున్నప్పటికి మేజర్‌గా ప్రభుత్వం యొక్క శ్రద్ధ తగ్గడం వల్ల ఇది వచ్చింది . ఒక నిపుణతతో కూడిన ప్రణాళికను అమలు చేసి, ప్రజలను కాపాడుకోవాలి . మళ్లీ వర్షాలు వచ్చినా, నిర్మాణాత్మకంగా పనులు చేసి, మర్గాలను అన్వేషించడం మంచిది . ఇక్కడ రెండు రకాలుగా ప్రభుత్వం మాట్లాడుతున్నది . బాధగా వుంది . విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు, మూర్తిగారు పార్లమెంటులో మాట్లాడుతూ, మన రాష్ట్రంలో ఆకలి చావులు సంభవిస్తున్నాయని, లక్షలాది పశువులు పశుగ్రాసం లేక కబేళాలకు తరలుతున్నాయి, డబ్బులు ఇచ్చి సహాయం చేయాలని అక్కడ కేంద్రప్రభుత్వాన్ని నిలదీసి మాట్లాడారు . ఇక్కడనేమో ఆకలి చావులు సంభవిస్తున్నాయి . ప్రతి రోజూ చూస్తుంటె, ఫొటోలతో సహా, గ్రామం, మండలం, జిల్లాతో సహా వస్తుంటె అవి ఆకలి చావులు కాదు , అనారోగ్యపు చావులు అని చెప్పడానికి మంత్రులు నమ్మించడాకి ప్రయత్నం చేస్తున్నారు . నేను, ముఖ్యమంత్రిగారిని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . దయచేసి, ఇది ఏదో ప్రెస్టీజ్ కింద తీసుకోవడానికి వీలు లేదు . అందరిని విశ్వాసం లోక తీసుకుని ఏమి చేయాలి, ఎలా చేద్దాము , ఈ పరిస్థితిని అదిగమంచగలుగుతాము, ప్రజలను ఎట్లా కాపాడగలుగుతాము అని ఒక మూడు క్రియేట్ చేయవలసిన బాధ్యత ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి మీద వుంది . అటువంటి మూడులోకి గవర్నమెంటు మెషినరిని మంత్రులు, శాసనసభ్యులందరిని, స్వపక్ష, అధికార పక్షాన్ని అందరిని కూడా ఏకోన్ముఖంగా తీసుకురావలసిని బాధ్యత ప్రభుత్వం తీసుకుంటె మంచిది . సమస్యలు ఎట్లా వున్నాయి అంటె అధ్యక్షా

మ .1.30

అప్పుడు సమస్య ఇంత తీవ్రంగా లేదు. ఈ సంవత్సరం తీవ్రత ఎక్కువైంది. ఎందుకంటే కాన్‌సెక్యూటివ్ డ్రౌట్ వచ్చింది కాబట్టి. గత సంవత్సరం 900 మండలాల పై చిలుకు కరవుగా ప్రకటించాము. ఈ సంవత్సరం 1000 మండలాలకు పైగా కరవు ప్రకటించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితులలో బియ్యం రావడం లేదు. ఇప్పుడు మనకు బియ్యం బాగా అవసరం ఉంది. మీరు కేంద్రాన్ని 20 లక్షల టన్నుల బియ్యం కావాలని అడిగారు. రు.2300 కోట్ల ఆర్థిక సహాయం కావాలని అడిగారు. గవర్నమెంట్ ఇచ్చిన నోట్‌లో సింపుల్‌గా ఒక సెంటెన్స్ వ్రాశారు. The entire House is seized of the problem. ఎప్పుడు వస్తుంది అసిస్టెన్స్? ఎప్పుడు ఆదుకుంటాము? ఇప్పటికి కూడా రాకపోతే ఎప్పుడు వస్తుంది? ఏ రకంగా వస్తుంది? అందుకోసం నేను గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచెప్పే కార్యక్రమంలో మాట్లాడినప్పుడు నేను సజెస్ట్ చేశాను. ఇదంతా కూడా ప్రభుత్వం కేవలం మీ నెత్తికే ఎత్తుకుని మేము మా పరంగా ఇస్తాము అన్నదానికి పోవద్దు. మొత్తం టాప్ టు బాటమ్ సెన్సిటైజ్ చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. మీరు అవసరం అయితే అన్ని పార్టీలను డెలిగేషన్ తీసుకుని ఢిల్లీకి పోయి కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి పెంచి అయినా సరే ఈ సమస్య తీవ్రతను నొక్కి చెప్పి అక్కడ నుంచి అసిస్టెన్సు రాబట్టడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి. ఈ రోజు శాసన సభలో కూడా at the end of the discussion యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేసుకుని ఇక్కడ ఉన్నటువంటి తీవ్రతను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసే పరిస్థితి తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ ఇబ్బందులు ఏమీ లేవు, అంతా మేమే పరిష్కారం చేస్తున్నాము, అన్ని ఏర్పాట్లు చేశాము అని ప్రభుత్వ వివరణలో చెప్పారు. ఇబ్బందులు చాలా ఉన్నాయి. కొన్ని మీ దృష్టికి రావచ్చు. రాకపోవచ్చు. కొంత రిపోర్టు చేయడానికి మా దగ్గర ఆకలి చావులు జరిగాయని రిపోర్టు చేస్తే ప్రభుత్వం ఏమి అనుకుంటుందోనని చిన్న స్థాయి అధికారులు భయపడవచ్చు. మీరు ఇంకా డీటెయిల్స్ తెలుసుకోండి. మీరు సెల్ ఏర్పాటు చేశాము అన్నారు. మీరు మండల స్థాయిలో సెల్ పెట్టారు. రెవిన్యూ డివిజన్ స్థాయిలో ఉంది. జిల్లా స్థాయిలో ఉంది. రాష్ట్ర స్థాయిలో ఉంది. అవసరం అయితే 10, 12 రోజులు మొత్తం

అడ్మినిస్ట్రేషన్‌కు హాలిడే ప్రకటించినా ఫర్వాలేదు. వీటి విషయంలో 4, 5 ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. మంచినీరు, పశుగ్రాసం, పనుల కల్పన, కరెంటు సరఫరా, ఆకలి చావుల యొక్క నిరోధం. ఇవే ఇమీడియట్ డ్రౌట్ ఇంపాక్ట్. ఇది ఈ 4, 5 సెక్టార్లలోనే ఉంది. దీనిని ఎదుర్కోవడానికి అవసరం అయితే అడ్మినిస్ట్రేషన్ రొటీన్‌గా తీసుకోకుండా సీరియస్‌గా తీసుకుని ప్రజలకు ధైర్యం, విశ్వాసం కల్పించాలి. మా శాసన సభ్యులు ఉన్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అనకుండా ఈ రోజు గవర్నమెంట్, యావన్‌మంది శాసన సభ్యులు మా కోసం వస్తున్నారు అన్న మనో ధైర్యం, విశ్వాసం ప్రజలకు కలగాలి. అలాంటి సందేశం పోవాలంటే మొత్తం గ్రామపంచాయతీ నిధులు, మండల నిధులు, జడ్.పి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు అన్నీ టైఅప్ చేసి, కోఆర్డినేట్ చేసి ప్రతి గ్రామంలో పని జరిగే విధంగా ఈ రెండు, మూడు నెలల కోసం అక్కడ ఉపాధి కల్పన కోసం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. సెన్సిటైజ్ చేసే ప్రయత్నానికి ప్రభుత్వం పూనుకోవాలి. ప్రతిపక్షాలు సమస్యను ఎత్తి చూపుతాయి. దానిని తప్పుగా భావించవలసిన అవసరం లేదు. ఫలానా ఆకలి చావులు జరిగాయి, ఫలానా చోట జరిగాయి అని చెబుతారు. దానిని విమర్శగా తీసుకోవలసిన అవసరం లేదు. దానిని నిర్మాణాత్మకంగా తీసుకోవచ్చు. ఆ రకంగా పోతే మనం సమస్యను పరిష్కారం చేయగలుగుతాము. ఒక పొలిటికల్ ఫిలాసఫర్ చెప్పారు. ప్రభుత్వాన్ని నడిపే పెద్దలు నిజాలు అంగీకరించడం ప్రారంభిస్తే 90 శాతం సమస్యలు వాటంతటవే పరిష్కారం అవుతాయని చెప్పారు. ఆ రకంగా ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలి. ఇక్కడ రాజకీయాలు అవసరం లేదు. రాజకీయాలు అనేక సెక్టార్లలో మాట్లాడుకోవచ్చు. కాని కరవుకు సంబంధించిన విమర్శలలో, వాదోపవాదాలు, భేషజాలకు పోకుండా అందరూ ఏకమై ఈ సమస్యను ఎదుర్కుంటే మంచిది అని నా అభిప్రాయం. ఆ రకంగా కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి చాలా సీరియస్‌గా ఎఫెర్ట్స్ చేస్తే మంచిది. అందుకోసం ఏమి చేస్తారో ప్రభుత్వం ఇచ్చే సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను.

మంచినీటి సమస్య చాలా సీరియస్‌గా ఉంది. ఇందులో రెండు, మూడు సమస్యలు నా దృష్టికి వచ్చినవి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. బోర్స్ ఇన్ని ఎండిపోయాయి. ఇంకా ఇన్ని బోర్లు ఎండిపోతాయని అనుకుంటున్నాము. కొత్తవి తవ్వడానికి ఇంత పర్సెంటేజ్ అని చెప్పారు. ఇది ప్రతి సంవత్సరం రొటీన్‌గా ఎండా కాలం వచ్చినప్పుడు చేసే పని. ఇంకా పోతే ఇప్పుడు ఇంటెన్సిఫై చేసినట్లు చెప్పారు. అయితే ఒకసారి ఈ బోర్ల విషయం సమీక్ష చేయాలి. గవర్నమెంట్ 25 సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో ఎక్కువ బోర్స్ వేస్తున్నది. 25 సంవత్సరాల క్రితం బోర్స్ వేసినప్పుడు గ్రౌండ్ వాటర్ లెవల్ బాగుండేది. 60 ఫీట్లలో వాటర్ వచ్చేది. ఈ 60 ఫీట్లు చాలక 100, 150 ఫీట్లకు పోయాము. ఇంకా 250, 300 ఫీట్లు కూడా వేసిన బోర్లు ఉన్నాయి. అయితే 60, 70 ఫీట్లు వేసిన బోర్స్ పూర్తిగా వల్నరబుల్ గా ఉండి ఎండిపోయే ప్రమాదం ఉంది. వాటి స్థానంలో కొత్త బోర్స్ వేయడానికి చర్యలు తీసుకోవాలని నా సలహా.

మంచినీటి సరఫరా కోసం జిల్లాకు మూడు కోట్లు, మండలానికి 20 లక్షల రూపాయలు అన్నది కాకుండా need based గా ఫలహారం పంపిణీ చేసినట్లుగా కాకుండా ఎక్కడ తీవ్రత ఉన్నదో, ఎక్కడ ప్రజలు నిజంగా అల్లాడుతున్నారో need based allocation of funds చేస్తే మంచిది అని నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఆ రకంగా చేస్తేనే సమస్యను బాగా సీరియస్‌గా, సమర్థవంతంగా ఎదుర్కొనగలుగుతాము. లేకపోతే మండలానికి ఇన్ని, జిల్లాకు ఇన్ని, నియోజక వర్గానికి ఇన్ని అని చెప్పి పంపిణీ చేస్తే ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఉంటుంది. ఎక్కడ సీరియస్‌గా ఉందో అక్కడ నిధులు పోయే విధంగా చర్యలు తీసుకోవాలి.

ఒక సమస్య ఉంది. అది డిపార్టుమెంటులో కర్ర పెత్తనం. నా డిపార్ట్‌మెంట్ అంటే నా డిపార్ట్‌మెంట్ అని చాలా ఇబ్బందులు వస్తున్నాయి. డిపార్ట్‌మెంట్స్ మధ్య కోఆర్డినేషన్ లేదు. ఉదా: పవర్ సప్లయ్ ఉంది. పవర్ సప్లయ్ సెక్టార్‌లో ప్రాబ్లమ్స్ ఉన్నాయి. మనం షార్టేజ్‌లో ఉన్నాము. చాలా సమస్య ఎదుర్కుంటున్నాము. పి.డబ్ల్యు.ఎస్ స్కీమ్స్ అన్నీ కూడా మెట్ట ప్రాంతాలలో నూటికి నూరు శాతం కేవలం పవర్ సప్లయ్ మీదనే ఆధారపడే పరిస్థితి ఉంది. ఈ పవర్ సప్లయ్ రెండు, మూడు చోట్ల పంపింగ్ అవసరం ఉన్న చోట కాంప్రహెన్సివ్ స్కీమ్స్ ఉన్నాయి. ఒక చోట పవర్ ఉన్నప్పుడు ఇంకో పంపింగ్ దగ్గర పవర్

ఉండడం లేదు.  దాని వల్ల సమస్యలు వచ్చి మొత్తం గ్రామాలలో, మండలాలలో, నియోజక వర్గాలలో మంచినీటి కోసం అల్లాడుతున్నారు. అర్బన్ డ్రింకింగ్ వాటర్ ఎక్కడైతే స్కీమ్స్ శాంక్షన్ అయ్యాయో అవి కూడా మల్టీ స్టేజ్ పంపింగ్ ఉన్నాయి. ఒక స్టేజ్ దగ్గర పవర్ ఉండి మరొక దగ్గర ఉండడం లేదు. ముఖ్యమంత్రి గారు స్వయంగా పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ను, ఆర్ డబ్ల్యుఎస్ డిపార్ట్‌మెంట్‌ను, పవర్ డిపార్ట్‌మెంట్‌ను పిలిచి ఒక కోఆర్డినేషన్ సమావేశం పెట్టి ఎక్కడెక్కడ పిడబ్ల్యుఎస్ స్కీమ్స్ పవర్ సప్లయ్ లో లోపాలు వస్తున్నాయో వాటిని ఏ విధంగా టైఅప్ చేస్తామో, ఆ రకమైన అవగాహన పెంపొందించకపోతే చాలా సమస్యలు వస్తాయి. రాబోయే ఏప్రిల్, మే, జూన్ మాసాలలో మరీ భయంకరంగా ఉండబోతున్నాయి. మనం ఎక్స్‌పెక్ట్ చేసే దానికన్నా గ్రౌండ్ వాటర్ లెవల్  డీపెన్ అవుతోంది. అందువల్ల కోఆర్డినేషన్ మీటింగ్ పెట్టి వెంటనే చర్యలు తీసుకుని అర్జెంట్‌గా చేయవలసిన అవసరం ఉంది. అది చేయకపోతే ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఉంది. ఫలితాలు ఎట్లా ఉంటాయి అంటే నా సిద్ధిపేట పట్టణానికి ముఖ్యమంత్రి గారు అక్కడకు స్వయంగా గత నెలలో వెళ్లినట్లు ఉన్నారు. ప్రజలు మాకు మంచినీళ్ల ఇబ్బంది ఉందీ అంటే వారు అక్కడనే ఆదేశాలు పాస్ చేశారు. సిద్ధిపేట పట్టణానికి రూరల్ వాటర్ సప్లయ్ స్కీమ్ ఉంది ఇక్కడ నుంచి వాటర్ ఇవ్వమని చెబితే 20 రోజులు గడచినా ముఖ్యమంత్రి గారి ఆదేశాలు ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. మళ్లీ నేను అక్కడకు వెళ్లి ఆర్‌డిఓ కార్యాలయం వారిని పిలిపించి సమావేశం పెడితే 15 రోజులకు ఒకసారి కూడా నీళ్లు రావడం లేదు. కానీ అక్కడ పక్కనే ఉన్న రూరల్ వాటర్ సప్లయ్ స్కీమ్‌లో పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నా సిద్ధిపేట పట్టణానికి నీరు ఇచ్చే పరిస్థితి లేదు. అంటే డిపార్టుమెంటులో కో ఆర్డినేషన్ లేక కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. అందుకోసం వారిని అందరినీ కో ఆర్డినేట్ చేసే విధంగా ఎక్కడెక్కడ లూప్ హోల్స్ ఉన్నాయో అక్కడ ప్లక్ చేసే విధంగా అడ్మినిస్ట్రేషన్ అంతా కూడా దాని మీద 10 రోజులు పని చేస్తే ఇబ్బందులు పోయి మంచి పద్ధతిలో కమ్యూనిటీ అంతా కూడా సేవ్ చేసే అవకాశం ఉంటుంది. కరవు బారి నుంచి రక్షించే అవకాశం ఉంటుంది. పవర్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ టు డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ కూడా వెంటనే పెంపొందించవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఉపాధి కల్పనకు సంబంధించి ఫుడ్ ఫర్ వర్క్‌లో చాలా అరాచకమైన పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వాన్ని తప్పు పట్టుకోవలసిన అవసరం లేదు. ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు గత సమావేశాలలో మొత్తం గంటసేపు ఏ ఏ జిల్లాలలో, ఏ ఏ మండలాలలో అక్రమాలు జరుగుతున్నాయో సభ ముందు పెట్టారు. గవర్నమెంట్ ఇచ్చిన అఫిషియల్ రిపోర్టులో దాదాపు 1000 పై చిలుకు కేసులు తప్పుడుగా జరిగాయి, అక్రమాలు జరిగాయి, వారి మీద చర్యలు తీసుకుంటున్నాము, కేసులు పెడుతున్నాము అని గవర్నమెంట్ స్వయంగా ముందుకు వచ్చి చెప్పారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఫుడ్ ఫర్ వర్క్‌లో ఒక్క పైసా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇక్కడ ప్రెస్టేజీకి పోవలసిన అవసరం లేదు. ప్రొక్లెయిన్స్‌తో కాని, మెషిన్స్‌తో కాని పనులు జరగకుండా కేవలం కూలీ చేసే ప్రజలకు పనులు దొరికే విధంగా ఆ కార్యక్రమాలు ఫుడ్ ఫర్ వర్క్‌లో నిర్వహించవలసిన అవసరం ఉంది. ఓన్లీ ఫుడ్ ఫర్ వర్క్ కేంద్ర ప్రభుత్వం ఇస్తేనే చేస్తాము మా చేతులలో ఏమీ లేదు అనకుండా ముఖ్యమంత్రి గారి పేపర్ ప్రకటన చూశాను. అవసరం అయితే బడ్జెట్ డైవర్ట్ చేసి అయినా సరే కరవు నుంచి ప్రజలను కాపాడతాము అన్నారు.  ఆర్థిక మంత్రి గారిని నేను కోరుతున్నాను. ఈ రోజు ఉన్న కరవు పరిస్థితిని సీరియస్‌గా డీల్ చేయవలసిన అవసరం ఉంది. అవసరం అయితే కొన్ని రంగాలకు కోత విధించినా ఫర్వాలేదు. కొంచెం ఎక్స్‌ట్రా డైనమిక్‌గా వ్యవహరించి – ఈ కరవును ఎదుర్కోవలసిన అవసరం ఉంది. కేంద్రం నుంచి మనకు కేవలం బియ్యం వస్తేనే చేస్తాము అన్నది కాకుండా, వారు ఇచ్చే సహాయం కోసం ఎదురు చూస్తాము అన్నది కాకుండా అవసరం అయితే రు.500 నుంచి 1000 కోట్లు రాష్ట్ర నిధులు ఇచ్చి ఆదుకోండి. మనం మార్చిలో బడ్జెట్ పాస్ చేసుకుంటున్నాము. అవసరం అయితే డైవర్ట్ చేసుకుని కొత్త ప్రణాళికను ఏర్పాటు చేసుకుని ప్రజలను కాపాడవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అటువంటి ఆలోచన చేయకపోతే అభాసు పాలవుతుంది. వాస్తవాలు వేరుగా ఉన్నాయి. ప్రజల ఆక్రందనలు ఉన్నాయి. ఇక్కడ ప్రిస్టేజ్‌కి పోవలసిన అవసరం లేదు.

మ .1.40

గతంలో కూలీలు మాత్రం వలస పోవడం చూశాము. దురదృష్టం ఏమంటే రైతులు, రైతు కూలీలు వలసలు పోతున్నారు. వలసలు పోవడం లేదని చెప్పినా సుమారు 40 లక్షల మంది వలస పోయినట్లు అనేక సర్వేలు చెబుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 13, 15 లక్షల మంది ప్రజలు వలసపోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఎవరైతే వలస పోతున్నారో వారి తల్లిదండ్రులను, వృద్ధులను వదిలి పోతున్నారు. వారి ఆలనా, పాలనా చూసే వారు లేక అక్కడ చనిపోయే పరిస్థితి వస్తున్నది.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్:- అధ్యక్షా, మేము ఎప్పుడూ అదే జిల్లా మీదుగా మా జిల్లాకు వెళుతుంటాము. అన్ని లక్షల మంది వలస పోవడం అన్నది నిజం కాదు. పది లక్షల మంది వలస పోయి ఉండవచ్చు.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అన్ని పార్టీలు వెళ్లారు. పత్రికలలో ఫోటోలు వచ్చాయి. రాజశేఖర రెడ్డి గారు వెళ్లినప్పుడు ఇళ్లకు తాళం కప్పలు స్వాగతం చెప్పాయని, వారు ఏ బస్తీలో పర్యటనకు వెళ్లినా అదే పరిస్థితి ఉందని పత్రికలలో ఫోటోలు వచ్చిన దానిని కూడా నమ్మరా? నమ్మము అంటే ఇంకా మేము ఏమి చెప్పాలి?

(అంతరాయం)

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్:- జిల్లా పాప్యులేషనే 25 లక్షలు ఉంటే 13 లక్షల మంది వలస పోయారు అంటే చెబుతున్నాను. మేము అదే రోడ్‌న ప్రయాణం చేస్తుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు చెప్పిన ఫిగర్ తప్పు కావచ్చు కాని వలస పోయేది వాస్తవమే కదా?

శ్రీ కె. చంద్రశేఖర రావు:- థాంక్యూ సర్. డెప్యూటీ స్పీకర్ గారి నియోజక వర్గం మహబూబ్ నగర్ జిల్లాకు అంటుకుని ఉంటుంది. వారికి తీవ్రత తెలుసు. ఇస్యూ ఒక్కటే. ఫరూక్ గారూ నేను విమర్శ చేయడానికి పోవడం లేదు. కన్‌స్ట్రక్టివ్‌గా సలహాలు చెబుతున్నాను. దీనిలో దాచుకోవలసిన అవసరం లేదు. ఆకలి చావులు లేవు అంటే ఈరోజు కూడా పత్రికలలో ఉన్నాయి. వ్యక్తుల పేరు, గ్రామం పేరు, కులం పేరు, బస్తీ పేరు, మండలం పేరు, జిల్లా ప్లస్ ఫోటోలతో సహా వేశారు. అపోజిషన్ లీడర్ గారు చూడడానికి వెళ్లినప్పుడు తాళం కప్పలు స్వాగతం పలికాయని వేశారు. అన్ని పత్రికలు ఫ్రంట్ పేజీలో వేశారు.

శ్రీ ఇ. దయాకర రావు(వర్ధన్నపేట):- రాజకీయం చేయవద్దు.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- ఏమి రాజకీయం అండి. This is too much. అపోజిషన్ లీడర్ గారు పోతే అది రాజకీయ ఎట్లా అవుతుంది? నాకు అర్థం కాదు. ప్రతిపక్ష నాయకులు పర్యటన చేయకపోతే రాష్ట్రంలో ఎవరు తిరుగుతారు? I am very sorry. ఇది పద్ధతి కాదు. వారు తిరిగినప్పుడు ఏమి పరిస్థితి ఉన్నదో అది ఫోటోలు వచ్చాయి. ఇది నమ్మము అంటే అది కరక్ట్ కాదు. నేను సలహా ఇస్తున్నాను. విమర్శ చేయడం లేదు. నేను మొట్టమొదట నా ఉపన్యాసంలోనే చెప్పాను. కరవుకు సంబంధించి ప్రతి పక్షాలు కూడా ఇక్కడ టోన్ అండ్ టనెర్ మార్చవలసిన అవసరం ఉంది. మేము విమర్శనా దృక్పథంతో కాకుండా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి. అంతే స్థాయిలో మీరు కూడా స్పందించాలి. మనం అందరమూ కలిసి శాసన సభ నుంచి ఒక పాజిటివ్ సందేశాన్ని ప్రజలు చావ కుండా వారికి ఇవ్వాలి. దుర్భర పరిస్థితి నుంచి బయటపడే మనో ధైర్యం కలిగే సందేశం పోవాలి. మనం చేసే చర్చల గురించి లక్షలమంది వెయిట్ చేస్తున్నారు. వీళ్లు ఏమి చేస్తున్నారో, మంచినీళ్ల కొరకు ఎన్ని నిధులు ఇస్తున్నారో, పశుగ్రాసం కోసం ఏమి చేస్తున్నారో అని బయట ప్రజలు వెయిట్ చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం అంటూ ఉన్న తరువాత ఏమీ చేయకుండా ఎట్లా ఉంటారు. The Government is expected to do something. It is not that you

are not doing anything. అంటే కూడా తప్పు అవుతుంది. Definitely you are doing something. మీరు ఏదైతే చేస్తున్నారో అది మ్యాచ్ కావడం లేదు. కొంచెం మిస్‌మ్యాచ్ ఉంది. ఆ గ్యాప్ భర్తీ చేయవలసిన అవసరం ఉంది. ఆ గ్యాప్‌ను భర్తీ చేయడానికి అదనంగా నిధులు కావాలి. నిధులు తేవడానికి అందరమూ కలసి ఢిల్లీ పోదాము. ప్రధాన మంత్రి ఇంటి దగ్గర ధర్నాలు పెడదాము. ఆ పద్ధతిలో కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుందాము. ముఖ్యమంత్రి గారు ప్రకటన చేశారు. అదే విధంగా అవసరం అయితే రెగ్యులర్ బడ్జెటులో కొన్ని రంగాలలో 10 శాతం కోత విధించుకుని అయినా సరే స్పెషల్‌గా సమకూర్చుకుని రు.500, 600, 1000 కోట్లు అయినా సరే ఇచ్చి ప్రజలను కాపాడుకుందాము అని చెబుతున్నాము తప్ప నిందలు కాని విమర్శలు కాని చేయడం లేదు. దాని మీద ముందుకు రమ్మన్నాము. డబ్బు అంతా మీ నెత్తిన వేసుకుని మేమే చేస్తాము we are the masters అన్న పద్ధతి విడనాడి అందరమూ కలసి సంయమనంగా ఈ సమస్యను ఎదుర్కొనే పరిస్థితి చేద్దాము. గంభీరంగా, ఔన్నత్యంగా ఉంటుంది. ప్రజలకు విశ్వాసం ఉంటుంది అని చెబుతున్నాను. ఆకలి చావుల గురించి, వలసల గురించి వారు సందేహ పడనక్కర లేదు. కొంతమంది స్వతంత్ర సర్వే చేసిన వారిలో ఫిగర్ ఎక్కువా, తక్కువా ఉండవచ్చు. ఫరూక్ గారు 10 లక్షలు అంటున్నారు. 13 లక్షల మంది వెళ్లారు అని నేను అంటున్నాను. ఫరూక్ గారికి తెలియనిది కాదు. మహబూబ్ నగర్ జిల్లా పక్కనే వారి కర్నూలు జిల్లా ఉంది. రోజూ మహబూబ్ నగర్ మీదుగా ట్రావెల్ చేస్తారు. వారికి సిట్యుయేషన్ తెలుసు. 13, 15 లక్షలు అని మేము చెబుతున్నాము. 15 కాకపోతే 11 లక్షల మంది కావచ్చు.. కాకపోతే వలస పోయేది నిజం. ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోతున్నాయి. అటువంటి చోట ప్రజలు చనిపోతున్న మాట వాస్తవం. వాస్తవాలు వారికి తెలియక కాదు. అందువల్ల నేను కోరేది ప్రభుత్వం తలచుకుంటే ఈ ఆకలి చావులు నిరోధించడం పెద్ద సమస్య కాదు.

నిన్నా, మొన్నా కొంతమంది జర్నలిస్టులను కలిశాను. వారితో ఎకడమిక్ చర్చ చేశాము. గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం సిపిఎమ్ వారు మహబూబ్‌నగర్ జిల్లాలో 30, 40 చోట్ల గంజి కేంద్రాలు తెరిచారు. ఎకడమిక్ ఇంటరెస్టుతో అడిగాను. గంజి కేంద్రాలు ఎక్కడ పెట్టారు? ప్రాక్టికల్‌గా ఎక్కడ పెట్టారు? వాటిని ప్రజలు వాడుకున్నారా? తిన్నారా అని అడిగితే వరుస కట్టి వందల మంది ప్రతి రోజు అక్కడ భోజనం చేసి బ్రతికారట. It is a fact. మహబూబ్ నగర్ జిల్లా ప్రజలను ఎవరిని అడిగినా చెబుతున్నారు. ఎవరో స్వచ్ఛంద సంస్థలు చేసే బదులు నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే డిస్ట్రిక్ట్‌కు ఒక సెల్ పెట్టండి. మండలాల వారిగా, గ్రామాల వారిగా చాలా వల్నరబుల్ కండిషన్‌లో ఎవరు ఉన్నారో చూసి అవసరం అనుకుంటే 100, 200 టన్నుల బియ్యం ఇవ్వలేరా? వాటికి రు.50 లక్షలో, కోటి రూపాయలో ఖర్చు పెట్టడానికి రు.10 కోట్లు ప్రత్యేక నిధులు పెట్టి ఎవరూ చావకుండా చూడండి. ఎవరు అన్నంలేక చచ్చిపోతున్నారో మాకు చెప్పండి, 50 కిలోల రైస్ ఇస్తాము అని చెప్పండి. ఇంత ప్రమాదం వస్తుందా? వాస్తవంగా ఆకలి చావుల పరంపర జరుగుతున్నది. ఫోటో వ్యాఖ్యలతో సహా వస్తున్నాయి. ఈ రోజు కూడా ఆరిపోకుండా కాలిపోతున్న శవం అని ఫోటో వేశారు. వరంగల్ జిల్లాలో రుద్రగూడెం గ్రామం నల్లబెల్లి మండలంలో ఒకాయన చనిపోయారు. ఆయన కాష్టం ఆరిపోకుండానే ఇంకో ఆయన చనిపోయాడు. ఈ రకంగా పత్రికలలో వస్తున్నాయి. నేను అక్కడకు పోలేదు. చూడలేదు. ఈ రకంగా జరుగుతున్నాయి కాబట్టి అవి జరగకుండా ఉండడానికి జిల్లాకు ఒక సెల్ పెట్టండి. ఆకలి చావులు నిరోధించడానికి ఎవరైనా పేద వారు అడిగితే 50 కిలోలు బియ్యం ఇవ్వండి. 100 టన్నుల బియ్యం ఇవ్వండి. ఎవరూ భిక్షం అడుక్కోరు. అవసరం ఉన్న వారు, చావ వద్దు అనుకున్న వారు వస్తారు. ఎమ్.ఆర్.ఓలు ఉన్నారు. మీరు ఎక్జామిన్ చేసుకోండి. వాటిని ఆపడానికి ప్రయత్నం చేయమని చెబుతున్నాము తప్ప దురుద్దేశ్యంతో చెప్పడం లేదు. ఇటువంటి పరిస్థితులలో ఆకల చావులు నిరోధించకపోతే ప్రభుత్వం అభాసు పాలవుతుంది. ఆ విధంగా అపకీర్తి జరుగుతుంది.

పశుగ్రాసం గురించి నర్సింహయ్య గారు చెప్పారు. మీరు విత్తనాలు ఇచ్చాము అన్నారు. ఆ విధంగా క్యాటిల్ క్యాంప్స్ పెట్టవలసిన అవసరం ఉంది. మొన్న ముఖ్యమంత్రి గారు క్యాటిల్ క్యాంప్స్ పెడుతున్నామని చెప్పారు. ఈ క్యాటిల్ క్యాంప్స్ ఏ విధంగా పెట్టాలో యానిమల్ హజ్బెండరీ డిపార్టుమెంట్‌తో గేరప్ చేసి ఎక్కడైతే నిజంగా వేలల్లో పశువులు కళేబరాలకు పోతున్నాయో, అలా పోకుండా నిరోధించవలసిన అవసరం ఉంది. క్యాటిల్ క్యాంప్స్ పెట్టి వాటికి నీళ్ల కోసం కామన్ బోర్ వెల్స్

గ్రామాలలో పెడతామని అన్నారు. ఇది మంచి కార్యక్రమం. కాదనడం లేదు. ఎక్కడైతే అసహాయ పరిస్థితులు ఉన్నాయో అక్కడ క్యాటిల్ క్యాంప్స్ ఏర్పాటు చేసి నీరు, పశు గ్రాసం కూడా సరఫరా చేయవలసిన అవసరం ఉంది.

మ.1.50

దివాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ వుంటే విన్నాను. గ్రాస్ సరఫరా చేసే విధానం మొక్కుబడిగా కాకుండా సమర్థవంతంగా చేయండి. మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో కొద్దిగా పంటలు పండాయి. డెల్టా ప్రాంతంలో, యస్ఆర్‌యస్‌పి క్రింద కొంతవరకు పండుతున్నాయి. ప్రభుత్వం చెక్ పోస్ట్స్ పెట్టినట్లుగా చెప్పింది. బయటి రాష్ట్రాలకు పోనివ్వడంలేదని చెప్పారు. నల్గొండ జిల్లాలో రు. 3,000కి ట్రాక్టర్స్ అమ్ముకునే పరిస్థితి వుంది. పశుగ్రాసం ఎక్కడెక్కడ లభ్యంగా వుందనేది తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్లద్వారా ఎసెస్ చేయండి. ట్రాన్స్‌పోర్టేషన్ విధానం సక్రమంగా చూడండి. మన రాష్ట్రంలోనే కాకుండా వేరే ప్రాంతాలతో ఎలా టై అప్ చేయాలో ఆ విధంగా చేసి పశువులను కాపాడవలసిందిగా కోరుతున్నాను. మనది ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం . వర్షాలు పడిన తరువాత వ్యవసాయం చేయాలి కనుక పశు సంపదను కాపాడే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. '' నీరు – మీరు'' చెడ్డ కార్యక్రమమని ఎవరూ అనరు. తప్పకుండా అది మంచి కార్యక్రమమే. భూగర్భ జలాలను కాపాడడం కోసం, భూగర్భ నీటిమట్టం పెంచుకోవడం కోసం చేసే కార్యక్రమం అది. నీరు మీరు కార్యక్రమం ద్వారా జలమట్టం పెరిగిందని అన్నారు. యన్‌జిఆర్‌ఐ రాష్ట్రంలో సర్వే చేసి వాటర్ లెవెల్స్ తగ్గినట్లు చెప్పారు. ఏది నిజం? లోపాలు ఎక్కడ వున్నాయి? నీరు మీరు కోసం అడిషనల్‌గా ఫండ్స్ ఖర్చు చేశారు. ఇకముందు కూడా ఖర్చు చేయబోతున్నట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుంది. నిధులు దుర్వినియోగం కాకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా శాశ్వత కరువు నివారణ చర్యల గురించి పరిశీలిద్దాము. గత పది సంవత్సరాలుగా మనం చూసినట్లయితే అందులో దాదాపు 7 సంవత్సరాలు కరువే వుంది. అంతకుముందు దశాబ్దంలో కూడా కరువు పరిస్థితులు వున్నాయి. కరువు బాధ మనకు తప్పడం లేదు. కరువు గురించి చర్చించని శాసనసభా సమావేశం ఒక్కటి కూడా వుండడంలేదు. చర్చ చేస్తున్నాము, ఆ తరువాత వొదిలిపెడుతున్నాము. ప్రభుత్వం కూడా శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టే విషయంలో కేవలం మాటలు చెబితే సరిపోదు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం నదీ జలాలను పునఃకేటాయింపు చేసి ఆదుకోవడం కోసం ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ , కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి. దాని అమలుకై నిధుల సేకరణకు శ్రీకారం చుట్టాలి. ఒక స్ట్రాటజీని రూపొందించుకో వాలి. నిబద్ధతతో కూడిన పర్యవేక్షణతో అమలుచేయాలి. భీమా ప్రాజెక్ట్ గురించి పత్రికల్లో వ్రాశారు. ఈ బడ్జెట్ కేటాయింపులు చూసినట్లయితే భీమా ప్రాజెక్టును పూర్తి చేయడానికి మరొక 370 సంవత్సరాలు పడుతుంది. మరొక ప్రాజెక్టుకు మరో 600 సంవత్సరాలు పడుతుంది. ఈ రకమైన కేటాయింపులు చేసినట్లయితే యిబ్బందులకు గురి అవుతామని మేధావులు వ్యాఖ్యలు చేస్తున్నారు. కర్నాటక మన రాష్ట్రం కంటే చిన్న రాష్ట్రం అయినప్పటికీ గత పది సంవత్సరాల కాలంలో యిరిగేషన్ కొరకు ఎక్కువగా పెట్టుబడులు పెట్టారు. మనది ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం కాబట్టి , ఎక్కడి నుండో పెట్టుబడులు వస్తాయని పరిశ్రమలు విస్తరించుతాయని ఊహాలోకంలో విహరించకుండా , ఆ ఆలోచన మానివేసి , వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెట్టాలని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం నిబద్ధతతో శ్రీకారం చుట్టాలని కోరుతున్నాను. అప్పుడే శాశ్వతంగా కరువు నివారణ చేసుకోగలుగుతాము. అప్పుడే ప్రజలను కాపాడుకోగలుగుతాము, వేరే రకంగా కాపాడే పరిస్థితి లేదు. నేను విమర్శల జోలికి పోదలచుకోలేదు. శాస నసభలో ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు '' మేము కోఆపరేటివ్ బ్యాంక్ రుణాలను , వడ్డీలను, బకాయిలను వసూలు చేయము. ఏ విధమైన నిర్బంధ వసూళ్లు వుండవు. రుణాలను రిషెడ్యూల్ చేస్తాము'' అని అన్నారు. అదేవిధంగా విద్యుత్ బకాయిలకు సంబంధించి బకాయిల వసూళ్లు, ప్రస్తుత బిల్స్ వసూళ్లకు సంబంధించి నిర్బంధ వసూళ్లు వుండవని ముఖ్యమంత్రిగారు స్వయంగా హామీ యిచ్చారు. ఇక్కడ ఈ రకంగా చెబుతున్నప్పటికీ గ్రౌండ్ మీదకు పోతే రియాలిటీస్ వేరుగా వున్నాయి. కోఆపరేటివ్ బ్యాంకుల అధికారులు క్రింది స్థాయి అధికారులకు స్పష్టమైన

ఆదేశాలు యిస్తున్నారు. ఫలానా పర్సెంట్ రుణాలను వసూలు చేస్తే తప్ప మీకు శాలరీస్ యివ్వము అని చెబుతున్నారు. వారు గతిలేక నిర్బంధ వసూళ్లు చేస్తున్నారు. ఈ నిర్బంధ వసూళ్ల విధానం కొనసాగుతే ప్రభుత్వ హామీ ఏవిధంగా నిలబడుతుంది? ఇది చాలా దుర్మార్గమైన విధానం . ఆవిధంగా కాకుండా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను శాసనసభ ద్వారా యిచ్చి, ప్రజలకు విశ్వాసం కలిగించవలసిందిగా కోరుతున్నాను. నిర్బంధ రుణ వసూళ్లను వెంటనే ఆపవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. కరెంట్ బకాయిల వసూళ్లు, ప్రస్తుత బిల్స్ వసూళ్లకు సంబంధించి , ఈ ఏడాది పంటలే లేవు కాబట్టి కరెంట్ బిల్స్ వసూళ్లను మాఫీ చేయవలసిందిగా కోరుతున్నాను. బకాయిల వసూళ్లను నిలుపుదల చేయాలి. ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లా తీవ్రమైన కరువుకు గురైన జిల్లా. అనంతపురం జిల్లాకు ముఖ్యమంత్రిగారు ప్రత్యేక ప్యాకేజ్ యిచ్చారు. ఆ రకంగా ఎనౌన్స్‌మెంట్ కూడా చేశారు. కానీ ఒక్క పైసా కూడా రిలీజ్ కాలేదు. అనంతపురం జిల్లాకు సంబంధించి ప్రకటించిన ప్యాకేజ్ డబ్బు విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా ప్రత్యేకంగా రు. 75 కోట్ల ప్యాకేజ్ యివ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. అక్కడ వలసలు, ఆకలి చావులు ఎక్కువ. పనులు లేవు. కరువు బారి నుండి ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవడానికి రు. 75 కోట్ల ప్యాకేజ్ ప్రకటించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. అంతే కాకుండా బిసి, యస్‌సి, యస్‌టి, మైనారిటీస్‌కు గృహనిర్మాణం కొరకు యిచ్చిన అప్పులు వున్నాయి. వాటిని కూడా సీరియస్‌గా వసూలు చేస్తున్నారు. వారు కట్టలేని పరిస్థితి వుంది. కూలి వానికి కూలి దొరకని దుర్భర పరిస్థితి, వ్యవసాయదారునికి పంట పండని దుర్భర పరిస్థితి నేడు నెలకొని వుంది. వారికి రెండు పూటలా తిండి దొరకడమే కష్టంగా వున్న తరుణంలో గృహ నిర్మాణ రుణాల వసూళ్లను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్నాను. గ్రామాల్లో పంటలు పండిన తరువాత, పని దొరికినప్పుడు వసూళ్లు చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం రొటీన్‌గా ప్రతి సంవత్సరం వచ్చే కరువు మాదిరిగా డీల్ చేయడానికి ప్రయిత్నిస్తే , అపఖ్యాతిని మూటగట్టుకుంటుంది. కరువుకు సంబంధించి నేడు రాష్ట్రంలో చాలా అసాధారణ పరిస్థితులు నెలకొని వున్నాయి. ప్రభుత్వం కూడా అసాధారణంగానే స్పందించవలసి వుంటుంది. ప్రతిపక్షాలను కూడా విశ్వాసంలోకి తీసుకొని , కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి యునానిమస్‌గా రిజొల్యూషన్‌ను పాస్ చేసి, అందరం కలిసి పోయి కేంద్రం నుండి నిధులను రాబట్టడం కోసం ప్రయత్నించాలి. ప్రభుత్వం లీడ్ తీసుకొని అక్కడి నుండి నిధులను రాబట్టాలి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా తగినట్లుగా నిధులను సమకూర్చి ఆదుకోవాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ రుద్రగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఆకలి చావు సంభవించినట్లుగా చెప్పారు. అది వాస్తవం కాదు. తోట వెంగయ్య కొడుకు మహబూబాబాద్‌లో ఒక చర్చ్‌లో పనిచేస్తాడు. ఇతనికి అనారోగ్యంగా వుంటే మహీపాల్‌లో ట్రీట్‌మెంట్ యిప్పించారు. అతను 23వ తేదీ మరణించాడు. 24వ తేదీనాడు దహనసంస్కారాలు జరిగాయి. అంతే కాకుండా అదే యస్‌సి కాలనీలో అంతకంటే ముందు 17వ తేదీనాడు జన్మభూమి కార్యక్రమం సందర్భంగా శంకుస్థాపన పనులు నడుస్తున్నాయి. అది వాస్తవం . దాన్ని ఆకలి చావుగా చిత్రించడం పొరబాటు. ప్రభుత్వం స్పష్టంగా అవసరమున్న ప్రతి చోట పనులు యివ్వడం జరుగుతోంది. అది ఆకలి చావు కాదనే విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): అధ్యక్షా, గత శాసనసభ సమావేశాల్లో కరువు గురించి మాట్లాడాము. అప్పటి నుండి యిప్పటివరకు సహాయక చర్యలు ఏమయినా జరిగాయా? వారిని ఆదుకునే ప్రయత్నం జరిగిందా? ప్రభుత్వం చేసే సహాయ కార్యక్రమాలు నామమాత్రంగా వున్నాయి. వర్షాలు లేక ఏమాత్రం పంటలు వేసుకోవడానికి వీలుపడలేదు. వేసిన పంటలు కూడా పూర్తిగా ఎండిపోతున్నాయి. అందువల్ల రైతులు తీవ్ర దుర్భిక్షానికి గురియై చాలా యిబ్బందులు పడడాన్ని మనం చూస్తున్నాము. ఒక వైపు ప్రభుత్వం కరువు నివారణ చర్యలను చేపట్టి , ప్రజలను ఆదుకోవడానికి ముందుకు వచ్చినందుకు సంతోషం . కానీ కేవలం మాటలకు పరిమితం కాకుండా ఆచరణలో కూడా రాష్ట్రాన్ని , ప్రజలను ఆదుకోవడానికి ప్రయత్నాలు జరగాలి. అటువంటి

ప్రయత్నం జరుగుతున్నట్లు ఎక్కడా కనబడదు. ఆకలి చావులు, వలసలకు సంబంధించి చూసినప్పుడు ఏపల్లెను కదిపినా కన్నీటి గాథే, ఏ పల్లె చూసినా వల్లకాడే. అనంతపురం జిల్లాలోని గాజులవారి పల్లెలో , అంగన్ వాడీ టీచర్స్ పిల్లలకు పిడికెడు చొప్పున పిండి పెడుతున్నారు. కాళ్లు చేతులు ఆడేవారు కూలీ నాలీ కోసం వలసలు పోతున్నారు. ఇళ్లలో వుండే వృద్ధులు పిల్లలతోబాటు పిండి అడుక్కొని తిని బ్రతుకుతున్నారు. అదిలాబాద్ జిల్లాలో అంబలి త్రాగుతున్నారు. చోళ్లు, రాగులతో పిండి చేసి అంబలి కాచుకొని త్రాగి బ్రతుకుతున్నారు.

మ.2.00

అట్లాగే శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలో కూడ అధికంగా వలసలు జరిగాయి. అక్కడ ముఖ్యంగా గిరిజనులు చాల మంది వలస వెళ్లిపోయారు. అయితే ఇళ్లల్లోనే ఉండిపోయిన కొంత మంది తమ జీవనాన్ని గడుపుకోలేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. మనుష్యులు అంటే ఎక్కడో ఒక చోటకి పోయి బ్రతుకుతారు . ఎక్కడ కూలి దొరికితే అక్కడకు పోతారు. కాని పశువుల సంగతేమిటి? దానిని కూడ మనం చూడాలి. అదే విధంగా మంచినీటి సంగతి విషయానికి వస్తే, నీళ్ల దొరక్కపోతే మనుష్యులు కొనుక్కొని అయినా త్రాగుతారు. రేషన్ షాపుల నుండి బియ్యం కొనుక్కోవడానికి బదులు ఈ రోజున మంచినీళ్ల కొనుక్కొనే పరిస్థితి దాపురించింది. అయితే త్రాగడానికి నీళ్ల దొరకని పశువులను కాపాడుకోవడానికి ఎంతో ఇబ్బంది కల్గుతున్నది. వాటికి మేత కూడ కరవు వచ్చింది. మేత లేదూ, మంచి నీళ్ల దొరకని పరిస్థితి ఉంది. మా జిల్లాలో అపారమైన నీటివనరులున్నాయి. అవన్నీ ఏప్రెల్ వరకు ఊటలతో పారుతూ ఉండేవి. మనుష్యులకు, పశువులకు ఇబ్బంది లేకుండా ఉండేది. అటువంటి వాగులు, వంకలు, రెండు నెలల క్రిందటే ఎండిపోయాయి. అట్లాగే చలమలు త్రవ్వుకొని నీళ్ల తీసుకొందామంటే, అక్కడ కూడ నీళ్ల దొరక్క ఎంతో ఘోరమైన పరిస్థితులను అనుభవిస్తున్నారు.

పనులకు సంబంధించి చూస్తే, ఎక్కడా కరవు పనులు మొదలు కాలేదు. మొదలైన పనుల్లో కూడ పని చేసిన వారికి ఇంతవరకు బియ్యం ఇవ్వలేదు. ప్రజలు వెళ్లి మా జిల్లా కలెక్టరును, పి.డి. లను అడిగితే వస్తాయంటున్నారు. వాళ్ల ప్రతినిధిగా నేను స్వయంగా వెళ్లి అడిగితే వస్తాయండి, ఇస్తామండి అంటున్నారు. కొత్త పనులు ఎటూ మొదలు కాలేదు, చేసిన పనులకు ఇంతవరకు బియ్యం ఇవ్వలేదు. పని దొరకని వాళ్లకు పనులు కల్పించాలి, పని చేసిన వారికి రేషన్ ఇవ్వాలి. అటువంటిది ఇంకా మొదలు కాలేదు. కారణం ఏమిటని అడిగితే, ఆర్డర్ రాలేదని చెపుతున్నారు. జిల్లా కేంద్రాల్లోనే ఇటువంటి ప్రమాదకర పరిస్థితి కనపడుతున్నది. దీనిని మనం ఎప్పటికప్పుడు నిర్లక్ష్యం చేస్తున్నామనే విషయం క్లియర్‌గా కనపడుతున్నది. మొన్ననే నేను ఈస్ట్, వెస్ట్ గోదావరి, వరంగల్ జిల్లాల్లోని కొన్ని మండలాలు తిరిగి వచ్చాను. ఆ ప్రాంతాల్లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న ప్రజల కోసం మనం రోడ్ల పోస్తున్నాం, చెరువులు పోస్తున్నాం . చేస్తే, అక్కడి గిరిజనులను ఏ విధంగా ఆదుకోవాలో ప్రభుత్వానికి చేసే సూచన ఏమిటంటే అక్కడ జరిపే కరవు పనుల నిమిత్తం కిలో 5 రూపాయాల బియ్యాన్ని కుటుంబంలో ఉన్న సభ్యుల సంఖ్యను బట్టి బియ్యం ఇస్తున్నాం . ముగ్గురు ఉంటే మూడు నాల్గులు పన్నెండు సేర్లు, ఒక్కరు ఉంటే నాలుగు సేర్లు చొప్పున ఇస్తున్నాం . అయితే ఆ బియ్యం ఏ మాత్రం వారికి సరిపోవడం లేదు. అందుకని ఈ కరవులో ఒక్కొక్క కుటుంబానికి 30 కిలోల బియ్యాన్ని సప్లయ్ చేస్తే మంచిగా ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.....

(శ్రీ ఆర్ .ప్రకాష్ రెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

కరవు పనులు మొదలు పెట్టకపోతే పోయారు కనీసం ప్రభుత్వం తనంతట తాను చేయవలసిన పనులు కూడ చేపట్టడం లేదు. ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాల్లో తునిక మోడెం కొట్టే పని ఉంటుంది. ఈ మోడెం కొట్టిన తరువాత మంచి ఆకు వచ్చిన తరువాత ఆకు కోసే పని ఉంటుంది. అటవీ ప్రజలకు అది ఒక పంటలాంటిది. వర్షాలు పడినా, పడకపోయినా ఈ సీజన్‌లో వారికి అది ఒక ఆధారం లాంటిది. అట్లాగే ఈస్ట్, వెస్ట్ గోదావరి జిలాల్లో బొంగు నరికే పనులుంటాయి. వాటిని ఇంతవరకు గవర్నమెంట్

మొదలు పెట్టలేదు. ఆ పనుల మీదే అక్కడి అటవీ ప్రాంత ప్రజలు 9 నెలలు ఆధారపడి బ్రతుకుతారు. అటువంటి పనులను ఇంతవరకు మొదలు పెట్టలేదు. ఖమ్మం, ఈస్ట్ గోదావరి జిల్లాల్లో కొంత వరకు మొదలుపెట్టినా, వెస్ట్ గోదావరిలో ఇంకా మొదలు పెట్టలేదు. అట్లాగే ఏమి పని దొరక్క, తినడానికి తిండి లేక ఏది దొరికితే అది తింటూ ఉన్నారు. కాయలు, గడ్డలు తింటున్నారు. వర్షాలు లేక కొన్ని చోట్ల అవి కూడ దొరకడం లేదు. అట్లా దొరికిన దగ్గర కాయలు తింటూ అన్నారోగ్యానికి గురై, హాస్పిటల్స్‌లో చేరి, చనిపోతున్నారు. గవర్నమెంట్ తాను మొదలు పెట్టవలసిన పనులను ఎందుకు మొదలుపెట్టలేదు అని అడుగుతున్నాను. ఖమ్మం, ఈస్ట్ గోదావరి జిల్లాల్లో ఆర్డర్స్ వచ్చాయి, పనులు చేస్తున్నారు. కాబట్టి అక్కడి వాళ్లను కొంతవరకు ఆదుకొంటున్నారు. కాని వెస్ట్ గోదావరిలో ఎందుకు మొదలు పెట్టలేదని అడిగితే, వర్క్ ఆర్డర్ రాలేదంటున్నారు. వర్క్ ఆర్డర్ ఎందుకు ఇవ్వలేదంటే, తునిక ఆకు మోడం కొట్టే పనులను టెండర్లు ద్వారా కంట్రాక్టర్లకు అప్పజెప్పాలి . అప్పుడు కంట్రాక్టరు ప్రూనింగ్ చేయించుకొంటే ఆకు వస్తుంది. ఈ పని కూడ ఇంకా మొదలు కాలేదు. పనులు దొరక్కే ప్రాంతాల్లో పరిస్థితి ఇట్లా ఉంది. మిగతాప్రాంతాల్లో పనులు లేక పట్టణాలకు వలస పోతున్నారు. పోనీ పట్టణాల్లో అయినా పని దొరుకుతున్నదా అంటే అదీ లేదు. నిన్న సాయంత్రమే నేను హైదరాబాద్‌లో కొంతమందిని కలవడం జరిగింది. ఏమిటి ఎక్కడ నుండి వచ్చారు, ఎక్కడికి వెళ్లు తున్నారని అడిగితే, కొంత మంది మాది నల్గొండ అని, మరి కొంత మంది ఆలేరు అని, అక్కడ పనులు దొరక్క ఇక్కడకు వచ్చాం అని చెపుతూ, ఇక్కడ కూడ మాకు పనులు దొరకలేదు అని చెప్పి నిరాశతో వెనక్కి వెళ్లిపోతున్నారు. అదే విధంగా పట్టణాల్లో కూడ మంచి నీళ్ల పరిస్థితి ఏ మాత్రం బాగోలేదు. చాల అధ్వానంగా ఉంది. ఎంత అధ్వానంగా ఉందంటే, బస్ స్టాండ్ ప్రక్కనే ఉన్న ఆ మురికి కాలువలోనే బట్టలు ఉతుకుతున్నారు, అదే నీటిని త్రాగుతున్నారు. దాంతో వాళ్లు జబ్బులకు గురవుతున్నారు. కాబట్టి అటువంటి వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. వారిని ఆదుకోవడానికి మనం ఏమి చేస్తున్నాం ? ఎవరిది ఆ బాధ్యత ? ప్రభుత్వమే వాళ్లకు సహాయం చేయవలసిన అవసరం ఉంది.

నీటి వనరుల్లో నీళ్లు లేకపోవడం ఒక అంశం అయితే, వర్షాలు లేక, నీళ్లు లేకపోవడం రెండవ అంశం . అయితే ఇందులో ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యమే ప్రధానమైనదని మనం గమనించాలి. నీటివనరుల మీద అసలు ప్రభుత్వం దృష్టే పెట్టలేదు. ఇంతకు ముందు నీరు–మీరు అనే కార్యక్రమాన్ని తీసుకొని వచ్చి, ఇంకుడు గుంతలు తవ్వారు. కాని దాని కోసం పెట్టిన ఖర్చు అంతా పూర్తిగా వేస్ట్ అయింది. ఏ మాత్రం ప్రయోజనం లేకుండా పోయింది. ఈ కరవు పరిస్థితుల నుండి ప్రజలను ఆదుకోవడానికి అప్పటి నుండి ఎటువంటి మంచి పనులు చేయలేదు. దాని వల్లే ఈ పరిస్థితి నెలకొందని నేను మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. కరవును చిత్తశుద్ధితో ఎదుర్కొనకపోతే, కరవు బాధితులను ఆదుకోవడంలో మనం విఫలం అవుతాము. కరవు నివారణ పనులు చేపడతామని కేవలం మాటలు చెప్పడం కాకుండా ఖచ్చితంగా ప్రకటించిన పథకాలను అమలు చేస్తేనే కరవు నుండి కొంతైనా బయట పడతాం అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. అట్లాగే అధ్యక్షా, మన దగ్గర నిత్యం కరవుకు గురవుతున్న మండలాలను అంచనా వేసే వాటిలో సాగునీరు అవకాశాలు గురించి కూడ పరిశీలించాలి. ఐడిసి సంబంధించి లిఫ్ట్ ఇరిగేషన్స్ ఉన్నాయి. నీరు లేక, కరెంట్ లేక, వాటిని మేయిన్‌టేయిన్ చేసే సిబ్బంది లేక మూల పడి ఉన్నాయి. అటువంటి వాటిని తిరిగి ఆ సంస్థ ద్వారానే నడిపించేందుకు చర్యలు తీసుకోవాలి. లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలో 971 లక్షల ఎకరాలు సాగవుతున్నది. అందులో ఎక్కువుగా ఎస్.సి., ఎస్.టి., బి.సి. వర్గాలకు సంబంధించిన భూములే ఉన్నాయి. అధ్యక్షా, కరవు బారి నుండి మహబూబ్‌నగర్ జిల్లాను కాపాడే ఏకైక ప్రాజెక్టు జూరాల ప్రాజెక్టు . దానిని పూర్తి చేయడంలో ఇప్పటిదాకా ఎందుకు జాప్యం జరుగుతున్నదో తెలియదు. దానితోపాటు, భీమా, కల్వకుర్తి లిఫ్ట్‌ఇరిగేషన్, కోయిల్‌సాగర్ వంటి వాటన్నింటిని వెంటనే చేపట్టాలని మనం ప్రతిసారి మాట్లాడుకొనేటప్పుడు డిమాండ్ చేస్తూనే వస్తున్నాం . మరి వాటిని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియడం లేదు. నిధులు లేవనే పేరుతో వెనకబడిపోతున్నాయాలేక కావాలనే బుద్ధిపూర్వకంగా వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు.

మ. 2.10

అదే విధంగా నిధులు లేవని చెప్పి బాగానే అప్పులు తెస్తున్నాము. అలా అప్పులు తెచ్చినపుడు ఒక విషయం దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను. ఇవి రాష్ట్రాన్ని ఆదుకోవాలని, రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలనే మంచి ఉద్దేశంతో తెస్తున్నాము. మరి నీటిని నేటి కొరకు ఖర్చు చేస్తున్నారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఛైర్మన్ గా ఉన్న గోదావరి జలాల వినియోగానికి సంబంధించిన సమితి 1999 మే 24న ప్రకటించిన స్కీము ఏ దశలో ఉన్నదని, ఎంతవరకూ వచ్చిందని అడుగుతున్నాను. ముఖ్యమైన ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. 7 మీడియం ప్రాజెక్టులు, 289 మైనర్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటినన్నింటినీ రెండవ దశలో పూర్తి చేస్తామని ప్రకటించారు. 2004 నాటికి నీటి విషయంలో ఎటువంటి ప్రోగ్రెస్ కనపడటం లేదు. ఇట్లా మనం నిర్లక్ష్యం చేస్తూవుంటే , కేవలం మాట్లాడుతూ పోతూ వుంటే ఈ కరువును ఆపలేము. ఈ కరువులో ప్రజలను, రాష్ట్రాన్ని ఆదుకోలేమని గమనించాలి. రూ.3 వేల కోట్లు ఖర్చు పెట్టి 117 టిఎంసి గోదావరి నీళ్లను గట్టెక్కిస్తామని హామీ ఇచ్చారు. రెండవ దశలో 2,778 కోట్లు ఖర్చు చేసి 339 టిఎంసిని వ్యవసాయానికి ఉపయోగించడానికి చూస్తున్నామని అన్నారు. నీటి నిమిత్తం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కాని అది జరగలేదు. రాష్ట్రంలో ప్రజలకు అవసరమైనది ఇంటర్నెట్ కాదు. దాని కంటే ముఖ్యమైనది వాటర్నెట్. సాగునీటి ప్రాజెక్టులకు ముఖ్యమైన ఇన్వెస్టిగేషను జరగలేదు. మరో 5 సంవత్సరాలలో భయానకమైన పరిస్థితులు వచ్చేలా ఉన్నాయి. దీనిని మరిచిపోయి నిర్లక్ష్యం చేస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి ఈ పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేసి, కొత్త ప్రాజెక్టులను మొదలు పెట్టాలి. మొన్న మా నియోజకవర్గంలో జన్మభూమి కార్యక్రమంలో నేను పాల్గొన్నాను. దానిలో ఏ ఊరు పోయినా మంచి నీళ్లు కావాలని అడుగుతున్నారు. అధికార్లను అడుగుతున్నారు మా గొడ్లకు మేత, మాకు నీళ్లు కావాలని. అలా అడిగితే విత్తనాలు ఇస్తామని, నెలరోజులలో అవి పెరుగుతాయని, పశువులకు మేత వస్తుందని అంటున్నారు. ఇప్పటి పరిస్థితి ఏమిటంటే వెంటనే మనుషులను, పశువులను ఆదుకోవడం. మరి నెల రోజుల తర్వాత పెరిగే తిండి కాదు. వెంటనే కావాలి. మరి పేపరు మిల్లులకు గడ్డిని సప్లయి చేస్తున్నారు. ఆ గడ్డిని రైతులకు, వారి పశువులకు సప్లయి చేయాల్సిందిగా కోరుతున్నాను. ఎక్కడికి పోయినా మంచినీళ్లు,బోర్లు కావాలని, బావులు కావాలని అడుగుతున్నారు. వర్షాలు లేక గ్రౌండు వాటర్ తగ్గిపోయి, బోర్లకు బావులకు నీరు అందడం లేదు. మరి ఏమి చేయాలి? ఏం చేస్తే వాళ్లను ఆదుకోగలుగుతాము. ఎంత దుర్భరమైన పరిస్థితి? తిండి లేకపోతే పోయింది. మంచినీళ్లయినా కడుపు నిండా తాగడానికి కావాలి. జన్మభూమిలో అధికారులు, ప్రభుత్వమూ చెప్పాల్సిన సమాధానాలు నేను చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఎమ్మెల్యేగా ఎక్కడికైనా పోతే మా చెరువులు, పొలాలు ఎండిపోయాయి, కరువు వచ్చింది, గొడ్లకు మేత లేదని అంటే కరువు పనులు కల్పిస్తామని, బియ్యం వస్తాయని, మీరు తిందురుగాని అంటే, ఎప్పుడు తెస్తాము? బియ్యం ఎప్పుడు వస్తాయి? ఎప్పుడు తినేది? ఇప్పుడున్న పరిస్థితులలో ఏమి చేయాలన్న ఆలోచన లేదు. కాకపోతే మన ప్రభుత్వం ఇది చేస్తామని, అది చేస్తామని దాట వేయడానికి చూస్తోంది తప్ప, దబాయించడానికి చూస్తోంది తప్ప ఆదుకోడానికి గాని, వారిని ఎట్లా రక్షించాలని గాని ఆలోచన చేసే విధంగా లేనట్లు కనిపిస్తోంది.

అధ్యక్షా, ప్రస్తుతం ఏమి కావాలంటే, పెండింగు ప్రాజెక్టులన్నీ మొదలు పెట్టాలి. కొత్తగా లిఫ్టులు పెట్టాలి. మా గోదావరి ఉంది. చిన్న వర్షం వచ్చినా గోదావరి నీటి వల్ల భద్రాచలం మునిగిపోతుంది. పంటలు మునిగిపోతాయి. ఆ నీటిని మెట్ట పొలాలకు మళ్లించే అవకాశం లేదా? ఆ అవసరం లేదా? ఎట్లా తీసుకురావాలి? మన వద్ద చాలా టెక్నాలజీ పెరిగింది. లిఫ్ట్ ద్వారా తీసుకురావాలి. ఖమ్మం మైదాన ప్రాంతం, నల్గొండ వరకు, వరంగల్ మెట్ట ప్రాంతాల వరకూ గోదావరి నీటిని వినియోగించవచ్చు. ఈ నీరంతా సముద్రంలో కలుస్తోంది. అలా కలుస్తూ వుంటే ఊరకే చూస్తున్నాము తప్ప ఎలాంటి ప్రయత్నమూ చేయడం లేదు. ఈవేళ ఆలోచనలో పడ్డారు. అయితే చిత్తశుద్ధి ఉండాలి. కరువు వచ్చింది. ఏదో ఒకటి చెప్పాలని చెప్పి తప్పించుకుందామని కాకుండా ఈ గోదావరి నీటిని వ్యవసాయానికి ఉపయోగించేలా మన రాష్ట్ర ప్రయోజనానికి ఉపయోగపడేలా చూడాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో అపారమైన నీటి వనరులున్నాయి. ప్రతి 3 కిలోమీటరుకు ఒక చెక్ డ్యాంను పెట్టి, లిఫ్ట్ ద్వారా మా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయవచ్చు. పంటలు పండుతాయి. వర్షాలు లేవంటున్నారు. నీటిని నిల్వ చేసుకునే చర్యలు చేపట్టాలి. ఈ విషయం మీద ప్రభుత్వం దృష్టి పెట్టి కరువు మళ్లీ రాకుండా శాశ్వతంగా కరువు నివారణ చర్యలు

చేపట్టాలని డిమాండు చేస్తున్నాం. అట్లాగే ఇక్కడ ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుంటే కరువు రాదు. మన రాష్ట్రంలో ఉన్న అన్ని నీటి వనరులను వినియోగించుకుని, నీటిని సముద్రంలోకి పోకుండా ఆపడానికి మీరు ఏం చర్యలు తీసుకుంటున్నారు? అట్లాగే ఇప్పుడు కరువులో ఈ ప్రజలను రాష్ట్రాన్ని ఆదుకోడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారని మీ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మండలానికి ఒక కోటి రూపాయల చొప్పున కరువు నిధులు కేటాయించి, అన్ని నీటి వనరులను డెవలప్ చేయడానికి కావలసిన నిధులను ప్రత్యేకంగా ఇచ్చేటట్లు ప్రయత్నం చేయమని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి (నందికొట్కూరు):- అధ్యక్షా, దాదాపుగా శాసనసభ సమావేశం అయినప్పటి నుంచి అత్యంత దారుణంగా ఉన్నటువంటి కరువు పరిస్థితుల గురించి చర్చకు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ ఉండగా ఈనాడు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా మనందరకూ తెలుసు. కరువన్నది కొత్త విషయమేమీ కాదు. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం, మహబూబునగరు జిల్లాలకు సంబంధించినంత వరకూ కరువుకు అలవాటు పడిన జిల్లాలివి.

మ 2 . 20

ఇక్కడున్న దారుణమయిన పరిస్థితిలో కరువుతో పోరాడేశక్తి ఈ ప్రాంతాల వారు కూడగట్టుకోవడం జరిగింది . కాని దురదృష్టవశాత్తు రాష్ట్రంలో వున్న జిల్లాల్లో మాత్రమే కాకుండా రాష్ట్రమంతా కరువుకు గురై దుర్భరమైన పరిస్థితిలో ఉందని తెలియజేస్తున్నాను . రాష్ట్రంలోనే కాదు . మనం కరువుపైన కూడా చాలాసార్లు చర్చ చేశాము . చేస్తున్నాము . కానీ కరువు రాష్ట్రాన్ని మాత్రమే కాకుండా దేశాని కూడా గడ్డు పరిస్థితిలో వేసి పీడిస్తున్నది . దీనిని అఖిలభారత దుర్భిక్ష సంవత్సరంగా చెప్పుకోవచ్చు . ఈనాటి వర్షాభావ పరిస్థితుల వలన విత్తనం వేసిన భూభాగం చూస్తే దాదాపు 12 రాష్ట్రాలు తీవ్రమైన కరువుకు గురైనాయి . వెస్ట్ రాజస్థాన్ మైనస్ 76, ఈస్ట్ రాజస్థాన్ మైనస్ 60 శాతం, హర్యానా సస్యశ్యామలంగా ఉండే రాష్ట్రం అని మనకు తెలియంది కాదు . అటువంటిది ఈనాడు మైనస్ 36 శాతం రైన్‌ఫాల్ నమోదయింది . నార్త్ కర్ణాటక మైనస్ 31, సౌత్ కర్ణాటక మైనస్ 46, కోస్టల్ కర్ణాటక మైనస్ 30 అయితే తమిళనాడులో మైనస్ 45, కేరళ లాంటి సశ్యశ్యామలమైన స్టేట్ కూడా మైనస్ 35 శాతం ఉంది . గుజరాత్, సౌరాష్ట్ర, వెస్ట్ ఉత్తరప్రదేశ్, ఈస్ట్ ఉత్తరప్రదేశ్, వెస్ట్ మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ మైనస్ 25 శాతం దాటి రైన్‌ఫాల్ లేని పరిస్థితిగా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను దేశం ఎదుర్కొంటున్నది అని బాధతో మీ దృష్టికి తెస్తున్నాను . మన రాష్ట్ర పరిస్థితి చూస్తే మూడు రీజియన్లలోనూ ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ జిల్లాల్లో చాలా దారుణమయిన పరిస్థితి ఉంది . కోస్తా ఆంధ్ర మైనస్ 26 శాతం, రాయలసీమ మైనస్ 33, తెలంగాణా కోస్తాప్రాంతం కంటే కొంత తక్కువగా మైనస్ 23 ఉందని తెలియజేస్తున్నాను . మనం 1972 నుండి చూస్తే వేసిన పంట రబీగాని, ఖరీఫ్ గానీ వేసే విస్తీర్ణ 15 శాతం తగ్గిపోయింది . విత్తనాలు వేసిన రైతాంగం నష్టానికి గురవుతున్నారు . ప్రస్తుతం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో 593 జిల్లాలు ఉంటే గతంలో ఎన్నడూ లేనివిధంగా రైన్‌ఫాల్ ఇంత తక్కువగా ఉండడ ం ఏ సంవత్సరంలోనూ జరగలేదు . గత 200 సంవత్సరాలలో కేవలం 4 సంవత్సరాలలో మాత్రమే ఇటువంటి కరువు ఉందని తెలియజేస్తున్నాను . అది కూడా మొత్తం భారతదేశాన్ని ఎప్పుడూ పట్టి పీడించలేదు . మొట్టమొదటిసారిగా 598 జిల్లాల్లోనూ 321 జిల్లాలు కరువుకు గురయ్యాయి . ఇందులో 12 రాష్ట్రాలకు ఇది ఎఫెక్ట్ అయింది . 1987 లో జరిగిన దారుణమయిన పరిస్థితి కంటే ఇది మూడింతలు ఎక్కువగా ఉందని ఎంతో బాధతో తెలియజేస్తున్నాను . ఇంకొక విషయం మీ దృష్టికి తెచ్చేది కరువు అనగానే కేవలం మా రాయలసీమ కాకుండా తెలంగాణా, కోస్తా ఆంధ్ర లాంటి బాగా బ్రతుకుతెరువు వున్న, నీటిపారుదల సౌకర్యాలు ఉన్న ప్రాంతాలలో కరువు తాండవిస్తున్నది . ఇది కాకుండా ప్రపంచవ్యాప్తంగా చూచినపుడు ఆస్ట్రేలియా ఒక ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు . అక్కడ వున్న డైరీ గానీ, షీప్ యూనిట్లు గానీ 90 శాతం వ్యానిష్ అయినాయి . అమెరికాలో అయితే చాలా వరస్ట్ డ్రౌట్ సెంచరీని ఎదుర్కొంటున్నారు . సెంట్రల్ చైనాలో కరువు తాండవిస్తున్నది . రష్యాలో కూడా చాలా దారుణమయిన

పరిస్థితులు నెలకొని వున్నాయి . ఇదంతా బాగా అధ్యయనం చేస్తే గ్లోబల్ వార్మింగ్ ద్వారా వర్షాలు లేకుండా పోవడం వలన ఈ గడ్డు పరిస్థితి వచ్చింది అని సైంటిస్టులు ప్రూవ్ చేశారు . ఈ పరిస్థితిలో ఒకవైపు ఫ్లాష్ఫ్లడ్స్ వస్తున్నాయి . ఇంకొకవైపు డ్రౌట్ కండిషన్స్ మన దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి . మనది చాలా వెనుకబడిన, పేదరికంలో మగ్గుతున్న దేశం . ముఖ్యంగా రాయలసీమ లాంటి ప్రాంతాం ఇంకా ఎక్కువగా పేదరికంలో ఉంది . అక్కడి ప్రజలు ఒకపూట తిండితిని ఇది చాలు కడుపు నిండింది అని తృప్తిపడి జీవితం గడిపే పరిస్థితి ఉంది . ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందినదేశలలో, యు ఎస్, ఆస్ట్రేలియా, చైనా లంటి దేశాలలో ప్రజలు గానీ, పశువులు గానీ ఆకలితో చనిపోయే పరిస్థితులు ఉండవు . కరువును ఎదుర్కోడానికి వనరులు, టెక్నిక్స్ వారికి మనకంటే మెరుగుగా ఉండడం వలన ఆ పరిస్థితి ఉంది . ఉపాధి అవకాశాలు లేక దారిద్ర్యంతో మగ్గుతున్న మనదేశంలో పేదప్రజలు, భూమిలేని నిరుపేదలు కరువుకు ఎఫెక్ట్ అవుతున్నారు అంటే దానిని ఎదుర్కోగలిగిన సాధనసంపత్తులు మన వద్ద లేకపోవడం వలన ఇబ్బంది పడుతున్నాము . ఇది ఈ రోజు మనం ఎదుర్కొంటున్న సమస్య . ముఖ్యంగా ఈ గ్లోబల్ వార్మింగ్ వలన ప్రపంచం అంతా నష్టపోయే పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను .
మ.2.30

యునైటెడ్ నేషన్స్లో, ఐ.పి.సి.సి. చైర్మన్ అయిన మన భారతదేశస్థుడు, శ్రీ రాజేంద్ర పచూరిని ఒక హెడ్గా నియమించారు. ఆయన ఒకటే చెప్పారు. "Global warming is likely to be behind the creepy weather." అని ఆయన ఫైండింగ్ కూడా ఇచ్చారు. ఇది చాలా అలార్మింగ్గా వుంది. రీసెంట్గా ఒక మ్యాగజైన్లో చదివినపుడు ఎంత భయంకరమైన పరిస్థితులు వున్నాయో తెలిసింది. అంటార్కిటికాలో 1000 స్క్వేర్ కిలోమీటర్లు వున్న ఐస్ షెల్ఫ్ డిటాచ్ అయి సముద్రంలో తేలి కరిగిపోయే పరిస్థితి వుంది. ఇది గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్టే.

ఇటువంటి దారుణమైన పరిస్థితులలో వర్షాలు పడక, ఈ రోజు ఒక వైపున ఫుడ్ అవైలబుల్గా లేకుండా ఇంకొక వైపున పంటలు పండక రైతాంగం ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల గురించి చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. అంతకు ముందు ల్యాండ్లెస్ లేబర్ మాత్రమే పనుల కోసం, ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లేవారు. కాని ఇప్పుడు రైతులు కూడా వారితోపాటుగా బ్రతుకు తెరువు కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని చాలా మంది చెబుతున్నారు, వారి అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను.

ఎందుకంటే గ్రామాలలో పనులు లేవు. గ్రామాలలో అప్పులు పుట్టడం లేదు. గ్రామాలలో వేసిన పైర్లు అన్నీ ఎండిపోవడం, పశువులకు కాని, తమ కుటుంబ సభ్యులకు కాని తినడానికి తిండి లేకపోవడం ఈ రోజు మైగ్రేషన్స్కు దారి తీస్తోంది. ఆ మాటకొస్తే, ఇప్పుడే గౌరవ సభ్యులు గుమ్మడి నర్సయ్య గారు చెప్పారు. హైదరాబాదుకు వచ్చే వేలాది మంది, ఇక్కడ పనులు దొరకక, వెనక్కి తిరుగుముఖం పడుతున్నారు, దిక్కు తోచని పరిస్థితులలో వున్నారని చెప్పారు. వారు చెప్పిన దాంట్లో చాలా సత్యముంది. ఎందుకంటే, హైదరాబాదు నగరంలో కూడా లిమిటెడ్గానే ఉపాధి కలుగుతుంది. కొన్ని వేల మందికి ఉపాధి దొరుకుతుంది కాని లక్షల మందికి, కోట్ల మందికి పనులు కలిగే అవకాశం ఈ స్టేట్ క్యాపిటల్లో లేదు. రంగారెడ్డి జిల్లా హైదరాబాదు ప్రక్కనే వుంది. ప్రక్కనే వున్న రంగారెడ్డి జిల్లా కరువు బారిన పడ్డ జిల్లా. ఈ సిటీలో పనులు దొరకక, రంగారెడ్డి జిల్లాలో, ముఖ్యంగా తాండూరు లాంటి ప్రాంతాల నుంచి పూనే, ముంబయి ప్రాంతాలకు వలసలు పోతున్నారు.

ఇంత దారుణమైన పరిస్థితులను ఈ రోజు ఈ రాష్ట్రం, ఈ దేశం ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా ఇది ఎవరి చేతులలోనూ లేని విషయం. ఒక ముఖ్యమంత్రి చేతుల్లో కాని, ఒక ప్రధాన మంత్రి చేతుల్లో కాని, ఒక ప్రతిపక్షనాయకుడు చేతుల్లో కాని లేని విషయం. ఇదంతా కేవలం ప్రకృతి వికటించడం, మనకు అనుకూలించకపోవడం వల్లనే ఈ దారుణమైన పరిస్థితులు

వచ్చాయి. దీనిని కంట్రోల్ చేసే కెపాసిటీ ఎవరికీ లేదు. కరువు ఎఫెక్ట్ అయిన తరువాత, ఏ రకంగా ప్రజానీకానికి, పశు సంపదకూ నష్టం వాటిల్లకుండా మొత్తం ఏ రకంగా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చేయాలి అనేది మన ముందర వున్న సవాలు.

కనీసం కరువైనా ఈ రోజు ప్రతిపక్షాన్ని, అధికార పక్షాన్ని ఏకం చేస్తుందని నేను భావిస్తున్నాను, గట్టిగా నమ్ముతున్నాను. కనీసం ఈ కరువు పరిస్థితులలోనైనా వీరందరూ ఒక ప్లాట్‌ఫైకి వచ్చి, ఈ రాష్ట్రానికి, ప్రజానీకానికి ఏమి చేయగలమని కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం వుంది. నేను ఒకటే కోరుతున్నాను. ఈ రోజు కొంతమంది గౌరవ శాసన సభ్యులు పనిగట్టుకుని అసలు కరువు మీద చర్చ జరపాల్సింది పోయి, కేవలం రాజకీయపరమైన కొన్ని విషయాలను చెప్పడం కూడా జరిగింది. కరువుకు గురైన ఈ ప్రజానీకం తరఫున నా బాధను వ్యక్తపరుస్తున్నాను.

నేను ఒకటే కోరుకుంటున్నాను. కమాన్, ఇదే సమయం. ఈ క్లిష్టపరిస్థితులలో ముఖ్యమంత్రిగారూ, ప్రతిపక్షనాయకుడైన వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారూ కలసి రాష్ట్రంలో పర్యటన చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇద్దరూ కలిసి, రాష్ట్రంలో పర్యటన చేసి ఎక్కడ ఏమి నష్టం జరిగింది, ఏ రకంగా వీరిని ఆదుకోవాలని అసెస్ చేసి, సహాయాన్ని అందిస్తే, ప్రజలు హర్షిస్తారు, నష్టపోయిన వారు ప్రతి ఒక్కరూ సహాయం పొందే పరిస్థితులు కూడా వుంటాయి, కరువు నుంచి బయట పడే పరిస్థితులు కూడా వుంటాయని వారిద్దరినీ నేను సవినయంగా కోరుకుంటున్నాను.

ముఖ్యంగా మనకున్న ఒక విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే, వర్షాలను గురించి, మాన్‌సూన్ రెయిన్స్ గురించి అసెస్ చేసుకోవడం కోసం మనకు కొన్ని అవకాశాలున్నాయి, మనం కొన్ని డిపార్ట్‌మెంట్స్‌ను ఏర్పాటు చేసుకోవడం కూడా జరిగింది. స్టేట్ లెవెల్‌లో అయితే అటువంటి డిపార్ట్‌మెంట్స్ ఏమీ లేవు కాని, ఆల్ ఇండియా లెవెల్‌లో ఇండియన్ మెటీరియలాజికల్ డిపార్ట్‌మెంట్ వుంది, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెట్రాలజీ వుంది, సెంటర్ ఫర్ అట్‌మోస్ఫియరిక్ అండ్ ఓషన్ సైన్సెస్ వుంది. వీటికి అన్నిటికీ పైన ఒక రెప్యూటెడ్ ఇన్‌స్టిట్యూట్, ప్రపంచంలోనే బ్రహ్మాండమైన పేరున్న ఇన్‌స్టిట్యూట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ బెంగుళూరులో వుంది.

ఇటువంటి అన్ని డిపార్ట్‌మెంట్స్ అసెస్ చేసి, ఫోర్‌కాస్ట్ చేసి, వర్షాలు వస్తాయని కాని, లేకపోతే రాకుండా పోతాయని కాని, ఈ సంవత్సరం వాతావరణం ఏ రకంగా వుంటుందని కాని చెబుతాయి. కాని, ఈ ఇండియన్ మెటీరియలాజికల్ డిపార్ట్‌మెంట్ కాని, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెట్రాలజీ కాని, ఎప్పుడూ సరియైన పద్ధతులలో ఫోర్‌కాస్ట్ చేయడం లేదు. టి.ఎల్.కృష్ణమూర్తి అనే ప్రొఫెసర్ ఫ్లోరిడా యూనివర్సిటీలో వున్నారు. వారు ఒక కామెంట్ చేసారు. "I.M.D. has hit the forecasts only five times out of ten years." అని చెప్పారు. అంటే దీంట్లో ఏదీ యాక్యురేట్ కాదు. దీనిని బట్టి ఐ.ఎం.డి. ఏ విధంగా పనిచేస్తోందని తెలుసుకోవచ్చు.

అధ్యక్షా, ఇంకొక విషయం, ఇండియా బాగా it is rich in having data. కాని మన దేశంలో ఇంప్లిమెంటేషన్ చాలా పూర్‌గా వుందని కొంతమంది కామెంట్ చేసారు. ముఖ్యంగా నేను తెలియజేసేది, కరువుపై మనం కేస్ స్టడీ చేయవలసిన అవసరం వుంది. ఆఫ్రికా కాని, బ్రెజిల్ కాని, అమెరికా కాని, ఆస్ట్రేలియా కాని ఇంతకు ముందు ఏ రకంగా కరువులను ఫేస్ చేసాయి, మన దేశంలో ఎప్పుడెప్పుడు కరువులు వచ్చాయి, అప్పుడు ఈ కరువుల నుంచి ఏ రకంగా బయట పడ్డారు అని కేస్ స్టడీ చేయాలి. ముఖ్యంగా ఒక విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 1930లో ఒక బ్రహ్మాండమైన కరువు అమెరికాలోని గ్రేట్ ప్లెయిన్స్‌లో వచ్చింది. ఆ కరువు కాలంలో అమెరికాలో చాలా దుర్భరమైన పరిస్థితులు వున్నాయి. దానిని డస్ట్ బౌల్ స్టార్మ్స్ అని అంటారు. డస్ట్ బౌల్ స్టార్మ్స్‌ను గురించి కూడా మనం అధ్యయనం చేయవలసిన అవసరం వుంది. ఈ రోజు సాయిల్ ఎరోజన్

వల్ల సరియైన మేనేజ్‌మెంట్ లేకపోవడం వల్ల రకరకాలైన పద్ధతులలో ఈ ప్రకృతికి సంబంధించిన వైపరీత్యాలను ఎదుర్కొనే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల, సరియైన స్టెప్స్ తీసుకోకపోవడం వల్ల మనం నష్టానికి గురవుతున్నాము.
మ.2.40

1990లో జరిగిన ఈ విపత్తుకు ఏ రకంగా వారు సజెషన్స్ ఇచ్చారంటే, ఒక కమిటి ఫార్మ్ అయ్యింది. కమిటి ఆఫ్ కాంగ్రెస్ అమెరికాలో ప్రారంభమయిన తరువాత వారు సైంటిస్ట్‌లను పిలిపించారు. సర్ ఎక్స్‌బెన్నెల్, వాల్టర్ క్లేలను పిలిపించారు. వారు సింపుల్‌గా ఒకటే చెప్పారు. ఆ కమిటి మెంబర్స్ కూర్చున్నప్పుడు వారు చెప్పింది ఒకటే. వారుమాట్లాడుకుంటూ కూర్చున్న టేబుల్ మీద టవల్‌ని పరచి దాని మీద నీరు పోశారు. నీరు అక్కడ ఉండింది. తరువాత వెట్ టవల్‌ని తీసి కూర్చున్న వారి టేబుల్ మీద రెండు గ్లాసుల నీరు పోశారు. టేబుల్ దాటి నీరంతా పడిపోయింది. దాని అర్థం ఏమంటే, ఈ టవల్ మాదిరిగా ఏదయితే ఉందో, వర్షపు నీరంతా రన్నాఫ్ కాకుండా అదంతా భూమిలో పోయే పరిస్థితి ఉండాలి. దానినిడెవలప్ చేయాలనే సజెషన్ ఇవ్వడం, 1930 నుండి 1970 వరకూ అమెరికాలో ఈ విధంగా ఆ రకమయిన పద్ధతిలో పనిచేయడం, ఈనాటివరకూ చాలా వరకూ కరువు నివారణ చేయడం జరిగింది. మనకు ఈనాడు చాలా డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. అదృష్ట వశాత్తు గతంలో లేని విధంగా మనకు కరువు నివారణకు వనరులు ఉన్నాయి. ఇప్పుడు భయపడవలసిన అవసరం ఏమీ లేదు. దీనిని సరయిన పద్ధతిలో మ్యానేజ్ చేస్తే దీని నుండి బయట పడడానికి అవకాశం ఉంది.

ముఖ్యంగా సెంట్రల్ గవర్నమెంట్‌కి సంబంధించినంతవరకూ రిలీఫ్‌ఫండ్ ఈనాడు దాదాపు రు.2,196 కోట్లు అక్కడ ఉంది. నేషనల్ కెలామిటి కంటింజెన్సీ ఫండ్ ఎన్‌సిసిఎఫ్ రు.11,000 కోట్లుంది. అదే కాకుండా దాదాపు 63 మిలియన్ టన్నుల ఫుడ్ గ్రెయిన్స్ ఈనాడు ఎఫ్.సి.ఐ దగ్గర ఉంది. ఇంకొక ఆప్షన్ కూడా ఉంది. దాదాపు 60 బిలియన్ డాలర్లు ఉన్నాయి. ఏ విపత్తునయినా ఎదుర్కొనడానికి ఫారెన్ ఎక్స్‌ఛేంజ్ ఉంది. వీటన్నింటిని సక్రమంగా మ్యానేజ్ చేసినప్పుడు మనం గెటోవర్ అవుతాము. ముఖ్యంగా ఈనాడు తమ దృష్టికి తీసుకువచ్చేదేమంటే, మనం దాదాపు తాత్కాలిక చర్యలు తీసుకుంటాము. అలా తాత్కాలికంగా కాకుండా దాదాపు లాంగ్ రన్ ప్లాన్ వేశారు. అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికన్ దేశాలలో జరిగిన విధంగా లాంగ్ రన్ ప్లాన్ వేశారు. ఈనాడు డ్రౌట్ మీద ఉన్న ప్లానింగ్‌లో కొంతవరకూ వెనకబడి ఉన్నాము. కొంతవరకూ చెప్పిన విధంగా, Planning for drought at State level and Federal level is at considerably advanced stage in Australia, Canada and U.S.A. కానీ ఇప్పుడున్న ఈ ప్లానింగ్ కొంతవరకూ ఈ కరువును దృష్టిలో పెట్టుకొని చేయడం లేదు. సెంట్రల్‌లో యూనియన్ గవర్నమెంట్ గురించి అందరికి తెలిసిన విషయమే.

దాదాపు 5 సంవత్సరాలకు రెండు సంవత్సరాలు ఏదో ప్రాంతంలో కరువు తప్పకుండా వస్తుంది. రాయలసీమ ప్రాంతంలో ఎక్కువ. ఇటువంటి ప్రాంతాలు ఈ దేశంలో ఎన్నో ఉన్నాయి. అటువంటి ప్రాంతాల్లో దాదాపు రెండు సంవత్సరాలకొకసారి ఈ కరువు వస్తుంది. దేశ వ్యాప్తంగా 5 సంవత్సరాలకు రెండు సంవత్సరాలు కరువు ఉంటుంది. కాబట్టి ఈ కరువుకు సంబంధించి ప్లానింగ్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈనాడు గౌరవసభ్యులు కొంతమంది తెలియచేశారు. వారంతా ఇప్పుడు ప్రాజెక్టులు కట్టండి, ఇప్పుడే పూర్తి చేయండని అంటారు. ఒకవైపు కొంపలు అంటుకుపోతున్నాయి, అది ఎలా ఉందంటే, కొంప తగులబడేటప్పుడు బావి నీరు త్రవ్వి తగులబడిన కొంపలు ఆర్పండిఅని, బావి త్రవ్వాలి, నీరు పడాలి , ఆర్పాలి. అలా కాకుండా ఏ విధంగా గెటోవర్ కావాలనేది ఆలోచించాలి.

ఈనాడు వలసలు ఈ ప్రాంతాలను పట్టి పీడిస్తున్నాయి. పశు సంపద నాశనం అవుతోంది. నేషనల్ హైవే 7 , కర్నూలు నుండి హైదరాబాదు రోడ్డులో పెబ్బేరులో ప్రతి శనివారం పెద్ద ఎత్తున సంత జరుగుతుంది. ప్రతి శనివారం వందలాది లారీలలో పశువులను వేసుకొని కేరళ, కర్ణాటక, హైదరాబాదు, నాగ్‌పూర్, బొంబాయి మొదలైన చోట్లకు దారుణంగా తీసుకువెళుతూ

ఉంటారు. ఇంకొక విషయం తమ ద్వారా గౌరవ రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. ఒక లారీలో ఈ పశువులు బాగా నిలబడి ప్రయాణమవ్వాలంటే దాదాపు 10,12కన్నా ఎక్కువ పట్టవు. కానీ ఈ పెబ్బేరు సంతలో లారీలను చూసినట్లయితేఈ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను తగ్గించడం కోసం ఈ బ్రతికున్న పశువుల కాళ్లను నరికి సజీవంగా ఉన్న వాటిని దాదాపు ఒక్కో లారీలో 50 నుండి 60 వరకూ పశువులను ఈనాడు బొంబాయి, కేరళ తీసుకువెళుతున్నారు. దాని మీద కచ్చితమయిన నిర్ణయాలు తప్పకుండా తీసుకొనవలసన అవసరం ఎంతయినా ఉంది. ఒక పెబ్బేరు సంతే కాదు. వందలాది సంతలు, తెలంగాణా, రాయలసీమ, సర్కారు జిల్లాలలో జరుగుతూ ఉన్నాయి.

ముఖ్యంగా రెవెన్యూ మంత్రిగారికి తెలియచేసేదేమంటే, దాదాపు ఈ రాష్ట్రంలో ఉన్న 30 శాతం జనాభాకు భూములున్నాయి. 80 శాతం పశు సంపద ఉంది. ఈ విషయాన్ని మరచిపోవద్దు. ముఖ్యంగా దుర్భిక్ష పరిస్థితుల్లో పశువులను రక్షించుకోవలసిన అవసరం ఉంది. డెయిరీ ఇండస్ట్రీని రక్షించుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. అదే ఈనాడు ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది. పశు సంపదను కాపాడే అవసరం ప్రభుత్వానికి ఎంతయినా ఉంది. ఈనాడు ఉపాధి దొరకడం లేదు. ఒక రోజు కూలి పని దొరికితే అది కూడా రు.5, లేక రు.10 కో 15రోజులకు ఒకసారి పని దొరికే పరిస్థితి కూడా లేదు. ఒక రోజు పని దొరికితే దాదాపు నెల రోజులు పని దొరకని పరిస్థితి ఈనాడు గ్రామాలలో ఉంది. అందుకే వారంతా వలస పోతున్నారు. ఈనాడు గ్రామాలలో మిగిలిపోయి ఉన్నవారు ఎవరంటే, ప్రయాణం చేయలేనివారు వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, వికలాంగులు, బాలింతలు మొదలయినవాళ్లుతప్ప పని చేసుకునే శక్తి ఉన్నవారెవరూ లేరు. ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా జిల్లాల్లో ఇటువంటి పరిస్థితి ఉంది. దీని మీద ఖచ్చితమయిన, సమగ్రమయిన సర్వే జరిపించి వలస పోతున్న కుటుంబాలు ఎన్నో ఖచ్చితంగా లెక్కలు వేయవలసిన అవసరం ఉంది.

ముఖ్యంగా ఇంతకుముందు శాసనసభలో చెప్పాను. మనం ఏర్పాటు చేసుకున్న ఈ పావర్టీలైన్ దానిని దారిద్ర్య రేఖగా నిర్ణయించుకున్నాము. ...

( బెల్)

నేను సజెస్టివ్‌గా పోతున్నాను. రాజకీయంగా విమర్శలు చేయడం లేదు. అనవసరంగా కథలు చెబుతూ కాలక్షేపం చేయడం లేదు. I hail from a place which is seriously drought affected. I hail from that. You have to give me ample time. Then only I can justify. I don't speak on cock and bull stories here. I want to give constructive suggestions to the Government. Plasae cooperate. please give me time.
మ.2.50

అధ్యక్షా, వ్యవసాయం రంగం పూర్తిగా దెబ్బతింది. నేను గ్రామాలకు వెళ్లి, పవర్‌కట్ విషయమై కామన్ మ్యాన్‌తో ఇంటరాక్ట్ అయినప్పుడు, వారు రిజర్వాయర్స్‌లో నీరు లేకపోవడం వల్ల కరెంట్ ఇవ్వలేకపోతే ఏవరేమి చేస్తామని చెప్పారు. అదష్టవశాత్తు, మనం ఈ రాష్ట్రంలో జన్మనెత్తాము. మన రాష్ట్రంలో రెండు జీవ నదులు, 38 చిన్న, చిన్న నదులు ఉన్నాయి. ఏ రాష్ట్రంలోను ఇన్ని నదులు లేవు. జీవనదులైన కృష్ణా, గోదావరులు రాష్ట్రంలో ప్రవహిస్తుంటే, కృష్ణా నది ఎగువ ప్రాంతాల్లో ఉన్న కర్నాటక, మహారాష్ట్రల వారు దురదృష్టవశాత్తు డ్యామ్ కట్టి నీటి జీవాన్ని తీసివేశారు. వర్షాలు లేని పరిస్థితి ఉంది. రిజర్వాయర్స్‌లో, నదుల్లో నీరు లేదు. బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పారు. శ్రీశైలం లో ఉన్న పాతళ గంగలో ఒక పచ్చ బండ ఉందని, ఇదే పరిస్థితులు కొనసాగితే ఆ పచ్చ బండ బైట పడుతుందేమో అని మా రాయల సీమ ప్రాంత వాసులు అనుకొంటుంటారు. కృష్ణా నది జీవనది. నేడు అది నిర్జీవంగా తయారైంది. పవర్ జనరేషన్ లేకుండా పోయింది.

శ్రీమతి ఇందిరాగాంధీ గారు మెదక్ నుండి పార్లమెంట్ సభ్యురాలిగా ఎన్నికైనప్పుడు, మెదక్‌లో ఒక న్యూక్లియర్ పవర్ జనరేషన్ ప్లాంట్‌ని ఏర్పాటు చేయాలనే ప్రపోజల్ వచ్చింది. కానీ దారుణంగా ఆ రోజు అబ్జక్షన్స్ పెట్టి, న్యూక్లియర్ ప్లాంట్ అక్కడ ఏర్పాటు కానీయకుండా చేశారు. అది తమిళనాడు లోని కల్పాకం కి తరలి వెళ్లింది. ఆ విధంగా అది రానీయకుండా తప్పు చేశారు. దాని వల్ల ఎన్నో రకాలుగా నష్టపోయాము. తమిళ నాడు లోని కల్పాకం ప్లాంట్ ఎంత పవర్ జనరేట్ చేస్తోందో ఆలోచిస్తే తెలుస్తుంది. అటువంటి అసెట్ అది అని తెలియజస్తున్నాను. అంత పెద్ద ఆస్థిని పోగొట్టుకొన్నాము. కృష్ణలో నీరు లేదు. గోదావరిలో ఈ సంవత్సరం కొంత నీరు వుంది. భవిష్యత్తులో, ఏ రకమైన దారుణమైన పరిస్థితి వస్తుందో ఏమో తెలియడం లేదు. న్యూక్లియర్ పవర్ స్టేషన్‌ని పోగొట్టుకొన్నాము. అటువంటి వాటి గురించి మనం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది.

వరంగల్, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో రెండు సంవత్సరాల క్రితం ఒక ఎకరం భూమి 50వేలు ఉంటే, నేడు 5 వేల రూపాయలకు అమ్ముకొందామన్నా కొనే నాథుడే లేడు. ప్రకృతి కరుణించకపోవడం వల్లే ఇట్లా జరుగుతోందని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో త్రాగునీటి సమస్య ఏర్పడింది. హైదరాబాద్‌లో ఇక్కడున్న జనమే ఉంటే ఇబ్బంది ఉండేది కాదు, కానీ రెండింతల జనాభా ప్రక్క ప్రాంతాల నుండి రావడం వల్ల వచ్చింది. అనేక సమస్యలు ఈ సిటీల్లో తయారౌతున్నాయి. బోర్ వెల్స్ రోజు రోజుకి డ్రై అవుతున్నాయి. వారం వారం వందలు, వేల బోర్లు డ్రై అవుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఈ పరిస్థితి ఉంటే, మే, జూన్‌లలో ఎట్లా ఉంటుందో. జూన్‌లో ఎర్లీగా వర్షాలు రాకపోతే, పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ముందే అంచనా వేసుకోవాలని కోరుతున్నాను. ఆ విధంగా ఒక ప్లాన్‌తో వెళ్లాలని చెపుతున్నాను. 2లక్షల67వేల బోర్ వెల్స్ ఉంటే అందు దాదాపు పది వేల బోర్ వెల్స్ డ్రై అవుతున్నాయని రెవెన్యూ మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారంగా తెలుస్తోంది.

ఛైర్మన్ :- కంక్లూడ్ చేయండి.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి :- I have taken only 20 to 25 minutes. Kindly give me some more time. 1977వ సంవత్సరంలో U.N. World map of Desertifiction తయారు చేశారు. దానిని రెవెన్యూ మంత్రి గారు అధ్యయనం చేయాలి. ఆ మ్యాప్‌లో మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. 1976వ సంవత్సరంలో ఇంగ్లాండ్ లో దారుణమైన డ్రౌట్ వచ్చింది. ఆ దేశం అనేక రకాలైన సమస్యలను ఎదుర్కొంది. 1976లో 'డ్రౌట్ యాక్ట్'ని అక్కడి పార్లమెంట్ పాస్ చేసింది. దానిని అధ్యయనం చేయాలని కోరుతన్నాను. కొంత వరకు అది ఉపయోగపడగలదేమో చూడాలి. ఆ లైన్స్‌లో ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మహారాష్ట్రలో ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ఉంది. అన్ని రాష్ట్రాల కంటే అక్కడ బాగా అమలౌతోంది. దానిని అధ్యయనం చేసి, దాంట్లోని మంచిని తిసుకొంటే కొంత వరకు ఉపయోగం ఉండగలదని తెలియజేస్తున్నాను. 1998-99వ సంవత్సరంలో ఎస్.ఆర్. హాషిమ్ అనే ఒక మెంబర్ ప్లానింగ్ కమీషన్ కి ఒక థీసెస్ సబ్మిట్ చేశారు. దానికి ప్లానింగ్ కమీషన్ ఆమోదం తెలిపింది. కానీ యింప్లిమెంట్ చేయలేదు. దానిని అధ్యయనం చేస్తే రాష్ట్రానికి, దేశానికి ఉపయోగం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఒకే ఇంట్లో, నాలుగు, ఐదు బోర్లు వేస్తున్నారు. ఒకటి ఫెయిల్ అయితే మరొకటి వేస్తున్నారు. దీనికి నియంత్రణ లేదు. ముంబాయి సిటీలో బోర్‌వెల్స్ వేయాలంటే దీంట్లో నియంత్రణ ఉంది. దీనికి గాను ఒక చట్టం ఉంది. ఈ చట్టాన్ని ఖచ్చితంగా అధ్యయనం చేయాలని కోరుతున్నాను.

మన దేశంలో చాలా మంది నిపుణులు, సైంటిస్టులు ఉన్నారు. It is a classical case of data rich and poor country. అది అక్కడ వచ్చిన లోపము. దీంట్లో డా.ఎమ్.ఎస్. స్వామినాథన్‌గారు చాలా విషయాలు చెప్పారు. ఆయన సజషన్స్

కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. అది కాకపోతే, స్వామినాథన్ గార్ని పిలిపించి ఒక సెమినార్‌ని ఏర్పాటు చేసి ఆయనతో ఇంటరాక్ట్ అయితే మేలు జరుగుతుందని తెలియజెస్తున్నాను. అట్మాస్ఫియరిక్ డ్రౌట్, సాయిల్ డ్రౌట్ అనే రెండు రకాలైన డ్రౌట్ కండిషన్స్ వస్తాయి. రెండూ ఒకేసారి వస్తే చాలా దుర్భరమైన పరిస్థితులు ఉంటాయని తెలియజేస్తున్నాను.
మ. 3.00

ఈ రోజు దేశ వ్యాప్తంగా ను, రాష్ట్ర వ్యాప్తంగాను ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామును తీసుకోవడం జరిగింది. దానికి తోడు ఫుడ్ ఫర్ న్యూట్రీషియన్‌ను కూడా తీసుకోవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఫుడ్ ఫర్ వర్క్ అనే కార్యక్రమం ఎందుకంటే అది దాదాపు వృద్ధ జనాలకు, ఫిజికల్లీ హ్యాండీ కాప్‌డ్‌లకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలు, పని చేయలేని స్థితిలో వున్న వారికోసం ఈ ఫుడ్ ఫర్ న్యూట్రీషియన్ కార్యక్రమం తయారు చేయాలని తెలియ జేస్తున్నాను. ముఖ్యంగా ఢిల్లీ బేస్ట్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ వారు చైనాలో ఒక రైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అక్కడికి ఎవరు పోయినా ఇన్ఫర్మేషను వస్తుంది. దానిని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో మోడల్ గా ప్రతి గ్రామంలో ఈ రైన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఒరిస్సాలో డ్రౌట్ మీద ఒక ప్రాజెక్ట్‌ను తయారు చేయడం జరిగింది. దానిని ఒరిస్సాలోని కోరాపుట్ గ్రామంలో ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతం ఎప్పుడూ కూడా డ్రౌట్ ఎఫెక్టెడ్ ప్రాంతం . అక్కడ ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. అందులో సీడ్ బ్యాంక్, వాటర్ బ్యాంక్, గ్రైన్ బ్యాంక్ లను ఏర్పాటు చేశారు. దీనిని అధ్యయనం చేసి , ఇందులోని మంచినంతా ఎస్టాబ్లిష్ చేసినట్లైతే కరువును ఎదుర్కొనడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. గ్రౌండ్ వాటర్ శాంక్చ్యురీస్ ప్రతి గ్రామంలోనూ ఏర్పాటు చేయాలి. వీటిని ఎప్పుడూ ఎక్స్‌ప్లాయిట్ చేయకుండా వుండాలి. నార్మల్ రెయిన్ ఫాల్ వున్నా , త్రాగు నీటి సమస్య లేకపోయినా కూడా వీటి నుంచి నీరు వాడుతున్నారు. అలా కాకుండా నియంత్రణ చేసినట్లైతే , డ్రౌట్ సమయంలోనే వీటిని వాడుకొన్నట్లైతే బాగుంటుంది.

ఎట్టి పరిస్థితిలోనైనా రైతులను ఆదుకునే మార్గం క్రాప్ ఇన్స్యూరెన్స్ మాత్రమే. గ్రామాలలో ఇది రైతులకు బాగా సహాయ పడతుంది. బాగా ఉపయోగ పడుతుంది. అయితే కార్యక్రమాలు కూడా సక్రమంగా అమలు జరగడం లేదు. కనుక ఈ విషయమై ఒక డిబేట్ జరపాలి. ఈ విషయాలపై తగు శ్రద్ధ వహించ వలసిందిగా రెవిన్యూ మినిస్టరు గారిని, అగ్రికల్చర్ మినిస్టరు గారిని కోరుతున్నాను. అమెరికాలో ఫెడరల్ క్రాప్ ఇన్స్యూ రెన్స్ అనేది ఒకటి వుంది. దాని అందులో చేపడుతున్న పద్ధతులను మన రాష్ట్రంలో పెట్టినట్లైతే బ్రహ్మాండమైన ఫలితాలు మనకు వస్తాయి. ఆ విధంగా చేసినట్లైతే ఈ కరువు పరిసితులలో నష్టం వచ్చినపుడు, కష్టం వచ్చినపుడు ఈ ఇన్స్యూరెన్స్ ప్రజలను ఆదుకుంటుందని తెలియజేస్తున్నాను. అదే కాకుండా ఈ రాష్ట్రానికే కాదు మొత్తం దేశానికి కరువుతో సబంధం వుంది. కాబట్టి జాతీయ కరువు విధానాన్ని ఏర్పాటు చేయాలని తెలియజేస్తున్నాను. కాబట్టి ఒక జాతీయ కరువు విధానాన్ని కేంద్ర ప్రభుత్వ ఇనిసియేషన్‌తో తీసుకుని రావలసి వుందని, అలాంటి కార్యక్రమాన్ని తయారు చేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, మన రాష్ట్రమే కాదు మొత్తం దేశంలో 12 రాష్ట్రాలు కరువుతో కూరుకు పోయి ఉన్నాయన్నారు. ఈ 12 రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ కరువును ఏ విధంగా ఎదుర్కోవాలన్న విషయాలకు ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలంటున్నాను. ఆ విధంగా చేసినట్లైతే కేంద్రం నుంచి రాష్ట్రాలకు, జిల్లాలకు కూడా సహాయం పొందే అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను.

ఉపాధి విషయానికి వస్తే జిల్లా లెవెల్‌లో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీలు వున్నాయి. వాటిని గ్రామాల స్థాయిలో కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. అలాగే క్యాటిల్ రి హెబిలిటేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈనాడు గ్రామాలలో ఎలక్ట రోల్స్ అంటూ ఫొటో ఐడింటిటీ కార్డులు అంటూ తిరుగుతున్నారు. నిజానికి మనం ఆలోచించినట్లైతే గ్రామాలలో ప్రజలు ఎక్కడ వున్నారు? దాదాపు 50 శాతం జనాభా గ్రామాలలో లేదు. అలాంటపుడు ఫొటో ఎన్‌రోల్‌మెంట్ నిమిత్తం ఓటర్స్ దొరకడం లేదని అక్కడకు వెళ్లిన అధికారులు అనడంలో తప్పులేదు. నేను ఎన్‌రోల్

మెంట్ అన్నది  కరువుకు గురి అయిన  ప్రాంతాల లిస్టు తయారు చేయడం కాదు,  ఆయా ప్రాంతాలలో ఎన్ని కుటుంబాల వారు కరువుకు గురి అయ్యారన్న లిస్ట్ తయారు చేయాలని తెలియజేస్తున్నాను.

మనం కరువులో పెంక్షన్స్ ఇస్తున్నాము.  గ్రామ సభలు జరిపి  అందులో పెన్షన్స్ ఇస్తున్నారన్నారు.  తాత్కాలికంగా అయినా కరువులో కూరుకు పోయిన ప్రాంతాలలో కుటుంబాల వారికి  బియ్యం కార్డులు ఇవ్వాలని కోరుతున్నాను.  ఆ విధంగా చేయడం ద్వారా కొంత మందికి అయినా మనం సహాయం చేసిన వాళ్లం అవుతామని  తెలియజేస్తున్నాను.  మొన్న శ్రీ వాజ్‌పాయ్ గారి జన్మదినం. ఆ రోజు  సుజలధార అనే  ఒక ప్రిస్టేజియస్ స్కీమును  ఎనౌన్స్ చేశారు.  దానిలో దాదాపు మనం 10 శాతం డబ్బు  కడితే 90 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.  దానితో ఎంతో ఆశపడి దాదాపు రూ. 4 కోట్లను మేము  మొబిలైజ్ చేయడం జరిగింది.  కానీ ఇంతవరకూ  ఆ స్కీము శాంక్షన్ కాలేదు.  వాటిని ఖచ్చితంగా శాంక్షన్ చేయించినట్లైతే  కొంతవరకు త్రాగు నీటి  సమస్య తీరుతుందని తెలియజేస్తున్నాను.

ఈ నాడు  అన్ని శాఖలకు మంత్రులు వున్నారు.  మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్‌లకు, అగ్రికల్చర్‌కు, స్పోర్ట్స్‌కు అన్నిటికీ మంత్రులు వున్నారు.  కానీ త్రాగు నీటి విషయంలో మాత్రం మంత్రి లేరు.  కాబట్టి  అందుకుగాను ఒక ప్రత్యేక పోర్ట్‌ఫోలియోను  క్రియేట్ చేసి, దానికి ఒక మంత్రి గారిని పెట్టినట్లైతే  ఖచ్చితంగా డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లెం తీరుతుందని  , ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.  గంగా ,  కావేరీ నదులను అనుసంధించడం ఒక్కటే మన రాష్ట్రంలో  శాశ్వత కరువు నివారణ పథకానికి  మార్గం .  కాబట్టి దానిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఆ విధంగా నదులను అనుసంధించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని , లేనట్లైతే గడ్డుపరిస్థితులను  ఎదుర్కోవలసి వుంటుందని తెలియజేస్తున్నాను.

ఈ రోజు కరువు నివారణ నిమిత్తం సభ్యుల  ఏవైతే సూచనలు చేయడం జరిగిందో వాటన్నింటినీ  ప్రభుత్వం పరిశీలించాలని నేను  కోరుతున్నాను.  వాటిని అధ్యయనం చేసినట్లైతే కొంతవరకు అయినా మనకు  పరిస్థితులు అనుకూలిస్తాయని, రాష్ట్రంలో సమర్థులైన నాయకులు  వున్నారు . కాబట్టిసభ్యులు చెప్పిన వాటిపై సమగ్రంగా  పరిశీలన చేసి జాతీయ కరువు  విధానాన్ని ఏర్పాటు చేయాలని  కోరుతూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ  సెలవు తీసుకుంటున్నాను.  జై కిసాన్, జై జవాన్ .

శ్రీమతి జి. అరుణ కుమారి(చంద్రగిరి):-  అధ్యక్షా, ఈనాడు మొత్తం  ఆంధ్ర రాష్ట్రం  కరువు కోరలలో చిక్కుకుంది. అందులో ముఖ్యంగా రాయలసీమ, చిత్తూరు జిల్లాలలో గడచిన మూడు  నాలుగు సంవత్సరాలుగా జనులు, రైతులు అందరూ కూడా కరువుతో చాలా బాధపడుతున్నారు.  ఈనాడు వున్న వర్షాభావ పరిస్థితులలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. నీటి ఎద్దడి చాలా తీవ్రంగా వుంది.  ఈ నీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది.  90 శాతం గ్రామాలలో పూర్తిగా  భూగర్భ జలాలు అడుగంటాయి.  నీటి  ఎద్దడి చాలా తీవ్రంగా వుంది.  మహిళలందరూ  బిందె నీటి కోసం  ఎన్నో మైళ్లు నడచి పోవలసిన దుర్భర పరిస్థితులకు గురవుతున్నారు.  కరువు కరువు అనుకోవడం తప్ప దీనికిగాను ప్రభుత్వం ప్రత్యామ్నాయ  చర్యలను నేటినీ  చేపట్టడం లేదు.  అందుకు నేను చాలా విచారిస్తున్నాను.

మ.3.10

(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

కరువు నివారణ, నీరు, మీరు ప్రోగ్రాము అన్నారు.ఇంకుడు గుంటలు తవ్వారు కాని ఇంకింది నీరు కాదు 1200 కోట్ల రూపాయలు  ఇంకిపోయాయని చెప్పి ప్రముఖంగా పత్రికల్లో రావడం చూశాము, 1200 కోట్ల రూపాయలు కాదు 1600 కోట్లరూపాయలు  ఇంకిపోయింది.  దీనివల్ల ప్రయోజనం లేకపోయింది సాంకేతికమైన సమంజసమైన పనులు చేపట్టలేదు.

ప్రచారం ఆర్భాటలకే పరిమితమైపోయింది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. జలయజ్ఞం అన్నారు జనాల్ని అందర్నీ చెరువుల్లో కాపురం పెట్టించారు. జె.బి.లో ట్రాక్టర్లను పరుగెత్తించారు. మంత్రులు, అధికారులు జె.బి. ఫొటోలు తీసుకొని పత్రికల్లో ప్రముఖంగా ప్రచురించుకొని మహాదానందంపడిపోవడం తప్పా జనాలకి ఏమి లేదు చెప్పడానికి చాలా చింతిస్తున్నాను. చెరువుల్లో పూడిక తీశారు గట్లు వేయడం మర్చిపోయారు. ఫీడర్ చానల్సువుంటే సప్లయి చానల్సు లేదు, సప్లయి చానల్సువుంటే ఫీడర్ చానల్సు లేకుండా జలయజ్ఞం జరిగిపోయింది. ఈ కాంటూరు కందకాలవల్ల ఏమి లాభంలేదని చెప్పి వచ్చిన కొంత వర్షం కురిసినా కూడా కాంటూరు కందకాలు త్రవ్విన దానివల్ల చెరువుల్లోకి రాకుండా అడవుల్లో ఇంకిపోయి భూగర్బ జలాలు ఎక్కువగా పెంచలేకపోయాము. ముఖ్యంగా జల యజ్ఞం చేసినప్పుడు పరుగిడే నీటిని ఆపండి, ఆపిన నీటిని భూమిలోకి వచ్చేటట్లు చూడండి. భూగర్బ జలాలు పెంచండి అని స్లోగన్లు హోరెత్తించారు. కాని జలాల్ని ఎక్కడ ఆపగల్గుతున్నామని పెద్ద ప్రశ్న తయారు అయింది. చిత్తూరు జిల్లాలో పడమట ప్రాంతాల్లో నీరు అంతా ప్రక్క రాష్ట్రాలకు వెళ్లిపోతుంది. తూర్పు ప్రాంతాలలోని నీరు ఎవ్వరికి ఉపయోగపడకుండా వృధాగా సముద్రంలో కలసిపోతావుంది. చిత్తూరు జిల్లాలో అత్యంత దారుణమైన పరిస్థితులలో 8 మధ్య తరహా ప్రాజెక్టులు ఉన్నాయి. మల్లెలమడుగు రిజర్వాయర్, ఆర్ అండ్ ఆర్ కృష్ణాపురం ప్రాజెక్టు, స్వర్ణముఖి ఆయకట్టు, సిద్దలగండి ప్రాజెక్టు, బహుదానది రిజర్వాయర్, పెద్దేర్ రిజర్వాయర్, ఇవిఅన్నీ ఏ మాత్రం సాగు సదుపాయలు లేని చిత్తూరు జిల్లా రైతాంగాన్ని ఇంతో, అంతో ఆదుకొంటున్నాయి. నీటిపారుదల సదుపాయాలు లేని చిత్తూరు జిల్లాలో ఈ ప్రాజక్టువల్ల వరి,చెరకు, వేరుశనగ, పంటలు పండించుకుంటున్నారు. కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించిన నీటిపారుదల ప్రాజెక్టులు మరమత్తులు నోచుకోలేకపోతున్నాయి. నీటిని పూర్తి స్థాయిలో చేపడితే మరి కొన్నీ వేల ఎకరాలకు సాగునీటి సదుపాయం అందించేందుకు వీలుటుంది. ఇలా సాంకేతిక పరమైన సమంజసమైన పనులు చేపట్టలేకపోవడంతో ఇంత కరువును ఎదుర్కొవలసి వచ్చింది. గాలేరు-నగరి అన్నారు అది గాలిలోనే కలసిపోయింది.హంద్రీ-నీవా ఎన్ని సంవత్సరాలైనా సర్వేలోనే వుంది. ఆఫీసులు పెట్టినారు, అధికారులు జీతాలు మటుకు తీసుకుంటున్నారు. అయినా ఆ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందో కూడా ఇంతవరకు తెలియడం లేదు. రైతులు ఎవ్వరు కూడా పంటలు పండించుకోలేక పోతున్నారు. చిత్తూరు జిల్లాలో చాలా దయనీయమైన పరిస్థితులు ఉన్నాయి. చెరువులు నిట్టనిలువునా ఎండిపోయాయి, గానుగలు ఆడించుకొనే పరిస్థితులు లేకుండా రైతుల చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వానికి చెప్పేది ఒకటే జనజీవన స్రవంతిలో ఉండే రైతు కనుక నిర్వీర్యం అయితే ఈ ప్రభుత్వం ఎందుకు పనికి రాకుండా పోతుందనేది ప్రతి ఒక్కరు నమ్మాల్సిన సిద్దాంతం . రైతుకోసం మనం ఏమి చేస్తున్నాము అనేది తిరిగి చూసుకుంటే చదువుకున్న యువకులు వీదిన పడుతున్నారు. బి.ఎ. బిఇడి చేసిన వాళ్లు అసెంబ్లీ ముందు ధర్నాలు చేయడంతోనే సరిపోతుంది. గ్రామల్లో 75 శాతం రైతులు వుంటే 25 శాతం రైతు కూలీలు ఉన్నారు. కాని వీళ్ల అందరికి అన్ఎంప్లాయిమెంటు పరిస్థితి వచ్చింది. రైతు పచ్చగా వుంటే వీళ్లుఅందరు వలసపోవలసిన అవసరం లేదు. రైతులు అందరు కూడా వలసపోయే దుర్బర పరిస్థితి వుంది. పొలాలు ఎండి, మాడి మసి అయిపోయి, అడుగంటిపోయిన భూగర్బ జలాలు, నెర్రెలు పోయినటువంటి చెరువులు కనిపిస్తున్నాయి. ఒక శాశ్వత మంచినీటి ప్రాజెక్టుని మా జిల్లాలో ఇంతవరకు తెచ్చుకోలేకపోయాము. రైతు అనేవాడు లేకపోతే ఇవాళ అంతా అన్ఎంప్లాయిమెంటు వచ్చి రైతుకూలీలు అంతా పట్టణాలకు వెళ్లే దుర్భరమైన పరిస్థితులో ఉంటున్నారు. రైతునుకాపాడాలంటే ప్రాజెక్టులు సత్వరంపూర్తి చేయాలి. చెక్డ్యామ్, వాటర్షెడ్సు అంటున్నారు, చెక్డ్యామ్కు మినిమమ్ ఇంత అయితేనే ఇచ్చేదానికి అవుతుంది లేకపోతే లేదు అంటున్నారు. మంచి కాలవలు ఆయకట్టు ఉండే చోట పెద్ద చెక్డ్యామ్ పెడితే ఎన్నో వేల ఎకరాలు అభివృద్దిలోకి వస్తాయి. కార్యకర్తలను ఉద్దరించడానికి లక్షా, రెండు లక్షల రూపాయలు ఇచ్చి కంటి తుడుపు చర్యగా అది కాంట్రాక్టర్లు తినడం జరుగుతావుంది. చెక్డ్యామ్లు పూర్తి కావడం లేదు, దీనివల్ల రైతులకు ఒరిగింది ఏమి లేదు. నా నియోజకవర్గంలో పులిచెర్ల మండలంలో గోగులమ్మ వంక క్రింద రెండు వేల ఎకరాలు సాగు అవుతుంది. 1100 ఎకరాలు నంజా, 900 ఎకరాలు పుంజా భూములు ఉన్నాయి. ఎత్తిపోతల పథకం క్రింద ఐడిసి వారు చేశారు. ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు ప్రాజెక్టు కట్టే దాని కోసం కోటి రూపాయలు కావాలని అడిగారు, ఎస్టిమేట్సు అన్నీ రెడిగా ఉన్నాయి, కాని డబ్బు లేదు. ఈ ప్రభుత్వం ఒక్క పైసా కూడా శాంక్షన్ చేయలేకపోయింది. మొత్తం నాలుగు కోట్ల రూపాయలు బడ్జెటు పెడితే పులిచర్ల మండలంలో మూడు భాగాల్లో 17, 18 పంచాయితీలు నీటి ఎద్దడి లేకుండా రైతులు అందరూ సాగుచేసుకోడానికి వీలు

ఉంటుంది. ఇది ఒక ఉదాహరణగా చెప్పాను. ఇలాంటివి ఎన్నో చెరువులు, కాలువలు ఉన్నాయి ఐరాల మండలంలో అయితే 30 లింక్ చెరువులు ఉన్నాయి దానికి ఒక పెద్ద సప్లయి చానల్ తీసుకుందాము అంటే మండలం మొత్తం కూడా కవర్ అయ్యే పరిస్థితి వుంది. చెరువులు, ప్రాజెక్టులు మరమత్తులు చేసుకుంటే రైతులకు ఇంత దుర్భరమైన పరిస్థితి వచ్చేది కాదు. త్రాగు నీరు కూడా చాలా కరువు అయిపోయింది. చంద్రగిరి మండలంలో కళ్యాణి డ్యామ్ వాటర్ అంతా చుట్టుప్రక్కల రైతుల అందరు కూడా దయతో మంచి భావంతోటి డ్యామ్‌కు పర్మిట్ ఇవ్వడం జరిగింది. కళ్యాణ్ డ్యామ్ కట్టినప్పుడు రైతులు అందరిని కూడా ఒప్పించారు. వారి అందరికి కూడా కళ్యాణి డ్యామ్ వస్తే సాగునీరు భూగర్భ జలాలుపెరుగుతాయని చెప్పడం జరిగింది. రైతులు నమ్మారు. కాని ఆఖరున సీసము, సున్నం పోసి కట్టిన దానివల్ల స్వీ పేజీ వాటర్ తగ్గిపోయి భూగర్భ జలాలు చాలా అడుగంటిపోయాయి. ఈ రోజు చంద్రగిరి ప్రాంతంలో నీరు లేకుండా చుట్టుప్రక్కల 79 గ్రామాల్లో నీటి ఎద్దడితో అవస్థ పడుతున్నారు. ట్యాంకర్సు కూడా కల్పించలేకపొయినారు. మండల సమావేశంలో రిజల్యూషన్ పాస్ చేసి ఆ నాటి మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి పంపించడం జరిగింది. ఇంతవరకు సమాధానం కాని స్పందన కాని లేదు. మా జిల్లా మంత్రిగారు వస్తారు మేము నీరు కావాలని, స్కీమ్స్ కావాలని అడిగితే ముందరే వారే మొదలు పెట్టేవేస్తారు. మన జిల్లా అంత కరువు ప్రాంతం ఈ జిల్లా మొత్తం కరువు జిల్లాగా డిక్లేర్ చేయాల్సిందే, ఎన్నో కబుర్లుచెప్పి ఆయన వచ్చేస్తారు. తరువాత ఇన్‌చార్జ్ మంత్రిగారిని అడిగితే బలవంతపు వసూళ్లు ఆపండి, నీటి ట్యాంకర్సు ఎక్కువగా ఇవ్వండని చెబుతారు. ముఖ్యమంత్రిగారు కోపరేటివ్ బ్యాంక్ బకాయిలు వసులు చేయవద్దు అనిచెప్పారు. డిడిఆర్‌సి మీటింగ్‌లో ఇన్‌చార్జ్ మంత్రిగారు బలవంతపు వసూళ్లు ఆపండి అంటున్నారు.

మ.3.20

రోజు బలవంతపు వసూళ్లకు వెళ్లటం, వేలం వేయటం జరుగుతోంది. చెరుకు గానుగల్లో ఉండే క్రషర్ బెల్ట్స్ కూడా తెంపుతున్నారు. ఇవన్నీ జరుగుతుండటం చూసి రైతులు చాలా కన్‌ఫ్యూజన్‌లో పడిపోతున్నారు. ఆర్డర్స్ పంపించం ఏమిటి, ఇక్కడ బలవంతపు వసూళ్లు చేయటం ఏమిటి అనే విషయంలో రైతులు అంతా చాలా కన్‌ఫ్యూజన్‌తో ఉన్నారు. దీనిగురించి ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ నిధుల కొరత లేదని, ఆకాశానికి హద్దే లేదని అంటున్నారు. చంద్రగిరి ముఖ్యమంత్రిగారి జన్మస్థలం. అక్కడి ప్రజలు నీటికి ఎంత కటకటలాడుతున్నారో నాకంటే వారికే బాగా తెలుసు. ఇకనైనా తప్పనిసరిగా చంద్రగిరికి కళ్యాణి డ్యామ్‌నుండి వాటర్ ఇప్పించాలని కోరుకుంటున్నాను. పైలట్ ప్రాజెక్ట్స్ అన్నారు. 10% ప్రజల ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంటే వాటర్ స్కీమ్స్ ఇస్తామని అన్నారు. రూ.6 లక్షల స్కీమ్ ఏదైనా చేపట్టాలంటే తప్పనిసరిగా రూ.60,000 వారు కట్టాలి. తినటానికే తిండిలేక వలసపోయే తరుణంలో రూ.60,000 కాదు కదా రూ.600 కూడా కట్టలేరు. అయినప్పటికీ కొంతమంది ముందుకు వచ్చి ఏదైనా కొంత డబ్బు కట్టుకుంటామంటే దానికి కూడా మినిమమ్ ఇంతైతేనే ఇస్తామని, లేకపోతే లేదని అంటున్నారు.

మేడమ్ స్పీకర్: ముగించండమ్మా.

శ్రీమతి జి. అరుణకుమారి: కరువుపైన మా ఫీలింగ్స్ చెప్పుకోకపోతే ఎట్లా? ఒక్కొక్కరికీ గంటా, రెండు గంటలు ఇచ్చారు. మేము కూడా చెప్పుకోవాలి కదా?

మేడమ్ స్పీకర్: త్వరగా క్లోజ్ చేయండి, చాలామంది సభ్యులు ఉన్నారు.

శ్రీమతి జి. అరుణకుమారి: మా జనాల వాణి కూడా ఇక్కడ వినిపించాలి కదా?

మేడమ్ స్పీకర్: అందుకే మీకు అవకాశం ఇచ్చాను. మీరొక్కరే మాట్లాడాలంటే ఎట్లా? 16 మంది సభ్యులు ఉన్నారు. 8 మంది టి.డి.పి., 8 మంది కాంగ్రెస్ సభ్యులు ఉన్నారు. ఎంతమంది అయితే అంతమంది చేత మాట్లాడించి 6 గంటలకు క్లోజ్ చేస్తాను.

శ్రీమతి జి. అరుణకుమారి: చాలా ప్రాజెక్ట్స్ కట్టుకోలేకపోయాము. కొంతమంది ముందుకువచ్చినప్పటికీ మేము ఇంతైతే చేస్తాము, లేకపోతే లేదని అంటున్నారు. ఇంతకుముందు ఎమ్.ఎల్.ఎ.లకు ఫండ్స్ ఉండేవి. ఇంతకుముందు సెంట్రల్ ఫండ్స్ ఎమ్.ఎల్.ఎ.లకు వస్తే అందులో 10% లేక 15% మేము కడితే ఆ ట్యాంక్స్ అన్నీ అయ్యేవి. గతంలో వాటర్‌స్కీమ్స్ అన్నీ అట్లా చేసేవారము. కాని ఈసారి ఎమ్.ఎల్.ఎ.లకు, పంచాయితీలకు డబ్బులు లేవు. ఏ డబ్బు లేకుండా అన్నీ జన్మభూమికి తరలించారు. కాని ఆ జన్మభూమిలో ఒరిగింది ఏమీలేదు. వృద్ధాప్యపు పెన్షన్స్ , విడో పెన్షన్స్ కోసం వచ్చేవారు తప్ప ఎవరూ రావటంలేదు. ఆ పెన్షన్స్ కూడా అందరికీ ఇవ్వటంలేదు. వృద్ధాప్యపు పెన్షన్స్ ఇస్తారని వృద్ధులు 10, 15 మంది వెళ్లినప్పుడు ఆ 15 మందిలో ఒకరికో, ఇద్దరికో ఇచ్చి మిగిలినవారికి తరువాత చూస్తామని అంటున్నారు. కరువు నివారణ చర్యలు ఏమాత్రం తీసుకోవటంలేదు. ఎమ్.ఎల్.ఎ.లకు ఇచ్చే ఫండ్స్ తప్పనిసరిగా పునరుద్ధరిస్తే వాటర్ ట్యాంక్స్‌కు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి ఫినిష్ చేయటానికి అవకాశం ఉంటుంది.

మా జిల్లాలో అప్పుడెప్పుడో కరువు వచ్చినప్పుడు డెయిరీ పెట్టారు. ఈ విషయం ఇంతకుముందు కూడా నేను అసెంబ్లీలో ప్రస్తావించటం జరిగింది. డెయిరీ డెవలప్‌మెంట్, పౌల్ట్రీ అగ్రికల్చర్ బేస్డ్ ఇండస్ట్రీస్. ఇవి మహిళలే నడుపుకోగలిగిన ఇండస్ట్రీస్. గ్రామాల్లో ఉన్న ప్రజలందరూ పట్టణాలకు వలసపోయే సమయంలో ఈ ఇండస్ట్రీస్ వారిని గ్రామాల్లో ఉంచేవిధంగా కాపాడటం జరిగింది. గుజరాజత్‌లోని ఆనంద్ డెయిరీ దేశంలో మొదటిస్థానంలో ఉండగా రెండవ స్థానంలో మా చిత్తూరు డెయిరీ ఉండేది. 2,40,000 లీటర్ల కలెక్షన్ రోజుకు ఉండేది. కాని ప్రైవేటు సంస్థల మూలంగా అది 5,000 లీటర్లకు పడిపోవటం జరిగింది. దానిని ఇప్పుడు మూత వేయటం జరిగింది. మహిళలందరూ ఉపాథిని కోల్పోయి బిడ్డలను కూడా చదివించుకోలేక వలసపోతున్నారు. రూ.10,000 ఉండే ఆవును రూ.100 ఇచ్చి కోతకు తీసుకునే పరిస్థితి కూడా లేదంటే అర్థంచేసుకోవాలి. కరువు ఒకప్రక్క చెంపదెబ్బ కొడుతుంటే విద్యుత్‌తో మరో ప్రక్క ప్రభుత్వం చెంపదెబ్బ కొడుతోంది. ఒకప్రక్క పంటలు పండక రైతులు చస్తుంటే, బలవంతపు వసూళ్లు ఆపమని పదేపదే చెబుతుంటే ఆ వసూళ్లను ఆపలేని పరిస్థితి ఉంది. బలవంతపు వసూళ్లు మాత్రం ఖచ్చితంగా ఆపాలి. ''ఎప్పుడూ కూడా సమస్యలతో ఉన్న ప్రజలమధ్య ఉంటాము, ప్రజలకు తోడుగా ఉంటాము'' అని కబుర్లు చెబితే కష్టాలు తీరవు. పరిష్కారంగా ఏమి చేయాలనేదే ముఖ్యమని చెబుతున్నాను. మొన్న ముఖ్యమంత్రిగారు అనంతపురం వెళ్లి సభలో మాట్లాడటం నేను టి.వి.లో చూశాను. ''మీ సమస్యలన్నీ నాకు బాగా తెలుసు, మీ సమస్యల కోసం ఏమి చేయటానికైనా నేను సిద్ధంగా ఉన్నాను, ప్రధానమంత్రితో పోట్లాడటానికైనా నేను సిద్ధంగా ఉన్నాను'' అని చెప్పారు. ప్రధానమంత్రితో పోట్లాడటమేమిటో మాకు అర్థంకాలేదు. ఏదో చేస్తున్నాను, చేస్తున్నాను అంటున్నారేగాని ఏమి చేస్తున్నారనేది ప్రజలకు చెప్పరు. ''ఏదైనా చేస్తామని'' ఎంతసేపైనా చెబుతూ ''ఏది చేస్తారో'' చెప్పకపోవటం మమ్మల్నందరినీ ఆశ్చర్యపరచింది. ఆఖరకు ఆ మీటింగ్‌కు వచ్చిన జనానికి హెలికాప్టర్ దుమ్ము మిగిలింది తప్ప ఏమీ మిగలలేదని మా తోటి సభ్యులందరూ, అనంతపురవాసులందరూ చెప్పటం జరిగింది. కరువు జన్మభూమి అని అన్నారు. ఫిబ్రవరి నుండి మార్చి వరకు అసెంబ్లీ జరుగుతుందని తెలుసు. ఎమ్.ఎల్.ఎ.లు అందరినీ హైదరాబాద్‌కు రానిచ్చి హడావుడిగా కరువు జన్మభూమి జిల్లాల్లో పెట్టటం ఏమిటో మాకు అర్థంకావటంలేదు. ఏదేమైనా కరువు జన్మభూమి పెట్టారు. అందులో మీ దృష్టికి ప్రజలు ఎన్ని సమస్యలు తీసుకువచ్చారు? ఆ సమస్యలు ఏవి? ఆ సమస్యలు మీరు ఎప్పటిలోగా తీరుస్తారు? కనీసం అదైనా ఈ సభ ముందు పెట్టండి. ఈ రోజుకు కరువు జన్మభూమి అయిపోయి ఉంటుంది. నిన్ననే జిల్లాకలెక్టర్లందరినీ ఇక్కడకు పిలవటం జరిగింది. మీరందరూ మాట్లాడటం జరిగింది. మావారు అందరూ వచ్చి గొడవ చేయటం జరిగింది. నిజంగా ఇది న్యాయం కాదు. కరువనేది అందరికీ ఉంటుంది. అన్ని నియోజకవర్గాలలో కరువు ఉంది. అందరినీ పిలిచి కరువు సంగతి ఏమిటనేది అడిగి అందరికీ సమానంగా

నిధులు ఇస్తే చాలా బాగుంటుంది. కరువు జన్మభూమిలో వచ్చిన సమస్యలు కలెక్టర్లకు తెలుసు. అవన్నీ సభముందుకు తీసుకురావాలి. వారు ఏయే సమస్యలు అడిగారు, ఎప్పటిలోగా తీరుస్తారనేది చెబితే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్: 20 నిమిషాలు అయినది, ముగించండి.

శ్రీమతి జి. అరుణకుమారి: గంటలు, గంటలు మాట్లాడారు అధ్యక్షా.

మేడమ్ స్పీకర్: మీరు కూడా ఒక గంట మాట్లాడతారా?

శ్రీమతి జి. అరుణకుమారి: మహిళా ఎమ్.ఎల్.ఎ. అయి ఉండి కూడా మీరు వచ్చినప్పటినుండి 10 నిమిషాలే అనటం ఏమీ బాగోలేదు. ఈరోజు కూడా మాట్లాడనీయకపోవటం చాలా దారుణం అధ్యక్షా, చాలా దారుణం.

మేడమ్ స్పీకర్: (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి ) మీ మెంబర్స్‌ను కంట్రోల్ చేసుకోవాలి. 16 మంది సభ్యులు ఉన్నారు. మీరు అలా చూస్తూ ఉంటే ఎట్లా? మీరు మాట్లాడారు, మీరు మాట్లాడారని ఎక్స్‌ట్రా టైమ్ తీసుకోలేము కదా? ఉన్న టైమ్‌లోనే మాట్లాడుకోవాలి. మీ మెంబర్స్‌కు ఎడ్వైజ్ చేయండి.

శ్రీమతి జి. అరుణకుమారి: చిత్తూరు జిల్లాలో ముఖ్యమైన పంట చెరకు. ప్రభుత్వం నల్లబెల్లంపై ఆంక్షలు ఎత్తివేశామని చెబుతోంది. కాని అప్రకటిత ఆంక్షలు నల్లబెల్లంపై కొనసాగుతున్నాయి. మద్దతుధర లేక, చేసిన అప్పులు తీరక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీనికి తోడు ఈ ఏడాది ఏర్పడిన కరువువల్ల నీరులేక భూములన్నీ ఎడారులుగా తయారయ్యాయి. కరువు తొలగేదాకా ప్రతి రైతు కుటుంబానికి 50 కిలోల బియ్యం రూ.5 కే సరఫరాచేయాలని కోరుతున్నాను.
మ.3.30

అధ్యక్షా, చిత్తూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించినప్పటికీ రైతులు అప్పులు చెల్లించాలని బ్యాంకు అధికారులు పీడించడం వల్ల ఆ అవమానం భరించలేని కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి ఈ రుణాల బలవంతపు వసూళ్లను ఇప్పటికైనా ఆపివేయాలి. అదేవిధంగా రైతులు తెచ్చుకున్న అప్పులపై పూర్తిగా వడ్డీని మాఫీ చేయాలి. అదేవిధంగా రైతుల రుణాలను రీషెడ్యూల్ చేయాలి. పశుగ్రాసం, నీరు లేకపోవడం వల్ల బక్కచిక్కి ఎండిపోయి కబేళాలకు తరలించబడుతున్న పశువులకు పశుగ్రాసం అదేవిధంగాతగు చర్యలు తీసుకోవాలి. పశువుల దాణాను రైతులకు 50 శాతం సబ్సిడీతో సరఫరా చేయాలి. అదేవిధంగా కరువును శాశ్వత ప్రాతిపదికన ఎదుర్కోవడానికి వీలుగా పెద్ద పెద్ద కాలువలను, చెక్‌డ్యామ్‌లను పెద్ద ఎక్కువ సంఖ్యలో నిర్మించాలి. ఇప్పటికే వున్న వాటిని ఎప్పటికప్పుడు తగిన మరమ్మతులు చేయించి వాటిని సక్రమంగా ఉపయోగించుకోవాలి. బావులు, బోర్లు ఎండిపోయి త్రాగడానికి కూడా నీరు లేని గ్రామాల్లో మనుషులకు, పశువులకు వెంటనే తినడానికి తిండి, త్రాగడానికి నీటి వసతి కల్పించాలి. విద్యుత్‌బిల్లులను చెల్లించని రైతులను పీడించి బలవంతపు వసూళ్లు చేయడాన్ని వెంటనే నిలుపు చేయాలి. నాకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వున్న తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితుల గురించి మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మన రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న ఈ తరుణంలో ఈ సభ ద్వారా అందరు సభ్యులకు విజ్ఞప్తి

చేసేదేమంటే అన్ని రాజకీయపార్టీలు విమర్శలు మాని ఈకరువు పరిస్థితులను ఎదుర్కోవడంలోప్రభుత్వానికి సహకరించాలి. అంతకంటే ముందుగా రాష్ట్ర ప్రజలందరికీ మనో ధైర్యం కల్పించవలసివుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకానికి ఏ సహాయం అందించిందనే విధానంలోకాకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలలో కృషి చేస్తున్నప్పటికీ అది సరిపోకపోవచ్చును. ఈ విషయంలో అందరి సహకారం కూడా ప్రభుత్వానికి అందించవలసివుంటుంది. ఏదో ఒక మండలంలోనో లేక జిల్లాలోనో కరువు వచ్చిందంటే ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకొని అన్ని విధాలుగా ప్రజలను ఆదుకోగలదు. కాని ఈనాడు రాష్ట్రంలోని 23 జిల్లాలలోనూ కరువు నెలకొంది. అంతే కాకుడా మన దేశంలోని మొత్తం 14 రాష్ట్రాలు కరువు బారిన పడ్డ ఈ తరుణంలో అటు కేంద్రం కాని, ఇటు రాష్ట్రం కాని అన్ని విధాలుగా ఆదుకోవాలంటే సాధ్యం కాదు. కాబట్టి ఇటువంటివిపత్కర పరిస్థితుల్లో రాజకీయ పక్షాలన్నీ కలిసి ముందు ప్రజానీకానికి మనోధైర్యం కల్పించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవడంలో ప్రభుత్వాలకు సహకరించవలసిన అవసరముంది. గత 40 సంవత్సరాలలో ఎన్నడూ లేనివిధంగా ఈ రోజు రాష్ట్రంలో మైనస్ 35 డిగ్రీల ఉష్ణోగ్రత ఏర్పడి రిజర్వాయర్లలో కూడా నీటి చుక్క లేకుండా పూర్తిగా ఎండిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో అందరూ విమర్శలు మాని సమైక్యంగా ఈ పరిస్థితులను ఎదుర్కొని ప్రజానీకానికి అండగా నిలబడవలసిన తరుణమిది. ఈనాడు రాష్ట్రంలో సుమారుగా1041 మండలాలు కరువు మండలాలుగా గుర్తించబడినందున ఆయా ప్రాంతాలలో వ్యవసాయకూలీలకు ఉపాధి చూపించవలసిన బాధ్యత మన మీద ఏర్పడింది. ప్రధానంగా ఈ రోజు మంచినీటి సమస్య ప్రతి గ్రామంలోనూ, పట్టణంలోనూ ఏర్పడి తీవ్రమైన త్రాగునీటి ఎద్దడికి దారితీసింది. ఈనాటి కరువు పరిస్థితులలో కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది. ప్రధానంగా మంచినీరు ప్రతి గ్రామానికి, పట్టణానికి అందించడానికి చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు మార్చి నెలలోనే త్రాగునీటి పరిస్థితి ఈ విధంగా వుంటే రాబోయే ఏప్రిల్, మే నెలల్లో ఏవిధంగా వుంటుందో ఊహించుకొని ఆ పరిస్థితులను ఎదుర్కోడానికి అవసరమైన ప్రణాళికలు వేసుకొని ఇప్పటి నుండే అమలులోపెట్టాలి. మన రాష్ట్రంలో కరువు వరుసగా గత నాలుగైదు సంవత్సరాలుగా వస్తున్నది. తెలుగుదేశం ప్రభుత్వం ఈ ఏడు సంవత్సరాలలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచి బ్రహ్మాండమైన రోడ్లు, పాఠశాల భవనాలు, ఆసుపత్రులు నిర్మించినప్పటికీ ప్రధాన రంగాలైన వ్యవసాయం, నీటి పారుదల రంగాలకు మనం మరింత ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరముంది. గత నాలుగైదు సంవత్సరాలుగా వర్షాలు రాకపోవడం వల్ల మనం వేసిన సిమెంటు రోడ్లు కాని తారు రోడ్లు, భవనాలు కట్టించినప్పటికీ ఇప్పటి నుండి మనం ఒకే నినాదంతో ముందుకుపోవలసిన అవసరముంది. రాష్ట్రంలోని ప్రతిఒక్క ఎకరానికి సాగు నీరు అందించాలన్న ధ్యేయంతో మనం ముందుకుపోవలసిన అవసరముంది. దానినే మన లక్ష్యంగా పెట్టుకొని అందుకు గాను ఒక ప్రణాళికలు వేసుకొని ముందుకుపోవాలి. సాగు నీరు కల్పించినప్పుడే అన్ని విధాలుగా ఉపాధి అవకాశాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణం కూడా పెరగడానికి వీలుంటుంది. కాబట్టి ప్రభుత్వం దానిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అవసరముంది. ఈ రోజు ఉత్తరాంధ్రలో తీసుకుంటే పరిస్థితి చాలా దారుణంగా వుంది. గతంలో ఇటువంటి కరువు ఎప్పుడూ రాలేదు. 1987లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినప్పటికీ అప్పుడు ఒరిస్సాలో కురిసిన వర్షాల వల్ల వంశధార, నాగావళి రిజర్వాయర్లలో నీరు సమృద్ధిగా చేరింది. వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగాయి. కాని ఇప్పుడు రిజర్వాయర్లన్నీ పూర్తిగా ఎండిపోయాయి. అందువల్ల శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో కూడా తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే సహాయ కార్యక్రమాలు చేపట్టి ప్రజలందరినీ ఆదుకోలేదు కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆంధ్ర రాష్ట్రంలోని కరువును రూపుమాపడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరాలి. గత సంవత్సరంలో కూడా కరువు వచ్చినప్పుడు కేంద్రం సహృదయంతో 32 లక్షల టన్ను బియ్యాన్ని ఇచ్చి ఆదుకున్నది. కాని ఈ సంవత్సరం అంతకంటే తీవ్రమైన కరువు వున్నప్పటికీ కేంద్రం ఆదుకునే స్థితిలో లేదు. దానికి కారణం కాంగ్రెస్ పార్టీ వారు ఇక్కడ బియ్యాన్ని కార్యకర్తలే తినేస్తున్నారని ఫిర్యాదు చేయడం వల్ల కేంద్రం బియ్యాన్ని పంపడం మానివేసింది. దీనికి గాను కాంగ్రెస్ పార్టీ వారే బాధ్యత వహించవలసివుంటుంది. ఈనాడు శ్రీకాకుళం జిల్లాలో త్రాగునీటి పరిస్థితి చూసినట్లయితే 1117 గ్రామపంచాయతీలు, నాలుగు మునిసిపాలిటీలలో తీవ్రమైన ఎద్దడి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల్లో అన్ని నిధులను, గ్రాంటులను మళ్లించిఅయినా మంచినీటి సమస్యను ఎదుర్కోవడానికి వినియోగించవలసిన అవసరముందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఇటీవలనే కరువు

జన్మ భూమిని నిర్వహించింది. ఆ సమయంలో అన్ని గ్రామాలలో ఏర్పడిన మంచినీటి ఎద్దడికి సంబంధించిన సమగ్రమైన వివరాలతో కూడిన నివేదికలు ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం ఆ నివేదికల ఆధారంగా మంచినీటి సమస్యను ఎదుర్కోడానికి జిల్లాలవారీగా నిధులు మంజూరు చేయవలసిన అవసరముంది.
మ.3.40

శ్రీకాకుళం జిల్లాలో ఈ మధ్య కాలంలో గ్రామాలకే కాదు ఇంటింటికీ కూడా సర్వే నిర్వహించడం జరిగింది. ఇప్పటికే జిల్లాలో 40వేల మంది ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారు. వలస వెళ్లి ప్రమాదాలకు గురై ఇతర ప్రాంతాలలో చనిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. కాబట్టి రిలీఫ్ మెజర్స్ టేకప్ చేసినపుడు గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. కొన్ని సంవత్సరాల నుంచి మెట్ట ప్రాంతాలలో పంటలు పండడం లేదు. నీటి సదుపాయం వున్న ప్రాంతాలలో కూడా అంతంతే పండుతున్నాయి. వర్షపాతం మీద ఆధారపడి సాగు చేసే మెట్ట ప్రాంతాలలో గత ఐదు సంవత్సరాల నుంచి పంటలు లేక ప్రజలు వలస పోతున్నారు కాబట్టి మెట్ట ప్రాంతాలను గుర్తించి, గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ప్రజలు వలస పోకుండా నివారించడానికి ప్రభుత్వం చొరవ తీసుకుని సహాయ కార్యక్రమాలకు ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఒక గ్రామ పంచాయితీకి ఒక లక్ష రూపాయలు ఇచ్చి అక్కడ వున్నటువంటి ప్రజలందరికీ పని కల్పించాలంటే చాలా కష్టం . ఒక గ్రామ పంచాయితీలో చాలా గ్రామాలుంటాయి కాబట్టి కనీసం గ్రామానికి ఒక పని అయినా సరే మంజూరు చేస్తే ఈ రెండు మాసాలు పేద వాళ్లు, రైతు కూలీలు పని చేసుకోవడానికి అవకాశం వుంటుంది. తాత్కాలికమైన పద్ధతుల్లో గాకుండా కరువు నుంచి రాష్ట్రాన్ని శాశ్వతంగా కాపాడడానికి, శాశ్వతంగా కరువును నివారించాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోవలసిన అవసరం వుంది.

శ్రీకాకుళం జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టడానికి అవకాశం లేదు. చిన్న చిన్న నీటివనరులే దిక్కు . జిల్లాలో బహుదా ప్రాజెక్టు వుంది,ఈరోజు ఒరిస్సా నుంచి వున్న అడ్డంకుల వల్ల ఈ ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశాలు లేవు. కాబట్టి శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి మైనర్ ఇరిగేషన్‌కు ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రభుత్వం ప్రకటించవలసిన అవసరం వుందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రం మొత్తంలో ఎన్ని మైనర్ ఇరిగేషన్ చెరువులున్నాయో అన్ని మైనర్ ఇరిగేషన్ చెరువులు ఒక్క శ్రీకాకుళం జిల్లాలో వున్నాయి. మిగతా ప్రాంతాలలో చెరువులకు ప్రభుత్వం చాలా ఖర్చు పెడుతోంది. జిల్లాలో వున్న చాలా చెరువులను రైతులు ఆక్యుపై చేసుకున్నారు. కాబట్టి రెవెన్యూ మంత్రిగారు చొరవ తీసుకుని ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి ఆ చెరువులను ఆక్యుపేషన్ నుంచి విడుదల చేయించవలసిన అవసరం ఎంతైనా వుంది. జిల్లాలో వున్న చెరువులకు గత 20,30 సంవత్సరాల నుంచి మరమ్మత్తులు లేవు. అక్కడ ఒక చెరువుకు నీరు వస్తే, పది పదిహేను చెరువులకు నీరు వచ్చే అవకాశం వుంది కాబట్టి, జిల్లాలో వున్నటువంటి చెరువులన్నింటికీ మరమ్మత్తులు చేయించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక ప్యాకేజీని మంజూరు చేయాలని కోరుతున్నాను. ఈరోజు వంశధార క్రింద వున్న టెయిలెండ్ భూములకు కు నీళ్లు వెళ్లడం లేదు. మొన్ననే ఈవిషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాం, ఈ శాసనసభ సమావేశాలు అయిన తర్వాత ఒక మీటింగు పెట్టి తప్పకుండా దాని విషయంలో చర్యలు తీసుకుంటామన్నారు. ఆవిధంగా చర్యలు తీసుకుంటే టెయిలెండ్‌కు నీరు వెళ్లే అవకాశం వస్తుంది.

అధ్యక్షా, ఈ మధ్య కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రిప్ ఇరిగేషన్ మీద దృష్టిని కేంద్రీకరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈ డ్రిప్ ఇరిగేషన్‌కు బడ్జెటులో ఎక్కువ నిధులు కేటాయించడం, అందులో మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని ఛైర్మన్‌గా వేశారు, చాలా సంతోషం . మా శ్రీకాకుళం జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్‌కు ఎక్కువ అవకాశాలున్నాయి. ఈ జిల్లాలో తక్కువ నీటితో ఎక్కువ వ్యవసాయం గాని మిగతా పంటలు గాని పండించుకోవడానికి అవకాశాలు మెండుగా వున్నాయి కాబట్టి మంత్రిగారు దీనిమీద ప్రత్యేక శ్రద్ధను పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికే

గ్రామాలకు గ్రామాలు వలస వెళ్లాయి. కాబట్టి ఈ కరువు నుంచి వ్యవసాయ కూలీలను కాపాడడానికి వెంటనే వారికి పని కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నా నియోజకవర్గంలో 1995లో యన్.టి. రామారావుగారు పది లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు శంఖుస్థాపన చేశారు. అందులో నాబార్డు ఆర్థిక సహాయంతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును పూర్తి చేసుకున్నాం . మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామని మొన్ననే ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ సంవత్సరమే అన్ని పూర్తి చేసే విధంగా ఇరిగేషన్‌పై దృష్టి పెట్టాలి. నా నియోజకవర్గంలో 1995లో యన్.టి. రామారావుగారు శంఖుస్థాపన చేసిన పది లిఫ్ట్ స్కీములను పూర్తి చేసుకుంటే తప్పనిసరిగా మరో ఐదారువేల ఎకరాలకు సాగునీరు అందించడానికి అవకాశం వుంది. కాబట్టి ఈ సంవత్సరం కాలంలో వాటిని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో గల రెండు మండలాలలో 108 గ్రామాలకు వంశధార రెండవ ఫేజు నుంచి మంచినీరు అందించే పథకం ప్రభుత్వం దగ్గర వుంది. దానిని ఈ సంవత్సరం తప్పకుండా మంజూరు చేస్తే 108 గ్రామాలకు త్రాగునీటిని అందించడానికి అవకాశం వుంటుంది. ఇక్కడ పంచాయతీరాజ్ మినిస్టర్‌గారు కూడా వున్నారు. దానిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని వారిని కోరుతున్నాను. ఈనాడు కరువు ఏ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లో, తెలుగుదేశం ప్రభుత్వం వల్లో రావడం లేదు. ఇది నిరంతరంగా వస్తోంది కాబట్టి అన్ని పార్టీలు కూడా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి ఇటువంటి కష్టకాలాలలో ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలి. వారికి ధైర్యం చెప్పాలి. ఈనాడు ఏవేవో కార్యక్రమాలను చేపట్టాలని కోరుతున్నారు. మనకున్న వనరులేమిటో కూడా చూసుకోవాలి. రాష్ట్రంలో ఏదో ఒక మండలంలో, గ్రామంలో కరువు వుంటే వెంటనే ఆదుకోవచ్చు . రాష్ట్రంలో వున్న అన్ని గ్రామాలలో కూడా కరువు తాండవిస్తోంది. అన్ని గ్రామాలకు సహాయం చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అది చాలా కష్టమైన పని. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయాలు చేయకుండా అన్ని పార్టీలు కూడా ప్రజలకు మనోధైర్యాన్ని చెప్పి, ఏమేరకు మనం చేయగలమో ఆమేరకు చేసే ప్రయత్నం చేసి, అవసరమైన ప్రధాన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపైనా వుంది. ఈరోజు చాలా మంది ప్రాజక్టుల గురించి అడుగుతున్నారు. అందరికీ సాగునీరు అందించాలని అంటున్నారు. అధ్యక్షా, గ్రామాలలో రైతులు ఒక్కొక్క పశువును పదిహేను, ఇరవై వేలకు కొన్నప్పటికీ, వాటికి మేపు లేక, త్రాగడానికి నీరు లేక ఏ ఐదు వేలకో, పది వేలకో అమ్ముకుంటున్న పరిస్థితులు వున్నాయి. ఈనాడు పశువులకు త్రాగడానికి నీరు, గ్రాసం వెంటనే అందించవలసిన అవసరం వుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఏవి ముఖ్యమో, ఏది ప్రధాన అవసరమో వాటి మీద దృష్టి పెట్టాలి. భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో ఇరిగేషన్‌కు ఎక్కువగా అవకాశాలు కల్పించాలి. మన రాష్ట్రంలో వున్న అన్ని గ్రామాలకు సాగు నీటి సౌకర్యం కల్పించాలి. అందుకు ఒక ప్రణాళికను తీసుకోవాలి. ఈ ఐదు, పది సంవత్సరాలలో అన్ని గ్రామాలకు సాగు నీరు ఇవ్వడానికి నిధులు సమకూర్చుకుని ఇరిగేషన్‌కు పెద్ద పీట వేయకపోతే , ఎంత ఖర్చు చేసినా, ఎంత బాగా చేసినా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం లేదు కాబట్టి ఈ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మనం ఎన్నో కార్యక్రమాలు చేశాం, గ్రామాలలో సిమెంటు రోడ్లు వేశాం, స్వర్ణాంధ్ర ను సాధించాలంటే ఇరిగేషన్‌కు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, దానికి కావలసిన నిధులను సమీకరించడానికి ప్రయత్నం చేయాలని, దానిమీద దృష్టి పెట్టాలని మనవి చేస్తున్నాను. మా జిల్లాలో నాగావళి, వంశధార నదులున్నాయి. వాటి నీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోకపోవడం వల్ల అవి సముద్రంలో కలసిపోతున్నాయి. కాబట్టి ఈ రెండు నదులను అనుసంధానం చేస్తే జిల్లాలో సాగు నీరు ఇవ్వడానికి అవకాశం వుంది. ఆ అవకాశాలను స్టడీ చేసి , ప్రణాళికను తయారుచేసి, కావలసిన నిధులు సమకూర్చుకుని ఇరిగేషన్‌కు పెద్ద పీట వేయవలసిన అవసరం వుంది. అందుకు ప్రభుత్వం ముందుకు రావాలి. అదే విధంగా మంచినీటి మీద దృష్టి పెట్టి, దానికి సంబంధించి నిధులను సమకూర్చుకుని తగు చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్, జై జన్మభూమి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): అధ్యక్షా, ఈరోజు కరువు మీద శాసనసభలో విస్తృతమైన చర్చ జరుగుతున్న విషయం మనకందరికీ తెలుసు . మేధావిని కాకపోయినా నాకు తెలిసిన ప్రజల ఇబ్బందులు, పేదల అవసరాలు, ప్రత్యామ్నాయాలు, ప్రభుత్వం వెంటనే స్పందించి తీసుకోవలసిన చర్యలను మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకరావాలనుకుంటున్నాను. దేశం ఇంతకుముందెన్నడూ లేని విధంగా కరువు కోరల్లో చిక్కుకున్న విషయం మనకందరికీ తెలుసు . దేశంలో వున్న రాష్ట్రాలలో 14 రాష్ట్రాలు తీవ్రమైన కరువుకు గురైన సంగతి మనకందరికీ తెలిసిందే. రాష్ట్రంలో దాదాపు అన్ని మండలాలు కరువు కోరల్లో చిక్కినా ప్రభుత్వం అందులో కొన్నింటిని మాత్రమే డ్రౌట్ అఫెక్టెడ్ ఏరియాస్ క్రింద డిక్లేర్ చేయడం జరిగింది. మన రాష్ట్ర బడ్జెటు చూస్తే, అందులో రైతుకు ఒరిగిందేమీ లేదని అనుకుంటున్నాను. మొన్న ఫిబ్రవరి 28 న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెటులో కూడా ఎరువులు, డీజిల్ ధరలు పెంచి రైతు నడుము విరిచారు.

మ. 3.50

అధ్యక్షా, మన రాష్ట్రం అనాదిగా వ్యవసాయ రంగంలో పేరు పొంది అన్నపూర్ణగా పేరు సంపాదించిన రాష్ట్రం . అటువంటి రాష్ట్రంలో ఎండా కాలం వస్తే కొంచెం వర్షపాతం తగ్గితే కరువు కరువని గగ్గోలు పెట్టడం గతంలో దరిగిన విధానం . కాని ఈ సంవత్సరం మన రాష్ట్రంలో భయంకరమైన కరవు వెలయతాండవం చేస్తుంది. ఇప్పుడు మన గతి నాన్న పులి అన్న కథ లాగా తయారైనది. అసలు పులి వస్తే కేంద్రం ఇది వరకు రెండు దశాబ్దాలుగా కేంద్రబృందాలను తనిఖీకి పంపిచినా చెప్పుకోదగ్గ సహాయం అందకపోవడంలో గల లోపం ఎవరిదని నేను ప్రశ్నిస్తున్నాను. పనులు లేక, తిండిలేక రైతులు రైతుకూలీలు గ్రామాలను వదలి పొరుగు రాష్ట్రాలకు వలసల వెళ్తున్నారంటే దీనికి కారకులు ఎవరు? ఇక నోరు లేని పశువుల విషయానికి వస్తే పరిస్థితి మరీ దుర్భరంగా వుంది. త్రాగునీరు, సాగునీరు లేదు. పశుగ్రాసం లేక వాటిని మేపుకునే స్థితి లేక కబేళాలకు తరలిస్తున్నారు. ఈ విషయం ENT రహదారిలో వీటిని తీసుకొని వచ్చుచున్న లారీల సంఖ్యను చూస్తే తెలుస్తుంది. దీనికి కారణం ఎవరు? రాష్ట్రంలో ఖరీఫ్, రబీ సీజన్‌లో వర్షాలు కురవక కరవుకు దారితీసే పరిస్థితితులు వున్నాయని ప్రభుత్వానికి ముందే తెలిసినా, ముందు జాగ్రత్తలు తీసుకోకుండా వ్యవహరించినందు వల్ల తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని చెప్పడానికి విచారిస్తున్నాను. దాదాపు అన్ని మండలాలలో కరవు వుంది. రెవెన్యూ మాన్యువల్ ప్రకారం ఒక దగ్గర కరవుగా రాష్ట్రం ప్రకటిస్తే పన్నుల వసూళ్లు నిలిపివేయాలని, విద్యుత్‌శక్తి బకాయలు నిలిపివేయాలని కోరుతున్నాను. రైతు బ్రతకడానికి కూలి పని కల్పించాలి. త్రాగునీటికి నీరు కల్పించాలి. ఇన్ని చేయవలసి వున్నా, మా నియోక వర్గంలో దీని ప్రభావం కనిపించకపోవడం చాలా శోచనీయం . నెల్లూరు జిల్లా పెన్నా డెల్టా లో కూడా బోర్‌లు ఎండిపోయాయంటే పరిస్థితి ఎంత దారుణంగా వుందో ఆలోచించండి. మెట్ట ప్రాంతంలో బావులు బోర్‌లు ఎండిపోయాయి. త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా వుంది. గతంలో చెప్పుకునే వారు, బ్రిటీష్ వారి పరిపాలనలో కరవు యొక్క తీవ్రతను తెలుసుకోవాలంటే ఎన్ని గంజికేంద్రాలను తెరిచాము, ఎన్ని ఆకలి చావులు వున్నాయి. వాటిని బట్టి నిర్ణయించేవారు. మరి ఈనాడు, ఆ పరిస్థితులు ఉండవు అనుకుంటున్నాము. ఎందుకంటే, కరవు వస్తే ఎలా ఎదుర్కోవాలన్న విషయాన్ని పక్కన బెట్టి తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాకా, ఇప్పుడు కరవు, జన్మభూమితో ప్రజల దృష్టిని మరల్చాలని చూస్తున్నారు. ఈ కరవు జన్మభూమిలో మనకు ఒరిగింది ఏమిటి? వెళ్లిన తరువాత అక్కడ పంటలు నష్టపోయాయి, బోరులు చెడిపోయాయి, ఎంత మంది వలస వెళ్లారని లెక్కలు తీస్తున్నారు. ఏదైనా సహాయం మీకు అందుతుందా అని హామి ఇవ్వగల్గుతున్నారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. పనికి ఆహారం పథకం పేరుతో కోట్లాది రూపాయలు బియ్యాన్ని పంపిణీ చేశామని చెబుతున్నారు. నిజానికి పని లేకుండా పచ్చ చొక్కా వల్ల పనికి ఆహారంగా దీనిని అమలుజరిపినందుకు నేను చింతిస్తున్నాను. చెర్లపల్లి గోడౌన్‌లో ఇటీవల ఆంధ్రా ఏరియా నుంచి food for work కి ఇచ్చిన బియ్యం కోట్ల విలువైన బియ్యమని ప్రజలు పత్రికలు ఘోషించడం జరిగింది. కనీసం ఒక్క అధికారిని కాని, తప్పుచేసిన వ్యక్తిని ఈ ప్రభుత్వం శిక్షించి వుంటే ఈ పథకం సరిగ్గా జరుగుతుందని చెప్పుకోవడానికైనా వీలు వుండేది అని మీ ద్వారా చెప్పుకుంటున్నాను. ఇప్పటి పరిస్థితులలో కేంద్రం సహాయపడేటట్లుగా, రాష్ట్రప్రభుత్వం సహాయపడేటట్లు గా కనిపించడం లేదని, ఇది అందరికీ తెలిసిన నగ్న సత్యం అని చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు పార్లమెంట్ మెంబర్స్‌ని కేంద్రం పై ఒత్తిడి తీసుకొని రావడానికి ఆదేశించడం జరిగింది. జిల్లా

కలెక్టర్లలకు ఏ కొరత రాకుండా ప్రజలను కాపాడమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆదేశాలు వున్నాయి, కాని అందుకు కావలసిన నిధులు లేవని మా అధికారులు అంటున్నారు. ఇటీవల జిల్లాకు కరవు పనులకు మూడు కోట్లు క్యాబినెట్ మంజూరు చేస్తున్నట్లు పేపర్స్‌లో చదవడం జరిగింది. మరి ఆ మంజూరు **జీ హుజూర్ అయినట్లుగా లేవు.** నేను మొన్న పత్రికలలో చదవడం జరిగింది. అనంతపురం జిల్లా కదిరి రూరల్ మండలంలో మార్చి 1వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన చేసి అధికారులను సస్పెండ్ చేస్తే, త్రాగునీటికి నీళ్లు వస్తాయా? ఎందుకు ఈ ప్రచార హోరు? పనికి కావలసింది నిధులు కదా. ప్రతి పనికి ప్రతి కారణానికి మేము వస్తేనే అధికారులు కదులుతారని పనులు జరుగుతాయని అనుకునే వాతావరణం ఏర్పడింది. ఇది రాష్ట్రప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంది. ముఖ్య మంత్రి గారు కావలసిన నిధులు ఇచ్చి వసతులు కల్పించి అధికారుల చేత పనులు చేయిస్తే పని జరుగుతుందని , తానే హెలికాప్టర్‌ల తిరిగితే పనులు జరుగుతాయా అనుకోవడం శోచనీయం . ఇప్పటికి మనము నీరు మీరు పేరుతో రాష్ట్రంలో 1900 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. దీని వల్ల నీరు పెరగకపోగా, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు జేబులు భారీగా నిండాయని తెలియజేస్తున్నాను. మీయ ఎన్ని చెరువులు త్రవ్వారు ? ఎన్ని కాలువలు తీయించారు? రైతులకు ఎంత మేలు చేస్తున్నారు? ప్రజలకు ఉపయోగపడే ప్రణాళికలు ఎన్ని ప్రవేశపెట్టారు అని ప్రశ్నించుకుంటే హైటెక్ ప్రభుత్వంలో కంప్యూటర్ కాకి లెక్కలుగా వున్నాయి. వాస్తవం చెప్పాలంటే ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తు, జల సంరక్షణ యజ్ఞం క్రింద పచ్చ చొక్కాల సంరక్షణ తయారైనది.

(అంతరాయం )

Mr. Deputy Speaker : Please bear with him.

శ్రీ కె. చంద్ర మోహన రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి రాజ్యలక్ష్మి గారు నీరు మీరు, తెలుగు దేశం జల యజ్ఞం గురించి జేబులు నింపుకుంటున్నారు అని అంటున్నారు. వెంకటగిరి లో RIDF 8 1st phaseలో, 2nd phaseలో నాలుగు మండలాలు ఇచ్చా ము. దాదాపు రెండు కోట్ల రూపాయలు ఇంచుమించు వారి కాన్స్టిట్యూయెన్సీలో శాంక్షన్ చేయడం జరిగింది. గౌరవ సభ్యురాలు ఇచ్చిన ప్రపోజల్స్‌లో కూడా మాక్సిమమ్ శాంక్షన్స్ వున్నాయి. అంతేకాని పచ్చ చొక్కాలు, జేబులు నింపుకోవడం అని మాట్లాడం న్యాయం కాదు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు వెంకటగిరిలో శాంక్షన్ ఇచ్చాము అంటున్నారు. వెంకటగిరిలో ఏమైనా ధర్మం ఇచ్చారా నాకు రావలసింది ఇచ్చారు అంతే కదా. గౌరవ సభ్యులకు ఇచ్చిన వర్క్స్ కంటే ఇన్‌ఛార్జ్‌కి వర్క్స్ ఎక్కువ ఇస్తున్నారా లేదా, మంత్రి గారిని జవాబు చెప్పమని అడుగుతున్నాను. అక్కడ ఎవరికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారో చెప్పండి. మీరు మమ్మల్ని అర్థ MLA లు గా చూస్తున్నారు తప్ప పూర్తి MLA లుగా చూడడం లేదు. ఇది వాస్తవం .

సా.4.00

నెల్లూరు జిల్లాలో సోమశిల ప్రాజెక్టు వుంది . ఇది ప్రతి సంవత్సరం 80 టిఎంసిలు వృధాగా సముద్రంలోకి పోతున్నది . నెల్లూరు జిల్లాలో ఈ రోజు కరువు గురించి మాట్లాడుతున్నామంటె, ఈ ప్రాజెక్టు కానందువల్లే . ఈ ప్రాజెక్టు పూర్తి అయితే నెల్లూరులో అభివృద్ధి వుండేది . ఒక టిఎంసికి రు . 5 కోట్లు ఖర్చు చేయాల్సి వుంది . చేయాలి, చేయాలి అంటున్నాము . చేస్తామంటున్నాము . చర్యలు మాత్రం జరగడం లేదు . నెల్లూరులో కూడా కరువు వుంది . త్రాగడానికి నీరు లేదు . నెల్లూరులో కూడా తిండి లేదు . పశువులకు మేత లేక కబేళాలకు పోతున్నాయి . మనం ఇంకా మార్చి మొదట్లోనే వున్నాం . ఇంకా, మూడు నెలలపాటు తీవ్రంగా వుంటుంది . రాష్ట్రంలో కొంతభాగం 6 నెలల పాటు, నెల్లూరు,

చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో వర్షం వస్తుందనే నమ్మకం లేదు . ఏప్రిల్, మే నెలలో త్రాగడానికి నీరు దొరుకదు అని మీకు తెలిసిందే . ప్రత్యేకించి సముద్ర తీర ప్రాంతంలో 30 అడుగులు కంటె లోతు తవ్వితే ఉప్పునీరు వస్తుందని తెలుసు . ఈ ఉప్పునీరును మంచినీరుగా మార్చే ప్రక్రియను చేపట్టకపోతే, భయంకరమైన పరిస్థితి ఏర్పడుతుంది . ఇట్టి పరిస్థితిలో రాష్ట్రంలో త్రాగునీరు లేకపోయినా కడుపు నిండా త్రాగడానికి మద్యం షాపులు, బార్లు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా అనుమతించడం భావ్యమాయని మీద్వారా అడుగుతున్నాను . నెల్లూరు జిల్లా మహిళలు సాధించుకున్న మద్యపాన నిషేధ ఉద్యమాన్ని నీరు కారుస్తున్నారని చెప్పడానికి చింతిస్తున్నాను . గతంలో తక్కావి రుణాలు ఇచ్చేవారు . ఈ రుణాల తో పశువులను రక్షించుకోవడానికి అవకాశం వుండేది . రైతులకు రుణాలు ఇవ్వడంగాని, త్రాగడానకి నీరు ఇవ్వడంకాని, పనులు కల్పించడంలోగాని, ప్రభుత్వం ఒక నిర్థిష్టమైన ప్రణాళికతో కరువును ఎదుర్కొంటున్నట్లు లేదని చెప్పడానికి చింతిస్తున్నాను . రాష్ట్రం ఇలా కరువుతో అల్లాడుతుంటె, త్రాగడానికి కల్లు సరిపోవడం లేదని ఇప్పుడు ఖజూర చెట్లు పెంచి వాటి ద్వారా కల్లు తీయాలని ప్రభుత్వం ఒక మహత్తర పథకాన్ని రూపకల్పన చేసింది అబద్దమా? ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోటి ఖజూరా చెట్లు పెంచి వాటిని నుంచి కల్లు తీసి చీప్‌గా సరఫరా చేస్తారా అధ్యక్షా . తాగడానకి నీరు లేదు . తినడానికి తిండి లేదు – బాబూ, అని అంటే, కడుపు నిండా కల్లు పోస్తామంటున్నారు అధ్యక్షా . మీ ప్రభుత్వ విధానానికి నా జోహార్లు అధ్యక్షా . పరిపాలనలో నాకు అనుభవం లేకపోయినా , ప్రభుత్వానికి నేను ఒక చిన్న సలహా ఇవ్వదలచుకున్నాను . రాష్ట్రంలో తుఫాను వస్తే, సెక్రటేరియట్‌లో కంట్రోలు రూము పెడతారు . జిల్లా కలక్టరు ప్లాను ప్రకారం, ఆఫీసర్లను గ్రామాలకు వెళ్లాలి ఏమైనా సహాయం చేయాలి అనేది నిర్ణయిస్తారు . ఈనాటకి అయినా గ్రామాలలో, నియోజకవర్గాలవారిగా అమలు చేయడానికి అఖిల పక్షాలతలో కమిటిలను వేయాలని కోరుతున్నాను . రాజకీయాలను, పార్టీలను పక్కకు పెట్టి అందరిని కూడా కలిసికట్టుగా కరువును ఎదుర్కోవడానికి మేము ముందుకు వస్తున్నాము . ముఖ్యమంత్రిగారు కూడా కొంచెం హెలికాప్టరు ఖర్చును తగ్గిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను . నియోజకవర్గాల వారిగా కొత్త నిధులను గుర్తించి, యుద్ధప్రాతిపదికపై దుర్భిక్ష నివారణ పనులు చేపడతారాయని మన వి చేస్తున్నాను . అన్ని పనులు మాని, కరవు నివారణోపాయానికి మళ్లించాలని అర్థిస్తున్నాను . కరువు పనులు చేయడానికి ప్రకటనల పద్ధతి మానేయండని తెలియచేస్తున్నాను . ప్రొక్లెయిన్ల మీద పెట్టకండి? మనుష్యులకు పని కల్పించండి . పట్టెడు అన్నం కోసం ప్రాకులాడే రైతు కూలీలకు పెట్టాలి కాని, ప్రొక్లెయిన్లకు కాదని మనవి చేస్తున్నాను . తిండి లేక చస్తున్నారు . ఉ పాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . దుర్భిక్ష పరిస్థితిలో ప్రజలు వలస పోతున్నారు . గ్రామాలు నిర్మానుష్యం అవుతున్నాయి అని వార్తలు వస్తున్నాయి . వీటిని ఆపకపోతే, పరిపాలనలో కొనసాగే నైతిక హక్కు వుండదు . ప్రజలు అంతా కూడా తెలియచేస్తున్నారు . ఇప్పటికైనా త్రాగడానకి నీరు అందించడానికి వెంటనే చర్య తీసుకోండి . నిధులను డ్రా చేసే అధికారాలు కలక్టర్లకు ఇవ్వండి? కొన్ని చిన్న సూచనలను ఇస్తున్నాను . నిత్యావసర సరుకులు కోట్లా పెంచి వారికి అందుబాటులో వుండేటట్లు చూడండి? ఎగ్రికల్చరు క్రాప్ రుణాలు నిరవధకంగా వాయిదా వేయాలి . కోపరేటివ్ లోన్లు, కమర్షియల్ బ్యాంకు లోన్లు వసూళ్లు నిలిపి వాయిదా వేయండి? కొత్త లోన్లు ఏర్పాటు చేయండి? ఇతర రాష్ట్రాల నుంచి అయినాసరె, విద్యుత్‌ను కొని, రైతులకు సరఫరా చేయండి? ఉప్పునీరును మంచినీరుగా మార్చే ప్రయత్నం చేయండి . నిమ్మతోటల రైతులను ఆదుకోవాలి . వారికి బావులలో బోర్‌వెల్సు మంజూరు చేయండి? పనికి ఆహారం పథకం కింద కరువు కార్యక్రమాలనుచేపట్టి ముమ్మరంగా పనులు కల్పించండి . మంచినీరు , పశుగ్రాసం సరఫరా చేసి, ప్రజలయొక్క వలసలను ఆపండి. కరువు ప్రాంతం విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయండి అని మీద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటూ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ టి . సీతారామ్ ః– గౌరవసభ్యురాలు, రాజ్యలక్ష్మిగారు ఖజూరా కల్లు గురించి ప్రస్తావించారు . ఇటీవల కల్లులో కలుస్తున్న కల్తీవల్ల ఆందోళన కలుగుతున్నది . కాబట్టి, దా ని స్థానంలో ఈ సహజమైన ఖజూరా కల్లు వల్ల కల్తీ వుండదు . పైగా ఆరోగ్యకరమైంది . రెండవది, ఖజూరా రైతులకు ఫ్రూట్స్ వల్ల కూడా ఆదాయం లభిస్తుంది . గీతకార్మికులు వారి వృత్తిని

నమ్ముకుని వున్నారు . వారు వృత్తిపరంగా ఇంకా బలపడడానికి , జీవనోపాధి ఇంకా పెరుగాలనే ఆలోచనతో ప్రభుత్వం చేస్తు న్న ఒక మంచి కార్యక్రమం అని తెలియచేస్తున్నాను .

డా . పి .వి . రత్నయ్య (సూళ్లూర్‌పేట)ః– గత 40 సంవత్సరాలుగా కనివిని ఎరుగని కరువు ఈ సంవత్సరం వచ్చింది . నెల్లూరు జిల్లాలో సోమశిల డామ్ నిర్మాణం జరిగి, పూర్తి అయిన తరువాత ఎప్పుడు గాని తక్కువ ఇన్‌ఫ్లో వచ్చిన సంవత్సరం లేదు . దాదాపుగా సోమశిలకు ప్రతి సంవత్సరం 30–110 టిఎంసిలు వరకు ఇన్ ఫ్లో వుండేది . అలాంటిది ఈ సంవత్సరం కేవలం 11 టిఎంసిలు మాత్రమే వచ్చింది . ఇంత కన్నా దారుణమైనది మరొకటి లేదు . ఈరోజు చూసినట్లయితే, నెల్లూరు జిల్లాలో పోయిన సంవత్సరం కరువు వచ్చింది . పోయిన సీజన్ అంతా దెబ్బ తిని కూలీలు చేసుకునేవారికి పనులు లేవు . పశువులకు మేత లేదు . దెబ్బ మీద దెబ్బ అన్నట్లుగా, వాత మీద వాత అన్నట్లుగా ఈ సంవత్సరం వచ్చిన కరువు పూర్తిగా ఉదయగిరి, రాపూర్, ఆత్మకూరు, వెంకటగిరి ప్రాంతాలలో పశువులకు మేత లేదు . నెల్లూరు జిల్లాలో ఈరోజు చూసినట్లయితే పేదవారికి ఎక్కడా కూలీ చేసుకోవడానికి అవకాశం లేదు . రాబోయే రోజుల్లో పరిస్థితి ఏమిటనే ప్రశ్న మిగిలిపోయింది . ఈరోజు కరువు జన్మభూమిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది . చాలా సంతోషం – అభినందిస్తున్నాను .
సా.4.10

ఒక మోరల్ సపోర్ట్‌గా కరువు జన్మభూమి సందర్భంగా వాడ వాడకు, పల్లె పల్లెకు పోయి ,'' ప్రభుత్వం మీ వెనకాలే వుంది. ముఖ్యమంత్రి కరువు జన్మభూమి ఏర్పాటు చేశారు. మీ ఊరి పరిస్థితి ఏమిటి? చెరువుల్లో నీరు వుందా, లేదా? ఎండాకాలం త్రాగడానికి నీరు వుందా, లేదా? ఇక్కడ కూలీలు చేసే పనులు ఎలాంటివి? '' అని అడిగి కరువు ప్రాంతాలలోని పేద ప్రజానీకానికి మోరల్ సపోర్ట్ యిస్తున్నందుకు ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈనాడు కరువు నివారణకు శాశ్వత పరిష్కార మార్గాలను కనుక్కోకపోతే రాబోయే రోజుల్లో ఒకటి, రెండు సార్లు కరువు వచ్చినట్లయితే ఊళ్లకు ఊళ్లే వలసపోయే పరిస్థితి వస్తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటికే అనేక గ్రామాలవారు వలసలు పోవడానికి సిద్ధంగా వున్నారు. అటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకొని ఈ రకంగా కరువు జన్మభూమి సందర్భంగా అధికార్లను గ్రామాలకు పంపడం వల్ల కొంతవరకు వలసలు ఆగాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. అదే విధంగా ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోని సోమశిలలో 41 టియంసి నీరు నిలవడానికి మాత్రమే అవకాశం వుంది. ఈనాడు సోమశిల కొరకు ఫండ్స్ ఏర్పాటు చేశారు. అందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సోమశిలలో 75 టియంసి వరకు నీరు నిల్వ చేసే అవకాశం వుంది. ఈ రకంగా నీరు నిల్వచేసేందుకు చర్యలు తీసుకోగలుగుతే నెల్లూరు జిల్లా శాశ్వత కరువు బారిన పడకుండా తప్పించుకోవడానికి అవకాశం వుందని తెలియజేస్తున్నాను. ఈనాడు కండలేరు రిజర్వాయర్ మీద సూళ్లూరుపేట, రాపూర్, వెంకటగిరి నియోజకవర్గాలు ఆధారపడి వున్నాయి. ఇందువల్ల తెలుగుగంగ ద్వారా నెల్లూరు జిల్లాలోని 2 లక్షల 50 వేల ఎకరాలకు నీరందే అవకాశం వుంది. సోమశిలలో నీరు ఎక్కువగా నిల్వ చేయడం కోసం తగు చర్యలు తీసుకొంటే, అక్కడి నుండి కండలేరుకు నీరు యివ్వవచ్చు. ఆ రకంగా 16 టియంసి వాటర్ కండలేరులో నింపడానికి అవకాశం వుంది. ఆ విధంగా కెపాసిటీ పెంచగలుగుతే శాశ్వతంగా ఆ ప్రాంతంలో కరువును నివారించవచ్చు. కండలేరులో 30 టియంసి నుండి 65 టియంసి దాకా నింపే అవకాశం వుంది. అదే విధంగా ఈనాడు ఎక్కడ చూసినా చెరువులు ఎండాయి. అందువల్ల పశువులు త్రాగునీటికి ఎంతో యిబ్బందిపడవలసి వస్తున్నది. ప్రజల త్రాగు నీటికి ఎంత ప్రాధాన్యత యిస్తున్నామో, అంతే ప్రాధాన్యత ప్రభుత్వం పశువుల త్రాగునీటికి కూడా యివ్వాలని కోరుతున్నాను. ఈయొక్క చెరువుల దగ్గర మోటర్స్ ఎక్కడుంటే అక్కడ ట్యాప్స్ పెట్టి, తొట్లు కట్టి పశువుల త్రాగునీటి కొరకు ఏర్పాట్లు చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. ఆ రకంగా పశువులకు నీరు ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా పశుగ్రాసానికి కొరత లేకుండా మిగులు వున్న ప్రాంతాలనుండి తీసుకొని స్టాక్ పాయింట్స్ ఏర్పాటు చేసి , రాబోయే రోజుల్లో పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడకుండా చూడవలసిందిగా కోరుతున్నాను.

నా కాన్‌స్టిట్యుయెన్సీ సూళ్లూరుపేటలో 50 వేలమంది మత్స్యకారులు పులికాట్ లేక్ మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. పులికాట్ సరస్సులో నీరు బాగా తగ్గింది. మత్స్యకారులకు ఫిష్ హంటింగ్ లేకుండా పోయింది. మత్స్యకారులు దిగాలుపడే పరిస్థితులు నెలకొని వున్నాయి. మత్స్య కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీని పెట్టవలసిందిగా కోరుతున్నాను. వారికి ఈ సంవత్సరం చేపలు వేటాడడానికి కూడా అవకాశం లేదు. అందువలన వారి జీవనోపాధి కొరకు ప్రత్యేక ప్యాకేజ్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా పేదవారు ఏవిధమైన పనులు చేయగలరో అటువంటి పనులను ఏర్పాటు చేసి, కొంత బియ్యం, కొంత నగదు వారికి యిచ్చినట్లయితే వలసలను ఆపడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో దారుణమైన మంచి నీటి కొరత ఏర్పడింది. ముఖ్యమంత్రిగారు నెల్లూరు జిల్లాకు డ్రింకింగ్ వాటర్ కొరకు రు. 4 లక్షల 40 వేలు రిలీజ్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇమీడియేట్‌గా మరొక కోటి రూపాయలైనా ఆ జిల్లాకు యిచ్చి మంచి నీటి కొరతను తీర్చాలని తమ ద్వారా కోరుతున్నాను. ఈనాడు చాలావరకు బోర్‌వెల్స్ రిపెయిర్స్‌కు వచ్చాయి. ఆర్‌డబ్ల్యుయస్ స్కీమ్స్‌కు కూడా రిపెయిర్స్ వచ్చాయి. వాటిని రిస్టోర్ చేసే పరిస్థితి తీసుకురావలసి వుంది. అవసరమైతే, తప్పనిసరి పరిస్థితుల్లో, యిబ్బంది తీవ్రంగా వున్న చోట్ల కొత్త బోర్‌వెల్స్ వేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా చెరువులు కాని, ఎండిపోయిన సప్లయ్ ఛానల్స్ కాని , నీటి తవ్వకాల కొరకు కరువు పనుల క్రింద నిధులు యిప్పించి , పేదవారు పనిచేసుకోవడానికి అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు తెలుగుగంగ కాల్వలు వున్నాయి. ఒకటి నుండి 9 వరకు వున్న బ్రాంచ్ కాల్వల పనులు జరగవలసి వున్నా, యిమీడియేట్‌గా జరిగే అవకాశం లేదు. కరువు రోజుల్లో ప్రజలు పనులు లేకుండా వున్నారు కనుక బ్రాంచ్ కెనాల్స్ అన్నీతవ్వడానికి మిషనరీ వున్నప్పటికీ, సప్లయ్ ఛానల్స్ కొరకు కావలసిన పనులను కూలీలతో చేయించుకోగలుగుతే వారికి జీవనోపాధి కలుగుతుంది. రాబోయే రోజుల్లో మంచి వర్షాలు కురుస్తే కండలేరు నిండి , తెలుగుగంగ కాల్వల ద్వారా నీటిని పొంది రైతులతమ పొలాలను సశ్యశ్యామలంగా పండించుకోవడానికి అవకాశాలుంటాయని తెలియజేస్తున్నాను. అదేవిధంగా అన్‌ఎంప్లాయ్డ్ యూత్‌కు కరువు సమయంలో కొంత ఎక్కువగా లోన్స్ మంజూరు చేసి ఉపాధి కల్పించాలి. ఇండివిడ్యువల్ లోన్స్ , అదేవిధంగా 20 కుటుంబాలకు కలిపి గ్రూప్ లోన్స్ యిప్పించి వారి కాళ్లపై వాళ్లు నిలబడేవిధంగా అవకాశం కల్పించి, పల్లెలలోని వారికి మోరల్ సపోర్ట్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఐటిడిఎల ద్వారా యస్‌టిలకు యిచ్చే ఫండ్స్‌ను యింక్రీజ్ చేయాలని, ఐటిడిఎ పివోల ద్వారా ఏ ప్రాంతంలో ఎక్కువ మంది నిరుపేదలు వున్నారనేది సర్వే చేయించి , వారికి అధికమొత్తంలో ఫండ్స్ కేటాయించాలని కోరుతున్నాను. అదేవిధంగా యస్‌సి కార్పొరేషన్ ద్వారా ల్యాండ్ డెవలప్‌మెంట్ కొరకు యస్‌సిలకు అధిక నిధులను కేటాయించి , కరువు నివారణ కొరకు ప్రభుత్వం ముందుకు వస్తుందని ఆశిస్తున్నాను. బిసి, యస్‌సి, యస్‌టి లకు ఈనాడు సిజియఫ్‌యస్ లోన్స్ యిస్తున్నారు. వీరిని కరువు బారిన పడకుండా కాపాడవలసిందిగా కోరుతున్నాను. ప్రతి పంచాయతీలో, విలేజ్‌లో, హ్యాబిటేషన్‌లో కరువు బృందాలు పర్యటించి , ప్రజలకు కరువును గురించి భయపడవద్దని, వలసలకు పోవద్దని, నేనువున్నాను, కాపాడతానని చెబుతున్న ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యం . బుద్ధ ప్రసాద్(అవనిగడ్డ): అధ్యక్షా, కరువు కరాళ నృత్యం చేస్తున్న సందర్భంలో, ప్రకృతి మాపై పగ పట్టింది. ప్రభుత్వం కరుణించి కాపాడుతుందని రాష్ట్రప్రజలు ఎదురు చూస్తున్న తరుణంలో మనం చేపట్టిన కరువు చర్చ సార్థకం కావాలని కోరుతున్నాను. కృష్ణా డెల్టా సారవంతమైన ప్రాంతమని అందరి అభిప్రాయం . కానీ నేటి పరిస్థితులు అందుకు భిన్నంగా వున్నాయి. గతంలో కరువు విలయతాండవం చేసినప్పుడు సర్ ఆర్థర్ కాటన్, అలెగ్జాండర్ నీరా కృష్ణా ఆనకట్టను నిర్మించడం, ప్రకాశ ం బ్యారేజ్‌ని పునర్నిర్మాణం చేయడం జరిగింది. ఆతరువాత వంద సంవత్సరాలుగా ఇంత దుర్భిక్ష పరిస్థితులు కృష్ణా డెల్టాలోమునుపెన్నడూ చూడలేదని వయోవృద్ధులు చెబుతున్నారు.

సా.4.20

వర్షాభావ పరిస్థితులకు తోడు కృష్ణానదిలో కూడా నీటి ప్రవాహం తగ్గడం ఇందుకు ప్రధానమైన కారణం. 100, 150 ఏళ్ల క్రితం ఆనకట్టలు కట్టక పూర్వం వ్యవసాయం అచ్చంగా వర్షాధారం మీద మాత్రమే సాగేదట. అతివృష్టి అయితే వరదలు, అనావృష్టి అయితే కరవులు వచ్చేవట. ప్రకాశం బ్యారేజీ, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు వచ్చాక ఇటువంటి విపత్కర పరిస్థితి కృష్ణా డెల్టా ఎదుర్కొంటున్నది. ఇది చాలా ప్రమాదకరం. దాని మీద ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. కృష్ణా డెల్టా పరిరక్షణకు పులిచింతల నిర్మాణం అత్యావశ్యకమని నేను కోరుతున్నాను.

ప్రతి ఏటా దాదాపు 4 లక్షల ఎకరాల్లో వరి రబీ ఉండేది. ఈ సారి రబీను సహితం రద్దు చేశారు. కనీసం మనుషులు, పశువులు నీళ్లు తాగడం కోసం చెరువులకు నీరు అందించాలన్న లక్ష్యం కూడా కృష్ణా జిల్లాలో సంపూర్ణంగా నెరవేరలేదు. పశ్చిమ కృష్ణాలో 10 శాతం చెరువులు కూడా నింపలేని పరిస్థితి ఏర్పడింది. చెరువులకు నీరు లేదని కరవు ప్రాంత ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. యుద్ధప్రాతిపదికన నాగార్జున సాగర్ జలాలతో చెరువులను నింపాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తీర ప్రాంతంలో ఉన్న మా అవనిగడ్డ నియోజకవర్గ రైతాంగం సాగునీరు అందక తీరని నష్టాలను చవి చూసింది. నాగాయలంక మండలంలో 2000 ఎకరాలు కోడూరు మండలంలో 1300 ఎకరాలకు నీరందించలేక పోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. వారికి ఎటువంటి నష్టపరిహాం అందించలేదు. ప్రత్యేకించి ఎదురుమొండి, ఎలిచెట్లదిబ్బ, నాచుగుంట దీవులకు ప్రభుత్వం సాగు నీరు అందించక పోవడంతో 1085 ఎకరాలలో పంట వేయలేకపోయారు. వారికి నష్టపరిహారం చెల్లించాలి. బ్యాంకు రుణాలను మాఫీ చేసి కరవు ప్రాంతంగా గుర్తించి అక్కడ ప్రజలకు ఉపాధి చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రత్యేకించి ఈ దీవులలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అందరూ కూడా వలస పోతున్నారు. గౌరవ వ్యవసాయా శాఖా మంత్రి గారికి పరిస్థితులు తెలుసు. డిడిఆర్సి మీటింగులలో చెప్పాము. అక్కడి పరిస్థితులు మా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గారైన విజయరామారావు గారికి బాగా తెలుసు.. అందుకని మా ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా గుర్తించాలని కోరుతున్నాను.

కరవు మండలాల్లో జాతీయ పంటల భీమా పథకం చిరునామా ఎక్కడా కనిపించడం లేదు. పంట నష్టాన్ని నిర్ధారించే ప్రక్రియ ప్రారంభమైన దాఖలాలు లేవు. రెవిన్యూ అధికారులు సర్టిఫికెట్లు జారీ చేస్తే గాని కరవులో జరిగిన పంట నష్టం తుది అంచనా నిర్ణయం కాదు. వడ్డీ రాయితీ, రుణాల మార్పిడితో పాటు పంటల భీమా క్లెయిమ్‌కు కూడా అణావారి సర్టిఫికెట్టు అవసరం. ప్రభుత్వం వెనువెంటనే స్పందించి అణావారి సర్టిఫికెట్లు జారీ చేయించాలని కోరుతున్నాను.

కృష్ణా జిల్లాలో 2002-2003 సాగు సంవత్సరానికి దాదాపు 20 కోట్ల రూపాయల పంటల భీమా ప్రీమియం రైతాంగం చెల్లించింది. పంటల భీమా నష్టపోయిన రైతాంగానికి అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తాత్కాలిక సహాయ చర్యలు చేపట్టి చేతులు దులుపుకోవడం తప్ప శాశ్వత నివారణా మార్గాలను అన్వేషించే ప్రయత్నం చేయటం లేదు. తుఫానులు, వరదలు కరవులు వచ్చినప్పుడు వాటి నిర్వహణకు దీర్ఘకాలిక ప్రభుత్వ విధానమంటూ లేకపోవడం విచారకరం. మాది తరచూ తుఫానులకు గురయ్యే ప్రాంతం. సైక్లోన్ కంటింజెన్సీ యాక్షన్ ప్లాన్ గవర్నమెంట్ తయారు చేసింది. దానిని ఆచరణలో ఏమాత్రం పెట్టకపోవడం దురదృష్టకరమైన విషయం. అందుచేత ఇటువంటి కరవులు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు వీటిని తీసుకోవడమే కాని మార్గదర్శక సూత్రాలను ప్రభుత్వం నిర్ణయించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం దీని కోసం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

బ్రిటిష్ పాలనా కాలంలో కరవు కాటకాలపై సవివరమైన గణాంకాలు, కోడ్స్, మాన్యువల్స్ తయారు చేసేవారు. ఆ విధానాన్ని మనం అనుసరించటం లేదు. బ్రిటిష్ వారు అణ్ణావారి పద్ధతి ప్రవేశ పెట్టారు. పదహారు అణాలు ఒక రూపాయిగా చెలామణి అయిన కాలంలో పన్నుల నిలుపదల, తగ్గింపు, సహాయ చర్యల నిర్ణయాలకు గాను పంటలపై వాతావరణ ప్రభావాన్ని అంచనా వేసేందుకు అణ్ణావారి పద్ధతి ప్రవేశ పెట్టారు. ఆ కాలంలో పంటలపై కరవు ప్రభావాన్ని ఎలా నిర్ధారించాలో గ్రామ కరణాలకు బోధించే వారు. అవేవీ ఇప్పుడు అమలులో లేవు. ఇప్పుడు గ్రామ కార్యదర్శుల వ్యవస్థ ప్రవేశ పెట్టారు. వారికి వీటిలో అనుభవమూ లేదు. ప్రభుత్వమూ వారికి తగిన శిక్షణ ఇవ్వనూ లేదు. ఇదీ నేటి పరిస్థితి. ఈ పరిస్థితిని సరిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అలాగే ప్రణాళికా ప్రక్రియ రుతుపవనాల వైపరీత్య పరిస్థితులు తట్టుకునేందుకు వీలుగా రూపొందించవలసిన అవసరం ఉంది. ప్రత్యామ్నాయ పంటల రకాలతో ప్రణాళిక తయారు చేయాలి. లోతైన అధ్యయనంతో ప్రణాళిక సిద్ధం చేయాలని కోరుతున్నాను. భూసార పరిస్థితి, నీటి సౌలభ్యం తదితర అంశాల ఆధారంగా వివిధ పంటల వ్యూహాలను రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేయాలి. టెక్నాలజీ పరంగా ఎంతో ముందున్నాం అని చెప్పుకుంటున్నాం. రుతుపవన నిర్వహణలో ప్రణాళిక అమలుకు అంతరిక్షం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలు చాలా కీలకమైనవి. ఈ నైపుణ్యాన్ని మనం ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నామో ఆలోచనచేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ దిశలో చేపట్టిన చర్యలను వివరించవలసిన అవసరం ఉంది. రుతుపవనాల నిర్వహణకు సంబంధించి టెక్నికల్ రిసోర్స్ సెంటర్స్ నెలకొల్పవలసిన అవసరం ఉంది. అలాంటి ప్రయత్నం ఏమైనా చేపట్టారా? ప్రముఖ శాస్త్రవేత్త డా. ఎం.ఎస్. స్వామినాధన్ గారు ప్రతి రాష్ట్రంలోను ''బహుముఖ రుతుపవన బోర్డ్'' నెలకొల్పాలని సూచించారు. వారు చేసిన సూచనను మన రాష్ట్రంలో అమలు పెట్టాలని కోరుతున్నాను.

ఈ విపత్కర పరిస్థితులలో స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకోవాలి. 1977 ఉప్పెన–తుఫాను సమయంలో జాతీయ, అంతర్జాతీయ సేవా సంస్థలు మన రాష్ట్రానికి సేవలందించాయి. ఇప్పుడు కూడా స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించి వారి ద్వారా సహాయ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజానీకాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విపత్తును సమిష్టిగా ఎదుర్కోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు ప్రభుత్వం ముందడుగు వేసి ప్రతిపక్షాలను కలుపుకొని ముందుకు సాగాలని కోరుతున్నాను. డా. మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆ ప్రాంతాలకు పర్యటనకు వెళ్లినప్పుడు తమ వెంట ప్రతిపక్షనాయకులను తీసుకుని వెళ్లే సత్‌సంప్రదాయాన్ని ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. దానిని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు పునరుద్ధరించాలని ఆ పంథాలో కార్యక్రమాన్ని తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే గ్రామ స్థాయి నుండి అఖిల పక్ష కమిటీల ద్వారా కార్యక్రమాలు జరిపి ఈ కరవు పరిస్థితిని ఎదుర్కోవడానికి మనం ప్రత్యేకమైన చర్యలకు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే కరవు పీడిత గ్రామాలలో వ్యవసాయ కూలీల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. చేతినిండా పని లేదు. ప్రజలు వలస పోతున్నారు. నేత, గీత, మత్స్య కార్మికులు ఉపాధి కోల్పోయారు. చాలా గడ్డు పరిస్థితులు ఉన్నాయి. కమ్మరి, కుమ్మరి, మంగలి, వడ్రంగి మొదలగు చేతి వృత్తులు చేసుకునే వారికి కరవు వల్ల ఆదాయం కోల్పోయారు. ప్రభుత్వం వారి గురించి ఆలోచన చేసి వారికి సత్వరమే సహాయం అందించే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా.4.30

డాక్టర్ యం .యస్. పార్థసారథి(కదిరి): అధ్యక్షా, అనేకమంది సభ్యులు అనేక సూచనలు చేశారు. నేను వాటిజోలికి వెళ్లడంలేదు. గత మూడు సంవత్సరాల్లో కరువు నివారణకు అనేక పథకాలు వచ్చాయి. దురదృష్టం ఏమంటే ఏరోజుకు తగినట్లుగా ఆరోజుకు మాత్రం ప్లాన్ చేసుకుంటూ వెళ్లడంవల్ల పూర్తి లక్ష్యాన్ని మనం సాధించలేకపోయినామనేది నా యొక్క బలమైన అభిప్రాయం . అందువల్ల ఈనాడు కరువు ప్రాంతాలైన అనంతపురం , నల్గొండ,మహబూబ్‌నగర్, శ్రీకాకుళం మొదలైన జిల్లాలన్నీ ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా కనీసం ఐదు సంవత్సరాల్లో మూడు సంవత్సరాలు కరువు బారిన పడే పరిస్థితి వుంది కాబట్టి , కరువు నివారణ చర్యలకు సంబంధించి ఒక ప్లాన్డ్ వేలో వెడితే తప్ప ప్రయోజనం వుండదని నేను భావిస్తున్నాను. ఈనాడు డ్రిప్ యిరిగేషన్ ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించి రు. 100 కోట్లు కేటాయించినందుకు చాలాసంతోషం . ఎన్నడో, భూగర్భ జలాలు 200 అడుగుల లోతుకు పోయినప్పుడే గుర్తించవలసిన ప్రభుత్వం కనీసం 600 అడుగుల లోతుకుపోయినప్పుడైనా గుర్తించిందనే తృప్తి మాకు మిగులుతుంది. ఇంతకుముందే దివాకరరెడ్డిగారు చెప్పినట్లు డ్రిప్ యిరిగేషన్ ద్వారా 5 సంవత్సరాలు చెట్లు పెంచిన తరువాత , డ్రిప్ యిరిగేషన్ ద్వారా కూడా నీరు రాని పరిస్థితి వస్తే, తద్వారా చెట్లు కొట్టే పరిస్థితి వస్తే రైతు చూస్తూ బ్రతికే పరిస్థితి వుండదు. అందువల్ల నేను మా పార్టీ తరఫున ఒక సూచన చేయదలచుకున్నాను. ఇటువంటి జిల్లాలలో కాంప్రెహెన్సివ్ ప్రణాళిక తీసుకొని , వెట్ యిరిగేషన్‌ను పూర్తిగా ఎవాయిడ్ చేయడానికి ప్రభుత్వం పథకాలను రూపొందించాలని కోరుతున్నాను. వెట్ యిరిగేషన్ ద్వారా ఒక ఎకరానికి పారే నీరు, డ్రిప్ యిరిగేషన్ ద్వారా కొన్ని రకాల పంటలకు సుమారు 8 ఎకరాలకు యివ్వడానికి వీలవుతుంది. మనం ఆవైపు దృష్టి సారించవలసిన అవసరం వుందని నేను బలంగా అభిప్రాయపడుతున్నాను. ఇందుకొరకు కేంద్రప్రభుత్వ సహాయం తీసుకోవడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను వెచ్చించి , రెండు లేదా మూడు సంవత్సరాల లోపల ఆయా ప్రాంతాలలోని వెట్ యిరిగేషన్‌ను ఎవాయిడ్ చేస్తూ , వెట్ యిరిగేషన్ ద్వారా ప్యాడీ , యితర పంటలను పండించే రైతాంగానికి , దాదాపు ఐదు, ఆరు సంవత్సరాల పాటు ఈ పంటలను వేయనందుకు గాను కాంపెన్‌జేషన్ యిస్తూ , ఆయొక్క నీటిని ఒక్క ఎకరానికి బదులుగా ఎనిమిది ఎకరాలకు వాడుకునే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. అందుకోసం అవసరమైతే అన్ని పార్టీలను కలుపుకోండి. సంతోషకరమైన విషయం ఏమంటే కాంగ్రెస్ పార్టీ వారు, మిగతా పార్టీల వారు కూడా డ్రిప్ యిరిగేషన్ విషయంలో తప్పకుండా ఒక చట్టం తీసుకురావాలని అంటున్నారు. డ్రిప్ యిరిగేషన్ విషయంలో చొరవ తీసుకొని అవసరమైతే ఈ సమావేశాలు ముగిసే లోపలే చట్టం తెచ్చి , డ్రిప్ యిరిగేషన్ కొరకు యింతకుముందున్న 90 శాతం సబ్సిడీ విధానాన్ని మరొకసారి ప్రవేశపెట్టి, ఈయొక్క కరువు జిల్లాలైన అనంతపురం, నల్గొండ, మహబూబ్‌నగర్ మొదలైన ప్రాంతాలలో రు. 100 కోట్లకు బదులు అవసరమైతే మరొక రు. 400 కోట్లయినా వెచ్చించి, అడిగిన ప్రతి రైతుకు డ్రిప్ యిరిగేషన్ సౌకర్యం కల్పించడం ద్వారా నీటి వినియోగం తగ్గించే పరిస్థితులు కల్పించవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే రాబోయే కాలంలో అత్యంత ప్రమాదకర పరిస్థితులు రాబోతున్నాయి. దయచేసి డ్రిప్ యిరిగేషన్ యొక్క ప్రాధాన్యం గుర్తించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇవన్నీ చేసినా, భగవంతుడు చిన్నచూపు చూస్తే మనకు ఎన్నో యిబ్బందులు ఏర్పడే పరిస్థితి వుంది. అనంతపురం జిల్లాలో రెండు, మూడు సంవత్సరాలుగా కేవలం 377 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే పడుతోంది. ఈ విషయాలన్నింటినీ గమనిస్తూ వుంటే భయం వేస్తోంది. అక్కడి వారు తమ సంపదను వదిలిపెట్టి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయే పరిస్థితులు వస్తాయేమోననే భయం, ప్రత్యేకంగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలోని ప్రజలకు ఈ పరిస్థితులు తప్పవేమోననే భయం కలుగుతోంది. ఒకసారి శ్రీబాగ్ ఒడంబడికను గుర్తు చేసుకోవలసిందిగా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ శ్రీబాగ్ ఒడంబడికలో, ఆరోజున్న వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. రాయలసీమ, నెల్లూరు జిల్లాలు కోస్తా ప్రాంతంతోబాటు స్వయంసమృద్ధి చెందేవరకు, ఆ ప్రాంతాలతోబాటు ఆర్థికంగా అభివృద్ధి చెందేవరకు పది సంవత్సరాలపాటు లేదా పరిస్థితులను బట్టి అంతకుమించి నీటిపారుదల సౌకర్యాలను కల్పించాలి. ఈ సదుపాయం తుంగభద్ర, కృష్ణా, పెన్నా నదుల నుండి పది సంవత్సరాలపాటు కల్పించాలి. ఆ ప్రాంతాల అవసరాలకు పెద్ద ప్రాజెక్టుల నుండి నీటిని కేటాయించాలనేది ఆనాటి ఒప్పందం . ఆ ప్రాంతాల నీటి అవసరాలు తీరిన తరువాత నీటి ఒడంబడిక జరగాలి. ఆ విధంగా ఒప్పందం చేసుకొని రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలను సమైక్య ఆంధ్రలో కలిపినప్పటికీ ఆందులో ఒక్క పైసా వంతు కూడా న్యాయం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలకు జరగలేదనే వాస్తవం సభాముఖంగా మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. నేటి నుండయినా ఈ ప్రాజెక్టుల ద్వారా నీటిని

అందించకపోతే మనం పెట్టే పెట్టుబడి కాని, రైతాంగానికి సంబంధించిన కోట్ల రూపాయల ఆస్థి కాని నిర్వీర్యమై , ఆ ప్రాంతాలన్నీ ఎడారిగా మారే పరిస్థితి వస్తుంది. కనుక మనం ఆల్‌రెడీ ప్రారంభించినప్రాజెక్టులను పూర్తి చేసుకోవడమే కాకుండా, మేజర్ యిరిగేషన్ ప్రాజెక్టులు కట్టడానికి ఐదు సంవత్సరాలో, పది సంవత్సరాలో పడుతుంది కనుక ఈయొక్క కొత్త మేజర్ యిరిగేషన్ ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టవలసిన అవసరం వుందని సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. నాకున్న రాజకీయ అనుభవం బట్టి చూస్తే తెలుగుదేశం ప్రభుత్వం ఈపని చేయలేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంతకుముందు చేసిందంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పాదయాత్రలు చేసిన తరువాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. కానీ మా ప్రాంతంలోని హంద్రీ – నీవా కోసం ఒక్క పైసా కూడా కేటాయించి ఖర్చు చేయలేదు. భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలు చేస్తాయనే నమ్మకం నాకు లేదు. మనముందున్న ఒకే ఒక ప్రత్యామ్నాయ మార్గం అన్ని పార్టీలు కలిపి ఒక దృడ నిర్ణయం తీసుకొని రాబోయే ఐదు సంవత్సరాల్లో – మా బిజెపికి అవకాశం యిస్తే తప్పకుండా చేసి చూపిస్తాము – అవసరమైతే రోడ్లు వేయడానికి కేటాయించిన నిధులను పక్కకు పెట్టి , గవర్నమెంట్ ఉద్యోగాలు యివ్వడం పక్కకు పెట్టి, అత్యవసరమైతే కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకొని, వారికొరకు తక్కువ డబ్బు ఖర్చు చేసి, ప్రభుత్వోద్యోగాలు యివ్వడాన్ని పోస్ట్‌పోన్ చేసి , ఖచ్చితంగా ఐదు సంవత్సరాలు ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత యిస్తేనే దీనికి సొల్యూషన్ లభిస్తుంది. నేను ఈ విషయం దృఢంగా విశ్వసిస్తున్నాను. గవర్నమెంట్ పబ్లిసిటీని విధిగా కొంతవరకు తగ్గించుకోవాలి. లేదా మరొక అవకాశం కూడా వుంది. ఈనాడు వరల్డ్ సినారియో చూస్తే, మూడు లేదా నాలుగు శాతం వడ్డీకి డబ్బు లభించే పరిస్థితి వుంది. ప్రభుత్వ ఆస్థులు ఎన్నో వున్నాయి. విలువైన ప్రభుత్వ ఆస్థులను తాకట్టు పెట్టడం ద్వారా, మనం చేపట్టే కార్యక్రమం ప్రజాహిత కార్యక్రమంగా ప్రాజెక్ట్ చేయడం ద్వారా ప్రపంచ బ్యాంక్ ద్వారా లేదా మరొక ఆర్థిక సంస్థ ద్వారా మనం అప్పులను పొందవచ్చు . ఆవైపు ప్రయత్నం చేయాలి. ఆరకంగా కూడా నిధులు దొరకని పక్షంలో ఈ ప్రాజెక్టులను టోటల్‌గా ప్రైవెటైజ్ చేయవలసిన అవసరం వుంది. టోటల్ సర్వే చేసి మంచి చెడులను బేరీజు వేసుకొని చేయవలసి వుంది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్‌ను ఆదర్శంగా తీసుకోవలసి వుంటుంది. పశ్చిమ బెంగాల్‌లో ఒక రైతు వేరే వ్యక్తికి కౌలుకు యివ్వాలంటే భయపడడు . పశ్చిమ బెంగాల్‌లో ఇతరత్రా ఏమాత్రం అభివృద్ధి చెందకపోయినా ,వారు అక్కడ గత 30 సంవత్సరాలుగా పరిపాలిస్తున్నారంటే కారణం ల్యాండ్ విషయంలో యజమానికి, రైతుకు మధ్య, యజమానికి కౌలుదారుకు మధ్య చక్కటి వారధి వుండడమే . అక్కడ పొలం కలిగిన రైతు ఖచ్చితంగా పన్ను కట్టవలసిన అవసరం వుంది. రైతు తన పొలం అమ్మాలంటే కౌలుదారుకే అమ్మాలి తప్ప అతని నుండి లాక్కునే హక్కు లేదు. అక్కడ చక్కటి చట్టం చేయడం ద్వారా యిరిగేషన్‌లో నూటికి నూరు శాతం అభివృద్ధిని సాధించారనే విషయం సభాముఖంగా వ్యక్తం చేస్తున్నాను. ఇక్కడ కూడా అటువంటి చట్టం తెచ్చి, ఈ ప్రాజెక్టుల పైన ఎవరైతే పెట్టుబడి పెడతారో వారికి తప్పకుండా రిటర్న్ వస్తుంది అనే నమ్మకం కలిగించినప్పుడు , దేశ విదేశాల వారు మూడు లేదా నాలుగు శాతం వడ్డీకి నిధులను సమకూర్చే అవకాశం వుంది. ఆ విధంగా నిధులను ఈ ప్రాజెక్టులకొరకు పెట్టవలసిన అవసరం వుంది. ఏ ప్రాజెక్టులు ఏ పద్ధతుల్లో క్లియర్ అవుతాయో చూసి, ఆ విధానాలను పాటించవలసి వుంటుంది. అన్నిటికంటే ముఖ్యంగా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని చేయాలి. గత 50 సంవత్సరాలు కాంగ్రెస్ కానీయండి, తెలుగుదేశం కానీయండి, బిజెపి కానీయండి, ఎవరు పరిపాలన చేసినా మనమాత్రం మోసపోయాము. ఈరోజైనా అన్ని పార్టీలు కలిపి కూర్చొని రాజకీయాలకు అతీతంగా ప్రాజెక్టుల కొరకు పనిచేయాలి. ఈ శాసనసభ సమావేశాల్లో దేనిపై చర్చ జరుగుతే దానికే ప్రాధాన్యత యిస్తున్నాము. రోడ్స్ గురించి చర్చించే సందర్భంలో వాటికి అత్యధిక ప్రాధాన్యత యివ్వాలంటారు. బిల్డింగ్స్ గురించి డిస్కస్ చేసేటప్పుడు అంత కంటే ప్రధాన సమస్య మరొకటి లేదంటారు. అన్నిటికన్నా ప్రధానమైన విషయం ప్రాజెక్టుల ద్వారా నీటి సరఫరా. అన్ని పార్టీల వారిని కూర్చోబెట్టి యుద్ధ ప్రాతిపదిక మీద ఐదులేదా ఏడు సంవత్సరాలు లేదా 10 సంవత్సరాల టైమ్ తీసుకొని , ముందుకు వెళ్లకపోతే భవిష్యత్తు అంధకారబంధురంగా వుంటుందని తెలియజేస్తున్నాను.

సా.4.40

తప్పనిసరిగా ఈ వైపు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. మిగిలిన వాటి విషయంలో కూడ టెంపరరీ రిలీఫ్ మెజర్స్‌ను ప్రభుత్వం తీసుకుంటుందనే విషయంలో నాకు నమ్మకం ఉంది. ఇక కదిరికి సంబంధించి ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు పర్యటించరు. దాని గురించి కొంత మంది విమర్శించారు. కాని నాకు తెలిసినంతవరకు ఆ ప్రాంత ప్రజల్లో ఒక ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించారు. ఆయన ఉపన్యాసం వల్ల రైతుల్లో ఒక స్వాంతన వస్తుందనే అభిప్రాయాన్ని కల్పించగలిగారు. నేను ఎందుకు ఈ విషయం చెపుతున్నాను అంటే గతంలో ముఖ్యమంత్రులు ఎక్కడో దూరంగా ఎ.సి. రూమ్‌ల్లో కూర్చొని నిర్ణయాలు తీసుకొనే వారు . ఆ విధంగా కాకుండా ఈ ముఖ్యమంత్రిగారు మండుటెండలో రైతుల మధ్యకు వచ్చిన విషయాన్ని తప్పనిసరిగా హర్షించవలసిన విషయం . ఏదో కాంగ్రెస్ వాళ్లు, కమ్యూనిస్టులు ధర్నా చేస్తారనే వదంతులు వచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా కరవు పరిస్థితులను స్వయంగా తెలుసుకొనేందుకు అక్కడకు వచ్చి మాట్లాడారంటే తప్పనిసరిగా హర్షించవలసిన విషయం . అదే విధంగా వారు ఇచ్చిన హామి మేరకు ఆ యొక్క ప్రాంతానికి తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారు నిధులు మంజూరు చేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆఖరుగా మా యొక్క కదిరి, నల్లమడ నియోజకవర్గాలకు సంబంధించిన జిల్లేడుబండ మరియు వందమానేరు ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం ఈ ప్రాజెక్టులను పూర్తి చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఇన్‌పుట్స్ సబ్సిడీ విషయానికి వస్తే, జీరో పర్సెంట్ వచ్చిన మండలాలకు అదనంగా నిధులు కేటాయించి, మ్యాచింగ్ గ్రాంట్‌కు కూడ సబ్సిడీ ఇచ్చినట్లయితే ఈ యొక్క కరవు ప్రాంతానికి ఉపశమనం కలిగే అవకాశం ఉంటుంది కాబట్టి, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, పార్థసారధిగారు ఒక విషయాన్ని మాత్రం ఒప్పుకున్నారు. ఎందుకంటే కమ్యూనిస్టు పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధే లేదని ఎప్పుడూ వల్లివేసే మన నాయకులు ఒకటి మాత్రం ఒప్పుకున్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో కంటె పశ్చిమ బెంగాల్ రాష్ట్రమే ఆహారోత్పత్తిలో అగ్రగామిగా నిలిచింది. 60 శాతం నీటిపారుదల సౌకర్యం కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం లెఫ్ట్ పార్టీస్ పరిపాలిస్తున్న ఒక్క పశ్చిమ బెంగాల్ రాష్ట్రమే అని సభ్యులు గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

డా. ఎం .ఎస్. పార్థసారధి : అధ్యక్షా, నేను వారి కంటె ముందే ఒప్పుకున్నాను. భూ యాజమాన్య విషయంలో ఆ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పాను. కాని అక్కడ ఉండే బస్సులను, అక్కడ ఉండే రోడ్లను, దాని ప్రక్కనే ఉండే మురుగు గుంటలను చూస్తే మాత్రం బహుశా మరోసారి కలకత్తా నగరానికి మనం అక్కడకు వెళ్లే పరిస్థితి ఉండదు.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సపూర్):అధ్యక్షా, రాష్ట్రంలో కరవు విలయ తాండవం చేస్తున్నది. దాదాపు 1041 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం జరిగింది. గత రెండు సంవత్సరాల కంటే ఈ సంవత్సరపు కరవు చాల తీవ్రంగా ఉంది. తినడానికి తిండి లేక, త్రాగడానికి నీళ్లు లేక, చేసేందుకు పని లేక చాల మంది గ్రామాల నుండి వలసలకు వెళ్లే పరిస్థితి ఈనాడు ఉంది. దానిని నివారించడానికి కరవు సహాయక కార్యక్రమాలు వెంటనే చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మరీ ముఖ్యంగా కరవును దృష్టిలో పెట్టుకొని, భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో పెట్టుకొని, ఆరుతడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం రైతులను కోరుతున్నది. అ విధంగా అన్ని రకాల చర్యలు తీసుకొంటున్నప్పటికీ, రైతులు పండించిన కూరగాయలు గాని చెరుకు గాని అమ్ముకొనేందుకు మార్కెటింగ్ ఫెసిలిటీస్ కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఈ సందర్భంగా చెప్పకతప్పదు. ఎందుకంటే వారు పండించిన కూరగాయల పంటలకు సరైన ధరలు రాకపోవడం వల్ల వాటిని సిటీని తీసుకొని వచ్చి, ప్రక్కన పారబోసుకోవలసిన పరిస్థితి ఈనాడు రైతులకు ఉంది. అదే విధంగా చెరుకు నుండి బెల్లం తయారుచేసిన తరువాత దానిని అమ్ముకొందామంటే, కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈనాడు చాల గ్రామాల్లో పంటలు ఎండిపోయాయి. కాబట్టి రైతులకు నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం

ఎంతైనా ఉందని ఈ సందర్భంగా చెపుతున్నాను. ఒక రైతు కనుక క్రాప్ లోన్ తీసుకొంటే, వారికి ఇచ్చే లోన్ నుండి కొంత అమౌంట్‌ను క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకం కింద కొంత ప్రీమియం కట్టించుకోవడం జరుగుతున్నది. వరి, జొన్నకు అయితే 2.5 శాతం కట్టించుకుంటున్నారు. పల్లీ, సన్ ఫ్లవర్ పంటలకయితే 3.50 శాతం కట్టించుకుంటున్నారు. చెరుకుకు అయితే మొదటి సంవత్సరానికి 1.10, రెండవ సంవత్సరం 1.95 శాతం ప్రీమియం కట్టించుకుంటున్నారు. అయితే ఈ విధంగా ప్రీమియం కట్టించుకుంటున్నప్పటికీ, అతివృష్టి, అనావృష్టి సమయాల్లో పంట చేతికి రానప్పుడు , క్రాప్ ఇన్స్యూరెన్స్ కింద క్లెయిమ్ చేసి రైతులకు ఇవ్వడం లేదు. దీని గురించి అడిగితే అగ్రికల్చర్ డిపార్టుమెంట్ వాళ్ల సంబంధిత రిపోర్టులను బ్యాంకర్స్‌కు ఇవ్వడం లేదని అంటున్నారు. కాబట్టి అగ్రికల్చర్ డిపార్టుమెంట్ వాళ్ల సకాలంలో సంబంధిత రిపోర్టులను బ్యాంకర్స్‌కు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసకోవాలని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరి ముఖ్యంగా ఇన్స్యూరెన్స్ క్లెయివ్ చేయాలంటే, మండలాన్ని యూనిట్‌గా తీసుకొంటున్నారు. ఆ విధంగా కాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని తప్పకుండా ఇన్స్యూరెన్స్ సొమ్ము రైతులకు అందేటట్లుగా చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి కరవు పరిస్థితుల్లో రైతులకు ఈ ఇన్స్యూరెన్స్ సొమ్ము కొంత సహాయకారిగా ఉంటుంది కాబట్టి ఆ కార్యక్రమాన్ని చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా వడ్డీలు మాఫీ చేస్తామని ఈ హౌజ్‌లో ప్రకటనలు ఇచ్చినప్పటికీ , గ్రామాల్లో అధికారులు దానిని అమలు చేయడం లేదు. కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనను ఇంప్లిమెంట్ చేసి, తద్వారా నిర్బంధపు వసూళ్లను తప్పకుండా ఆపించవలసిన అవసరం ఉంది. వన్ టైమ్ సెటిల్‌మెంట్ విధానాన్ని కొనసాగించవలసిన అవసరం కూడ ఎంతైనా ఉంది. విద్యుత్ అధికారులు అయితే మరీ దారుణంగా వ్యవహరిస్తున్నారు. మాకు అధికారులు టార్గెట్స్ ఫిక్స్ చేశారు, మేము కనుక దానిని ఫుల్‌ఫిల్ చేయకపోతే మాకు మెమోలు ఇస్తున్నారు, మా జీతాల్లో నుండి కట్ చేయడం జరుగుతున్నది కాబట్టి తప్పకుండా మేము ఆ కార్యక్రమం చేపడతాం అని చెప్పి రైతులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వం ఈ శాసనసభ ద్వారా ఆదేశాలు ఇచ్చి, దానిని ఆపు చేయవలసిందిగా కోరుతున్నాను.

రైతులు కాని, కూలీలు కాని ఉపాధి లేక వలసలకు పోతున్నారు. ప్రభుత్వం మొన్ననే కరవు జన్మభూమి ప్రకటించి, నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా అధికారులు గ్రామాలకు వెళ్లి ఒక్కొక్క గ్రామ పంచాయితీలో కనీసం ఒక పని అయినా మంజూరు చేసి, చేయిస్తామని చెప్పారు. అయితే దానికి గాను గ్రామ పంచాయితీలు 20 శాతం కాంట్రిబ్యూషన్ కట్టాలని నిబంధనలు పెడుతున్నారు. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా ? ఈ కరవు పరిస్థితుల్లో గ్రామ పంచాయితీల దగ్గర అంత డబ్బు ఎక్కడ ఉంటుంది ? వారు ఏ విధంగా ఆ డబ్బు కడతారు? కాబట్టి ప్రతి గ్రామానికి రెండు మూడు పనులు ఇచ్చి, కాంట్రిబ్యూషన్ అనేది లేకుండా పూర్తిగా నూటికి నూరు శాతం ఫుడ్ ఫర్ వర్క్ కింద ఆ పనులు చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఫుడ్ ఫర్ వర్క్ కింద మొన్ననే చూశాం, పనులు చేసిన మూడు, ఆరు నెలల తరువాత గాని కూలీలకు బియ్యం ఇవ్వడం లేదు. అట్లా కాకుండా పనిచేసిన వెంటనే వారానికో, రోజు వారీగానే బియ్యాన్ని సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను. కూలీలకు ప్రస్తుతం పంజాబ్, హర్యానా బియ్యం ఇస్తున్నారు. అయితే వాటిని వండుకుని, తినలేని దుస్థితి ఉంది. కాబట్టి మన రాష్ట్రానికి చెందిన సివిల్ సప్లయిస్ బియ్యాన్నే సప్లయ్ చేయవలసిందిగా ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

నీటి సమస్య చూస్తే చాల తీవ్రంగా ఉంది. ఒక్కొక్క గ్రామంలోనూ, తండాలలోనూ కిలోమీటరు, రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి బిందెడు నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉంది. ఒక్కొక్క గ్రామంలో అయితే పొద్దున లేచిన దగ్గర నుండి రాత్రి పడుకొనే వరకు ప్రత్యేకంగా నీళ్లు తెచ్చుకోవడానికే ఒక మనిషిని పెట్టుకునే దుస్థితి ఈనాడు ఉంది. దీని గురించి అధికారుల దృష్టికి తీసుకొని వస్తే, మీరు బోర్లు వేసుకోండి, అందులో నీళ్లు వస్తాయి, పైపులు ఇస్తామని చెపుతున్నారు . ఇదెక్కడి న్యాయం ? కడుపు నిండా తిండి పెట్టకపోయినా కనీసం గుక్కెడు మంచి నీళ్లు అయినా త్రాగించే పరిస్థితిలో మనం లేము అంటే నిజంగా చాల బాధాకరమైన విషయం . ఇక్కడ మంత్రులు, ముఖ్యమంత్రిగారు ప్రతిసారీ మాట్లాడినపుడల్లా కోట్లు కోట్లు రూపాయాలు మంజూరు

చేస్తున్నామని చెపుతారు. కాని తీరా గ్రామాల్లోనూ, మండలాల్లోనూ చూసినట్లయితే ఒక్కొక్క మండలానికి కనీసం ఒక లక్ష, రెండు లక్షల రూపాయలు అయినా రావడం లేదు. కాబట్టి నీటి సమస్య తీర్చేందుకు విరివిగా నిధులు కేటాయించి నీటి సమస్యను తీర్చవలసిందిగా నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
సా.4.50

గ్రామాలలో పశుగ్రాసం లేకపోవడం వల్ల పశువులను కబేళాలకు తరలిస్తున్నారు. అదే విధంగా త్రాగడానికి నీళ్ల లేవు. నీళ్ల తొట్టెలు గ్రామ పంచాయతీల జనరల్ ఫండు నుంచి కట్టించుకోమంటున్నారు. ఇటువంటి నిబంధనలు తొలగించి, కరువును దృష్టిలో పెట్టుకుని పూర్తి మొత్తాన్ని మంజూరు చేసి పశుగ్రాసానికి, నీటికి అవసరమైన తొట్టెలకు నిధులు కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరువు వచ్చిన ప్రతిసారీ అప్పటికప్పుడు ఉపశమన కార్యక్రమాలే గాని, కరువు నివారణకు శాశ్వత కార్యక్రమాలు చేపట్టడం లేదు. ప్రతి జిల్లాలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. మా మెదక్ జిల్లా గతంలో ' మెతుకు సీమ ' గా ఉండేది. ప్రస్తుతం అది ' వెతుకు సీమ' గా మారింది . అక్కడ తాగునీరు, సాగునీరు లేకపోవడం వల్ల ప్రజలు ఉపాధి వెతుక్కుంటూ వేరే ప్రాంతాలకు వలస పోతున్నారు. మా జిల్లాలో సింగూరు ప్రాజెక్టు ఉంది. దాని నుంచి 40 వేల ఎకరాలకు నీరిస్తామని అన్నారు. కాని ఇంతవరకూ ఇవ్వలేదు. కాని హైదరాబాదుకు త్రాగడానికి నీరు తీసుకువెడుతున్నారు. లిఫ్ట్ ఇరిగేషను ద్వారా 40 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తే, కొద్దోగొప్పో జిల్లాకు సహాయం చేసినట్లవుతుంది. కాబట్టి తప్పకుండా ఈ కార్యక్రమం వీలైనంత త్వరగా చేపట్టాలని కోరుతున్నాను. అలాగే 'నీరు–మీరు' పథకం కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కాని ఎప్పుడు చూసినా వర్షాలు రావడానికి 15 రోజుల ముందు మాత్రమే డీసిల్టింగ్ కార్యక్రమాలు చేపడుతున్నారు. దాని వల్ల లాభం లేకుండా పోతోంది. ఇప్పుడు కరువు ఉంది. అటువంటి కార్యక్రమాలు ఇప్పుడు చేపడితే వర్షాలు వచ్చేక చెరువులు, కుంటలు నిండటానికి అవకాశం ఉంటుంది.

అలాగే మధ్యాహ్న భోజన పథకంలో చాలా మంది విద్యార్థులు భోజనం చేస్తూ, కొంత సాయంత్రం వరకూ దాచి పెట్టుకుని, తమ అక్కచెల్లెళ్లకు పెట్టే నిమిత్తం ఇళ్లకు తీసుకువెడుతున్నారని వింటే హృదయం చలిస్తుంది. కాబట్టి వెంటనే మండల హెడ్క్వార్టర్సులో గంజి కేంద్రాలను స్టార్టు చేయాలని కోరుతున్నాను. అలాగే నిర్బంధ వసూళ్లను ఆపి, ఓటిఎస్ కొనసాగించ వలసిందిగా కోరుతున్నాను. త్రాగునీటికి నిధులను విడుదల చేయాలని కోరుతున్నాను. ఉపాధికి గ్రామానికి రెండు మూడు పనులు మంజూరు చేయాలని కోరుతున్నాను. వారికి రోజు వారీగా గానీ, వారానికి ఒక సారి గానీ పేమెంటు ఇవ్వాలని, రైతుకు మద్దతు ధర ఇప్పించాలని, విద్యుత్ సక్రమంగా రానందువల్ల జరిగిన దానికి నష్టపరిహారం ఇవ్వాలని, పశుగ్రాసానికి నీరు కల్పించాలని, కరువు వల్ల స్కూలు, కాలేజీ ఫీజులను మాఫీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :- అధ్యక్షా, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కనీ వినీ ఎరుగని రీతిలో రాష్ట్రం అంతా భయంకరమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ కరువు ఎంత తీవ్రంగా ఉందంటే అభం శుభం తెలియని పసి పిల్లలు, కాటికి కాళ్లు చాచుకుని వున్న వృద్ధులు, మూగ జీవాలు, పశువులు, పక్షులు సైతం విలవిల లాడుతున్నాయి. ఇంతే కాకుండా ఒక్క మాటలో చెప్పాలంటే, తీవ్ర దుర్భిక్షం తాండవిస్తోంది రాష్ట్రం యావత్తు. ఈ కరువుకు ఎవరో ఒకరిని నిందించి ఉపయోగం లేదు. దీనికి ఎవరూ కారణం కాదు. ఎవరైనా పొరబాటు, అపకారం చేస్తే భగవంతుణ్ణి ప్రార్థిస్తాము, స్వామీ అపకారం చేశాము అని. కాని సాక్షాత్తూ భగవంతుడే కినుక వహిస్తే, ప్రకృతి సహకరించకపోతే, తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఈ కరువుని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు. నైరుతి ఋతుపవనాలు, ఈశాన్య ఋతుపవనాలు వైఫల్యం వల్ల వర్షాలు 32 శాతం తక్కువ పడటం వల్ల వేలాది చెరువులు, కుంటలు ఎండిపోయాయి. భూగర్భ జలాలు ఎండిపోయాయి. దాని వల్ల పంట విస్తీర్ణం తగ్గిపోయింది. ఎన్నో కోట్ల రూపాయల నష్టం వచ్చింది. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కోటీ 30 లక్షల వ్యవసాయ కూలీలున్నారు. వారందరికీ ఉపాధి అవకాశాలు లేవు. దాదాపు రూ.1860 కోట్లతో 22 మెట్రిక్ టన్నుల బియ్యం కావలసి ఉందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం అనావృష్టి, ప్రతికూల

పరిస్థితులను సమీక్షించి 22 జిల్లాలలో ఒక వెయ్యీ 41 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. త్రాగునీటికి, పశుగ్రాసానికి ఈ ప్రభుత్వం నిధులు వెచ్చించింది. కాకపోతే ఈ భయంకరమైన కరువును రాజకీయాలకు అతీతంగా దీనిని జాతీయ విపత్తుగా భావించి నిర్మాణాత్మకమైన, చారిత్రాత్మకమైన సూచనలు, సలహాలు ఇవ్వవలసిన సమయం ఆసన్నమైంది. కాని దురదుష్టవశాత్తు, ఈ భయంకరమైన కరువును కూడా రాజకీయ లబ్ధి కొరకు వాడుకోడానికి చూడటం విచారకరం. అంతే కాకుండా ఈ కరువుకు ఎవరు కారణమని కూడా కొందరు సభ్యులు ప్రశ్నించారు. కారణం ఎవరో మనవి చేస్తాను.

40 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం సుదీర్ఘ పరిపాలన చేసిన ఈ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమాన్ని, సౌభాగ్యాన్ని విస్మరించి అవినీతితో, బంధుప్రీతితో, ఆశ్రిత పక్షపాతంతో దూరాలోచన లేకుండా పరిపాలన సాగించడం వల్ల 40 లక్షల పేద కుటుంబాలు పేదరికంతో కొట్టుమిట్టాడుతూ దారిద్ర్య రేఖకు దిగువున ఇప్పటికీ ఉన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని, సౌభాగ్యాన్ని దృ ష్టిలోఉంచుకుని చిత్తశుద్ధితో అంకిత భావంతో పరిపాలన చేసి వుంటే ఈ దుర్భర పరిస్థితి వచ్చి వుండేది కాదు. కాని పాలకులు చేసిన పాపాలకు ఈనాడు ఈ ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. ఈ కరువుకు కారణం గత పాలకులే. ఈ మధ్యకాలంలో 'పనికి ఆహార పథకం' ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రభుత్వం దీని వల్ల ప్రతి ఊరులో కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజి వంటి వాటిల్లో ఊరుకి కనీసం ఒక పని జరిగింది. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ముఖ్యమంత్రి గారు 31.5 మెట్రిక్ టన్నుల బియ్యం రాష్ట్రానికి తీసుకువస్తే, పొరుగున ఉన్న కర్ణాటక కేవలం ఒక లక్ష మెట్రిక్ టన్నులు మాత్రమే తేగలిగింది. ఈ రాష్ట్రానికి అధికంగా తెచ్చి, కనీస మౌలిక సదుపాయాలను కల్పించినందుకు ముఖ్యమంత్రి గారిని గాని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని గాని అభినందించకపోగా, విమర్శించడం ఎంత సముచితంగా ఉందో ఆలోచించండి. అందువల్ల ఈ కాంగ్రెసు పార్టీ ద్వంద్వ వైఖరిని గర్హిస్తున్నాను. వీరు కరువు పర్యటన చేస్తారు. పేద ప్రజల వద్దకు పోతారు. వారిని ప్రభుత్వం ఏం చేసిందని అడుగుతారు. స్లోగన్సు ఇస్తారు. కరువు తీవ్రంగా ఉందని రోమ్ తగలబడిపోతూ వుంటే నీరో చక్రవర్తి ఏంచేస్తున్నాడో అదే ఈ ప్రభుత్వం చేస్తున్నదని వారిని రెచ్చగొడుతున్నారు. ఇంకోవైపు కేంద్ర ప్రభుత్వానికి పిటిషను పెట్టి, రోశయ్య, హనుమంతరావు వంటి వారు ' ఎందుకు ఆంధ్రప్రదేశ్‌కు అంత బియ్యం ఇస్తున్నారు?' అని చెప్పి, అవి రాకుండా చేశారు. ఈ బియ్యం వచ్చివుంటే ఈ కరువు ఎంతమంది ప్రజలకు ఉపయోగపడేదో ఆలోచించుకోవాలని పబ్లిక్‌లోను, ముఖ్యంగా అసెంబ్లీలోనూ కూడా చెప్పాము. ఇటువంటి పరిస్థి ులలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బియ్యం రాకుండా అడ్డు పడినందుకు పేద ప్రజల ఉసురు వారికి తగులుతుంది. ఇది చాలా దురదృష్టకరం. విచారకరం. ఇంతకు ముందు నా నల్లమడ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి గారు సమీక్షా సమావేశానికి వస్తే, దివాకరరెడ్డి గారు రెండు విషయాలు చెప్పారు. అక్కడ ఏ.ఇ. మీద ఎందుకు చర్య తీసుకున్నారని అడిగేరు. ఒక గ్రామ సభ కొండనాయుడుపాలెంలో జరిగింది. 2,500 మంది ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చినపుడు ముఖ్యమంత్రి గారు అడిగేరు. మీకు త్రాగునీటి సమస్య ఉందా అని. వారు మాకు త్రాగునీటి సమస్య ఉంది అన్నారు. గత 15 రోజుల నుంచి 10-15 కిలోమీటర్ల దూరం నుంచి తెచ్చుకుంటున్నాం. గ్రామంలో చెరువులు ఎండిపోయాయి. ఇంజనీరు రాలేదు. రూ.500 వసూలు చేస్తున్నారు అన్నారు. అటువంటి పరిస్థితులలో చర్య తీసుకోవడం తప్పా?

సా 5 .00

ఈ ప్రభుత్వం దాపరికం లేని స్వచ్ఛమైన, నీతివంతమైన పరిపాలన అందిస్తుంది కాబట్టి అవినీతి అధికారుల మీద చర్య తీసుకుంటుంది అని తెలియజేస్తున్నాను . వందమానేరు ప్రాజెక్టు, నల్లమడ నియోజకవర్గంలో ముఖ్యమైన ప్రాజెక్టు, కదిరి రూరల్, నల్లచెరువు, కనగల్లు ప్రాంతాలకు ఇది ఉపయోగ పడే ప్రాజెక్టు . దీనికి ప్రస్తుతం సాంకేతికమైన ఇబ్బందులు వున్నాయి తప్ప ముఖ్యమంత్రిగారు రు 18 కోట్లు ఇస్తామని ముందు నుండీ చెబుతున్నారు . ఆ మాట మీదే నిలబడతారని తెలియజేస్తున్నాను . దివాకర రెడ్డిగారు ఎలిగేషన్ చేశారు . తెలుగుదేశం కార్యకర్తలు ఒకప్పుడు సైకిల్ మీద తిరిగేవారు ఈనాడు టాటా సుమో కార్లలో తిరుగుతున్నారు అని చెప్పారు . ఒకటి ఆలోచించండి ఎన్నోరకాల అవినీతి ఆరోపణలు, కోట్లాది కుంభకోణాలలో గొంతువరకు కూరుకుపోయిన కాంగ్రెస్‌పార్టీవారు అనేక రకాల స్కామ్‌లలో 110 మంది

అగ్రనాయకులు ఉన్నారు . మీరు అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుంది . ఆ విధంగా మాట్లాడే అర్హత కాంగ్రెస్‌పార్టీ కోల్పోయింది . నీతి, నిజాయతీ అంకితభావం, చిత్తశుద్ధితో తమ స్వంత ఆస్థులు అమ్ముకుని పనిచేస్తున్న తెలుగుదేశం కార్యకర్తలను ఎటువంటి పరిస్థితిలోను చులకనగా మాట్లాడవద్దని మనవిచేస్తున్నాను . అవినీతి ఆరోపణలు ఎటువంటి పరిస్థితిలో వున్నా 46 మంది సర్పంచ్‌లను, 1 జడ్‌పిటిసిని, 3 ఎంపిటిసిలను, 120 డీలర్లను, 86 రైస్ డీలర్లపై చర్య తీసుకున్న మా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుంది అని తెలియజేస్తున్నాను . గతంలో ఎక్కడా ముఖ్యమంత్రి గ్రామాలలో పర్యటించలేదు . ఒక్క హైదరాబాద్ నగరానికి పరిమితంగా, ఎసి కార్లలో, విశాల భవంతులలో హాయిగా దర్జాగా గడిపే ఈ కాలంలో ముఖమంత్రిగారు వరదవచ్చినా, కరువు వచ్చినా, ఏ ఇబ్బంది వచ్చినా తానున్నానని గ్రామాలలో పర్యటించి, మౌలిక సదుపాయాల గురించి అడుగుతున్నారు . మీకు నీళ్లు కావాలా, స్కూలు కావాలా, రోడ్ కావాలా అని అడుగుతుంటే, ఇంతటి చైతన్యం, స్ఫూర్తి, ఆలోచన, అవగాహన ఏ ప్రభుత్వం ఇస్తుందో ఆలోచించాలని కోరుతున్నాను . కాంగ్రెస్‌పార్టీ అధికారంలో లేనప్పుడు మాత్రమే పేదప్రజల మీద హఠాత్తుగా ప్రేమ పుట్టుకు వస్తుంది . మొసలికన్నీరు కారుస్తూ, కల్లబొల్లి కబుర్లూ చెబుతారు . ఎటువంటి పరిస్థితిలోనూ అమలుచేయలేని వాగ్దానాలను గుప్పిస్తారు . రాయలసీమ పోరాట సమితి ఏర్పాటుచేశారు . ప్రచారంచేశారు . పాదయాత్రలు నిర్వహించారు . వూరూరా ప్రజల దగ్గరకు తిరిగి వూకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు . అధికారంలోకి వస్తే రాయలసీమను సస్యశ్యామలం చేస్తాము, త్రాగునీరు, సాగునీరు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కచుక్క నీరు కూడా ఇవ్వలేదని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను . 1 కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అందులో 10వ శాతం కూడా ఇవ్వలేదు . తెలుగుదేశం ప్రభుత్వానికి చెప్పింది చేసే నైతిక విలువ ఉందని తెలియజేస్తున్నాను . అధ్యక్షా, ఆత్మహత్య అనేపదం విశ్లేషించమని కోరుతున్నాను . ప్రజలు బాధలలో కష్టాలలో నష్టాలలో ఉన్నపుడు, ఆత్మస్థైర్యం, ప్రోత్సాహం ఇవ్వవలసింది పోయి పిరికిమందు పోసి పరోక్షంగా వారిని ఆత్మహత్యల వైపు మళ్లించవద్దని అన్నిపార్టీల నాయకులకు మనవిచేస్తున్నాను . ఆ పదం వాడవద్దు . కష్టంలో వున్న వారిని అందరూ కలిసి ధైర్యం కలిగించాలి గానీ వారిని ఆత్మహత్యలకు ప్రోత్సహించితే సమాజానికి ద్రోహం చేసినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను . ఇంతవరకు అభివృద్ధి గురించి మాట్లాడారు . మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలయినా, ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలలో యావత్ భారతదేశంలో ......

శ్రీ బి నారాయణ రెడ్డి : అధ్యక్షా, కాంగ్రెస్‌పార్టీ గురించి ఏదో చెప్పారు . ఆయన ఇష్టం . ఆయన చెప్పింది చేస్తామనే మాట చెప్పారు . మీరు అధికారంలో ఉన్నపుడు అనంతపూర్ జిల్లాకు 10 టిఎంసి నీళ్లు తెప్పిస్తామని చెప్పారా లేదా ? చెప్పిన తరువాత మూడు సంవత్సరాలయింది . తెలుగుదేశం పార్టీ చీఫ్‌విప్‌గా ఉండి ఇప్పటివరకు ఇచ్చిన పరిస్థితి లేదని అది కూడా దయచేసి చెప్పండి .

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అదేవిధంగా హిందూత్వం గురించి మాట్లాడి మేము ఏదో చేస్తామని చాలాసార్లు చెబుతున్నారు . ఉచిత విద్యుత్ ఇస్తామని పంజాబ్ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చెప్పి అధికారంలోకి వచ్చాక ఇవ్వలేకపోయారు . కర్ణాటక బార్డరులోనే, నేను, వేణుగోపాల్ రెడ్డిగారు ఉన్నాము . మీరు ఆలోచించండి . కర్ణాటక ఇచ్చేవిధంగా విద్యుత్ 2, 3 గంటలు ఇవ్వలేదు . హైడల్ విద్యుత్ లేదు . జలాశయాలు ఎండిపోయిన పరిస్థితిలో ముఖ్యమంత్రిగారి దక్షత, శక్తి సామర్థ్యాల వలన ఈ విద్యుత్ వస్తున్నది అని ఆనందపడవలసింది పోయి లేనిపోని శుష్క వాగ్దానాలు చేస్తూ, ప్రజలను మభ్యపెట్టవద్దని తెలియజేస్తున్నాను . అనంతపూర్ జిల్లాకు ముఖమంత్రిగారు చేసిన వాగ్దానాలు గుర్తుచేసుకోవాలి . గతంలో భయంకరమైన కరువులు వచ్చాయి . గంజి కరువు వచ్చింది . గత ప్రభుత్వం ఒక్క పైసా కూడా పంటనష్ట పరిహారం ఇవ్వకపోగా ఈ ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ మొదటి వాయిదా రు 32 . 69 కోట్లు, రెండవ వాయిదాగా రు 52 . 40 కోట్లు, మూడవ వాయిదాగా రు 63 . 70 కోట్లు మొత్తం రు 148 .20 కోట్లు ఇచ్చింది అంటే పేదప్రజల మీద, రైతుల మీద ఈ ప్రభుత్వానికి ఎంత గౌరవం, ప్రేమ, అభిమానం, వాత్సల్యం ఉందో గమనించాలని కోరుతున్నాను . గతంలో వున్న ప్రభుత్వాలు ఏ నాడు వేరుశనగ విత్తనాలు

ఇవ్వకపోతే 10 వేల క్వింటాలు ఈ ప్రభుత్వం ఇచ్చిందనే విషయం గమనించాలి . గత 40 సంవత్సరాలలో రు 323 కోట్ల ప్యాకేజి బడ్జెట్ ఇచ్చారా ? ఈ 5 సం . లలో ఇంకా కాలపరిమితి దానికి ఉంది కాబటి ప్రభుత్వం తప్పకుండా మాట నిలబెట్టుకుంటారు . ఈ విధంగా అనంతపూర్ జిల్లాకు సేవ చేసిన ముఖ్యమంత్రిగారిని అభినందించకపోగా, విమర్శించడరం ఎంత సమంజసం, ఎంత ఉచితంగా ఉందో ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను . శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి అక్కడి చెరువులు పట్టించుకున్న పరిస్థితి లేదు . ఈ ప్రభుత్వం నీరు– మీరు అనే అద్భుతమైన కార్యక్రమం ద్వారా అనంతపూర్ జిల్లాకు గత సంవత్సరం 579 సప్లయి ఛానల్స్, 661 రెస్టొరేషన్ చెరువులు, 257 పిఆర్ఎం ఐ బ్రీచ్‌లు క్లోజ్ చేసిన విషయం దానివలన 3 . 82 టిఎంసి వాటర్ పెరగడమే కాక అదనంగా 20 వేల ఎకరాలకు నీరు వస్తుంది అని భావించాము . వర్షాలుపడితే అనంతపూర్ జిల్లాలో ట్యాంకులు కళకళలాడేవి . అనంతపూర్ జిల్లా కూచివారి పల్ల, కనగానపల్లె, పెనుగొండ లకు రు 14 . 5 కోట్లు ఓడి సొమడుగు కు రు 19 . 6 కోట్లు, కదిరి రూరల్‌కు రు 5 . 6 కోట్లు, మొత్తం రు 60 కోట్లు త్రాగునీటి ప్రాజెక్టులకు ఈ ప్రభుత్వం ఇచ్చింది . కాంగ్రెస్‌పార్టీని చూస్తే ఒక సినిమా గుర్తుకు వస్తుంది . ఈ మధ్యకాలంలో ఒక సినిమా చూశాను . ఎక్కడో దుర్ఘటన జరిగి మనుషులు చనిపోతే, మినిస్టరు హెలికాప్టరులో పోతూ ఒక స్టేట్‌మెంట్ ఇస్తాడు . చనిపోయినవారు ఎట్లాగూ పోయారు . అదనంగా వచ్చేది ఏమీ లేదు . ఈ హెలికాప్టరుకు ఎంత మెయిన్‌టెనెన్స్‌కు అవుతుంది ఎంత ఖర్చుచేస్తున్నా రు అంటాడు .

సా.5.10

అదే సందర్భంలో ఆ మంత్రిగారు ఏ ట్రైన్‌లోనో వెళితే, 'అక్కడ పేద ప్రజలకు అంత అన్యాయం జరుగుతూ వుంటే ఈయన తాపీగా ట్రైన్‌లో వెళ్లారు,' అని మాట్లాడే పరిస్థితి వుంటుంది, ఆ రకంగా మాట్లాడతారు.

కరువు నివారణకు నేను రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలిచాను. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అనంతపురం జిల్లాలో వుంది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వల్ల, సత్యసాయి బాబా దయవల్ల, దాదాపు 729 హాబిటేషన్స్‌లో 432 పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ ద్వారా నీళ్లు వస్తున్నాయి. అదే కాకుండా, ఈ ప్రభుత్వం ఎం.ఎన్.పి., ఎస్.ఎఫ్.సి. క్రింద, ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ క్రింద, నాబార్డ్ క్రింద దాదాపు రు.60 కోట్లు శాంక్షన్ చేసింది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తయితే తప్ప ఈ త్రాగునీటి పథకాలు పనిచేయవు కాబట్టి నేను మంత్రిగారిని కోరేది, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. ఆ రిజర్వాయర్ పూర్తియితే తప్ప, అనంతపురం జిల్లాకు నీరు రాదు కాబట్టి ఆ విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా అనంతపురం జిల్లాలో 2520 పి.ఆర్. ట్యాంకులు, 6700 ప్రైవేటు ట్యాంకులు వున్నాయి. ఈ ట్యాంకులకు మరమ్మతులు చేస్తే, కనీసం రాబోయే 1, 2 సంవత్సరాలలో వర్షాలు బాగా వస్తే, తప్పకుండా భూగర్భ జలాలు పెరుగుతాయి కాబట్టి ప్రైవేటు ట్యాంకులకు మరమ్మతులను తప్పకుండా చేపట్టాలని కోరుతున్నాను. గత సంవత్సరం ఈ ప్రభుత్వం రు.78 కోట్లు ఖర్చు పెట్టింది. ప్రస్తుత సంవత్సరం కూడా ఇంకా ఎక్కువ నిధులను కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

అట్లాగే, ఇన్‌సూరెన్స్ స్కీమ్స్‌ను అమలు చేసేటపుడు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటున్నారు, ఆ విధంగా కాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలి. 5 సంవత్సరాల యావరేజ్ ప్రీమియమ్‌ను తీసుకుంటున్నారు, అట్లా కాకుండా ఒక్క సంవత్సరం ప్రీమియం ను తీసుకోవాలి, ప్రీమియం రేటును కూడా తగ్గించాలి. అందువల్ల ఇన్‌సూరెన్స్ నిబంధనలను మారిస్తే తప్ప ఈ ప్రజలకు ఉపయోగం వుండదు కాబట్టి దయచేసి కేంద్ర ప్రభుత్వంతోనో, ఇన్‌సూరెన్స్ కంపెనీతోనో మాట్లాడి, ఇన్‌సూరెన్స్ నిబంధనలను మార్చి, పేద ప్రజలకు సహాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

అనంతపురం జిల్లాను కాపాడేవి రెండే రెండు. అతి దుర్భిక్ష ప్రాంతమైన జైసల్మేర్ తరువాత అత్యల్ప వర్షపాతం వుండే ప్రాంతం అనంతపురం జిల్లా కాబట్టి అక్కడ ప్రజలకు ఉపయోగపడేవి రెండే రెండు స్కీమ్స్, అవి మిల్క్ అండ్ సిల్క్. మిల్క్ విషయంలో ఎక్కువగా యానిమల్స్‌ను తక్కువ రుణాలకు ఇచ్చి పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాల్సి వుంది. అదే విధంగా సెరికల్చర్‌ను ఇంప్రూవ్ చేయవలసిన అవసరం వుంది. నేను ఈ సందర్భంగా ఒక్క విషయాన్ని మనవి చేయదలచాను. అనంతపురం జిల్లాలో గత 12 సంవత్సరాలలో 8 సంవత్సరాలు కరువు వచ్చింది. పేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడి, అర్థాంతరంగా చదువు మానుకుంటున్నారు. కాబట్టి వారికి ఫీజులను మినహాయించాలని కోరుతున్నాను.

అదే విధంగా సోదర శాసన సభ్యులు చెప్పినట్లుగా, హార్టికల్చర్‌లో ఆల్టర్‌నేట్ క్రాప్స్ వేసుకుంటే బాగుంటుంది కాబట్టి ఆ మేరకు రైతులలో ఒక అవగాహనను కల్పించాలని కోరుతున్నాను. అదే కాకుండా సోమావతి, చిత్రావతి, పాపాగ్ని, పెన్న రివర్స్ మీద కర్నాటక రాష్ట్రంలో ఎక్కువ మంది ఆనకట్టలు కడుతున్నారు, ఇది చాలా ఆందోళనకరమైన విషయం కాబట్టి, ప్రభుత్వం దీని మీద చర్య తీసుకొని, పరీవాహక ప్రాంతంలో కొన్ని వాటర్ హార్‌వెస్టింగ్ స్ట్రక్చర్స్‌ను మొదలు పెడితే భూగర్భ జలాలు పెంచుకోడానికి అవకాశం వుంటుంది కాబట్టి, ఆ విషయాన్ని పరగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

రైతులు, రైతు కూలీలు వలసలు పోతున్నారు కాబట్టి వలస నివారణకు ప్రతి ఒక్క గ్రామంలోనూ వర్క్ ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. దీని మీద ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా త్రాగునీటికి, పశుగ్రాసానికి ఒక ప్రత్యేక ప్యాకేజ్‌ను ఏర్పాటు చేసి నిధులను రిలీజ్ చేయాలని కోరుతున్నాను. ఎన్నడూ లేని విధంగా, రు.5.4 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేసిన 730 వాటర్ షెడ్స్ ప్రస్తుతం పనిచేస్తున్నాయి, అవి కాకుండా ఇంకా 100, 150 వాటర్ షెడ్స్‌ను మంజూరు చేయాలని కోరుతున్నాను.

అతి ముఖ్యమైన విషయం, ఇంతకు ముందు దివాకర రెడ్డిగారు మాట్లాడుతూ, రైతుల నుంచి నిర్బంధ వసూళ్లను చేస్తున్నారు, మహిళలను పోలీసు స్టేషన్లకు బలవంతంగా తీసుకువెళుతున్నారని చెప్పారు. అధ్యక్షా, మా దగ్గర ఒక 'రెస్కో' వుంది, అది రు.18 కోట్ల నష్టాలలో వుంది. నిర్బంధ వసూళ్లను చేసి వుంటే కనుక అది రు.18 కోట్ల నష్టాలలో వుండే పరిస్థితే వుండేది కాదు. ఎక్కడైనా పంట పండితే అటువంటి వారిని కట్టమంటున్నాము కాని, ఎటువంటి పరిస్థితులలోనూ నిర్బంధ వసూళ్లను చేసే ప్రసక్తే లేదు. ఈ ప్రభుత్వానికి తెలుసు, ఈ ప్రభుత్వం మీద ప్రజలు నమ్మకం వుంచారు, విశ్వాశాన్ని వుంచారు, గౌరవం వుంచారు కాబట్టే పేద ప్రజలకు నష్టం కలిగే రీతిలో ఈ ప్రభుత్వం ప్రవర్తించదు. దానికి తార్కాణమే రెస్కో రు.18 కోట్ల నష్టాలలో వుండడం.

అలాగే, పారలల్ కెనాల్ గురించి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వారికి హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నాను. పారలల్ కెనాల్ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎన్ని కోట్లయినా, పారలల్ కెనాల్‌ను ఇస్తామని, కర్నాటక ప్రభుత్వాన్ని ఒప్పించమని అన్నారు. మా సోదర శాసన సభ్యులు నారాయణ రెడ్డి గారూ, వేణు గోపాల రెడ్డి గారూ కూడా అక్కడ వున్నారు. మేము మీ వెంట వస్తాము కర్నాటకకు, మీరు కర్నాటక ప్రభుత్వాన్ని ఒప్పించగలిగితే, ఆ డబ్బులు ఈ ప్రభుత్వం ఇవ్వడానికి సంసిద్ధంగా వుందని చెప్పడం జరిగింది. శ్రీమతి సోనియా గాంధీ గారిని కూడా అడిగాము, వారు కూడా తప్పకుండా ఆలోచిస్తామని అన్నారు. ఈ జిల్లా అభివృద్దే ముఖ్యంగా భావించి, వారి వెంట రావడానికి మేము సిద్ధంగా వున్నాము. గుంతకల్ బ్రాంచ్ కెనాల్‌ను ఆధునికీకరణ చేయవలసిన అవసరం వుంది. డ్రౌట్ పెన్షన్స్ విషయానికి వస్తే, 26,000 డ్రౌట్ పెన్షన్స్ ఇస్తున్నారు, అనంతపురం జిల్లాలో వాటిని ఇంకా పెంచవలసిన అవసరం వుంది.

ఇది వరకే చెప్పినట్లుగా ఇరిగేషన్ ప్రాజక్ట్‌లకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి, శాశ్వతమైన కరువు నివారణ చర్యలను తీసుకోవాలి. అదే విధంగా దివాకర రెడ్డి గారు ఒక మాట చెప్పారు. మీ ముఖ్యమంత్రిగారు బాగా పనిచేస్తే, ఆయన పేరు

చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. తప్పకుండా. ఆపద వస్తే అన్నలాగ, కష్టం వస్తే కొడుకు లాగ, ఆదుకోడు ఏ నాయకుడు చంద్రబాబు నాయుడు లాగ. రాత్రనక, పగలనక, ప్రజా శ్రేయస్సే అతని వృత్తిగా, అదే అతని ఊపిరిగా, అదే అతని సర్వస్వంగా భావిస్తూ, రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్న బీద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కరువు నివారణలో అన్ని పార్టీలూ సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ గౌడ్ (చొప్పదండి): అధ్యక్షా, ఇంతకు ముందు గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడారు. ముఖ్యంగా రైతులు నష్టపోయినపుడు సహకార బ్యాంకులు కాని, కమర్షియల్ బ్యాంకులు కాని నష్టపరిహారాన్ని ఇవ్వవలసి వుండగా, ఇంతవరకూ ఇవ్వడం లేదు. కొన్ని వందల కోట్ల రూపాయలను రైతుల నుంచి ప్రీమియంగా తీసుకుని, ఇన్సూరెన్స్ కంపెనీలు కాని, బ్యాంకర్లు కాని నిబంధనలను అడ్డం పెట్టుకుని ఈ రోజు వరకూ ఏ ఒక్క రైతుకూ కూడా పరిహారం చెల్లించలేదు. అందుచేత ఆ నిబంధనలను మార్చి, గ్రామాన్ని కాని, సర్వే నెంబరును కాని, లేక రైతును కాని ఒక యూనిట్‌గా తీసుకుంటే తప్ప ఆ రైతుకు సహాయపడే పరిస్థితి లేదు.

సమగ్ర పంటల బీమా పథకం నిబంధనలు మారిస్తే తప్ప, రైతులు ప్రభుత్వం మీద ఆధారపడి, వారు చెల్లించే రు.200, 300 ల కోసం తిరిగి తిరిగి వేసారి పోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని చూస్తున్నాము. గ్రామాన్ని కాని, సర్వే నెంబరును కాని, లేక రైతును కాని ఒక యూనిట్‌గా తీసుకుని సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తే, ఆ రైతు నేరుగా ఇన్సూరెన్స్ కంపెనీలో క్లెయిమ్ చేసుకుని నష్టపరిహారాన్ని పొందే అవకాశం వుంది కాబట్టి ప్రభుత్వం ఆ విధంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు సహకార రంగంలో కూడా 30 శాతం మంది రైతులకు మాత్రమే అప్పులు దొరుకుతున్నాయి. సింగిల్ విండోలో వుండే సభ్యులను ఓట్ల కోసం ఉపయోగించుకుంటున్నారు తప్ప, వారికి సహకార బ్యాంకులలో రుణాలు దొరకడం లేదు.

కమర్షియల్ బ్యాంకులు కాని, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థులు కాని అధిక వడ్డీలకు రుణాలను ఇవ్వడం వల్ల, రైతులు నష్టపోతున్నారు. అందువల్ల అందరు రైతులను సహకార పరిధిలోకి తీసుకొచ్చి రుణ వసతిని కల్పించాలి. అలాగే నాబార్డ్ ప్రభుత్వానికి 6 శాతం వడ్డీకి అప్పులు ఇస్తుండగా, దానిపై సర్వీస్ ఛార్జెస్, ఇతర ఖర్చులు కలుపుకుని రైతులకు 12 శాతం వడ్డీకి రుణాలను ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా కాకుండా, నేరుగా నాబార్డ్ ఇచ్చే రేట్లకే రైతులకు రుణాలను సమకూర్చినట్లయితే, వారికి 50 పైసలకో, 60 పైసలకో రుణం దొరుకుతుంది కాబట్టి, ఆ విధంగా రైతులకు కొంత మేలు జరిగే అవకాశం వుంది కాబట్టి ప్రభుత్వం ఆ విషయాన్ని గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

అదే విధంగా విజన్-2020 లో నాతోపాటుగా 7, 8 మంది శాసన సభ్యులం పాల్గొన్నాం. వ్యవసాయ శాఖ మంత్రిగారు మెట్ట ప్రాంతాలలోని రైతులను ఆదుకుంటామని చెప్పారు. కమాండ్ ఏరియాలలో ఒక్క ఎకరానికి ప్రభుత్వం లక్ష, లక్షన్నర రూపాయల పైచిలుకు, ఉద్యోగుల జీత భత్యాల పేరు మీద ఖర్చు పెడుతూ మెట్ట ప్రాంతాల పేద రైతుల దగ్గరకు వచ్చేసరికి ఏ విధంగానూ సహాయం చేయలేని పరిస్థితులలో వున్నాము. మెట్ట ప్రాంతాలలో వున్న రైతులు ఏమి పాపం చేసుకున్నారు ? ప్రభుత్వం అన్న తరువాత అందరినీ సమానంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. మెట్ట ప్రాంతాలలో వున్న రైతులు నష్టపోతున్న విషయాలను మంత్రిగారు స్వయంగా అంగీకరించి, ఆ విషయాలను విజన్-2020లో పొందుపరచి, మెట్ట ప్రాంతాలలోని రైతులను ఆదుకుంటామని, అందుకు తగిన విధంగా కార్యాచరణ ప్రణాళికను తీసుకుంటామని హామీ కూడా ఇవ్వడం జరిగింది కాని ఇప్పటి వరకూ 3 సంవత్సరాలు గడచిపోయింది, మెట్ట ప్రాంతాలలోని రైతులకు ఒరిగింది ఏమీ లేదు. దీనిని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

నా నియోజక వర్గంలోని గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాలు ఎప్పుడూ కరువు ప్రాంతాలే. ఎప్పుడు మా జిల్లాలో కరువు మండలాలను ప్రకటించినా అందులో గంగాధర మండలం తప్పనిసరిగా వుంటుంది. ఫ్లోరైడ్‌తో సాగునీరు, త్రాగునీరు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దాని గురించి ఇదే శాసన సభలో ప్రస్థావిస్తే, ముఖ్యమంత్రిగారు అందుకు స్పందించి, హామీ ఇచ్చారు. నాబార్డు నిధులు రు.9 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు రు.1 కోటి, మొత్తం రు.10 కోట్లను మంజూరు చేయడం జరిగింది.

సా.5.20

(శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానములో ఉన్నారు )

ఆ చెరువు పూర్తి స్థాయిలో నిర్మించాలన్నా ప్రజల కోర్కె మేరకు దాని మీద ఆర్ అండ్ బి శాఖామాత్యులు, ముఖ్యమంత్రి తరఫున నా నియోజకవర్గానికి వచ్చి ప్రకటన చేశారు. రు.10 కోట్లు ఇప్పటివరకూ ఉపయోగించుకోలేదు. కరువు వచ్చినప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న రైతులకు మంచి అవకాశం లేదు. దానిని పూర్తి చేసుకోలేకపోయాము. ఇది ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. వారి చిత్తశుద్ధిని శంకించడం లేదు. కానీ నా మీద ఓడిపోయిన వారు సత్యనారాయణగౌడ్‌కి పేరు వస్తుందిఅని ముఖ్యమంత్రి మీద ఒత్తిడి తీసుకువస్తున్నారు. దానితో ఈ ఇప్పుడు మూడు సార్లు టెండర్లు వాయిదా పడ్డాయి. ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, ఇప్పటికయినా ఆలస్యం చేయకుండా ఈ నాలుగున్నర కోట్ల రూపాయల టెండర్ పూర్తి చేసి 36 గ్రామాలకు సంబంధించిన సమస్య కాబట్టి ఇది పరిష్కరించాలని కోరుతున్నాను. వరద కాలువల ద్వారా మాకు మొదటి అలైన్‌మెంట్‌లో 23,600 ఎకరాలకు సాగు చేసే అవకాశం ఉండింది. ఈనాడు కోరంట్ల, పెద్దవాగు దగ్గర ప్రజలు అభ్యంతరం పెడతారని అలైన్‌మెంట్ మార్చారు. మిడ్‌మానేరు డ్యాంకి డైరెక్ట్ కలిపి ఇస్తామని చెబుతున్నారు. దీని గురించి శాసనసభ్యులు ప్రస్తావించినారు. అప్పుడు నాగేశ్వరరావుగారు, శ్రీహరిగారు ఉన్నారు ఇలా ఆ మంత్రులు, ముఖ్యమంత్రి ఉన్నారు. మిడ్‌మానేరు డ్యాం నుండి లిఫ్ట్ ద్వారా ఈచొప్పదండులో ఉన్న మెట్ట ప్రాంతాలకు నీరు ఇవ్వడానికి ఆలోచన చేస్తామని అన్నారు.

మెట్ట ప్రాంతాల సమస్యను కరువు ప్రాంతాల సమస్యను తీర్చే ఆలోచన మంత్రిగారు చేయాలని కోరుతున్నాను. దయచేసి అలైన్‌మెంట్‌లో మార్చ్‌వరకూ నీరు ఇస్తారు. లేకుంటే ఆనాడు మీటింగ్ లో చెప్పినట్లు లిఫ్ట్ ద్వారాగానీ లేక గూడూరువాగు ద్వారా ఇప్పుడున్న, ఇంతకుముందున్న అలైన్‌మెంట్‌లో రైతులను ఒప్పించి ఈ సమస్య పరిష్కారం చేసి చొప్పదండు నియోజకవర్గంలోని నాన్ కమాండ్ ఏరియా ప్రాంతాలకు నీరిచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతూ మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. డేవిడ్ రాజు(సంతనూతలపాడు): అధ్యక్షా, రాష్ట్ర చరిత్రలో ఏ రోజూ లేని విధంగా తీవ్రమయిన కరువు పరిస్థితులు మన రాష్ట్రంలో నెలకొని ఉన్నాయి. గత 30 సంవత్సరాలుగా ఇటువంటి తీవ్రమయిన కరువు రాష్ట్రంలో ఏ రోజూ వచ్చినటువంటి పరిస్థితి లేదు. గడచిన 10 సంవత్సరాలలో ఇంత తక్కువ వర్షపాతం మన రాష్ట్రంలో ఎప్పుడూ వచ్చిన పరిస్థితి లేదు. సాధారణ వర్షపాతంతో పోల్చి చూస్తే, దాదాపు 32 శాతం తక్కువ వర్షపాతం మన రాష్ట్రంలో కురవడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న ప్రధాన రిజర్వాయరు అన్నీ కూడా పూర్తిగా ఎండిపోయే పరిస్థితి దీని వల్ల ఏర్పడి కొంత కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో తీవ్రమయిన నీటి కొరత ఏర్పడింది. మొట్టమొదటిసారిగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వచ్చిన తరువాత ఇక్కడ కరువులో రబీ పంటలకు నీరు సరఫరా చేయని పరిస్థితి ఈనాడు మన రాష్ట్రంలో ఏర్పడడం జరిగింది. సాగునీరు, మంచినీరు లేక కరువుతోబాటు పశుగ్రాసం కూడా చాలా తీవ్రమయిన కొరతగా ఉన్న పరిస్థితి మొట్టమొదటిసారిగా మనం మన రాష్ట్రంలో చూస్తున్నాము. ఈ విధమయిన

తీవ్రమయిన అనావృష్టి పరిస్థితి  కేవలం మన రాష్ట్రంలోనే కాకుండా  దేశంలో14 రాష్ట్రాలలో ఇటువంటి విపత్తులను మనం మొట్టమొదటిసారిగా చూస్తున్నాము.   ఈ విధమయిన కరువు తీవ్రతను గమనించిన మన ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈకరువును ఎదుర్కోవడానికి అనేక విధాలుగా ప్రయత్నం చేస్తున్నది.

హైదరాబాదులో కూర్చుని ప్రభుత్వ పరంగా ఆదేశాలిచ్చే విధానం కాకుండా మన ముఖ్యమంత్రి కరువు ప్రాంతాలకు, జిల్లాలవారీగా వెళ్లి అక్కడున్న పరిస్థితులను స్వయంగా చూసి వాటిని అధిగమించడానికి జిల్లా అధికార యంత్రాంగానికి తగిన ఆదేశాలిచ్చి రాష్ట్ర ప్రజలను కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా, ప్రత్యేకంగా కరువు జన్మభూమి గ్రామ సభలను ఏర్పాటు చేసి అధికార యంత్రాగాన్ని మొత్తం గ్రామాలకు పంపించి ఆయా గ్రామాలలో ఉన్న కరువు పరిస్థితులను గ్రామ సభలలో చర్చించడం ఆయా గ్రామాలలోఅక్కడున్న ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించడంతోబాటు మంచినీటి సమస్యను పరిష్కరించే విధానం, కొంత పశు గ్రాసం తీర్చే విధానం  మొదలయిన కరువు నివారణ పనులన్నీ ఈ గ్రామ సభలలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఈవిధంగా శక్తివంచన లేకుండా సహాయం చేయడంతోబాటు  కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం రు.2,373 కోట్లు అందచేయాలని, 20 లక్షలటన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి అందచేయాలని కేంద్ర ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తే,  5 లక్షల టన్నుల బియ్యాన్ని ఇవ్వడం మినహా కేంద్రం నుండి సరయిన సహాయం ఇంతవరకూ లభించలేదు.  కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే మన రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించవలసిన అవసరం ఉంది.  దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రం కేంద్రం నుండి భారీ స్థాయిలో 37 లక్షల టన్నులకు పైగా పనికి ఆహారం అందించి రాష్ట్రం అంతటా పల్లె పల్లెల్లో విస్తృతంగా ఈ పనులు చేపట్టి పేద ప్రజలకు ఈ ఉపాధి అవకాశాలు కల్పించడంతోబాటు ప్రతి గ్రామంలోచక్కని రోడ్లు, పాఠశాలభవనాలు, ప్రహరి నిర్మాణాలు ఇటువంటి మంచి కార్యక్రమాలు మన రాష్ట్రంలో పనికి ఆహారంవల్ల ఏర్పాటు చేసుకోవడం జరిగింది.  రాబోయే ఈ కరువు పరిస్థితులను ముందుగా గమనించి మన ముఖ్యమంత్రి నీరూ మీరూ పథకాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించి వాన నీటిని నిలువ చేసుకునే విధానం,డ్రిప్ ఇరిగేషన్ మొదలయిన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించి ఆరుతడి పంటలను ప్రోత్సహించే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తోంది.

ఇటువంటి మంచి ప్రయత్నాలకుగాను మనందరం రాజకయాలకు అతీతంగా  వారిని అభినందించవలసిన అవసరం ఉంది.  ఇంతటి తీవ్రమయిన కరువు పరిస్థితులు మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితిలో ఇక్కడున్న అధికార పక్షం, ప్రతిపక్షాలందరూ సమైక్యంగా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి పెద్ద ఎత్తున నిధులు రాష్ట్రానికి తెచ్చి కరువు పరిస్థితి నుండి రాష్ట్రాన్ని బయటకు తీసుకురావాలసిన అవసరం ఎంతయినా ఉంది.  రాష్ట్రంలో ఉన్న పరిస్థితులతోబాటు ప్రకాశం జిల్లాలోని పరిస్థితిని కూడా తమ ద్వారా ప్రభుత్వానికి తెలియచేయవలసిన అవసరం ఉంది.  సహజంగా జిల్లా ఏర్పడినప్పుడు ప్రకాశం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. మూడు జిల్లాల నుండి వెనుకబడిన ప్రాంతాలను విభజించి ప్రకాశం జిల్లాని ఏర్పాటు చేయడం జరిగింది.  వెనకబడిన తనంతోబాటు ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వల్ల ఈ జిల్లాలో తీవ్రమయిన కరువు పరిస్థితి ఏర్పడింది.  రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఈ పరిస్థితితోబాటు ప్రకాశం జిల్లాలో కరువు పరిస్థితి చాలా ఘోరంగా ఉంది.  రైతులు, రైతు కూలీలు చాలా ఇబ్బంది పడుతున్నారు.  మంచినీటి కొరత తీవ్రంగా ఉంది.  పశుగ్రాస సమస్య కూడా తీవ్రంగానే ఉంది. ఈనాడు ఈ జిల్లాలో దాదాపు 40 మండలాలు పశుగ్రాసం దొరకక పశువులకు మేత లేక నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది.

పశువులన్నింటిని అడవులకు తీసుకువెళ్లి మేయించే పరిస్థితి కనబడుతోంది. ఇటువంటి పరిస్థితిలో పశుగ్రాసం సరఫరా చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయవలసిన అవసరం ఉంది. ఈ విధంగా ఉన్న ఈ జిల్లాలో పాల దిగుబడి కూడా తగ్గిపోయింది. పాల ఉత్పత్తి మీద చాలా మంది ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం పశువుల ద్వారా రు. 10 లక్షల పాల ఉత్పత్తి ఉంటే, ఈ సంవత్సరం దాదాపు రు.6 లక్షలకు పాల ఉత్పత్తి పడిపోవడం జరిగింది. ప్రస్తుతం లీటరు పాల ధర రు.16.20 పై. ఉంది.

సా. 5.30

జిల్లాలో ఉన్న కరువు పరిస్థితుల వల్ల రైతులు ప్రజలు లీటరు పాలకు రూ.18.50 పైసలు ఇస్తేనే గిట్టుబాటుగా ఉంటుందని కోరుతున్నారు. ప్రకాశం జిల్లా సహకార డెయిరీకి, ప్రభుత్వం తగిన ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ప్రతి సంవత్సరం జిల్లాలో వరి సాగు విస్తీర్ణం లక్షా 45 వేల హెక్టార్లు ఉంది. దీని వల్ల నాలుగున్నర లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అయ్యే పరిస్థితి ఉంది. ఈ రోజు కరువు పరిస్థితులు ఉండడం వల్ల, 1.40 లక్షల హెక్టార్లలో, కేవలం 52వేల హెక్టార్లలో వరి పంట సాగు చేస్తే 20 వేల హెక్టార్లలో పంట పూర్తిగా దెబ్బతింది. అటువంటి పరిస్థితుల్లో 70 వేల టన్నుల బియ్యం ఉత్పత్తి ఔతున్న పరిస్థితుల్లో 80శాతం ప్రజానీకానికి ప్రకాశం జిల్లాలో రాబోయే రోజుల్లో తిండి గింజల సమస్య ఏర్పడుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కోరుతన్నాను. వరి, తరువాత జిల్లాలో ప్రధాన మైన వాణిజ్య పంట పొగాకు. పొగాకు ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయింది. గిట్టుబాటుధర రాక రైతాంగం చాలా ఇబ్బంది పడుతోంది. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విషయంలో ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, రైతాంగాన్ని ఆదుకోవడం జరిగింది. రెండు రోజుల నుండి పొగాకు వ్యాపారస్థులతో పొగాకు బోర్డు వారితో ముఖ్యమంత్రి గారు పూర్తిగా మాట్లాడి వారికి గిట్టుబాటు ధరని ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నందుకు అభినందిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి పొగాకు బోర్డు ద్వారా దీనిని కొనుగోలు చేయించి సరైన గిట్టుబాటు ధర రైతులకు ఇప్పించాల్సి ఉంది. ప్రత్తి సాగు జిల్లాలో గణనీయంగా పడిపోయింది. ఈ పరిస్థితుల్లో సరైన గిట్టుబాటు ధర రైతులకు ఇప్పించాల్సి ఉంది.

మంచినీటి సమస్య రాష్ట్ర వ్యాప్తముగా ఉంది. ప్రకాశం జిల్లాలో కూడా ఉంది. జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం డివిజన్‌లోని బోరు బావుల్లో దాదాపు మూడు వందల అడుగుల లోపు కూడా నీరు లేని పరిస్థితి ఉంది. మార్కాపురం డివిజన్‌లోని 171 గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉంది. మంచి నీటి చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. భూగర్భ జలాలు ఎండిపోయాయి. బావులు, బోర్లలో నీరు లెకుండా పోతోంది. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లాలో ఉన్న అన్ని మంచినీటి చెరువులు, నాగార్జున సాగర్ కాలువ ద్వారా వచ్చే కొమ్మమూరు కాలువ ద్వారా జిల్లాలో ఉన్న చెరువులను నింపాల్సిన అవసరం ఉంది. ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా జిల్లాలో చాలా గ్రామాలకు మంచినీరు అందించాలి. పశ్చిమ ప్రాంతమైన మార్కాపూర్ డివిజన్‌లో పెద్దఎత్తున బోర్‌వెల్స్ మంజూరు చేయాలి. కరువు పరిస్థితుల వల్ల వలసలు ఎక్కువ ఔతున్నాయి. వీటిని నివారించడానికి ఉపాధి అవకాశాలు కూలీలు కల్పించడానికి ప్రయత్నం చేయాలి. వలసలు ఆపడానికి ప్రత్యేకంగా నిధులు ప్రభుత్వం మంజూరు చేసి, వీటిని నివారించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. మాది సహజంగానే వెనుకబడిన జిల్లా. ఎప్పుడూ, కరువు కాటకాలతో సతమతమయ్యే జిల్లా. ఇరిగేషన్ సౌకర్యాలను మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాలో మన్నేరు, పాలేరు, మూసి, గుండ్లకమ్మ సముద్రంలో కలుస్తున్నాయి. అటువంటి చిన్న నదులపై చెక్ డ్యామ్స్‌ని నిర్మించి రైతాంగానికి ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా ఒక స్పెషల్ ప్యాకేజీ క్రింద ప్రకాశం జిల్లాలో ఆరు చెక్‌డ్యామ్స్ మంజూరు చేసే ప్రతిపాదనలను మంత్రి గారు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రకాశం జిల్లాలో శాశ్వతమైన కరువు నివారణ చర్యల క్రింద ప్రతిపాదనలు చేసినటువంటివి వెంటనే మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గార్ని, మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి గార్ని కోరుతున్నాను.

బడ్జెటులో మా ప్రాంతానికి సంబంధించిన గుండ్లకమ్మ ప్రాజక్టు కి రూ.18 కోట్లు కేటాయించడం జరిగింది. ఆ నిధులు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గార్కి, మేజర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ కడియం శ్రీహరి గార్కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించి శాశ్వతంగా మా జిల్లా రైతాంగాన్ని, ప్రజలను ఆదుకొని సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రామతీర్థం జలాశయంకి రూ. 3 కోట్లను బడ్జెటులో కేటాయించడం జరిగింది. దీనికి కేటాయింపులు పెంచి జలాశయం ఎర్పాటు చేయడం ద్వారా త్రాగునీటి, సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గార్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలను సస్యశ్యామలం చేసే వెలుగొండ ప్రాజక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. మార్కాపురం డివిజన్‌లో రైతాంగం, ప్రజలు ఎంతో వెనుకబడి ఉన్నారు. ఈ వెలుగొండ ప్రాజక్టుకి సంబంధించిన మూడు గ్యాప్స్‌ని ఫిలప్ చేయడానికి, సుంకేశుల, గొట్టబరియ, కాకర్ల అనే అటువంటి వాటికి రూ.150 కోట్లతో ఈ మూడు గ్యాప్‌లని పూర్తి చేస్తే, అక్కడి ప్రజలను ఆదుకొనే అవకాశం ఉంది. నిత్యం కరువు కాటకాలతో సతమతమయ్యే ఆ ప్రాంత ప్రజానీకానికి సహాయం చేయాలంటే ఇరిగేషన్ విషయంలో, ప్రకాశం జిల్లా కి ప్రత్యేకమైన కేటాయింపులు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొడెం వీరయ్య( ములుగు):- అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ, రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితులగురించి సంపూర్ణంగా సభకి తెలియజేయడం జరిగింది. పంటలు ఎండిపోయాయి. ఈనాడు రైతుకూలీలందరు పనులు లెకపోవడం వల్ల , సరైన పనులు గ్రామాల్లో కల్పించకపోవడం వల్ల రకరకాలైన ఇబ్బందులకు గురౌతూ వస్తులుండే పరిస్థితులు నెలకొంటున్నాయి. మన ప్రభుత్వం దీన్ని అధ్యయనం చేసి సంపూర్ణంగా కరువు పరిస్థితులని ఎదుర్కోడానికి, మంచి మార్గదర్శకమైన ప్రణాళికలు తయారుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.

నా ములుగు నియోజకవర్గంలోని చాలా ప్రాంతాల్లో పంటలు ఎండిపోయి, తిండిలేక ఆకలిచావులు సంభవిస్తున్నాయి. ఉదాహరణకి రామచంద్ర పురం గ్రామంలో పంటలు పండక వస్తులు ఉడడం వల్ల 23.2.03నాడు నర్సమ్మ, రాజమ్మలు చనిపోవడం జరిగింది.

సా. 5.40

ప్రభుత్వం వీటిని ఆకలి చావులు అంటుందో లేకపోతే ఏం చావులంటుందో నాకు అర్థం కావడం లేదు. అక్కడున్న సబ్ కలెక్టరు గారు ఇవి ఆకలి చావులు కావు, వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక, సరైనటువంటి ట్రీట్‌మెంట్ ఇచ్చుకోలేక చనిపోయారని చెప్పారు. ఆర్థికంగా బాగు లేకపోవడం, ఆకలి చావు అంటే ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఇలాంటి ఆకలి చావులు తిరిగి ఏర్పడకుండా అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని మీ ద్వారా కొరుతున్నాను. అదే విధంగా మా ములుగు మండలంలో అబ్బాపూర్ గ్రామంలో రాశి చిన మల్లయ్య అనే వ్యక్తి చనిపోయాడు. ఇది పత్రికలలో రావడం కూడా జరిగింది. ఇతను చనిపోయిన కారణం పంటలు ఎండిపోవడం, పంటలు పండక పోవడం, వేసిన పంటలు రాకపోవడం, ప్రభుత్వం వద్ద తీసుకున్న రుణం కట్టలేని పరిస్థితి ఉంది. అతను తీసుకున్న రుణాన్ని తీర్చడం లేదని బ్యాంకు వారు అతనిని కట్టవలసిందిగా ఒత్తిడి తీసుకు రావడం వల్ల అతడు చనిపోయాడు. ఇటువంటి పరిస్థితులు ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్నాయి. రైతాంగం ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. వారికి మన ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలను అందజేస్తున్నామో చెప్పాలని నేను ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. ముఖ్యంగా ఇతడిది అనాధ కుటుంబం. అతనికి ముగ్గురు పిల్లలు వున్నారు. అతను 5 – 10 ఎకరాల భూమి గల ఆసామీ కాడు. రెండు మూడు ఎకరాల భూమి మాత్రమే కలిగిన చిన్న కుటుంబం . వారికి ఒకే ఒక

బావి ఉంది. దానిలో నీరు వున్నప్పటికీ కరెంటు లేక నీరు రాక, పంటలు పండక , తెచ్చుకున్న లోన్ తీర్చలేక రైతు చనిపోవడం జరిగింది. కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరేది, వారి కుటుంబానికి రూ. 5 లక్షలు నష్టపరిహారం చెల్లించ వలసిందిగానూ, దానిని ఈ సభ ద్వారా ప్రకటించవలసిందిగానూ కోరుతున్నాను. ఈ కుటుంబంలో ఇద్దరు చిన్న పిల్లలున్నారు. వారికి ఉచిత విద్యను అందజేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతే కాకుండా అతని భార్యకు ఏదైనా ఉద్యోగం ఇప్పించవలసిందిగానూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. రేపు ఇచ్చే రిప్లైలో ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

మా ములుగు నియోజక వర్గంలో కరెంటు లేక అక్కడ వున్న బోర్ వెల్స్‌లో నీరు లేక, త్రాగు నీరు లేక చాలా క్లిష్టమైన పరిస్థితులున్నాయి. నేను తమ ద్వారా ఒక సూచన చేస్తున్నాను. అక్కడ ఎన్ని బోర్స్ పని చేస్తున్నాయి? ఎన్ని పనిచేయడం లేదు? పరిశీలించి టెస్టు చేయించి, బావులలో పూడిక తీయించి ఆ ప్రజానీకానికి త్రాగు నీటిని అందించవలసిన గురుతర బాధ్యత ఈ ప్రభుత్వానికి వుందని గుర్తు చేస్తున్నాను.

అంతేకాకుండా, వర్షాలు పడని సందర్భంగా త్రాగు నీటికి కష్టాలు ఎదుర్కోవలసి వస్తున్న తరుణంలో మా ములుగు నియోజకవర్గంలో, ములుగు పట్టణంలో త్రాగు నీటికై ప్రతి చోటా సోదర, సోదరీమణులందరూ ఎప్పుడు మీరు సంపూర్ణ సహకారం ఇస్తారని నిలదీస్తున్నారు. ఈ పరిస్థితులలో త్రాగు నీటిని సంపూర్ణంగా అందించడానికి గాను, ప్రణాళిక వేసి, మంచినీరు ఇవ్వవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అక్కడ వున్న గ్రామాలలో కరెంట్ లేక బోర్ వెల్స్‌లో నీరు వున్నప్పటికీ నీరు పైకి వచ్చే పరిస్థితులు లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నా నియోజక వర్గం చాలా మారుమూల ప్రాంతం కాబట్టి కరెంటు పోయినట్లైతే అధికారులు నాలుగు రోజుల వరకూ కూడా చూసే పరిస్థితి లేదు. కాబట్టి దీనిని తమరు దష్టిలో పెట్టుకుని సరైన సూచనలు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారికి ఇచ్చి బోర్లలో ఉండే నీటిని అందించి, త్రాగునీటికి సహకరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా నా నియోజకవర్గంలో కాకతీయుల కాలం నాడు కట్టిన రామప్ప చెరువు పూర్తిగా నీళ్లు లేక ఎండిపోయింది. అలాగే లగ్నవరం చెరువు కూడా నీరు లేక పూర్తిగా ఎండిపోయింది. ఈ రెండు చెరువులూ చాలా ప్రధానమైనవి. కాకతీయుల కాలంలో కట్టినవి. అలాగే గణపురం చెరువు కూడా కాకతీయుల కాలంనాటిదే. ఇవి వర్షాలు లేకపోవడంతో నీరు లేకుండా ఎండిపోయాయి. అందువల్ల వాటి కింద ఉన్న గ్రామాలకు త్రాగు నీటి సమస్య ఏర్పడింది. బావులలో గాని, బోర్లలో గాని నీళ్లు లేని పరిస్థితి. కాబట్టి ఎస్ఆర్ఎస్‌పి కాలువల ద్వారాగాని, మరే రకంగానైనా గాని నీటిని అందించి, నీటిని నింపినట్లైతే ఆ క్రింది ప్రాంతాల వారికి, గ్రామ పంచాయతీలకు సమృద్ధిగా నీరు వస్తుంది. పశువులకు నీరు అందుతుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. నా నియోజక వర్గంలో నరసింహసాగర్ ప్రాజెక్టు ఉంది. దాని ప్రక్కన జీవనది గా ఒక వాగు పోతున్నది. ఆ గౌరారం వాగుని ఈ నరసింహసాగర్ ప్రాజెక్టు లోకి మళ్లిస్తే దాదాపు 23 గ్రామాలకు, 12 గ్రామ పంచాయతీలకు సాగునీటిని త్రాగునీటిని ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అది బాగా ఉపయోగపడుతుంది కాబట్టి ప్రభుత్వాన్ని ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. అందుకోసం సరైన ప్రతిపాదనలు చేసి, నిర్ణయాలు తీసుకోవలసివుందని తెలియజేస్తున్నాను. ఇటువంటి కార్యక్రమాలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

అంతే కాకుండా, నోడల్ టీమ్సును కరువు జన్మభూమి అని తిప్పుతూ, వారు గ్రామాలకు వెళ్లి, ఆ గ్రామాలలో కరువు అంచనాలు వేస్తున్నారు. ఆ అంచనాలకు సరిపడా నిధులు ప్రభుత్వం ఇవ్వడం లేదు. నిధులు ఇవ్వకుండా నోడల్ టీములను పంపి ఏం ప్రయోజనం ఉంటుంది? కరువు జన్మభూమి అని ఏదైతే పెట్టారో దానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో, మంచి ఆలోచనతో నిధులు

ఇచ్చి, గ్రామ పంచాయతీలలో కొన్ని హేమ్లెట్స్ కూడా ఉన్నాయి, అక్కడ కూడా పనులు జరిగే విధంగా, అక్కడవారికి పనులు కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ విధంగా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యంగా ఆకలి చావులు గాని, ఋణాల వసూళ్లలో గాని, ప్రభుత్వోద్యోగులు ఎందుకు నిర్బంధ వసూళ్లు చేస్తున్నారో అర్థం కావడం లేదు. మన ప్రభుత్వం రీషెడ్యూలు చేస్తున్నాము, నిర్బంధ వసూళ్లు చేయడం లేదని పత్రికలలో స్టేట్మెంట్సు ఇస్తోంది. ఇక్కడ శాసనసభలో చెబుతున్నారు. కాని ప్రత్యక్షంగా ఇలాంటి చావులకు కారణం ప్రభుత్వమే అని ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వాన్ని నేను డిమాండు చేస్తున్నాను. ఈ చనిపోయిన వ్యక్తులకు తప్పనిసరిగా మేము కోరిన విధంగా సహాయ సహకారాలు అందించి, వారి కుటుంబాలకు దోహదపడాలని ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా, గ్రామ గ్రామాన్ని చూసినట్లయితే, మంచి నీటి ఎద్దడిని నివారించాలంటే, ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాల్సిన బాధ్యత కలిగి ఉంది. ప్రభుత్వం కరువు అనే భావంతో చర్చకు రావడం, చర్చ ద్వారా ఏ మేరకు సఫలీకృతం అయ్యేలా ప్రణాళిక తయారు చేసి, దానిని ఇంప్లిమెంటు చేయడానికి సరైన నిధులు సమకూర్చుకోవాలి.

సా.5.50

ఈ నాడు సమాజంలో ఉన్నటువంటి రుగ్మతలను అన్నీటిని కూడా సమూలంగా ఆలోచించి వనరులన్నీటిని కూడా ఒక రకమైన దాంట్లో ఆలోచించుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. నా నియోజకవర్గంలో దేవాదుల ఎత్తిపోతలప్రాజెక్టుకి శంఖుస్థాపన చేసి దాదాపుగా 2 సంవత్సరాలు కావస్తుంది. ముఖ్యమంత్రిగారు వచ్చి హంగు ఆర్భాటంగా శంఖుస్థాపన చేశారు అది శిలాఫలకంగా మారిపోతుంది. పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పుడు కంప్లీట్ చేస్తారు, ప్రభుత్వం తప్పనిసరిగా స్పందించి సమాధానంలో వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే విధంగానే ఉంటుందని దేవాదుల ప్రాజెక్టుకు నిదర్శనం అనిచెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గం అంతా గోదావరి పరివాహక ప్రాంతం దాదాపుగా 80 నుంచి 90 కిలోమీటర్లు ఉంటుంది. దాని మీద చిన్న చిన్న లిఫ్టు ఇరిగేషన్ పెట్టినట్లయితే గోదావరినది ఒడ్డున ఉన్నటువంటి భూములు అన్నీ సస్యశ్యామలం అవుతాయని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను. ఈ నాడు ఆకలి చావులు, బ్యాంక్ రుణాలు చెల్లింపు కార్యక్రమాలో ఒత్తుడులన్నిటిని నివారించేందుకు సరైన ఆలోచనచేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది. నిర్బంధ వసూళ్లు చేసి చనిపోయిన కుటుంబాలకు తప్పనిసరిగా ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి కావలసిన అన్నీ సౌకర్యాలు కల్పించాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కె.రేవతిపతి:అధ్యక్షా, ఈ రాష్ట్రంలో సుమారు 1041 మండలాలో తీవ్రమైన కరువు పరిస్థితి ఏర్పడిన విషయం గౌరవ సభ్యులందరికి తెలుసు. అందరం కూడా చర్చించడం ఒక జాతీయ విపత్తుగా పరిగణించి ఈ సమస్యను అధికమించడానికి రాజకీయాలకు అతీతంగా పరిష్కారం చేయడానికి ముందుకు సాగవలసిన అవసరం వుందని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. గత 40 సంవత్సరాలలో ఎప్పుడు కూడా మైనస్ 32 శాతం రెయిన్‌ఫాల్ డివియేషన్ ఎప్పుడు లేదు. ఇవి అన్ని 2002-03 సంవత్సరంలో మనకు రావడం జరిగింది. అదే విధంగా చూసుకుంటే పంట విస్తీర్ణంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో చూసుకుంటే పంట విస్తీర్ణంలో 12 శాతం, ఆహారధాన్యాల ఉత్పత్తిలో 17 శాతం ఉన్నది. గత 30 సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది మనకు ఈ విపత్తు సంభవించింది. ఆ విధంగా చూస్తే ఆంధ్రప్రదేశ్ మొత్తం పైన సుమారు కోటి 30 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను అధికమించడానికి ప్రభుత్వం

అన్నీ చర్యలు కూడా తీసుకోవడం జరుగుతోంది. ఈరోజు మంచినీటి సమస్య చూసుకుంటే సుమారు 10 వేల బోర్లు డ్రైఅప్ అయిపోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితిని అధికమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్ప టికి సుమారు 341 కోట్ల రూపాయలు కేటాయించడం కూడా జరిగింది. దీని మూలంగా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. దీని మూలంగా అగ్రికల్చర్ సెక్టార్ నుండి చూస్తే 5,227 కోట్ల రూపాయలు నష్టం రావడం జరిగింది. ఈ కరువు పరిస్థితిని ఆధికమించడానికి, వలసలు నివారించడానికి, ఉపాధి కల్పించడానికి, కేంద్ర ప్రభుత్వం సహకారంతో 31.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం తీసుకొని కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ ఏడాది కూడా వలసలను నివారించాలి, ఉపాది కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆల్‌రెడీ కేం( ద్రప్రభుత్వాన్ని అర్థించి 25 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని అడగడం జరిగింది. 2,373 కోట్ల రూపాయలు అర్థించడం జరిగింది. అదే విధంగా చూసుకుంటే ఇప్పుడు లోన్సు రిషెడ్యూలు చేయడం జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో రైతాంగం తీసుకొన్నటువంటి లోన్సు మీద వడ్డీలను మాఫీ చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించిన మేరకు కేవలం 20 శాతం మాత్రమే మాఫీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నూటికి నూరు పాళ్లు వడ్డీని మాఫీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. క్రాప్ ఇన్సూరెన్సు ఇన్‌పుట్సు సబ్సిడీ వాటికి కూడా సంపూర్ణంగా వర్తింప చేసేటట్లు తగు చర్యలు తీసుకోమని, విద్యార్థులకు ఫీజ్ ఎగ్జమ్షన్సు ఇవ్వాలని కరువు పెన్షన్సు ఇంకా అధికసంఖ్యలో తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలు బ్యాంక్సు అప్రోచ్ రైతులకు సకాలంలో సరిపోయినంత లోను ఇవ్వడం జరగడం లేదు. ఇచ్చిన లోను సకాలంలో ఇస్తే అది సద్వినియోగం చేసుకోడానికి అవకాశం ఉంటుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. దీనికి తగు చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని చెప్పి నేను కోరుతున్నాను. 1041 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది ఇంకా చాలా మండలాలు ఉన్నాయి. నాలుగు ప్యారా మీటర్సు ఉన్నాయి రెయిన్‌ఫాల్, ఎక్స్‌టెంట్ ఆఫ్ ప్లాంటేషన్, డ్రైస్పెల్సు, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరమెంటు, ఈ నాలుగు ప్యారామీటర్సుకు దరిదాపులో ఉండి వన్ ఆర్ టూ పర్సంట్ డివియేషన్ తక్కువ ఉన్నందున ఇంకా చాలా మండలాలు కరువు మండలాలుగా డిక్లేర్ కాకుండా ఉన్నాయి. నా నియోజకవర్గంలో పలాసా, వజ్రకొత్తూరు మండలాలు చూస్తే పలాసా మండలంలో 250 నార్మల్ రెయిన్‌ఫాల్ అయితే కేవలం 40 మి.మి. సెప్టెంబరులో వచ్చింది. వజ్రకొత్తూరు మండలంలో 257 మి.మి. రెయిన్‌ఫాల్ అయితే కేవలం 87 మి.మి.. వర్షపాతం మాత్రమే పడింది. దీని మూలంగా యావరేజ్ రెయిన్‌ఫాల్ 22.57 మి.మి. వర్షపాతం మైనస్ డివియేషన్ క్రింద చెప్పారు. ఈ డివియేషన్ చాల నందువల్ల కరువు మండలంగా డిక్లేర్ చేయాలేదని వారు చెప్పారు. ఇది జనరల్ ఇస్యూ కాబట్టి రెయిన్‌ఫాల్ విషయంలో మనం మండల హెడ్ క్వార్టర్సులో రెయిన్‌గేజ్ స్టేషన్సు పెట్టి అక్కడ ఉన్న రెయిన్‌ఫాల్ పరిగణలోకి తీసుకొని మనం రెయిన్‌ఫాల్ నిర్ణయిస్తున్నాము. ఒక పట్టణంలో ఒక కార్నర్‌లో వర్షం పడుతుంది, ఇంకొక కార్నర్‌లో విపరీతమైన ఎండ ఉంటుంది. ఒక మండలంల హెడ్ క్వార్టర్సులో వర్షంపడినంత మాత్రాన మండలంలో ఉన్న 100, 80 గ్రామాల్లో వర్షం పడినట్లు భావించడానికి వీలులేదు. అందువల్ల మండలంలో 10 సెంటర్సును తీసుకొని రెయిన్‌గేజింగ్ స్టేషన్సు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. అంతే కాకుండా మండలాన్ని యూనిట్‌గా కాకుండా గ్రామున్ని యూనిట్‌గా తీసుకొని మనం కరువు గ్రామంగా డిక్లేర్ చేయవలసిన అవసరం వుంటుంది. డ్రైస్పెల్సు ఎక్స్‌టెంట్ ఆఫ్ ప్లాంటేషన్ విషయాలు చూసుకొంటే మనం సకాలంలో విత్తనాలు వేసిన తరువాత 60 రోజుల లోపల నాట్లు వేసిన తరువాత సరైన వర్షాలు వుంటే ఆ ప్రాంతం లో చక్కగా పంట రావడం జరుగుతుంది. 60 రోజులు దాటింది అంటే వరి నాట్లు వేసిన సరే సకాలంలో వర్షం పడినా సరే 60 శాతంకంటే ఎక్కువ దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. ప్రతియొక్క విషయాన్ని కూడా ఎక్స్‌టెంట్ ఆఫ్ ప్లాంటేషన్ వేసిన తరువాత ఏ విధంగా పరిస్థితి వున్నదో అగ్రికల్చర్ ఆఫీసర్ సరైనటువంటి ఆదేశాలు ఇచ్చి రైతాంగానికి న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. శ్రీకాకుళం జిల్లాలో 38 మండలాలకు గాను 28 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. పలాసా, వజ్రకొత్తూరు మండలాలు లాంటివి చాలా వున్నాయి . వాటిని కూడా పరిగణలోకి తీసుకోవలసిన అవసరం వున్నది. జిల్లాపరిషత్తు మీటింగ్‌లో శాసన సభ్యులు, జిల్లాపరిషత్తు చైర్మన్, జడ్‌పిటిసి సభ్యులు మండల ప్రసిడెంట్సు శ్రీకాకుళం జిల్లాలో ఉన్న 38 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయమని చెప్పి తీర్మానం కూడా చేయడం జరిగింది.

సా.6.00

దానిని ప్రభుత్వం కన్సిడరేషన్‌లోకి తీసుకోవాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితి గత 4, 5 సంవత్సరాలుగా ఉంది. వంశధార లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్ క్రింద నిర్దేశించబడిన 1.49 లక్షల ఎకరాల స్టెబిలైజేషన్ జరగలేదు. 1971లో వంశధారకు శంఖుస్థాపన చేశాము. ఆ తరువాత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే హెచ్చు సంఖ్యలో, అనగా సుమారు రూ.100 కోట్లు నిధులు కేటాయించి ఈనాడు 1.49 లక్షల ఎకరాలకు నీరు కొంతవరకు అందిస్తున్నప్పటికీ స్టెబిలైజేషన్ జరగలేదు. నేరేడువద్దనుండి ఒక ఫ్లడ్ ఫ్లో కెనాల్ తీసుకుని అక్కడ ఒక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం చేయాలని ఎక్స్‌పర్ట్స్ ఆ రోజు చెప్పటం జరిగింది. ప్రభుత్వంలో ఈ విషయం పెండింగ్‌లో ఉన్నది. ఈనాడు నేరేడునుండి కెనాల్ తీసుకుని గొట్టాడ దగ్గర బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మిస్తే ఆ 1.49 లక్షల ఎకరాలకు స్టెబిలైజేషన్ జరుగుతుంది. భారతదేశంలో ఎక్కడా కూడా 104 కిలోమీటర్ల ఫ్లడ్ ఫ్లో కెనాల్ లేదు. శ్రీకాకుళం జిల్లాలోని ఒక్క వంశధారకు మాత్రమే ఉన్నది. కాబట్టి దానిని సరైన పద్ధతిలో మనం ఉపయోగించుకోవలసిన అవసరం ఉన్నది. 40 టి.ఎం.సి.ల నీరు ఈనాడు సముద్రంలోకి వృధాగా వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అందువల్ల గౌరవ ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ మంత్రిగారు సత్వరమే చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. పలాస మండలంలోని టేల్ఎండ్ ప్రాంతానికి నీరు రావాలంటే 2000 క్యూసెక్కుల నీరు గొట్టాడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌వద్ద విడిచిపెట్టాలి. ఆవిధంగా చేస్తే అక్కడ ఉన్న బంక్స్‌కు బ్రీచెస్ ఏర్పడే అవకాశం ఉన్నది కాబట్టి లైనింగ్ సత్వరమే చేసినట్లయితే చివరి మండలాలకు కూడా నీరందే అవకాశం ఉన్నది. వంశధారయొక్క సెకండ్ ఫేజ్ తోటపల్లి రిజర్వాయర్. తోటపల్లి రిజర్వాయర్‌ను చేపట్టి నారాయణపురం ప్రాజెక్ట్‌ను మోడ్రనైజ్ చేయవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా చేసినట్లయితే 1.20 లక్షల ఎకరాలకు, అదేవిధంగా 60 వేల ఎకరాలకు అదనంగా నీటిసరఫరా జరిగి స్టెబిలైజేషన్ జరగటానికి అవకాశం ఉంటుంది. ఆ కార్యక్రమం సత్వరమే చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో 25 నుండి 30 వరకుగల మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి పంపించినప్పటికీ ఇప్పటివరకు శాంక్షన్ రాలేదు. దీనికి ప్రధానమైన కారణం ఫారెస్ట్ క్లియరెన్స్ రాకపోవటమే. చాలా ప్రాజెక్ట్‌లు ఈ ఫారెస్ట్ క్లియరెన్స్‌వల్ల ఇంతవరకు మంజూరురాకుండా ఆగిపోయాయి. ఇక్కడ ఒక విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది రాష్ట్రం మొత్తానికి వర్తించే విధానం. 10 ఎకరాల లోపు ఉన్న ఆయకట్టులో ఫారెస్ట్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉన్నట్లయితే కలెక్టర్‌కు పవర్స్ ఇచ్చి ఆల్టర్‌నేటివ్ ల్యాండ్ ఇచ్చి శాంక్షన్ ఆర్డర్స్ కలెక్టర్స్ ఇవ్వవచ్చునని గతంలో నింబంధనలు ఉండేవి. ఆ జి.ఓ.ను ఇటీవలనే విత్‌డ్రా చేయటం జరిగింది. ఆవిధంగా విత్‌డ్రా చేయటంవల్ల 2, 3, 4, 5 ఎకరాలకు ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలన్నా బెంగుళూరువరకు వెళ్లే పరిస్థితి ఉన్నది. 25 నుండి 30 ప్రాజెక్ట్‌లవరకు కేవలం ఫారెస్ట్ క్లియరెన్స్ లేనందున ఆగిపోయాయి కాబట్టి గతంలో మాదిరిగా ఆ పవర్స్ కలెక్టర్స్‌కు డెలిగేట్ చేసినట్లయితే సత్వరమే అవి టేకప్ చేయటానికి అవకాశం ఉంటుంది. ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో డ్రింకింగ్ వాటర్ సమస్య ఎక్కువగా ఉన్నది. ఇటీవలనే ఐడెంటిఫై చేసిన ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ విలేజస్ మా జిల్లాలో ఉన్నాయి. వాటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయమని ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను.

ముఖ్యమంత్రిగారు స్పెషల్‌గ్రాంట్ క్రింద టెక్కలి టౌన్‌కు జూన్ 21, 2001 నాడు ఒక కోటి రూపాయలు మంజూరుచేస్తే కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంతవరకు ఆ ప్రాజెక్ట్‌కు అంకురార్పణ జరగలేదు. టెండర్స్ ఇప్పటివరకు పిలవలేదు. 2001 జూన్ తరువాత 2002 జూన్ వెళ్లిపోయింది, మరలా 2003 జూన్ రాబోతోంది. సంవత్సరంన్నర పట్టింది. ఇప్పటివరకు వర్క్ ఎగ్జిక్యూషన్ జరగలేదు. సత్వరమే టెండర్స్ పిలిచి ఎగ్జిక్యూషన్ జరిగేట్లు మీరు చర్యలు తీసుకోవాలి మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, సంబంధిత శాఖామాత్యులను కోరుకుంటున్నాను. శ్రీకాకుళం జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితి ఉంది. ప్రత్యామ్నాయ పంటలు కావాలని కోరుకుంటున్నాము. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ఏ జిల్లాతో సరిపోల్చి చూసినప్పటికీ హార్టీకల్చర్ విషయంలో శ్రీకాకుళం జిల్లాకు ఉన్న చక్కనైన అనుకూల పరిస్థితి ఏ జిల్లాకు కూడా లేదు. ఆయిల్ పామ్ వేయటానికి

అత్యంత అనుకూలమైన వాతావరణం అక్కడ ఉన్నది. కాబట్టి అక్కడ ప్రైవేట్ ఏజెన్సీతో మాట్లాడతారో లేదా గవర్నమెంట్ తరపునే టేకప్ చేస్తారో చేసి అక్కడ ఆయిల్ పామ్ ఎస్టాబ్లిష్ చేయటానికి, ఆయిల్ ఎక్స్‌ట్రాక్టింగ్ ఇండస్ట్రీలు స్టార్ట్ చేయటానికి తగుచర్యలు తీసుకోవాలి. ఎలాగూ డ్రిప్ ఇరిగేషన్ ప్రమోట్ చేయాలని అనుకుంటున్నారు. డ్రిప్ ఇరిగేషన్‌పై ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన దృష్టిని సారించారు. డ్రిప్ ఇరిగేషన్ ప్రమోషన్ విషయంలో కేంద్రప్రభుత్వం కూడా ముఖ్యమంత్రిగారికి సముచిత స్థానం కల్పించింది. కాబట్టి శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి సుమారు 50,000 ఎకరాలలో ఆయిల్ పామ్ గ్రోత్‌కు అవకాశం ఉంది కాబట్టి అటువైపు దృష్టి మళ్లించమని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. కరువు విషయంలో ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న చర్యలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇంకా చక్కనైన సేవలు అందించటానికి వీలుగా అందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరుకుంటూ అవకాశంక ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: సర్, అధికారపార్టీకి సంబంధించిన సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చు. ఓవరాల్‌గా మాకు అర్థమైనది ఏమంటే కరువు తీవ్రతను అందరూ గుర్తించారు, సమస్యలు చాలా గట్టిగా చెబుతున్నారు, నొక్కి వక్కాణించి చెబుతున్నారు, అయితే లాస్ట్‌లోకి వచ్చేసరికి ముఖ్యమంత్రిగారికి మాత్రం ధన్యవాదాలు అంటున్నారు. వారి ఏరియాస్‌లో కరువుతో బాధపడుతున్న రైతులను మరియు ఇతర ప్రజానీకాన్ని ఆదుకునే కార్యక్రమాలు సవ్యంగా జరుగుతుంటే ఒక్కొక్కరు ఇంతింతసేపు సజెషన్స్ ఇవ్వవలసిన అవసరం లేదు. దానినిబట్టి మనం సింపుల్‌గా అర్థంచేసుకోవచ్చు. గవర్నమెంట్ ఫెయిల్యూర్స్‌ను చెప్పకనే చెబుతున్నారు. ఈ పరిస్థితిని గమనించి ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకుని ప్రజలను, రైతులను ఆదుకోవటానికి ఒక స్పెషల్ డ్రైవ్ తీసుకుంటే తప్ప సమస్యలు పరిష్కారం అవ్వవు అనేది నిర్ధారణ అవుతోన్నది. మండల స్థాయిలో, జిల్లా స్థాయిలలో కరువుకు సంబంధించిన రెవ్యూస్ అన్ని పార్టీలవారిని పిలిచి అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి జరుగుతున్న పనులు, జరగవలసిన పనులకు సంబధించిన సూచనలు తీసుకుంటే బాగుంటుందని సజెస్ట్ చేస్తున్నాను. మంత్రులు పర్యటనలు చేసి వారు స్వయంగా అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే బాగుంటుంది. మా స్థాయిలో మేము ఏదైనా చెప్పినా అక్కడ పనులు జరిగే పరిస్థితి కన్పించటంలేదు. దయచేసి వ్యవసాయ మంత్రిగాని, రెవెన్యూ మంత్రిగాని, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగాని, జిల్లాలో ఉన్నటువంటి మంత్రులుగాని ఈ కరువు ప్రాంతాల్లో పర్యటించవలసిన అవసరం ఉన్నది.

మా తూర్పుగోదావరి జిల్లాలో 1/3rd of the district మెట్ట ప్రాంతం. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో చక్కగా పంటలు పండుతాయని, ఎట్టి పరిస్థితుల్లో అక్కడ కరువు ఉండి ఉండదని చాలామంది అనుకుంటారు. అక్కడ కూడా చాలా బాధలు అనుభవించవలసి వస్తోంది. ప్రత్యేకంగా డ్రింకింగ్ వాటర్, పశువులకు నీరు, గడ్డి దొరకటంలేదు. చెరువులన్నీ ఎండిపోయాయి. ఆ ప్రాంతాలను ఎట్లా ఆదుకోవాలనే విషయంపై ప్రత్యేకమైన దృష్టి సారించాలి. ఈమధ్యన కరువు పనులు ఎనౌన్స్ చేశారు. అందులో 5% కూడా పనులు జరగటంలేదు. కారణం ఏమంటే రెండుంపాతిక క్యూబిక్ మీటర్ మట్టిపనిని ఒక కూలీ చేయాలనే కండిషన్ పెట్టారు. ఇది సాధ్యమౌతుందా? 4, 5 సంవత్సరాలనుండి వర్షాలు లేవు. ఎక్కడైనా గునపంగాని, పారగాని దిగే పరిస్థితి లేదు. దయచేసి పునరాలోచించాలి. 1 1/2 క్యూబిక్ మీటర్‌కంటే పనిచేయగలిగే పరిస్థితి లేదు. వారు చెప్పినట్లు చేస్తే 10 కిలోల బియ్యం ఇస్తామన్నారు. 10 కిలోలు కాదు ఒక్కొక్కరికీ 4, 5 కిలోలకంటే ఎక్కువ రావటంలేదు. అంటే రూ.25 నుండి రూ.30 వరకు గిట్టుబాటు అవుతోంది. అది కూడా ముక్కిపోయిన బియ్యం ఇస్తున్నారు. ఈస్ట్ గోదావరి జిల్లాలో గవర్నమెంట్ మినిమమ్ వేజ్ రోజుకు రూ.80. అంటే గవర్నమెంటే కార్మికుల శ్రమను దోస్తున్నట్లుగా దీనినిబట్టి అర్థంచేసుకోవచ్చు. ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌గాని, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌వారుగాని నిజంగా ఉదయంనుండి సాయంత్రం వరకు, 8 లేదా 9 గంటలపాటు ఎంత పనిచేయగలరో స్టడీచేసి దానికి తగినట్లుగా గిట్టుబాటు ధర కల్పించాలి. వ్యవసాయ కూలీలే కాక చిన్న, సన్నకారు రైతులు కూడా పనులు చేసుకుంటున్నారు కాబట్టి వారికి కూడా తగినవిధంగా గిట్టుబాటు ధర దొరికేట్లు చూడాలి.

సా.6.10

అదే పనులను మిషన్ల సహాయంతో చేస్తే కొన్నిగంటల్లోనే పని పూర్తవుతుందన్న ఉద్దేశంతో కొంతమంది అధికారులు అలాంటి పనులను మిషన్ల సహాయంతో చేయించడానికి ప్రయత్నాలు కూడా సాగిస్తున్నారు. అలాంటి వాటికి ప్రభుత్వం అంగీకరించకుండా మిషన్లతో పని చేయించడం కాకుండా strict గా కూలీలతోనే చేయించాలన్న నిబంధన పెట్టి దానిని ఖచ్చితంగా అమలు చేయవలసిన అవసరముంది. ఆ రూపేణా కూలీలకు పని కల్పించడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. ఈ పనులు చేయించడంలో కూలీలకు కనీస గిట్టుబాటు కూలీ చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా మా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఈ మధ్య కరువు దొంగతనాలు కూడా జరుగుతున్నాయి. వీటిని కరువు దొంగతనాలు అని ఎందుకంటున్నానంటే ఇవి దొంగతనాలు చేసే వారిలా లేవు. ఏదో ఆకలికి తట్టుకోలేక ఆ ఆకలిని తీర్చు కోవడం కోసం చేస్తున్న దొంగతనాలుగా ఇవి కనిపిస్తున్నాయి. అదేవిధంగా కొన్ని చోట్ల దారి దోపిడీలు కూడా జరుగుతున్నాయి. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయంటే కష్టపడి పని చేసి కడుపు నింపుకుందామంటే కూడా కనీసం పని చేయడానికి ఎటువంటి పనులూ దొరక్క, తమ ఆకలిని తీర్చుకోవడానికి గత్యంతరం లేని పరిస్థితుల్లోనే వారు ఇటువంటి దొంగతనాలకు పాల్పడుతున్నారు తప్ప వాళ్లు దొంగలుగా మారి దోపిడీలు చేయడానికి కాదని ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా కూడా ఈ విషయం తెలుస్తున్నది. ఇక వాటర్ మేనేజ్‌మెంటుకు సంబంధించి మా తూర్పుగోదావరి జిల్లాలో ఈ లోకలైజేషన్ జీవోను అడ్డం పెట్టుకొని ఇరిగేషన్ ఇంజనీర్లు రైతులను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఐదారు వందల రూపాయల లంచం కోసం చిన్న చిన్న రైతులను బాధలు పెడుతున్నారు. లంచం ఇవ్వకపోతే అసలు పనే చేయటం లేదు. ఈ ఇంజనీర్లు చేస్తున్న అకృత్యాల వల్ల మెరకలు పల్లాలవుతున్నాయి. పల్లాలు మెరకలవుతున్నాయి. ఎప్పుడో 30, 40 ఏళ్ల క్రితం జారీ చేసిన ఈ జీవో వల్ల చాలా ఇబ్బందులెదురవుతున్నాయి. దాని వల్ల రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. కాబట్టి ఈ జీవో విషయంలో పునరాలోచించి ఇప్పుడున్న వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సరిచేసినట్లయితే మళ్లీ భవిష్యత్తుల్లో ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితులు వచ్చినప్పుడు వాటిని ఎదుర్కోడానికి వీలుగా వుంటుంది. కాబట్టి ఈ లోకలైజేషన్ జీవోను ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు, చేర్పులు చేయాలని కోరుతున్నాను. ఇకపోతే కరెంట్ సప్లయ్ విషయానికి వస్తే మెట్ట ప్రాంతాల్లో తొమ్మిది గంటల పాటుకు కనీసం అలవాటు పడ్డారు. ఈ రోజు దానిని ఏడు గంటలకే కుదిస్తామని చెప్పినప్పటికీ వాస్తవానికి నాలుగైదు గంటల కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. అది కూడా దఫాలుగా ఇస్తున్నారు. కాబట్టి ఇచ్చే ఏడుగంటలైనా కంటిన్యూగా ఇస్తే బాగుంటుంది. దీని కోసం అవసరమైతే పక్క రాష్ట్రాల నుండి పర్చేజ్ చేసైనా ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మా జిల్లాలో అప్‌ల్యాండ్స్ ఏరియాల్లో గత నాలుగేళ్లుగా వరి, చెరకు, మామిడి, జీడి మామిడి తోటలు వేసుకుని సాగుచేసుకుంటున్నారు. అవి ఎప్పుడూ చీడ, పీడలకు గురై వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారు చాలా మంది వున్నారు. వారందరూ తమకు కనీసం పెస్టిసైడ్స్ ఉచితంగా ఇవ్వాలని అడుగుతున్నారు. ఉచితంగా ఇవ్వకపోయినా కనీసం సబ్సిడీ ధరలతో వారికి సరిపడా పెస్టిసైడ్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

కోఆపరేటివ్ బ్యాంకు వారు లోన్ల వసూలు కోసం భారీగా జీపులు, కార్లలో మందీ మార్బలంతో వచ్చి నానా హడావిడి చేస్తూ బలవంతంగా వసూళ్లకు దిగుతున్నారు. జప్తులూ అవీ చేస్తున్నారు అన్నీ అయ్యాక ఒక అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చి మేము వసూలుకు వచ్చినప్పుడు వెంటనే స్పందించి వుంటే ఇలాంటివి జరిగేవి కావని అంటున్నారు. కరువు పరిస్థితుల్లో పెద్ద రైతయినా, చిన్న రైతయినా ఒక్కటే. ఎవరిస్థాయిలో వుండే బాధలు వారిస్థాయిలో వుంటాయి. ఎవరి బాధలు వారికుంటాయి. ఈ విధమైన బలవంతపు వసూళ్లను ఆపాలని కోరుతున్నాను. ఇక ఈ కోఆపరేటివ్ బ్యాంకు రుణాల గురించి మంత్రి గారి నుండి ముఖ్యమంత్రి గారి వరకు మొదటి నుంచీ రైతులకు తప్పుగా సందేశాలివ్వడం జరిగింది. ఈ రుణాల వడ్డీ రాయితీల గురించి, రుణాల మాఫీ గురించి కేంద్రంతో మాట్లాడుతున్నామని చెప్పడం వల్ల కట్టగలిగే స్థితిలో వున్న వారు కూడా కట్టకుండా మానేశారు. ఆవిధంగా రాంగ్ సిగ్నల్స్ ఇవ్వడం వల్ల ఈ నాడు మా జిల్లా సహకార బ్యాంకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పది కోట్ల రూపాయల నష్టాలతో నడుస్తున్నది. ఈ విధంగా కోఆపరేటివ్ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుగారి నాయకత్వంలోని తెలుగుదేశం

ప్రభుత్వానికే దక్కుతుంది. మేమేదో కాంగ్రెస్ పార్టీ వాళ్లం విమర్శలు చేస్తున్నామనుకోకండా చక్కగా నడుస్తున్న సహకార బ్యాంకుల విషయంలో ప్రజలను, రైతులను తప్పుదారి పట్టించి అవి  నష్టాల ఊబిలో కూరుకుపోయేలా చేయడమన్నదిబాధ్యతాయుతమైన పదవుల్లో వున్న నాయకులకు సమంజసం కాదని మనవి చేస్తున్నాను.

మా తూర్పు గోదావరి జిల్లాకు ఈ మధ్యనే ముఖ్యమంత్రి గారిని పిలిపించి అఖిల భారత పువ్వుల, ఫల వృక్షాల ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది. మన దేశంలో బెంగుళూరు తరువాత కడియంలో ఏర్పాటు చేసిన నర్సరీనే చాలా గొప్పదని ముఖ్యమంత్రి గారితో సహా ఆ ప్రదర్శనను చూసిన వారందరూ గొప్పగా మెచ్చుకోవడం జరిగింది. ఆ సందర్భంలో ఆ నర్సరీ అసోసియేషన్ వారు ముఖ్యమంత్రిని కోరిందేమంటే మండల హెడ్ క్వార్టర్ నుండి కరెంట్ కనెక్షన్ ఇచ్చి 24 గంటలూ కరెంట్ సప్లయ్ కావాలని అడిగారు. దానికి ముఖ్యమంత్రి గారు కూడా సానుకూలంగా స్పందించితప్పకుండా ఆ విషయాన్ని పరిశీలించడం జరుగుతుందని అన్నారు.  ఈ రోజున మన రాష్ట్రంలో నే కడియం నర్సరీ అత్యంత పెద్ద నర్సరీగా రూపుదిద్దుకుంది. దానిని అన్ని విధాలుగా ప్రోత్సహించవలసిన అవసరముందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక చాగల్నాడు ఎత్తిపోతల పథకానికి సంబంధించి దాని ఒరిజనల్ ఎస్టిమేట్‌ను మార్చి అనేక మార్పులతో దానిని చేపట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలా కాకుండా దాన్ని మొదట ప్రతిపాదించిన విధంగానే చేపట్టవలసిన అవసరముంది. దానిని రాజనగరం మండలం వరకు విస్తరించవలసిన అవసరం కూడా వుంది. ఎందుకంటే జియాలజికల్ రిపోర్ట్ ప్రకారం రాబోయే కొద్ది సంవత్సరాల్లో రాజనగరం మండలంలో నీటి సౌకర్యం పూర్తిగా అడుగంటిపోయి ఎడారిగా మారిపోయే ప్రమాదమున్నది. అందువల్ల ఈ చాగల్నాడు పథకాన్ని రాజనగరం వరకు ఎక్స్‌టెండ్ చేసి వారికి కూడా నీటి సౌకర్యం కల్పించవలసిన అవసరముందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN:  The House is adjourned to meet again at 8.30 A.M. tomorrow.

**(The House then adjourned at 6.18 P.M to meet again at 8.30 A.M. on Thursday, the 6th March,2003.)**